అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 15-11-2024
సంపుటి : 10 సంచిక : 316
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
18 పేజీలు వెల : 6.50

టోకు ధరల దరువు
నాలుగు నెలల గరిష్టానికి డబ్ల్యూపీఐ



ఆలూ, ఉల్లి ఘాటు

న్యూఢిల్లీ : దేశంలో ధరల రాకాసి కోరలు చాస్తోంది. టోకు, రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఎగిసిపడుతోంది. హెచ్చు ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. ఇందుకు నిదర్శనం టోకు ద్రవ్యోల్బణం సూచీ...17లో

సీపీఐ(ఎం) అభ్యర్థులను
గెలిపించండి
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బృందా కరత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల పక్షాన అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పిలుపునిచ్చారు. పాలెర్ జిల్లాలోని దహను నియోజకవర్గంలో మహావికాశ్ అఘాడీ (ఎంవీఏ) పార్టీలు బలపర్చిన సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ నికోల్ తరపున ప్రచారం చేశారు. రెండ్రోజుల పాటు తలసరిలోని వాసా, కొచాయ్‌లోనూ, దహనులోని వాకీ, సాయివాన్‌లోనూ బహిరంగ సభల్లో బృందా కరత్ ప్రసంగించారు. ఆషాగడ్, మోడ్‌గావ్‌లోని ఆదివాసీ మహిళల సమావేశంలోనూ ఆమె మాట్లాడారు. దహను పట్టణంలో ముస్లిం మహిళా సభలో ఆమె ప్రసంగిస్తూ.. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తోందని విమర్శించారు. ఆదివాసుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని ధ్వజమెత్తారు. ఆదివాసీ హక్కులను హననం చేస్తోందని, అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసుల హక్కులను కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. అలాగే ముస్లిం మైనార్టీలపై దాడులకు ఒడిగడుతోందని దుయ్యబట్టారు. మతం పేరుతో ప్రజలను విడదీసి, బ్రిటిష్ సాంప్రదాయాన్ని అవలంబి స్తోందని ధ్వజమెత్తారు. కార్పొరేట్లకు ప్రజల ఆస్తులను ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంవీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సభల్లో ఎమ్మెల్యే వినోద్ నికోల్‌లో పాటు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యురాలు మరియం ధావలే, ఎన్‌సీపీ నేత ప్రవీణ్ దాల్వీ, శివసేన నేత సంజయ్ పాటిల్, కష్టకారీ సంఘటనకు చెందిన బ్రియాన్...17లో



డ్రగ్స్, గంజాయి తీసుకునే వారిపట్ల సింహస్వప్నం కావాలి .
తాగుడుతో కుటుంబాలు ఆగం..ఇంట్లో మాన్పించండి.
కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిది..పిల్లలు సహకరించాలి. ఎన్యుమరేటర్లకు వివరాలన్నీ మీరే ఇవ్వండి.అడ్డుకునేవారిని ద్రోహులుగా చూడండి.
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వ్యసనాలకు
బానిస కావొద్దు
బాలబాలికలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

ప్రజాప్రతినిధుల్లారా..అధికారుల్లారా పాఠశాలలను సందర్శించండి
త్వరలో వర్సిటీల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ ఖాళీల భర్తీ
గురుకులాల్లో నాసిరకం తిండి పెడితే ఊచలు లెక్కపెట్టాల్సిందే : సీఎం హెచ్చరిక
ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవ సభ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రేవంతన్నగా చెబుతున్నా..గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిస కావొద్దనీ, సమాజానికి ఆదర్శంగా ఉండేలా భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులతో హామీ తీసుకున్నారు. తెలంగాణ సమాజంలో డ్రగ్స్, గంజాయి వాడకం పెరగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని తీసుకునే వారి పట్ల సింహస్వప్నంగా మారాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తాగుడు వ్యసనంగా మారటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కుటుంబాలు ఆగమవుతున్నాయనీ, ఇంట్లో ఎవరికైనా ఆ అలవాటు ఉంటే మాన్పించే ప్రయత్నం చేయాలని ...10లో

21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు
అసెంబ్లీలో తీర్మానిస్తాం

ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 25ఏండ్ల వయసు నిబంధన ఉందని సీఎం చెప్పారు. 21ఏండ్ల వయస్సులోనే కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికారులుగా ఎంపికవుతూ సమర్థవంతంగా పనిచేస్తున్నవారు చాలా మంది ఉన్నారని చెప్పారు. అలాంటప్పుడు 21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. 21 ఏండ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు కోసం అసెంబ్లీలో తీర్మానాన్ని చేసే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల రాజకీయాల్లో యువతరానికి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

లగచర్ల ఘటనపై
విచారణ
పరిగి పీఎస్‌కు అడిషనల్ డీజీ, ఐజీ



నరేందర్‌రెడ్డిని కస్టడీకి కోరుతూ కొడంగల్ కోర్టులో పోలీసుల పిటిషన్
బెయిల్ కోరుతూ వికారాబాద్ కోర్టులో బీఆర్ఎస్ లీగల్ సెల్ పిటిషన్
హైకోర్టులో పట్నం నరేందర్ క్వాష్ పిటిషన్
కేటీఆర్ అరెస్టుపై తీవ్ర చర్చ

నవతెలంగాణ-పరిగి, కొడంగల్, వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై దాడి, అనంతరం జరిగిన పరిణామాలపై మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ గురువారం విచారణ చేపట్టారు. పరిగి పోలీస్ స్టేషన్‌లో అదనపు డీజీ మహేశ్ భగవంత్‌తో కలిసి ఐజీ సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి విచారించారు. దాడికి గల కారణాలు, దాడిలో ఎవరు పాల్గొన్నారు.. ఎంత మందిని రిమాండ్ చేశారు.. ఈ దాడి వెనుక అసలు కారణాలు ఏం ఉన్నాయి అనే అంశాలతోపాటు ఘటన జరిగిన తరువాత పరిమాణాలపై పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పట్నం నరేందర్‌రెడ్డిని కస్టడీకి కోరుతూ పిటిషన్

లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో అరెస్టయి చర్లపల్లి జైలులో 14రోజుల రిమాండ్‌లో ఏ1 నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని కస్టడీకి కోరుతూ పోలీసులు కొడంగల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నరేందర్‌రెడ్డిని 7 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపేందుకు కోర్టు కేసును సోమవారానికి వాయిదా వేసింది. ఇప్పటికే నరేందర్‌రెడ్డి సెల్‌ఫోన్ సీజ్ చేసిన పోలీసులు.. దాన్ని పరిశీలించేందుకు మేజిస్ట్రేట్ అనుమతి కోరారు. కేసులో మరో కీలక నిందితుడు బోగమోని సురేష్, పట్నం నరేందర్‌రెడ్డికి దాడికి సంబంధించి ఎవరి నుంచి ఆదేశాలు వచ్చాయో తెలుసుకునేందుకు ...3లో

గ్రూప్-4 పోస్టులకు 8,084 మంది ఎంపిక

తుది ఫలితాలు ప్రకటించిన టీజీపీఎస్సీ
త్వరలో నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 రాతపరీక్షలకు సంబంధించిన తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. గ్రూప్-4 పోస్టులకు...17లో

కేటీఆర్‌కు శిక్ష తప్పదు



లగచర్ల ఘటనలో ఆయనే ప్రథమ ముద్దాయి
ఈ - ఫార్ములాలో ప్రజాసొమ్ము కాజేసినా ఊరుకోవాలా?
వచ్చే నెల 2 లేదా 3న భారీ బహిరంగ సభ : టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్
17లో

ప్రజల తరపున మాట్లాడితే తప్పేంటి?



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నాయకులు ప్రజల కోసం, వారి తరపున మాట్లాడితే తప్పేంటని బీఆర్ఎస్ వర్కింగ్...17లో

రేవంత్ అక్రమాలపై భజన చేయాలా..



రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైంది
నరేందర్ రెడ్డి అరెస్టు దుర్మార్గం : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
చర్లపల్లి జైల్లో పట్నం నరేందర్ రెడ్డితో హరీశ్‌రావు ములాఖత్
17లో

డీపీఆర్ ప్రకటించాకే బాధితులను తరలించాలి

నిర్వాసితుల పునరావాసానికి మూసీ పీపుల్స్ అర్బన్ మిషన్ ఏర్పాటు చేయాలి
ఒక్క కుటుంబానికి అన్యాయం జరిగినా ఊరుకోం : మూసీ, హైడ్రాపై సీపీఐ ఆధ్వర్యంలో సెమినార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ నిర్వాసితుల పునరావాసం కోసం పౌర సమాజం భాగస్వామ్యంతో "పీపుల్స్ అర్బన్ మిషన్" ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. "హైడ్రా, మూసీ ప్రక్షాళన, పేద, మధ్యతరగతికి ప్రత్యామ్నాయం" అనే అంశంపై సీపీఐ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేపట్టాల్సిందేననీ, అయితే పేద, మధ్యతరగతి నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే ముందుకెళ్లాలని సూచించారు. గత సర్కార్ పదేండ్ల పాలనలో తెలంగాణ విధ్వంసమైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తు చేశారు. ప్రస్తుత సర్కార్ సైతం అదే పద్ధతిలో పాలన సాగిస్తున్నదనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా వ్యర్థాలతోనే మూసీ కాలుష్య సాగరంగా మారిందని అంటున్న సర్కార్ తిరిగి మూసీ చుట్టు పక్కల కొత్తగా ఫార్మా కంపెనీలను ...6లో

బీజేపీకి షాక్
ఢిల్లీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి షాక్ తగిలింది. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్ మహేశ్ కుమార్ ఖించి ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఢిల్లీ మూడో మేయర్‌గా రికార్డు సృష్టించారు. కరోల్‌బాగ్‌లోని దేవ్‌నగర్ కౌన్సిలర్‌గా ఉన్న మహేశ్ ఖించికి 133 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి కిషన్‌లాల్‌కు 130 ఓట్లు వచ్చాయి. దీంతో స్వల్ప మెజార్టీతో ఆప్ అభ్యర్థి గెలిచారు. మొత్తంగా 265 ఓట్లు ...10లో

భూదాన్ భూములను స్వాహా చేశారు
ఘాటుగా హైకోర్టు వ్యాఖ్యలు





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూదాన్ భూముల్ని అధికారులు అమ్ముకుని తినేశారని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. నిజాం కాలంలోనూ ఈ తీరుగా చేయలేదని కూడా పేర్కొంది. పేదల కోసం ఎంతోమంది భూముల్ని దానంగా ఇస్తే అధికారులు చట్ట వ్యతిరేకంగా పనిచేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. భూములను కాపాడే ధర్మకర్తలుగా ఉండాల్సిన అధికారులే అధర్మం వైపునకు అడుగులు వేశారని తప్పుపట్టింది. భూదాన్ భూములంటూ ఆర్డీవో ఇచ్చిన ఉత్తర్వులను అప్పీలెట్ ట్రిబ్యునల్ అథారిటీగా ధృవీకరించిన వ్యక్తే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వారసత్వ ధృవీకరణ పత్రం ఎలా జారీ చేస్తారని ప్రశ్నించింది. నిజాం కూడా భూములను అలా కట్టబెట్టలేదనీ, భూములను దివానీ, పట్టా భూములుగా కేవలం మూడు రకాలుగా గుర్తించిన నిజాంను కొనియాడాలని వ్యాఖ్యానించింది. గత కలెక్టర్‌పై ఇప్పటికే పలు కేసుల విచారణను ఎదుర్కొంటున్నట్టుగా పత్రికల్లో వార్తలు చదివామనీ, ఆరోపణలకు అధికారులు జవాబు చెప్పి తీరాలని తేల్చి చెప్పాలని సుప్రీం కోర్టు, సయ్యద్ యాకూబ్ కేసుల్లో జారీ చేసిన మార్గదర్శకాలను కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. భూదాన్ భూముల రక్షణకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. పేదల కోసం రామచంద్రారెడ్డి 300 ఎకరాలను ఇవ్వగా అమ్ముకుని తినేశారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తెలంగాణలో పేదలకు భూములను ఇచ్చిన ఎందరో గొప్పవాళ్లున్నారనీ, మాజీ ప్రధాని పీవీ నరసింహరావు అగ్రికల్చరల్...10లో

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల
పరిష్కారమే ధ్యేయం
ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, అధ్యాపక, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ - ఖమ్మం- నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలో అధ్యాపకులను, ఉపాధ్యాయులను కలిసి తనకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం ఐదున్నరేండ్లుగా...17లో



ఫ్చ్..
పట్టణ స్థానిక సంస్థల పనితీరుపై కాగ్ ఆందోళన

వనరులు-వ్యయం మధ్య అంతరం 42 శాతం
అభివృద్ధి పనులకు వెళ్లేది 29 శాతమే
సిబ్బందిలో సగటున 37 శాతం ఖాళీలు
తెలుగు రాష్ట్రాలతో సహా 18 రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో పరిస్థితులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆందోళన వ్యక్తం చేసింది. వనరులకు వ్యయానికి మధ్య తీవ్ర అంతరాన్ని కాగ్ ఎత్తి చూపింది. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని పట్టణ స్థానిక సంస్థల్లో ఈ అంతరం 42 శాతంగా ఉన్నదని గుర్తించింది. ఇవి చేసే వ్యయంలో 29 శాతం మాత్రమే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనికి వెళ్తున్నదని వివరించింది.

దేశంలో పట్టణ స్థానిక సంస్థలకు అధికారాన్ని కల్పించే 74వ రాజ్యాంగ సవరణ 1993లో అమలులోకి వచ్చింది. అయితే, 31 ఏండ్ల తర్వాత కూడా ఈ 18 రాష్ట్రాలు ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయటం లేదని కాగ్ గుర్తించింది. 18 రాష్ట్రాల్లో 74వ రాజ్యాంగ సవరణ అమలు విషయంలో ఆడిట్ నివేదికల కంపెండియంను కాగ్ ఇటీవల విడుదల చేసింది. తెలంగాణ, ఏపీలతో పాటు అసోం, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మొత్తం 393 పట్టణ స్థానిక సంస్థ(యూఎల్ఎస్‌జీ)లను ఇది కవర్ చేసింది.

కాగ్ సమాచారం ప్రకారం.. పట్టణ సంస్థలు సగటున 32 శాతం రెవెన్యూను స్వంతంగా సమకూర్చు కుంటున్నాయి. మిగతాది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్నది. సంస్థల ప్రస్తుత వ్యయంలో 29 శాతం మాత్రమే అభివృద్ధి పనులకు వెళ్తున్నాయి. ఇక, వీటిలో సిబ్బంది కొరత కూడా ఆందోళన కలిగిస్తున్నది. పట్టణ స్థానిక సంస్థల్లో మంజూరైన పోస్టులలో 37 శాతం ఖాళీలు ఉన్నాయి. 16 రాష్ట్రాల్లోని పట్టణ సంస్థలకు నియామకాల విషయంలో ఎలాంటి అధికారమూ లేకపోవటం గమనార్హం.

74వ రాజ్యాంగ సవరణ ప్రకారం.. రాష్ట్రాలు.. పట్టణ స్థానిక సంస్థలకు 18 పనులను పంపిణీ చేయాలి. ఇందులో పట్టణ ప్రణాళిక, భూమి వినియోగం, నిర్మాణ నియంత్రణ, నీటి సరఫరా, ఆర్థిక, సామాజికాభివృద్ధి ప్రణాళిక, ప్రజారోగ్యం వంటివి ఇందులో ఉంటాయి. అయితే, ఈ 18లో 17 పనుల పంపిణీ జరిగిందని కాగ్ గుర్తించింది. ఛత్తీస్‌గఢ్, హర్యానా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, పంజాబ్, త్రిపుర వంటి తొమ్మిది రాష్ట్రాల్లో పూర్తిగా 18 పనుల పంపిణీ జరిగింది. పట్టణ ప్రణాళిక, అగ్నిమాపక సేవలు అనేవి చట్టం చేత తక్కువగా పంపిణీ చేయబడిన విధులుగా కాగ్ క్లుప్తీకరించింది.

రాష్ట్రాలు 74వ రాజ్యాంగ సవరణకు సంబంధించిన 'స్ఫూర్తి' సరిగా గ్రహించలేదని కాగ్ వివరించింది. పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించబడిన విధుల్లో నాలుగు మాత్రమే 'పూర్తి స్వయం ప్రతిపత్తి'తో ఉన్నాయని పేర్కొన్నది. ప్రణాళిక వంటి కీలకమైన విధుల్లో రాష్ట్రాలు.. పట్టణ స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేయాలని కాగ్ సిఫారసు చేసింది.

సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటీష్ హై కమిషనర్ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటీష్ హై కమిషనర్ లిండి కామెరాన్ భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన మధు యాష్కీ గౌడ్, రోహిన్ రెడ్డి తదితరులు ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

వైష్ణోయ్ గ్రూప్ నుంచి సౌత్‌వుడ్స్ ప్రాజెక్టు

- 43 ఎకరాల్లో ఏర్పాటు : రవి ప్రసాద్ వెల్లడి

హైదరాబాద్ : రియల్ ఎస్టేట్ రంగంలోని వైష్ణోయ్ గ్రూప్ కొత్తగా శంషాబాద్‌లోని మామిడిపల్లిలో సౌత్‌వుడ్స్ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపింది. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు యెలిశాల రవి ప్రసాద్ మాట్లాడుతూ.. 43.29 ఎకరాల్లో ఈ ప్రీమియం విల్లా ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. కొత్త అల్ట్రా విలాసవంతమైన విల్లాలు, 2 ఎకరాల గోల్ఫ్ టర్ఫ్, స్కై బ్రిడ్జ్, మినీథియేటర్లు, 50కి పైగా విలాసవంతమైన సౌకర్యాలు సహా అనేక సదుపాయాలను కల్పించనున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో 260 అల్ట్రా లగ్జరీ విల్లాలు, ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉంటాయన్నారు. ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఈ ప్రాజెక్టు నివాసితులు, ఇన్వెస్టర్లకు ఆకర్షణీయ ఎంపిక కానుందన్నారు.

రామన్నకుంట ఉందా.. లేదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని రామమ్మ కుంట ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు వ్యవహారం హైకోర్టుకు వచ్చింది. ఆక్రమణలను తొలగించామని ప్రభుత్వం, పూర్తిగా తొలగించలేదని పిటిషనర్ తరుపు లాయర్ చెప్పారు. ఇరు పార్టీలు అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. వివరాలను పరిశీలించి తప్పుడు సమాచారం ఇచ్చిన వారి సంగతి తేలుస్తామని రెండు పక్షాల వారిని హెచ్చరించింది. రామన్న కుంట బఫర్ జోన్లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) భవనం నిర్మించడాన్ని సవాల్ చేస్తూ మానవ హక్కులు, వినియోగదారుల రక్షణ సెల్ ట్రస్ట్ ఏప్రిల్ 2023లో పిల్ దాఖలు చేసింది. అఫిడవిట్



దాఖలు చేయాలని లేక్ ప్రొటెక్షన్ కమిటీని హైకోర్టు 2023 జూలైలో ఆదేశించింది. గురువారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

రాధాకిషన్‌రావు పిటిషన్ వాయిదా..

ఇదే కేసులో మరో నిందితుడు(ఏ-5) రిటైర్డు పోలీస్ అధికారి పి.రాధాకిషన్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 18కి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ రాధాకిషన్ రావు హైకోర్టును ఆశ్రయించారు.

ఇతర నిందితులు ఇచ్చిన తప్పుడు వాంగ్మూలం మేరకు తనను అరెస్టు చేశారనీ, సీనియర్ సిటిజన్‌ను అయిన తను మార్చి నుంచి జైలులో ఉంటున్నానని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.సుజన విచారణ చేపట్టారు.

ఏపీలో ఇంజక్షన్ వికటించి గిరిజన బాలింత మృతి

- హాస్పిటల్ వద్ద మృతదేహంతో కుటుంబ సభ్యుల నిరసన

మాచర్ల : ఇంజక్షన్ వికటించి గిరిజన బాలింత మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం జరిగింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే కాన్పు అయిన తరువాత మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం వజ్రాలపాడు తండాకు చెందిన జి ఈదమ్మ (25) కాన్పు కోసం తెల్లవారుజామున మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. ఆస్పత్రిలో ఈదమ్మ ఉదయం 7 గంటల సమయంలో సుఖప్రసవం జరిగి ఆడపిల్లకు జన్మనిచ్చారు. ఈదమ్మకు ఇది నాలుగో కాన్పు. గతంలో ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. ప్రసవం అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బలహీనంగా ఉన్న ఈదమ్మకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ సెలైన్ ద్వారా అందించారు. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న ఈదమ్మ ఒక్కసారిగా ఇబ్బంది పడుతుండటంతో ఈదమ్మ తల్లి లక్ష్మీ డ్యూటీ నర్సులకు తెలిపారు. అయితే, వారు వచ్చే సమయానికి పరిస్థితి విషమించి ఈదమ్మ మృతి చెందారు. వైద్యులు వచ్చి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.

నకిలీ ఓటర్ ఐడీ, ఆధార్, పాస్‌పోర్టు తయారీ

- ఆరుగురు అరెస్ట్
- వందలాది సర్టిఫికెట్లు, రబ్బర్ స్టాంప్స్, కంప్యూటర్ స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తూ పెద్దఎత్తున డబ్బులు దండుకుంటున్న ముఠాలోని ఆరుగురిని టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి నకిలీ ఓటర్ ఐడీలు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లతోపాటు రబ్బర్ స్టాంప్‌లు, కంప్యూటర్, స్కానర్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ వైవీయస్. సుధీంద్ర వివరాలు వెల్లడించారు.

సికింద్రాబాద్‌కు చెందిన వై.రాజ్‌కుమార్, ఎల్బీనగర్‌కు చెందిన ఎండీ మహబూబ్, నామాలగుండుకు చెందిన ఆర్.విజయ లక్ష్మి, బండి శంకర్, రాణిగంజ్‌కు చెందిన కె.పల్లవి, మల్కాజిగిరికి చెందిన గిరిజా అనీల్ కుమార్ ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. రాజ్‌కుమార్ సికింద్రాబాద్‌లోని ప్యాట్నీ సెంటర్‌లో 'ఆర్ఎస్ ఆన్‌లైన్ సర్వీసెస్ సెంటర్' పేరుతో 10 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాడు. అందులో నష్టాలు రావడంతో సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.ఇందులో భాగంగా మిగతా వారితో కలిసి నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తే ఎవరికీ అనుమానం రాదని, సులువుగా డబ్బులు సంపాదించొచ్చని పథకం వేసుకున్నారు. సర్టిఫికెట్లు కావాల్సిన వారికి ముందుగా వారి వివరాలతో ఓటర్ ఐడీలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో పలు సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసి స్కానర్ సహాయంతో పేర్లను మార్చి, రబ్బర్ స్టాంప్‌లు వేసి గెజిటెడ్ సిగ్నేచర్స్ పెట్టి ఆధార్, ప్యాన్‌కార్డు, పాస్‌పోర్టుతోపాటు బర్త్ సర్టిఫికెట్లు, ఇతర విద్యార్హత సర్టిఫికెట్లను తయారు చేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి డబ్బులు పుచ్చుకుని తెలిసిన వారికి, కావాల్సిన వారికి నకిలీ సర్టిఫికెట్లను అందిస్తున్నారు. నేపాల్‌కు చెందిన ఐదుగురికి ఇక్కడి పాస్‌పోర్టు, ఐడీ కార్డులను అందించినట్టు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు కె.సైదులు, కె.పర్శరామ్, ఎస్ఐలు గణదీప్, రాఘవేంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల అధికారిపై చేయిచేసుకున్న
స్వతంత్ర అభ్యర్థి ఎట్టకేలకు అరెస్ట్



జైపూర్ : రాజస్థాన్‌లో ఉప ఎన్నిక సమయంలో ఒక అధికారిపై చేయి చేసుకున్న స్వతంత్ర అభ్యర్థి ఎట్టకేలకు అరెస్ట్ అయ్యాడు. ఆయన మద్దతుదారులు, అనుచరుల అల్లర్లు, ఆందోళనలు, తీవ్ర హైడ్రామ అనంతరం ఒక రోజు తర్వాత ఆయన అరెస్ట్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం టోంక్ జిల్లాలోని డియోలీ-ఉనియార అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. అయితే, ఈ ఉప ఎన్నిక సందర్భంగా సమ్రవత గ్రామంలో కొందరు ఓటింగ్‌ను బహిష్కరించారు. ఈ విషయం గురించి తెలిసిన సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు (ఎస్‌డీఎం).. తహశీల్దార్, అదనపు ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి ఈ గ్రామానికి చేరుకున్నరు. అదే సమయంలో పోలింగ్ బూత్‌కు చేరుకున్న స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నరేశ్ మీనా.. అక్కడున్న ఎస్‌డీఎంపై భౌతిక దాడికి దిగాడు. సదరు అధికారిని చెంపదెబ్బ కొట్టాడు. ఈ చర్యతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే జోక్యం చేసుకున్న అదనపు ఎస్పీ.. నరేశ్ మీనాను నిరోధించారు.అయితే, బుధవారమే ఆయనను అరెస్ట్ చేయటానికి పోలీసులు ప్రయత్నించారు. కానీ, నరేశ్ మీనా మద్దతుదారులు తీవ్ర హింస, అలజడిని సృష్టించారు. వాహనాలకు నిప్పు పెట్టారు. పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు నిరసనకారుల పైకి భాష్ప వాయువును ప్రయోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ, నరేశ్ మద్దతుదారులు వెనక్కి తగ్గలేదు. దీంతో, బుధవారంనాడు పోలీసులు నరేశ్ మీనాను అరెస్ట్ చేయలేపోయారు. గురువారం నాడు ఆయనను అరెస్ట్ చేయటానికి పోలీసులు మళ్లీ రంగంలోకి దిగారు. ఈ విషయం తెలుసుకున్న నరేశ్ మీనా మద్దతుదారులు.. పోలీసు చర్యను నివారించటానికి రోడ్డు మీద టైర్లను తగలబెట్టారు. ఎట్టకేలకు.. గురువారం నరేశ్ మీనాను అరెస్ట్ చేశారు. చట్టపరంగా ఆయనపై చర్యలుంటాయని టోంక్ ఎస్పీ వికాస్ సంగ్వాన్ తెలిపారు.

అల్లర్లలో 24 పెద్ద వాహనాలు, 48 మోటార్ సైకిళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయని అధికారులు చెప్పారు. గ్రామంలో ఎలాంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అధికారులు భద్రతా దళాలను మోహరించారు. కాగా, ఎస్‌డీఎంపై స్వతంత్ర అభ్యర్థి చేయిచేసుకోవటానికి సబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఎగుమతుల్లో 17 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో భారత సరుకుల ఎగుమతులు 17.25 శాతం పెరిగి 39.2 బిలియన్ డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 3.9 శాతం పెరిగి రికార్డ్ స్థాయిలో 66.34 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు తక్కువగా.. దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు 27.14 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకుంది. సెప్టెంబర్‌లోని 20.8 వాణిజ్య లోటుతో పోల్చితే అక్టోబర్‌లో భారీగా పెరిగినట్లయ్యింది.

బిజినెస్

బోయింగ్‌లో 17వేల మందిపై వేటు



సియాటెల్ : ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ తన వేలాది మంది ఉద్యోగులను రోడ్డున పడేసింది. ముందుగా ప్రకటించిన విధంగానే ప్రపంచ వ్యాప్తంగా ఆ సంస్థలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది సిబ్బందిని ఇంటికి పంపించే ఏర్పాటు చేసింది. మొత్తంగా 17,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇప్పటికే తొలగిస్తున్న ఉద్యోగులకు పింక్ స్లిప్పులు పంపిస్తోంది. ఆర్థిక ఒత్తిడులు, ఉత్పత్తి ఆలస్యం, కార్మికుల నుంచి నిరసనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. జనవరి వరకు నోటీసు పీరియడ్‌ను ఇచ్చింది. దీంతో రెండు నెలల వరకు వారు ఉద్యోగ బాధ్యతల్లో కొనసాగుతారని బోయింగ్ తెలిపింది. కష్ట కాలంలో తమ ఉద్యోగులకు అండగా ఉంటామని పేర్కొంది.

ఎవెక్సియా లైఫ్‌కేర్ చేతికి డిపోండ్ బయో

న్యూఢిల్లీ : డిపోన్డ్ బయోలో మెజారిటీ వాటా స్వాధీనం చేసుకున్నట్లు ఫార్మా, కెమికల్ కంపెనీ ఎవెక్సియా లైఫ్‌కేర్ ప్రకటించింది.

రూ.10 ముఖ విలు కలిగిన 18,600 ఈక్విటీ షేర్లను పొందడం ద్వారా డిపోన్డ్‌లో 65 శాతం వాటాను దక్కించుకున్నట్లు వెల్లడించింది. దీంతో మిగిలిన 35 శాతం వాటాను ప్రస్తుత వాటాదారులు కలిగి ఉంటారని పేర్కొంది.

రిలయన్స్ - డిస్నీ విలీనం పూర్తి

ముంబయి : రిలయన్స్ ఇండస్ట్రీస్ మీడియా సంస్థ, వాల్ట్ డిస్నీ ఇండియాకు చెందిన మీడియా వ్యాపారాల విలీనం పూర్తి అయ్యింది. విలీన సంస్థకు నీతా అంబానీ చైర్‌పర్సన్‌గా, ఉదయ్ శంకర్ వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. విలీన సంస్థ వృద్ధికి గానూ రూ.11,500 కోట్ల వ్యయం చేయనున్నట్లు రిలయన్స్ ఓ ప్రకటనలో తెలిపింది. విలీన సంస్థలో రిలయన్స్‌కు 63.16 శాతం వాటా, వాల్ట్ డిస్నీకి 36.84 శాతం చొప్పున వాటాలు ఉంటాయి. ఈ ఒప్పందంలో భాగం గా జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్ పేరిట ఉన్న ఒటిటి వేదికలను జియోస్టార్‌గా మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఆరో రోజూ నేల చూపులే..

- సెన్సెక్స్‌కు 110 పాయింట్ల నష్టం

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్‌లోనూ నష్టాలు చవి చూశాయి. భారీగా ఎఫ్ఐఐలు తరలిపోవడానికి తోడు దేశీయంగా ఎలాంటి సానుకూల పరిణామాలు కానరాకపోవడంతో దలాల్‌స్ట్రీట్ విశ్వాసం కోల్పోతోంది. గురువారం ఉదయం మార్కెట్లు లాభాల్లోనే ప్రారంభ మైనప్ప టికీ... కాసేపట్లోనే అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. తుదకు బీఎస్ఈ సెన్సెక్స్ 111 పాయింట్లు కోల్పోయి 77,580కి పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 26.35 పాయింట్ల నష్టంతో 23,533 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో హెచ్‌యూఎల్, ఎన్‌టీపీసీ, నెస్లే, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్, కోటక్ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఎంఅండ్ఎం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలు లాభాల్లో ముగిశాయి. గురునానక్ జయంతి సందర్భంగా శుక్రవారం మార్కెట్లకు సెలవు ప్రకటించారు.

కేవీబీ 854 శాఖలకు విస్తరణ

హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) తన మొత్తం శాఖల నెట్‌వర్క్‌ను 854కు విస్తరించిందని ఆ బ్యాంక్ డైరెక్టర్ రమేష్ కుమార్ తెలిపారు. ఇటీవలే కొత్తగా 5 శాఖలను ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో ఏపీలోనూ నెల్లూరు, విజయవాడలో కొత్త శాఖలను తెరవడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో 205 శాఖలకు విస్తరించినట్లయ్యిందన్నారు. తమ బ్యాంక్ 56 శాతం శాఖలు గ్రామీణ, చిన్న పట్టణాల్లోనే ఉన్నాయన్నారు.

ఇండియన్ ఆయిల్ చైర్మెన్‌గా అరవిందర్ బాధ్యతలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్‌గా అర్విందర్ సింగ్ సాహ్నీ బాధ్యతలు స్వీకరించారు. ఈ రంగంలో ఆయనకు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. కాన్పూర్‌లోని హెచ్‌బీటీఐ నుంచి కెమికల్ ఇంజనీర్ చేసిన ఆయన.. 1993లో ఇండియన్ ఆయిల్‌తో తన వృత్తిని ప్రారంభించారు.

ఎల్‌జి నుంచి కొత్త ఎక్స్‌బూమ్ సీరిస్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జి తన ఆడియో శ్రేణీలో కొత్తగా ఎల్‌జి ఎక్స్‌బూమ్ సీరిస్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇందులో ఎక్స్‌జి2టి, ఎక్స్‌ఎల్9టి, ఎక్స్ఒ2టి మోడళ్లున్నాయని పేర్కొంది. వీటి ధరలను వరుసగా రూ.4,990, రూ.12,990, 64,900గా నిర్ణయించింది. సంగీత ప్రియుల కోసం ఇండోర్, అవుట్‌డోర్ సెట్టింగ్స్ రెండింటిని అందిస్తున్నట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా డైరెక్టర్ బ్రియాస్ యంగ్ తెలిపారు.

తప్పులో కాలేసిన అజిత్ పవార్

మామ శరద్ పవార్‌ను ఇరకాటంలో పెట్టబోయారు మిత్రపక్షం బీజేపీని ఆత్మరక్షణలో పడేశారు

కమలదళంలో కలవరపాటు

మహారాష్ట్ర ప్రచారంలో మార్మోగుతున్న 'అదానీ' పేరు



ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఓ వారం మాత్రమే సమయం ఉంది. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా గౌతమ్ అదానీ పేరే వినిపిస్తోంది. బీజేపీకి మింగుడు పడినా, పడకపోయినా జరుగుతోంది మాత్రం అదే. దీనికి మూల కారకుడు అజిత్ పవార్. 'ది న్యూస్ మినిట్'కు ఇచ్చిన ఓ వీడియో ఇంటర్వ్యూలో ఆయన వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ పేరును ప్రస్తావించారు. వాస్తవానికి ఆయన అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. సీనియర్ నేత, వరుసకు తనకు పెదనాన్న అయిన శరద్ పవార్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు సంధించబోయి మిత్రపక్షమైన బీజేపీని ఆత్మరక్షణలో పడేశారు. ఇది కాకతాళీయంగా జరిగిందా లేక పథకం ప్రకారమే జరిగిందా అనేది చెప్పాల్సింది కాలమే.

అజిత్ ఏం చెప్పారంటే...

ఇంతకీ అజిత్ పవార్ ఏం చెప్పారంటే...'ఆ సమావేశం ఎక్కడ జరిగిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. అక్కడ వారందరూ ఉన్నారు. నేను మీకు మరోసారి చెబుతున్నాను. అక్కడ అమిత్ షా ఉన్నారు. గౌతమ్ అదానీ ఉన్నారు. ప్రఫుల్ పటేల్ ఉన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు. అజిత్ పవార్ ఉన్నారు. పవార్ సాహెబ్ (శరద్ పవార్) ఉన్నారు' అంటూ 2019లో జరిగిన ఓ ఘటన గురించి చెప్పుకొచ్చారు. అప్పుడు ఆయన బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు.

బీజేపీ అంగీకరిస్తోందా?

అజిత్ ప్రకటనలో జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మరునాడు ఆయన నాలిక కరచుకొని వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా అది ఏ మాత్రం ఫలించలేదు. 2019లో బీజేపీ, ఎన్సీపీ మధ్య జరిగిన రాజకీయ చర్చలలో అదానీ కూడా ఉన్నారని తాను చేసిన ప్రకటనకు వక్రభాష్యం చెప్పారని అజిత్ సంజాయిషీ ఇచ్చుకున్నారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నట్లు కన్పిస్తోందని అన్నారు. అయితే అజిత్ ప్రకటనతో వివాదం చెలరేగినప్పటికీ బీజేపీ మాత్రం ఎలాంటి వ్యాఖ్య చేయకుండా మౌనం వహించింది. మౌనం అర్ధాంగీకారం అంటారు కదా. అంటే ఆ సమావేశం జరిగిన విషయం, అందులో అదానీ పాలుపంచుకున్న విషయం నిజమేనని బీజేపీ పరోక్షంగా అంగీకరించినట్లు కన్పిస్తోంది. దేశంలో ఏ రంగంలో చూసినా అదానీ ముద్ర కన్పిస్తుండడంపై ప్రతిపక్షాలు ఇప్పటికే ఆరోపణలు సంధిస్తున్నాయి.

మూడునాళ్ల ముచ్చట

తాజా పరిణామాన్ని పరిశీలిస్తే అధికార మహాయుతిలో వ్యవహారాలు సజావుగా సాగడం లేదని అర్థమవుతోంది. 2019లో తీసుకున్న నిర్ణయం వెనుక తన ప్రమేయం ఉన్నదని చెప్పుకునే క్రమంలో అజిత్ పవార్ తొందరపాటు ప్రదర్శించారు. ఆ సంవత్సరం ఎన్నికలు జరిగిన తర్వాత ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకు దేవేంద్ర ఫడ్నవీస్ ప్రయత్నించారు. మహా వికాస్ అఘాడీ విజయం సాధించడానికి ముందే ఆయన ఈ ప్రయత్నాలు సాగించారు. మరోవైపు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీపై అజిత్ తిరుగుబాటు చేశారు. ఆయన ఇంటర్వ్యూను పరిశీలిస్తే అదానీ వ్యవహారాలలోకి బీజేపీ చొచ్చుకుపోతోందని స్పష్టమవుతోంది. ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా చెప్పుకునే బీజేపీకి ఆ పారిశ్రామికవేత్త వ్యక్తిగతంగా సాయపడుతున్నారన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మహారాష్ట్రలో ఫడ్నవీస్-అజిత్ పవార్ ప్రభుత్వ మనుగడ మూడునాళ్ల ముచ్చటగానే మిగిలింది. రాష్ట్రంలో రాజకీయ ప్రతిష్టంభన కొనసాగుతుంటే వారిద్దరూ అధికార దాహంతో వ్యవహరించారు.

బీజేపీలో రుసరుసలు

ఏదేమైనా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అజిత్ పవార్ చేసిన ప్రకటన బీజేపీని ఇబ్బంది పెడుతోందనే చెప్పాలి. ప్రభుత్వ ఏర్పాటులో పారిశ్రామికవేత్తల ప్రమేయాన్ని మహారాష్ట్ర ప్రజలు అంగీకరించరు. కరడుకట్టిన హిందూత్వ పార్టీగా బీజేపీకి ఉన్న ఇమేజ్‌ను అజిత్ ప్రకటన తుడిచేసింది. ప్రపంచంలో అతి పెద్ద పార్టీ అయిన బీజేపీపై పారిశ్రామికవేత్తల ప్రభావం గురించి అది ఓ సందేశాన్ని కూడా పంపుతోంది. ప్రచారం జోరుగా సాగుతున్న వేళ తన మామ అయిన శరద్ పవార్‌ను ఇరకాటంలో పెట్టేందుకు అజిత్ చేసిన ప్రయత్నం ఎదురు తన్నింది. శరద్‌ను లక్ష్యంగా చేసుకొని నరేంద్ర మోడీ, అమిత్ షా చేసిన ప్రచారం లోక్‌సభ ఎన్నికలలో కమలదళానికి ప్రతికూల ఫలితాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అజిత్ ఇప్పుడు 'డేంజర్ జోన్'లో ఉన్నారని, ఉనికిని కాపాడుకునేందుకు అన్ని ఎత్తుగడలు వేస్తున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

వెల్లువెత్తుతున్న విమర్శలు... ఆరోపణలు

తాజాగా అజిత్ చేసిన ప్రకటన అదానీకి ఇబ్బందికరంగా పరిణమించింది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుండి ఆయన ఇప్పటికే తీవ్రమైన దాడిని ఎదుర్కొంటున్నారు. ఆసియాలోనే అతి పెద్ద మురికివాడ అయిన ధారవిని ఆధునిక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన వివాదాస్పద ప్రణాళిక విషయంలో అదానీపై ఠాక్రే సేన విమర్శలు సంధిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్‌ను మహాయుతి ప్రభుత్వం నుండి చేజిక్కించుకోవడం ద్వారా ముంబయిలో నివసిస్తున్న వారిని దోచుకునేందుకు అదానీ ఎత్తుగడలు పన్నారని ఉద్ధవ్, ఆదిత్య ఠాక్రే ఎప్పటి నుండో మండిపడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ ప్రణాళికను రద్దు చేస్తామని వారు ప్రజలకు హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా చాలా కాలంగా అదానీ పేరు చెబితేనే మండిపడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో అదానీ గ్రూప్ ఇంతింతై వటుడింతై అనే రీతిలో ఎదిగిపోతోందని ఆయన ఆరోపిస్తున్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభలో ఓ ప్రకటన చేస్తూ అదానీ కోసం మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు. అదానీ వ్యవహారంపై సభలో చర్చించాలంటూ గత లోక్‌సభ సమావేశాలలో ప్రతిపక్షం ముక్తకంఠంతో డిమాండ్ చేసినా పాలక పక్షం నోరు మెదపలేదు. అదానీ, శరద్ పవార్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసినవే. 2019 ఎన్నికల తర్వాత బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శరద్ ప్రయత్నించారని అజిత్ అప్పట్లో ఆరోపించారు. దీనిపై శరద్ కూడా దీటుగానే స్పందించారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- వికారాబాద్ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ధర్నా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులపై దాడిని ఉపేక్షించొద్దనీ, నిందితులు ఎంతటి వారైనా కఠిన శిక్షించాలని తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. లగచర్ల ఘటనకు నిరసనగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేపట్టారు. ప్ల కార్డులు, జెండాలు, బ్యానర్లు పట్టుకుని నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలనీ, భవిష్యత్‌లో లగచర్ల ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. దాడులకు పాల్పడిన వారితో పాటు ఘటన వెనుక ఉన్న వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే ప్రభుత్వ అధికారులను లక్ష్యంగా చేసుకొని దాడి చేయడంలో కుట్ర కోణం దాగి ఉందని ఆరోపించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయపడిన ఏ అధికారిని ఎవరూ పరామర్శించక పోగా, దాడిని సైతం పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారని విమర్శించారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రాములు, తెలంగాణ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులుడా.జి.నిర్మల, తెలంగాణ సీపీయస్ యూనియన్ అధ్యక్షులు దర్శన్‌గౌడ్, డా. కత్తి జనార్దన్, దేవిక, శ్రీరాం, హరికిషన్, ఉదర గోపాల్ పాల్గొన్నారు.

అది వివాదాస్పదమట !

- పాలస్తీనా ఘర్షణలపై గురుగ్రామ్ వర్సిటీ వింత భాష్యం
- ప్రసంగ కార్యక్రమం రద్దు



గురుగ్రామ్ : పాలస్తీనా ఘర్షణలపై గురుగ్రామ్ విశ్వవిద్యాలయంలో జరగాల్సిన ప్రసంగ కార్యక్రమాన్ని ఇటీవల అధికారులు రద్దు చేశారు. ఇది 'వివాదాస్పద' అంశమని, ఈ కార్యక్రమానికి తన అనుమతి కోరలేదని వైస్ ఛాన్సలర్ దినేష్ కుమార్ చెప్పుకొచ్చారు. పాలస్తీనా ఘర్షణలపై గురుగ్రామ్ వర్సిటీలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ జోయా హసన్ ప్రసంగించాల్సి ఉంది. యూనివర్సిటీకి చెందిన రాజకీయ శాస్త్ర విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ నెల 12న అది జరగాల్సి ఉంది. అయితే 10వ తేదీన హసన్‌కు నిర్వాహకులు ఫోన్ చేసి, కార్యక్రమం రద్దయిందని తెలియజేశారు. దీనిపై వైస్ ఛాన్సలర్ దినేష్ కుమార్ 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రతినిధితో మాట్లాడుతూ 'ఈ కార్యక్రమాన్ని యూని వర్సిటీలో ఓ టీచర్ ఏర్పాటు చేశారు. నాకు ఆ విషయమే తెలియదు. నేను క్యాంపస్‌లో లేను. ప్రసంగించాల్సిన విషయం వివాదా స్పదమైనది అయినందున మేము ఆ కార్యక్రమాన్ని రద్దు చేశాము' అని తెలిపారు.

పాలస్తీనా ఘర్షణలపై తాను రాసిన వ్యాసాన్ని ఓ వార్తాపత్రిక ప్రచురించిందని, ఆ తర్వాత పొలిటికల్ సైన్స్ విభాగం తనను కలిసి దానిపై ప్రసంగించాల్సిందిగా కోరిందని హసన్ చెప్పారు. 'పాలస్తీనా ఘర్షణలపై భారత్ స్పందిస్తున్న తీరు గురించి చర్చించాల్సిన అవసరం ఉన్నదని వారు నాకు చెప్పారు. అందుకు నేను అంగీకరించాను. ఈ నెల ఐదవ తేదీన నిర్వాహకులు నన్ను కలిశారు. ఉపన్యాస శీర్షికపై చర్చించారు. కార్యక్రమానికి రవాణా తదితర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమ నిర్వహణకు అనుమతి తీసుకున్నామని కూడా తెలిపారు. అయితే పదవ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నిర్వాహకుడి ఆరోగ్యం సరిగా లేదని సమాచారం ఇచ్చారు. ఒకవేళ అది ఆరోగ్య సమస్యే అయితే ముందుగా అనుకున్న కార్యక్రమాన్ని ఎందుకు రద్దు చేయాలి?' అని ఆమె ప్రశ్నించారు. పాలస్తీనాపై చర్చ జరగక పోయినప్పటికీ దానిపై ఫ్యాకల్టీ ఆసక్తి చూపడం మంచి విషయమేనని హసన్ వ్యాఖ్యానించారు. కాగా పశ్చిమాసియా అధ్యయనాల జేఎన్‌యూ కేంద్రంలో గత నెలలో ఇరాన్, పాలస్తీనా, లెబనాన్ రాయబారులు మూడు సెమినార్లకు హాజరు కావాల్సి ఉండగా వాటన్నింటినీ రద్దు చేశారు.

లగచర్ల ఘటనపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రిమాండ్‌కు తరలించే క్రమంలో నరేందర్‌రెడ్డి తమ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేదని పోలీసుల అభియోగం. అసంపూర్తి సమాచారాన్ని తెలియజేశారని చెబుతున్నారు. ఈ కేసు రిమాండ్ రిపోర్టులో కేటీఆర్ పేరును పేర్కొనడం, ఆయన ప్రేరణతోనే దాడి ప్రణాళిక అమలు చేశామని నరేందర్‌రెడ్డి చెప్పినట్టుగా పోలీసులు పేర్కొనడంతో కేటీఆర్‌ను టార్గెట్‌గా చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నట్టుగా బీఆర్‌ఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి. రిమాండ్ రిపోర్టులో కేటీఆర్ పేరును చేర్చారన్న వార్తలతో ఆయనను అరెస్టు చేస్తారన్న ప్రచారం తీవ్రంగా జరుగుతోంది. బుధవారం రాత్రి నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేటీఆర్ ఇంటి వద్ద ఉండటం గమనార్హం.

బెయిల్ పిటిషన్ వేసిన బీఆర్‌ఎస్ లీగల్ సెల్

పట్నం నరేందర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వాలని కోరుతూ వికారాబాద్ కోర్టులో బీఆర్‌ఎస్ లీగల్ సెల్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ సందర్భంగా లీగల్ టీం సభ్యులు మాట్లాడారు. బెయిల్ పిటిషన్‌కు సంబంధించి పీపీకి న్యాయమూర్తి నోటీసు ఇచ్చారని తెలిపారు. ఈ నెల 18వ తేదీకి విచారణ వాయిదా వేశారని చెప్పారు. ఈ కేసులో రిమాండ్ అయిన బాధితులకు బీఆర్‌ఎస్ లీగల్ సెల్ తరఫున న్యాయమందించాలని కేటీఆర్ చెప్పారని, వారందరికీ తాము అండగా ఉంటామని అన్నారు.

హైకోర్టులో క్వాష్ పిటిషన్

తనపైన నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితునిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. గురువారం తన న్యాయవాదుల ద్వారా కోర్టుకు అఫిడవిట్ పంపారు. తాను పోలీసులకు ఎలాంటి వాంగ్మూలమూ ఇవ్వలేదన్నారు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదన్నారు. తన స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని విచారణ చేయాలన్నారు.

ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బీఆర్ఎస్ కుట్ర

- లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్రకు బీఆర్‌ఎస్ తెరలేపిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపిం చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో అమాయకులైన రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని విమర్శించారు. లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారు లపై దాడి వెనుక భారీ కుట్ర కోణం దాగి ఉందని పేర్కొన్నారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదనీ, వారి సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పదేండ్ల పాలనలో రైతులపై ఉక్కు పాదం మోపిన బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత మొసలి కన్నీరు కారుస్తున్నదని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేపట్టిన మిర్చి రైతులకు బేడీలు వేసిన చరిత్ర ఆ పార్టీదని అన్నారు. మల్లన్న సాగర్ భూసేకరణలో ప్రభుత్వం పెట్టిన బాధలను భరించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. రైతులను అడుగడుగునా దగా చేసిన బీఆర్‌ఎస్ రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



యూపీలో విద్యార్థులపై విరిగిన లాఠీ

యూపీపీఎస్సీ పరీక్షలపై నిరసన...అరెస్టులు

తాగునీరు, ఆహారాన్ని అడ్డుకున్న పోలీసులు

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీపీఎస్సీ) పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించాలంటూ ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. లాఠీచార్జీ చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. నిరసన తెలిపే ప్రదేశం వద్దకు కనీసం తాగునీటిని కూడా సరఫరా చేయ నివ్వలేదు. తినుబండారాల దుకాణాలను, ఇతరు షాపులను బలవంతంగా మూసివేయించారు. యూపీపీఎస్సీకి చెందిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ (ఆర్ఓ-ఏఆర్ఓ), యూపీ ప్రావెన్షియల్ సివిల్ సర్వీస్ (పీసీఎస్) పరీక్షలను రెండు షిఫ్టులుగా నిర్వహించాలన్న అధికారుల నిర్ణయాన్ని విద్యార్థులు వ్యతిరేకిస్తు న్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని యూపీపీఎస్సీ కార్యాలయం ఎదుట వేలాది మంది విద్యార్థులు బుధవారం వరుసగా మూడో రోజు కూడా నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసన ప్రదేశంలో కనీసం ఆహారం, తాగునీరు కూడా లభించక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. పదకొండు లక్షల మంది విద్యార్థులకు ఒకే షిఫ్టులో పరీక్ష నిర్వహించడం కష్టతరమని యూపీ ప్రభుత్వం వాదిస్తోంది. అందుకు వనరుల కొరత ప్రధాన అడ్డంకి అని చెబుతోంది. కాగా యూపీపీఎస్సీ కార్యాలయం ప్రాంగణంలో గుమిగూడిన విద్యార్థులు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ విద్యార్థులు అక్కడే రెండు రాత్రులు గడిపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అభ్యర్థులు కూడా భాగస్వాములయ్యారు. తాము విడిపోయే ప్రశ్నే లేదని, వెనక్కి తగ్గబోమని నినదించారు. విడిపోతే దెబ్బతింటామంటూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన నినాదాన్ని వారంతా గుర్తు చేశారు. విద్యార్థుల నిరసన ప్రయాగ్‌రాజ్‌కే పరిమితం కాలేదు. వారికి మద్దతుగా యూపీఎస్సీ అభ్యర్థులు ఢిల్లీలో ర్యాలీ నిర్వహించారు. పాట్నా, జైపూర్‌లో కూడా ర్యాలీలు జరిగాయి. బీహార్, మధ్యప్రదేశ్, ఢిల్లీ వంటి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు కూడా ప్రయాగ్‌రాజ్ ఆందోళనలో భాగస్వాములయ్యారు. ఈ సంవత్సరం జనవరి 29, ఫిబ్రవరి 2వ తేదీలలోనే యూపీపీఎస్సీ పరీక్షలు జరగాల్సి ఉన్నప్పటికీ పేపర్ లీకేజీల కారణంగా వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 7,8, 22, 23 తేదీలలో పరీక్షలు జరగాల్సి ఉంది. ఇదిలావుండగా విద్యార్థుల ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ సంఘీభావం తెలియజేశారు. విద్యార్థులపై పోలీసుల చర్యను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది.

శ్రీలంకలో ప్రశాంతంగా పోలింగ్

కొలంబో : శ్రీలంక పార్లమెంట్‌కు గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటలకు పూర్తయింది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శుక్రవారం ఉదయానికల్లా తొలి ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. కాగా, 225 సీట్లు గల పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించగలమని అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె పార్టీ ఆశిస్తోంది. ఆర్థిక సంస్కరణలను మరింత ముందుకు తీసుకెళ్ళాలంటే మంచి మెజారిటీ కావాలని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఈ ఎన్నికలు పాలక పార్టీ నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ (ఎన్‌పిపి)కి లిట్మస్ పరీక్ష వంటివి. దేశవ్యాప్తంగా 13,314 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. కోటీ 70లక్షల మందికి పైగా అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సెప్టెంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన దిసనాయకె అవినీతిపై పోరాడతామని, పోగొట్టుకున్న దేశ ఆస్తులను తిరిగి స్వాధీనపరుచుకుంటామని హామీ ఇచ్చారు. అధ్యక్ష వ్యవస్థను ప్రక్షాళన చేయడం వంటి వాటితో సహా ప్రదాన సంస్కరణలు చేపట్టడానికి సంపూర్ణ మెజారిటీ అవసరం. అయితే సంక్లిష్టమైన దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ కింద దిసనాయకెకు చెందిన ఎన్‌పిపి మెజారిటీ సాధించడం కష్టసాధ్యం కాగలదు.

బ్రిటన్ రచయిత సమంత హార్వేకు బుకర్ ప్రైజ్



లండన్ : ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారమైన బుకర్ ప్రైజ్ 2024 సంవత్సరానికి గాను బ్రిటన్‌కు చెందిన సమంత హార్వేని వరించింది. ఆమె రాసిన సైన్స్ ఫిక్షన్ నవల 'ఆర్బిటల్'కు ఈ బహుమతి దక్కింది. 2019 తర్వాత బుకర్ బహుమతి అందుకోనున్న తొలి మహిళగా సమంత నిలిచారు. లండన్‌లో ఈ నెల 12న నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకులు ఆమెకు ట్రోఫీని, రూ.53.78 లక్షలు (50000 పౌండ్లు) పారితోషికాన్ని పురస్కారం కింద అందజేశారు. 'ఆర్బిటల్' అనేది కేవలం 136 పేజీలున్న చిన్న నవల. అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రంలోని ఆరుగురు వ్యోమగాముల జీవనయానమే కథా వస్తువు. అమెరికా, ఇటలీ, రష్యా, బ్రిటన్, జపాన్ నుండి వచ్చిన వ్యోమగాములు ఒకే రోజులో 16 సూర్యోదయాలను వీక్షించి, భూగోళంలోని అత్యద్భుతమైన అందంలో మునిగిపోయారంటూ వర్ణిస్తూ అత్యంత సజనాత్మక సాక్ష్యంగా 'ఆర్బిటల్' పాఠకులను కట్టిపడేస్తుందని పురస్కార కమిటీ ఛైర్మన్ ఎడ్మండ్ డి వాల్ అభినందించారు. ఆధునిక రచనా శైలి, సమకాలీన కథాంశం పరంగా 'ఆర్బిటల్' ఇతర రచనల కంటే అత్యుత్తమంగా నిలిచిందని వాల్ పేర్కొన్నారు. ఈ అవార్డును భూమి మనుగడకు, శాంతి పునరుద్ధరణకు అంకితం ఇస్తున్నట్లు సమంత హార్వే ప్రకటించారు. కోవిడ్ కాలంలో రాసిన ఈ నవల నవంబర్ 2023లో తొలిసారి ప్రచురితమైంది. కాగా ఈ దఫా బుకర్‌కు ఎంపికైన ఆరుగురిలో ఐదుగురు మహిళలే ఉండటం విశేషం.



బాలల మాక్ అసెంబ్లీ స్ఫూర్తిదాయకం

21 ఏండ్లకే పోటీ చేస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాలల మాక్ అసెంబ్లీ స్ఫూర్తిదాయకమనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులో పాల్గొన్న వారిని ఆయన అభినందించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీలో విద్యార్థులు మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరమని అన్నారు. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ఎంతో కృషి చేశారని చెప్పారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీదేనని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వయోపరిమితి 25 ఏండ్లు నిండి ఉండాలనే నిబంధన ఉందన్నారు. 21 ఏండ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశముంటుందని వివరించారు. బాలల మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్లులను ఆమోదించడం అభినందనీయమని అన్నారు. అసెంబ్లీలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు... ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యత అని చెప్పారు. అసెంబ్లీలో లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలుంటాయని వివరించారు. సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందన్నారు. విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలని అన్నారు.

కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ విద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ ఆర్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాలుష్య కోరల్లో విలవిల్లాడుతున్న ఢిల్లీ

- పలుచోట్ల ఎఐక్యూఏ 426గా నమోదు

ఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతోంది. గాలి నాణ్యత గురువారం ఉదయం 'తీవ్రమైన' కేటగిరీలో కొనసాగుతుందని కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ (సిపిసిబి) పేర్కొంది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ (ఎఐక్యూ) గురువారం ఉదయం 9 గంటలకు 426గా నమోదైనట్లు తెలిపింది. దీనిని 'తీవ్రమైన' కేటగిరీగా పరిగణిస్తారని, శుక్రవారం పరిస్థితి కాస్త మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొంది. స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ గాలి నాణ్యత పరిశీలన సంస్థ 'ఐక్యూఎయిర్' వద్ద నమోదైన 120 నగరాల గణాంకాల ప్రకారం..గురువారం ఉదయం ప్రపంచంలోనే రెండవ "అత్యంత కాలుష్య" ప్రధాన నగరంగా ఢిల్లీ నిలిచింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీకి వెళ్లే విమానాలపై ప్రభావం చూపవచ్చు అని ఇండిగో తన వినియోగదారులకు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసింది.

సంపాదకీయం

బుల్డోజర్ బాటలో ట్రంప్!



కాపురం చేసే కళ కాలు తొక్కినపుడే తెలుస్తుందన్న సామెత తెలిసిందే. అదే జరిగింది. డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైతే అతగాడి ఫాసిస్టు అజెండాను అమలు చేస్తాడని భయపడిందంతా గద్దెనెక్కక ముందే వాస్తవ రూపం దాలుస్తోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ విజయం సంపూర్ణమైంది. ఇప్పటికే అధ్యక్ష స్థానం, సెనెట్‌ను వశం చేసుకున్న ఆ పార్టీ పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్‌లో కూడా మెజారిటీ సాధించింది. ఇది రాస్తున్న సమయానికి ఇంకా తొమ్మిది సీట్ల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉండగా 435కు గాను రిపబ్లికన్లకు సభలో కావాల్సిన మెజారిటీ 218 స్థానాల్లో విజయం లేదా ముందంజలో ఉన్నట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి. పోస్టు ద్వారా వచ్చే ఓట్లకు ఎన్నికలు ముగిసిన తరువాత వారం రోజుల గడువు ఉండటంతో మెల్లగా వస్తున్న వాటి లెక్కింపు కొనసాగుతోంది. గురువారం నాటికి మొత్తం పోలైన వాటిలో 97శాతం లెక్కింపు జరిగింది. ఇప్పటికే మెజారిటీలను బట్టి ఆ ఓట్లు ఎటు పడినా ఫలితాలు మారే అవకాశం లేదన్న అంచనాతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చేది దాదాపుగా తేలినట్లే. మరో రెండేండ్లకు జరిగే మధ్యంతర ఎన్నికల్లో వచ్చే సీట్లను బట్టి పార్లమెంటులో మెజారిటీలు మారవచ్చు, కొనసాగ వచ్చు. అప్పటి వరకు డోనాల్డ్ ట్రంప్ తన బుల్డోజర్ అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అయితే ఉభయ సభల్లో మెజారిటీలు తక్కువగా ఉన్నందున కొన్ని సందర్భాలలో అధ్యక్షుడి నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపక్ష డెమోక్రాట్లను ఆశ్రయించాల్సి ఉంటుంది. జో బైడెన్‌కు కాంగ్రెస్‌లో మెజారిటీ లేకున్నా 2022 నుంచి రిపబ్లికన్ల మద్దతుతో ముందుకు సాగిన తీరును చూస్తే ట్రంప్ కూడా అదే బాటలో నడుస్తాడు.


> అధికారానికి వచ్చిన వందరోజుల్లో ఏమి చేయనుందీ ట్రంప్ ముందుగానే సూచనప్రాయంగా వెల్లడించాడు. ముస్లింల మీద నిషేధం, అక్రమంగా ప్రవేశించిన లక్షలాది మంది విదేశీయులను సామూహికంగా బయటకు పంపటం, తన ఆదేశాల మేరకు 2021 జనవరి ఆరున అమెరికా అధికార కేంద్రం కాపిటోల్‌పై దాడిచేసిన వారిమీద ఉన్న కేసుల ఎత్తివేతకు క్షమాభిక్ష ప్రకటన, బైడెన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ విధానాల రద్దు వంటివి వాటిలో ఉన్నాయి.

ఇంకా అధికారాన్ని లాంఛన ప్రాయంగా స్వీకరించక ముందే ట్రంప్ తన యంత్రాంగాన్ని ఎంచుకోవటం ప్రారంభించాడు. ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ ఒక సలహాదారు. అతగాడి దగ్గర నుంచి పచ్చిమితవాదుల వరకు ఎన్నికలలో తన కోసం పనిచేసిన వారిని లేదా తెర వెనుక ఉండి సహకరిం చిన వారి ప్రతినిధులను, తన అజెండాను నిర్దాక్షిణ్యంగా సమర్థించే, ముందుకు తీసుకుపోయేవారిని, తన కనుసన్నలలో తీర్పులను ఇచ్చే న్యాయమూర్తులను ఎంచుకున్నాడు. డెమోక్రటిక్ పార్టీ నుంచి ఫిరాయించిన తులసీ గబ్బార్డ్‌ను నేషనల్ ఇంటిలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించాడు. కొందరు పార్లమెంటు సభ్యులను కూడా ఎంచుకున్నందున కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఆ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. అధికారానికి వచ్చిన వందరోజుల్లో ఏమి చేయనుందీ ట్రంప్ ముందుగానే సూచనప్రాయంగా వెల్లడించాడు. ముస్లింల మీద నిషేధం, అక్రమంగా ప్రవేశించిన లక్షలాది మంది విదేశీయులను సామూహికంగా బయటకు పంపటం, తన ఆదేశాల మేరకు 2021 జనవరి ఆరున అమెరికా అధికార కేంద్రం కాపిటోల్‌పై దాడిచేసిన వారిమీద ఉన్న కేసుల ఎత్తివేతకు క్షమాభిక్ష ప్రకటన, బైడెన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ విధానాల రద్దు వంటివి వాటిలో ఉన్నాయి. అధికార యంత్రాంగ నియామకాల తీరుతెన్నులను చూసిన తరువాత అతగాడి ఫాసిస్టు అజెండాను అమలు జరపటం ఖాయమనే భయాందోళనలు ప్రారంభమయ్యాయి.

ఆయుధ పరిశ్రమల ప్రయోజనాల కోసం పనిచేసే ఫాక్స్‌న్యూస్ జర్నలిస్టు పీట్ హెగ్‌సేత్‌ను రక్షణశాఖ మంత్రిగా నియమించిన తీరు ఆ శాఖ యంత్రాంగాన్నే నివ్వెరపరిచినట్లు వార్తలు. దాడులలో మహిళలను నియమించకూడదని, యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని క్షమించివేయటం వంటి పచ్చి మితవాద వైఖరులను పీట్ కలిగి ఉన్నాడు. తన టీవీ కార్యక్రమాలలో ట్రంప్‌ను అడ్డగోలుగా సమర్థించాడు. పాలస్తీనానా, వెస్ట్ బాంకా అదెక్కడుంది అంటూ గుడ్డిగా వ్యతిరేకించిన "తీవ్రవాది" అర్కాన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హకబీని ఇజ్రాయిల్‌లో అమెరికా రాయబారిగా ఎంపిక చేయటాన్ని బట్టి రానున్న రోజుల్లో పశ్చిమాసియాలో చిచ్చు కొనసాగించేందుకే ట్రంప్ నిర్ణయించుకున్నట్లు తేటతెల్లమైంది. అందుకే ఇజ్రాయిల్ నాయకత్వం ట్రంప్ విజయోత్సవాలు జరుపుకుంటోంది. పాలస్తీనా నిర్వాసితులకు సాయం చేసే ఐరాస సహాయ సంస్థకు నిధులివ్వకూడదని వాదించే మహిళ ఎల్సీ స్టెఫానిక్‌ను ఐరాస రాయబారిగా ఎంచుకున్నాడు. ట్రంపే ఒక పిచ్చివాడు అనుకుంటే అలాంటి వాడి కొలువులో చేరినవారు ఎలాంటి ఉన్మాదచర్యలకు పాల్పడతారో తెలియదు. అమెరికా ఎన్నికలు అక్కడి కార్మికవర్గాన్ని,యావత్ ప్రపంచాన్నే ముప్పు ముంగిటకు చేర్చాయంటే అతిశయోక్తి కాదు.

యుద్ధం రాస్తున్న డైరీ

"..నేను డైరీ ఎందుకు రాద్దామనుకుంటున్నాననే విషయానికి వస్తా. నాకు స్నేహితులు లేరు. నన్ను మరింత స్పష్టంగా చెప్పనియ్యి. పదమూడేళ్ల బాలిక ఈ ప్రపంచంలో పూర్తిగా ఒంటరితనం అనుభవిస్తోందంటే ఎవరూ నమ్మరు..." అంటూ 1942 జూన్ 12న మొదలు పెట్టి, 1944 ఆగస్టు 1 వరకు... 26 నెలల పాటు తనను అనాథను చేసిన యుద్ధం మిగిల్చిన ఒంటరితనాన్ని ఒక డైరీలో రాస్తుంది ఓ అనాథ. డచ్ భాషలో రాసిన ఈ డైరీ 1947లో 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' పేరుతో ప్రచురితమైంది. ఇలాంటి అనాథలు రాయడానికి అవకాశం లేని విషాదగాథలు.. కన్నీళ్లు మిగిల్చిన జీవితాలు.. దిక్కుతోచని బతుకులు అనేకం. యుద్ధం, కరువు, వలసలు, సామాజిక హింస, పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు వంటివి పిల్లలు అనాథలుగా మారడానికి కారణమవుతాయి. ప్రపంచవ్యాప్తంగా 18ఏండ్లలోపు పిల్లలు 15.3 కోట్లమంది అనాథలుగా మారుతున్నారని యునిసెఫ్ వెల్లడించింది. 'ప్రపంచంలో ఎంతోమంది ఒక్కపూట తిండికోసం ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో మరెంతోమంది కన్నప్రేమను కోల్పోయి తల్లడిల్లుతున్నారు' అంటారు మదర్ థెరిసా.




రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది చిన్నారులను అనాథలుగా మిగిల్చాయి. ఇది చరిత్ర రాసిన డైరీ. తాజాగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేండ్లకుపైగా అయింది. గాజాపై ఇజ్రాయిల్ ప్రారంభించిన నరమేధం ఏడాది దాటిపోయింది. ఈ దేశాల నుంచి లక్షలాది మంది వలసపోయారు. లక్షలాది జీవితాలు అతలాకుతలమయ్యాయి. గాజాపై ఇజ్రాయిల్ దాడిలో చనిపోయినవారు కాకుండా.. దాదాపు 19వేలకు పైగా చిన్నారులు అనాథలయ్యారని ఐరాస పిల్లల సంస్థ (యునిసెఫ్) నివేదించింది. ప్రపంచమంతా యుద్ధం గురించి, ఆర్థిక సంక్షోభం గురించే మాట్లాడుతోంది కానీ, యుద్ధం మిగిల్చిన చిన్నారుల గురించి, వారికి యుద్ధం చేసిన గాయాల గురించి... అనాథలుగా మారిన వైనం గురించి దృష్టి సారించాల్సిన సమయం ఇది. వారి భవిష్యత్ ఏమిటో అర్థంకాని దుస్థితిలో వారున్నారు. అలాగే, కరువు, వరదలు, విపత్తులు మిగిల్చిన అనాథలు మరికొందరు. అనాథలుగా మిగిలిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. సరైన సంరక్షణ, పేదరికం, అనారోగ్యం, చదువు లేకపోవడం, దోపిడీకి గురవడం... వీరిని వేధించే ప్రధాన సమస్యలు. వీరెవరూ పుట్టుకతో అనాథలు కాదు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తి కోసం.. జాతి, భాష, ప్రాంతం వంటి వివక్షతలతో చెలరేగుతున్న యుద్ధాలు మిగిల్చిన అనాథలు వీరు. బంధువుల మధ్య పెరుగుతున్నవారు కొందరైతే...ఏ తోడూ లేకుండా అనాథలుగా గడుపుతున్నవారు మరికొందరు. ఏ కొద్దిమందో తప్ప...ఎక్కువమంది జీవితాలు దారితప్పి ఆగమైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల మందికి పైగా చిన్నారుల జీవితాలు కడు దుర్భరంగా మారాయి. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని డబ్ల్యుహెచ్‌ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

ఆండ్రూ జాక్సన్ వంటి ప్రపంచ నాయకులు, లియో టాల్‌స్టాయ్ వంటి రచయితలు, ఆరోన్ హెర్నాండెజ్ వంటి క్రీడాకారులు, మార్లిన్ మన్రో వంటి సెలబ్రిటీలు కూడా అనాథలుగానే తమ జీవితాలను ప్రారంభించి...ఉన్నత శిఖరాలను అధిరోహించారు. సంకల్పం వుంటే.. సాధించలేనిది లేదు. అనాథ పిల్లలు కూడా సమాజంలో అంతర్భాగమే. వారిని సంఘవిద్రోహ శక్తులుగా మారకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా దారి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అనాథ పిల్లల చదువు, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. 'చిట్టితల్లుల బెదురు కళ్లలో/ చెదిరిపోతున్న నిదుర కలలు/ ప్రపంచ శాంతి కాముకులకు/ కునుకు పట్టని రాత్రుల్ని/ బహూకరిస్తున్నాయి' అంటారొక కవి. అనాథలవుతున్న పిల్లల దుస్థితిని ఈ ప్రపంచానికి తెలియజెప్పడం కోసం, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులను ప్రోత్సహించడం కోసం.. ప్రత్యేకంగా ఒక రోజును ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది నవంబర్ రెండోవారంలో 'ప్రపంచ అనాథల దినోత్సం' నిర్వహిస్తారు. 'కూలిన ప్రతి కష్టం దగ్గర/ నిశ్శబ్దంగా కూర్చుని చూస్తాను/ మొలకలాంటిదేదైనా/ కవితని ఎత్తుకుని పైకి లేస్తుందని' అంటారు కవయిత్రి మెర్సీ మార్గరెట్. చిన్నారుల జీవితాలకు భరోసానివ్వాలి. పిల్లలులేని తల్లిదండ్రులు అనాథ బిడ్డలను దత్తత తీసుకునే సత్ సాంప్రదాయం పరిఢవిల్లాలి. అన్నిటికీ మించి అనాథల శ్రేయస్సు కోసం సమగ్రచట్టం తేవాలి.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

బుద్ధిజం - బ్రాహ్మనిజం: ఏదిముందూ? ఏదివెనక?



డాక్టర్ దేవరాజు మహారాజు

బుద్ధిజం ముందా? బ్రాహ్మనిజం ముందా? అని చాలామంది తర్జన భర్జన పడుతుంటారు. ఎవరికి తోచింది వారు మాట్లాడుతూ ఉంటారు. నిజాల నిగ్గు తేల్చుకోవాలంటే ఎవరైనా సరే ఆధారాలు వెతకాలి, ఉట్టి గాలి కబుర్లతో వాస్తవాలు వెలుగులోకి రావు. దొరికిన ఆధారాలలో ఏది పాతవి ఏవి కొత్తవి అనేది నిర్ధారించుకోవాలి! అప్పుడు విషయం తేటతెల్ల మవుతుంది. దేని ఆధారాలు పాతవైతే, అది ముందొచ్చింది అని అనుకుంటాం! ఇక వివరాల్లోకి వెళదాం - దొరికిన వేదాల మాన్యుస్క్రిప్టు సాధారణ శకం 1464 నాటిదని 2007లో యునెస్కో ధృవీకరించింది. 'వేదాలు, పురాణాలు అన్నీ ఆ దేవదేవుడే మనిషికి అందించాడు' -అన్న దానికి ఏ ఆధారమూ లభించలేదు అది కేవలం ఒక భావన, ఒక విశ్వాసం మాత్రమే!

అది అలా ఉంచి చారిత్రిక ఆధారాలు చూస్తే అతి ప్రాచీనమైన అశోకుడి శిలా శాసనాలు, ఆ తర్వాత వచ్చిన బౌద్ధ రాజుల శాసనాలు అన్నీ ధమ్మలిపిలో ఉన్నాయి. ఆ శాసనాలు ధమ్మలిపిలో ప్రకటిస్తున్నామని ఆ శాసనాల్లోనే చివర ఎక్కడో రాసేవారు. ఆ విషయం బౌద్ధ గ్రంథాలలో కూడా ఉంది. ఇక బ్రాహ్మనిజానికి సంబంధించిన గ్రంథాలలో ఈ లిపి గురించిన ప్రసక్తే ఉండదు. మన దేశం పర్యటించిన ఇరానియన్ యాత్రికుడు, మేధావి, అల్ బరూనీ ప్రకారం పదకొండవ శతాబ్దం (C.E) దాకా వేదాలు రాయబడనే లేదు, కాశీలోని పాండాలు (పురోహితులు) కొందరు అశోకుని స్థూపాన్ని భీముని గధగా ప్రకటించారు. దాని మీద ఉన్న రాత (లిపి)వారికి అర్థం కాలేదు. అందువల్ల, వనవాసానికి సంబంధించిన అంశాలు దాని మీద ఉన్నాయని ప్రచారం చేశారు. అప్పటి నుండి ఈనాటి దాకా అబద్ధపు ప్రచారాలలో వారిది అందెవేసిన చేయి!

భారత దేశానికి సంబంధించిన పాలి/ పాక్రిత్ (ప్రాకృతం) అతి పురాతనమైన భాషలు, 3400 సంవత్సరాల క్రితం ఆసియా మైనర్‌లో లభించిన హితీ - భాషా శాసనాలలో కూడా పాక్రిత్ (ప్రాకృత) భాషా ప్రభావం ఉందని తేలింది. ఆ కాలం నాటి శాసనాలలో పరిశోధకులకు ఎప్పుడూ ఎక్కడా సంస్కృత భాషా శాసనాలు లభించలేదు. అందువల్ల బ్రాహ్మనిజానికి తమదైన ఒక భాషే ఉనికిలో లేదని చరిత్ర చెపుతోంది. పాలి, పాక్రిత్ (ప్రాకృతం) స్థానికంగా ఉన్న ఇతర భాషలు తప్ప సంస్కృతం లేదు తర్వాత కాలంలో ఒక బౌద్ధ మేధావి భాషను సంస్కరించి - సంస్కృతం తయారు చేశాడు. సంస్కృతం అర్థం కూడా అదే! సంస్కరించబడింది అని!! ఈ ఒక్క విషయం అర్థం చేసుకుంటే చాలు. పాలి - ప్రాకృతం సంస్కరించబడినవి కావు. ప్రాకృత - అంటే ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ మూల భాషలు. బ్రాహ్మనిజానికి సంబంధించిన గ్రంథాలన్నీ సంస్కృతంలో ఉన్నాయి. అంటే, అవి భాష సంస్కరించడిన తర్వాత - తర్వాత కాలంలో రాయబడ్డాయి. బ్రాహ్మనిజానికి సంబంధించిన అతి ప్రాచీన సంస్కృత గ్రంథాలు ఎందుకు లభించలేదూ? అంటే, చాలాకాలం వరకు అవి రాయబడలేదు. ఎవరూ ఎందుకు రాయలేదూ అంటే, ఆ భాషకు అప్పటికి లిపి లేదు. కాబట్టి - లిపి లేని ఒక మాండలిక భాష (కేవలం మాట్లాడగలిగేది) సంస్కరించబడి సంస్కృతమైంది. ఆర్యులతో పాటు ఈ దేశం వచ్చిన ఆ భాష, ఇక్కడి నాగరి లిపిని స్వంతం చేసుకుంది. నాగరి లిపిలో రాయబడుతూ వస్తూ ఉంది. నాగరిలిపిని ఉన్నతీకరించి ఆర్యులు దాన్ని 'దేవనాగరి'అని అన్నారు. ఏకంగా ఆ భాషను 'దేవభాష' అని ప్రకటించుకున్నారు కూడా!

ఇక పురాతత్వ దృష్టికోణంలో చూస్తే, బుద్ధిజానికి సంబంధించి - అతి పురాతన శిలా శాసనాలు, కట్టడాలు, గ్రంథాలు, పత్రాలు అన్నీ దొరికాయి. కేవలం మన దేశంలోనే కాదు, చుట్టు పక్కల ఉన్న ఇతర దేశాలలో కూడా దొరికాయి. దర్శించడానికి, పఠించడానికి కూడా ఆధారాలు దొరికాయి. బ్రాహ్మనిజానికి సంబంధించిన పురాతన కట్టడాలు, పురాతన శాసనాలు, పురాతన గ్రంథాలు ఏవీ లేవు. పురాణ పాత్రలైన రాముడు, కృష్ణుడు నిజంగా బతికి ఈ దేశాన్ని పరిపాలించి ఉంటే, వారు కట్టించిన కట్టడాలు, వారు వేయించిన శాసనాలు, వారి నాణాలు, వారు వాడిన వస్తువులు వగైరా భూమి పొరల్లో ఎక్కడో దొరకాలి కదా? వారు చారిత్రక పురుషులు కాదు కాబట్టి, ఏవీ దొరక లేదు-పురాణ పురుషులు కాబట్టి, పురాణాల్లోనూ, విశ్వాసకుల విశ్వాసాల్లోనూ ఉంటారు. బ్రాహ్మనిజం కల్పించుకున్న పురాణ పాత్ర లేవీ ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా పుట్టినవి కావు. దేవ దేవతల అస్థిత్వానికి సంబంధించిన ఆధారాలు ధార్మిక భావనల్లో మాత్రమే ఉంటాయి. ప్రపంచ దేశాల్లో వేల సంఖ్యలో మతాలు ఉన్నాయి. వాటికి సంబంధించిన దేవీ దేవతల చారిత్రక ఆధారాలు దొరకవు. ఇక, బుద్ధుడు, మహావీరుడు వంటి వారు వేరు. వారు నిజంగా ఈనేల మీద నడయాడిన వారు. వాల్మీకి రామాయణంలో బుద్ధుణ్ణి తిట్టడం ఉంది.అంటే రామాయణం రాయబడక ముందే బుద్ధుడున్నాడని తెలిసింది కదా? ఇక ఎందుకు చర్చ? ఏది ముందూ, ఏది వెనక అనేది అక్కడే తేలిపోయింది.

> బౌద్ధిజమా?బ్రాహ్మనిజమా? ఏది ముందూ ఏది వెనక అని నిగ్గు తేల్చుకోవడానికి సాక్ష్యాధారాలే ముఖ్యం! ఆధారాలు లేకుండా మనోభావాలతో విషయం చర్చిస్తామంటే కుదరదు.ఎవరి విశ్వాసాలు వారు నిరభ్యంతరంగా ఉంచుకోవచ్చు. అంత వరకు సరే-కానీ తమ విశ్వాసాలే నిజం-వాటినే అందరూ విశ్వసించాల ంటే కష్టం - అది అయ్యేపని కాదు. బుద్ధిజం ప్రాచీనం (సనాతనం) అయినా, అది ఆధునిక కాలానికి ఉపయోగపడేది. తర్వాత కాలంలో క్రమంగా రూపుదిద్దుకున్న బ్రాహ్మనిజం ఆధునికుల్ని పురాతన సమాజంలోకి నడిపిస్తోంది! అదీ తేడా!! అయినా ఏది ముందు ఏది వెనకా అనేది కూడా అనవసరం. ఈ ఆధునిక వైజ్ఞానిక కాలానికి ఏది ఉపయోగమో దాన్నే స్వీకరించాలి! వివేకవంతులు చేయవల్సిన పని అదే!!



> బ్రాహ్మనిజం కల్పించుకున్న పురాణ పాత్ర లేవీ ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా పుట్టినవి కావు. దేవ దేవతల అస్థిత్వానికి సంబంధించిన ఆధారాలు ధార్మిక భావనల్లో మాత్రమే ఉంటాయి. ప్రపంచ దేశాల్లో వేల సంఖ్యలో మతాలు ఉన్నాయి. వాటికి సంబంధించిన దేవీ దేవతల చారిత్రక ఆధారాలు దొరకవు. ఇక, బుద్ధుడు, మహా వీరుడు వంటి వారు వేరు. వారు నిజంగా ఈనేల మీద నడయాడిన వారు. వాల్మీకి రామాయణంలో బుద్ధుణ్ణి తిట్టడం ఉంది.అంటే రామాయణం రాయబడక ముందే బుద్ధుడున్నాడని తెలిసింది కదా? ఇక ఎందుకు చర్చ? ఏది ముందూ, ఏది వెనక అనేది అక్కడే తేలిపోయింది.

ఇంతెందుకూ? సుమారు 70 దాకా బౌద్ధ విశ్వవిద్యాలయాలు బయటపడ్డాయి. అందులో దేశదేశాల విద్యార్థులు చదువుకున్నారని చరిత్ర చెపుతోంది. మరి బ్రాహ్మనిజానికి సంబంధించిన గురుకులాలు, వేద పాఠశాలలు ఒక్కటి కూడా ఎందుకు బయటపడలేదూ? పైగా చదివిన వాడి నాలుక కోసి, విన్నవాడి చెవుల్లో సీసం పోసి, దేశంలోని అధిక సంఖ్యాకుల్ని విద్యకు దూరం చేశారు కదా?

బుద్ధుడి, బోధిసత్యుడి, అవలోకితేశ్వర్, మహామాయ (బుద్ధుడి తల్లి) శిల్పాలు, ప్రతిమలు దేశంలోనే కాదు, విదేశాలలో కూడా లభిస్తున్నాయి. కానీ, బ్రాహ్మనిజానికి సంబంధించిన శిల్పాలు భూమి పొరల్లో దొరకలేదు. ఇప్పుడు మనం దేవాలయాల్లో చూస్తున్న ప్రతిమలన్నీ, మార్చుకున్న బుద్ధుడి ప్రతిమలో లేక ఇటీవల కాలంలో కొత్తగా చెక్కి పెట్టుకున్నవో అయి ఉంటాయి. అలనాడు బౌద్ధులు బుద్ధుడి తల్లి మహామాయ విగ్రహాలు చెక్కి పెట్టుకుంటే, వాటిని మార్చి లక్ష్మి, పార్వతి, సరస్వతి విగ్రహాలుగా ప్రకటించి, పూజల పేరుతో కొందరు జీవనాధారం వెతుక్కు న్నారు. అలాగే బోధి సత్యుడి విగ్రహాలన్నీ మార్చి విష్ణు శివుడు వంటి కల్పిత దేవతల ఆలయాలు చేసుకున్నారు. అది కూడా కొందరి జీవనాధారం కోసమే! సందర్శకులు జాగ్రత్తగా గమనిస్తే ఆయా విగ్రహాల పైన గానీ, కుడి ఎడమ వైపులో గానీ బుద్ధుడి ప్రతిమలు తప్పక కనిపిస్తాయి. బుద్ధుడు మహాపరినిర్వాణం పొందిన చోటు- ఉత్తర ప్రదేశ్‌లో గోరక్‌పూర్‌కు 33 మైళ్ల దూరంలో తూర్పున కుషీనగర్ (పాలి: కుషినార)లో ఉంది. అక్కడ బౌద్ధ శిల్పులు పడుకుని ఉన్న బుద్ధుడి శిల్పం చెక్కుకున్నారు. దాన్ని కాపీ కొట్టి కదా బ్రాహ్మణ వాదులు శేషనాగుపై పవళించి ఉన్న విష్ణు మూర్తికి రూపకల్పన చేసుకున్నారూ? ఇలా ఎన్నయినా చెప్పుకో వచ్చు.

నిత్య జీవితంలో మనం వాడుతున్నది కూడా బుద్ధిస్టు- కేలండరే. బౌద్ధుల యుగాబ్ద కేలండర్‌నే తొమ్మిదో శతాబ్దం తర్వాత మాల్యా కేలండర్‌లో వాడుకున్నారు. అదే విక్రమ్ సంవతు పేరుతో చలా మణి అయ్యింది. బ్రాహ్మ నిజానికి సంబంధించిన కేలండర్ ఏదీ లేదు. ఉన్న ఆ కేలండర్‌లోనే తిథి, వార, నక్షత్రాల వంటి మూఢనమ్మకాలు నింపి, జనాన్ని భయపెట్టి తమ ప్రాముఖ్యం చాటుకుంటూ బతుకుదెరువు చూసుకున్నారు. మనిషి ఆధినికుడు కావడంలో గానీ, అతన్ని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవ డంలో గానీ, ప్రపంచ శాంతి స్థాపనలో గానీ, బ్రాహ్మనిజం పాత్ర ఏమీ లేదు. బౌద్ధ జాతక కథలు, బౌద్ధ చిత్రాలు 2200 ఏండ్లకు ముందు నుండే ఉన్నాయి. దీనికి ఒక మంచి ఉదా హరణ అజంతా గుహల్లో ప్రసిద్ధి పొందిన బౌద్ధచిత్రాలు! ఇప్పటికీ అవి పర్యాటకుల్ని ఆకట్టుకుంటున్నాయి. అబ్బుర పరుస్తున్నాయి. వాటికి పూర్వం గానీ, అవి రూపొందించబడ్డ కాలంలో గానీ, ఆ తర్వాత గానీ బ్రాహ్మనిజానికి సంబంధించిన చిత్రాలు, గ్రంథాలు ఎక్కడా ఎందుకు లభించలేదో ఆలోచించాలి. రామాయణం, మహాభారతం వంటి కావ్యాలు 10వ దశాబ్దానికి ముందు ఉన్నట్టు ఆధారాలే లేవు. అలా రాయబడ్డ కావ్యాల మీద బౌద్ధ జాతక కథల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విషయాల్ని ఎందరో పరిశోధకులు విశ్లేషించారు కూడా! ఇండియాకు భారతదేశం అనే పేరు భరతుడు పాలించినందువల్ల రాలేదు. భరత-అంటే నిండుగా ఉన్న దేశం. భారత అంటే బరువైన/ గొప్పదైవ దేశం-అందువల్ల దీన్ని భారతదేశం అని అనొచ్చు. ఇది మతాలకు అతీతంగా కలిసి మెలిసి బతికే దేశం!

ఇక కొబ్బరి కాయలు కొట్టడం, ఇంటి గుమ్మానికి గుమ్మడి కాయలు కట్టడం వంటి, బ్రాహ్మనిజం ప్రచారం చేసిన సంప్రదాయాలకు మూలాలు ఎక్కడో చూద్దాం! పుష్యమిత్ర శృంగుడనే బ్రాహ్మణ రాజు సాకేత్ (అయోధ్యకు పాత పేరు)ను ఆక్రమించుకుని దాని పేరు. ఆ-యుద్ధ (అయోధ్య) అని మార్చాడు. అంటే యుద్ధం లేకుండా తను ఆ నగరాన్ని రాజధానిగా చేసుకున్నానని ప్రకటించుకోవడం. ఆ పుష్యమిత్ర శృంగుడే తనను రాముడిగా చిత్రించుకుంటూ రామాయణం రాయించుకున్నాడు- అది వేరే కథ! బౌద్ధాన్ని నాశనం చేసి, తన వైదిక మతాన్ని ప్రచారం చేయాలనుకున్న ఈ శృంగుడు-బౌద్ధభిక్షుల తలలు నరికి తెచ్చిన వారికి వంద బంగారు నాణాలు ఇచ్చేవాడు. ఎక్కువ నాణాలకు ఆశపడిన కొందరు, ఒకే తలను మళ్లీ మళ్లీ చూపించి నాణాలు తెచ్చుకునేవారు. ఆ విషయం తెలుసుకున్న పుష్యమిత్ర శృంగుడు నరికి తెచ్చిన తలల్ని నదీ తీరానికి పంపించి అక్కడ రూపురేఖలు తెలియకుండా బండకేసి కొట్టించేవాడు. అలా చిదిమేసిన తలల్ని ఎవరూ తెచ్చి చూపలేరు కదా? అప్పుడు ఆ నది సర్‌యుక్తనది (సర్‌యుక్త-అంటే తలలతో కూడిన నది) అయ్యింది.కాలక్రమంలో అదే సరయూ నది అయ్యింది. తనను తాను మర్యాద పురుషోత్తముడిగా భావించుకుని రామాయణ కావ్యం రాయించుకున్నవాడు ఎంత క్రూరుడో-సరయూ నదీతీరాన ఎంత విధ్వంసం జరిపించాడో తెలుసుకుంటే ఒళ్లు గగుర్పొడు స్తుంది. బ్రాహ్మనిజం ఇంత ఘోరమైందా- అని మనసు కకావికలమౌ తుంది. తర్వాత కాలంలో కొబ్బరికాయలు భిక్షుల తలలకు ప్రతీకగా మారాయి. దేవుడికి సమర్పిస్తున్నామన్నట్లుగా కొబ్బరికాయలు బండ మీద పగల గొట్టడం ఆచారమైంది. తాము భిక్షు తలనరికి రాజు దగ్గర బంగారు నాణాలు సంపాదించామని డాబుగా ప్రపంచానికి చెప్పకోవడానికి - తల ఆకారంలో ఉండే గుమ్మడి కాయను ఇంటి గుమ్మానికి కట్టుకునే వారు. తమ సాహస కృత్యాన్ని అలా సమాజానికి తెలియజేసే వారు. అది ఒక హింసాత్మక చర్య అన్న భావన కలగడంతో- 'వేరే వాళ్ల దిష్టి తగలకుండా' కట్టుకుంటున్నా మనేవారు.

బౌద్ధిజమా?బ్రాహ్మనిజమా? ఏది ముందూ ఏది వెనక అని నిగ్గు తేల్చుకోవడానికి సాక్ష్యాధారాలే ముఖ్యం! ఆధారాలు లేకుండా మనోభావాలతో విషయం చర్చిస్తామంటే కుదరదు.ఎవరి విశ్వాసాలు వారు నిరభ్యంతరంగా ఉంచుకోవచ్చు. అంత వరకు సరే-కానీ తమ విశ్వాసాలే నిజం-వాటినే అందరూ విశ్వసించాల ంటే కష్టం - అది అయ్యేపని కాదు. బుద్ధిజం ప్రాచీనం (సనాతనం) అయినా, అది ఆధునిక కాలానికి ఉపయోగపడేది. తర్వాత కాలంలో క్రమంగా రూపుదిద్దుకున్న బ్రాహ్మనిజం ఆధునికుల్ని పురాతన సమాజంలోకి నడిపిస్తోంది! అదీ తేడా!! అయినా ఏది ముందు ఏది వెనకా అనేది కూడా అనవసరం. ఈ ఆధునిక వైజ్ఞానిక కాలానికి ఏది ఉపయోగమో దాన్నే స్వీకరించాలి! వివేకవంతులు చేయవల్సిన పని అదే!!


- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

ట్రంప్ విజయ విలాసం

అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీ భీకరంగా జరగబోతుందన్న ఎన్నికల జోస్యాలను వమ్ము చేస్తూ డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాత్మక విజయం సాధించారు. ఆయనకు 538 ఎలక్టోరల్ ఓట్లలో 312 రాగా ప్రజల ఓట్లలోనూ 51 శాతం తెచ్చుకుని కమలాహారిస్‌ను చిత్తు చేశారు. ఉదారవాద మీడియా కమలాహారిస్‌కు అనుకూలంగా ఎన్ని కథనాలు ఇచ్చినా స్వతంత్ర పరిశీలకులకు మాత్రం ట్రంప్ గట్టిగా ముందుకు పోతున్నారని మొదలే స్పష్టమైంది. గత నెల రోజుల్లోనూ ఆయన వలసలు, పెరిగిపోతున్న నేరాలు, 'కులీనుల'నే వారికి వ్యతిరేకంగా జనరంజన భాషలో పిలుపులివ్వడం, వివిధ తరగతుల ఓటర్లలో మంచి స్పందన తీసుకువచ్చాయి. జీవన వ్యయం పెరుగుదల, ధరల పెరుగుదల కారణంగా బైడెన్ ప్రభుత్వంపై పెరిగిన అసంతృప్తి కూడా ట్రంప్‌కు తోడ్పడింది.

డెమోక్రాట్ల వైఫల్యం

మరోవైపున కమలాహారిస్ ఎన్నికల ప్రసంగాలు వట్టి ఊక దంపుడుగా ఎలాంటి ప్రత్యామ్నాయ విధానాలు లేదా దార్శనికత ఇవ్వలేకపోయాయి. ట్రంప్ మరోసారి అధ్యక్షుడైతే ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్న ఒక్క రాగం మాత్రమే వినిపించారామె. కార్మికవర్గం హక్కుల పరిరక్షణ కోసం, కార్పొరేట్ల దోపిడీ, అధిక రేట్లతో లాభాలను పిండుకునే వాల్‌స్ట్రీట్ ప్రభువులకు వ్యతిరేకంగా ఇంకా శక్తివంతంగా ప్రచారం చేసి వుంటే డెమోక్రాట్లకు మరింత మద్దతు లభించి వుండేది. అయితే డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థ అంతర్గత ముఠాకు వాల్‌స్ట్రీట్ ఫైనాన్షియర్లతో, టెక్ కోటీశ్వరులతో సంబంధాలున్నాయి. ఈ కారణంగానే కమలాహారిస్ ప్రచారం ప్రజాస్వామ్యం ప్రమాదంలో వుందనే పల్లవికీ, ఏవో కొన్ని తలాతోకా లేని విధాన చొరవలకు పరిమితమైంది. మహిళల సంతానోత్పత్తి హక్కులు, గర్భస్రావ హక్కు అనే అంశం మాత్రమే వివరంగా వచ్చింది కానీ అదొక్కటే విస్తారమైన మద్దతు సాధించే ందుకు సరిపోలేదు.



జెండర్ కోణం

జెండర్ సమస్య కూడా ప్రముఖ పాత్ర వహించిందని ఈ ఫలితం స్పష్టం చేసింది. గతంలో ట్రంప్‌కు కేవలం శ్వేత జాతి పురుషులు మాత్రమే మద్దతుగా నిలిస్తే ఈసారి నల్లజాతి లాటినో పురుషులు కూడా కమలా హారిస్‌ను బలపర్చేందుకు ముందుకు రాలేదు. ఆ సమాజంలో పురుషాధిక్యత ఎంతగా పాతుకొని పోయిందో నగంగా బయటపడింది. డెమొక్రటిక్ పార్టీ వృత్తి నిపుణులు, అధిక జీతాలు పొందే కాలేజీ గ్రాడ్యుయేట్లు కార్పొరేట్లకే ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు భావించబడింది. ఈ భావన కారణంగానే సంప్రదాయికంగా డెమొక్రాట్ల మద్దతు దారులను కూడా దూరం చేసింది. ముఖ్యంగా మిషిగాన్ పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, ఓహియో వంటి చోట్ల ఇది జరిగింది. చాలా విడ్డూరమైన రీతిలో కార్మికవర్గం శతకోటీశ్వర అభ్యర్థులను బలపర్చింది. వారు పచ్చిగా వ్యాపార అనుకూల కార్పొరేట్ అనుకూల విధానాలే అమలు చేస్తారు. సంపన్నుల పన్నులు కూడా కుదిస్తారు. ట్రంప్ పర్యావరణ చట్టాలను పూర్తిగా తలకిందులు చేస్తారు. రాతి పొరలను తొలచి చమురు తీసే ఫ్రాకింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తారు. మిషిగన్ వంటి స్వింగ్ రాష్ట్రాలలో హారిస్ ఓడిపోవడానికి అరబ్ అమెరికన్ ఓట్లను పోగొట్టుకోవడమే కారణం కావడం ఒక విపరీతమైన విషయం. గాజా మారణకాండ పట్ల బైడెన్, హారిస్ ప్రభుత్వం బేఖాతరుగా వ్యవహరించిన తీరుతో వారు ఆగ్రహోదగ్రులైనారు. చాలా మంది యువత కూడా ఈ కారణంగానే కమలా హారిస్ అభ్యర్థిత్వం నుంచి దూరంగా వుండిపోయారు.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మితవాద పార్టీల ప్రాబల్యం

యూరప్‌లోనూ ఇంకా ఇతర దేశాలలోనూ పచ్చి మితవాద పార్టీలు ముందుకొస్తున్న నేపథ్యంలోనే ట్రంప్ విజయాన్ని చూడవలసి వుంటుంది. వలసల సమస్య, బయిటి దేశాల వారు వచ్చేస్తారనే భయం ఈ ధోరణిలో ప్రధానాంశం. రిపబ్లికన్లు సెనేట్‌లో మెజార్టీ పొందడంతో ఇప్పుడు ట్రంప్ మొత్తం మితవాద అభివృద్ధి నిరోధక విధానాలను మొత్తంగా ముందుకు నెట్టేందుకు మార్గమేర్పడుతుంది. బయటి ప్రపంచానికి సంబంధించినంత వరకూ డెమొక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్యన ఎంచుకోవలసిన తేడా ఏమీ వుండదు. ఉభయ పార్టీలూ సామ్రాజ్యవాద యుద్ధోన్మాద పార్టీలే. క్లింటన్, బుష్ ఎవరు వున్నా అమెరికా యుద్ధ వ్యాపార యంత్రానికి ఇరాక్, పశ్చిమాసియాల ప్రజలే టార్గెట్‌గా వుంటారు. ట్రంప్ లాగే బైడెన్ కూడా గుడ్డిగా ఇజ్రాయిల్‌ను సమర్థించే విధానాన్ని కొనసాగించారు. గాజాలో జాతిహనన యుద్ధానికి బైడెన్ ప్రభుత్వం నిధులు, సామగ్రి సమకూర్చింది. సైనిక జోక్యాలతోనో లేదా ఆంక్షలతోనో అమెరికా ఆధిపత్యాన్ని చెలాయించే విషయంలోనూ డెమోక్రాట్లకు, రిపబ్లికన్లకు మధ్య తేడా ఏమీ వుండదు.

మోడీకి సంతోషమే

ట్రంప్ ప్రభుత్వం మళ్లీ రావడం పాలస్తీనియన్లకు వ్యతిరేకమైన పరిణామమే. ఎందుకంటే ఆయన ఇజ్రాయిల్‌ను ఎంతో గట్టిగా సమర్థించే వ్యక్తి. నెతన్యాహుకు బాగా మద్దతుగా నిలబడతారు. వాణిజ్య సంబంధాలకు వస్తే సుంకాలు, ఆంక్షలు పెంచుతారు గనక చైనాతో సంబంధాలు ఇంకా ఇబ్బందికరంగా మారొచ్చు. అమెరికా ప్రథమం అనే ట్రంప్ విజన్ (ముందు చూపు) రీత్యా యూరప్‌లోని వారి మిత్ర దేశాలూ, నాటో పరిస్థితి అనిశ్చిత దశలోకి ప్రవేశించొచ్చు. రష్యాతో, ఉక్రెయిన్‌తో యుద్ధానికి బేషరతుగా మద్దతునిచ్చే విధానానికే ట్రంప్ అంటుకుని వుంటాడా అనేది చూడవలసి వుంటుంది. మొత్తం మీద చెప్పాలంటే రాబోయే కాలంలో అంతర్జాతీయ సంబంధాలలో ఇదమిద్ధంగా చెప్పలేని ఒక అనిశ్చిత ఘట్టం ప్రవేశిస్తుంది. నరేంద్ర మోడీకి ట్రంప్ సైద్ధాంతిక సాన్నిహిత్యం గల స్నేహితుడు గనక తన గెలుపు పట్ల ఆయన సంతోషిస్తారు. అధిక సుంకాలు, హెచ్1 బి వీసాల సంఖ్య కుదింపు వంటివి చికాకు పెట్టే అంశాలైనా భారత అమెరికా వ్యూహాత్మక బంధాలు మరింత ఊపందుకుంటాయని భావించవచ్చు.

> ట్రంప్ ప్రభుత్వం మళ్లీ రావడం పాలస్తీనియన్లకు వ్యతిరేకమైన పరిణామమే. ఎందుకంటే ఆయన ఇజ్రాయిల్‌ను ఎంతో గట్టిగా సమర్థించే వ్యక్తి. నెతన్యాహుకు బాగా మద్దతుగా నిలబడతారు. వాణిజ్య సంబంధాలకు వస్తే సుంకాలు, ఆంక్షలు పెంచుతారు గనక చైనాతో సంబంధాలు ఇంకా ఇబ్బందికరంగా మారొచ్చు. అమెరికా ప్రథమం అనే ట్రంప్ విజన్ (ముందు చూపు) రీత్యా యూరప్‌లోని వారి మిత్ర దేశాలూ, నాటో పరిస్థితి అనిశ్చిత దశలోకి ప్రవేశించొచ్చు. రష్యాతో, ఉక్రెయిన్‌తో యుద్ధానికి బేషరతుగా మద్దతునిచ్చే విధానానికే ట్రంప్ అంటుకుని వుంటాడా అనేది చూడవలసి వుంటుంది. మొత్తం మీద చెప్పాలంటే రాబోయే కాలంలో అంతర్జాతీయ సంబంధాలలో ఇదమిద్ధంగా చెప్పలేని ఒక అనిశ్చిత ఘట్టం ప్రవేశిస్తుంది.

(నవంబరు 6 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- 19న ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన : 'ప్రజాపాలన-విజయోత్సవాల'పై సమీక్షలో సీఎం రేవంత్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యేలా వారికి ఆహ్వానాలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే నెల 19న వరంగల్ వేదికగా 22 జిల్లాలకు చెందిన ఇందిరా మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 'ప్రజాపాలన-విజయోత్సవాల'పై గురువారం రాత్రి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాది కాలంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని ఆయన ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, రైతుల సంక్షేమం, యువజనాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. డిసెంబరు 7,8,9 తేదీల్లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, సచివాలయం, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖలు, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను విడమరిచి చెప్పాలని మార్గదర్శనం చేశారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

ట్రాఫిక్ సేవల్లో ట్రాన్స్‌జెండర్లు

- సీఎం రేవంత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను నియమించటంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... అధికారులను ఆదేశించారు. గురువారం ఇదే అంశంపై ఉన్నతాధికారులతో సమాలోచనలు జరిపిన సీఎం...గతంలో నిర్ణయించిన మేరకు తొలిదశలో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వారిని నియమించాలని సూచించారు. సిగ్నల్ జంపింగ్‌తోపాటు ఇతర నిబంధనలను ఉల్లంఘించే వారిని నిరోధించేందుకు వీలుగా హోంగార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల సేవలను వినియోగించుకోవాలని సీఎం కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లోనూ వీరి సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. తద్వారా తాగి వాహనాలు నడిపే వారి సంఖ్యను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అందుకుగాను వారికి హోం గార్డుల తరహాలోనే జీతభత్యాలను ఇచ్చేలా విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. ఆయా పనుల్లో ట్రాన్స్‌జెండర్లను వినియోగించే క్రమంలో వారికి ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను రూపొందించాలని అన్నారు. వీలైనంత త్వరగా, ప్రయోగాత్మకంగా ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్ ఆవిష్కరణ

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్స్) ఆధ్వర్యంలో ఈనెల 18న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించతలపెట్టిన ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ ఆవిష్కరించారు. ఇండియా, మలేషియా జట్ల మధ్య ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సాట్స్ చైర్మెన్ శివసేనారెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

VICEROY HOTELS

VICEORY HOTELS LIMITED

Regd.Off: 8-2-120/112/88 & 89, Aparna Crest, 3rd Floor, Road No. 2, Banjara Hills, Hyderabad – 500 034, Telangana; Ph: 040 40204383
Website: www.viceroyhotels.in Email: secretarial@viceroyhotels.in

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క నివేదిక సారాంశం

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ (రూ.లక్షల్లో)			కన్సాలిడేటెడ్ (రూ.లక్షల్లో)		
		ముగిసిన త్రైమాసికం	ముగిసిన అర్ధ సం॥	ముగిసిన త్రైమాసికం	ముగిసిన త్రైమాసికం	ముగిసిన అర్ధ సం॥	ముగిసిన త్రైమాసికం
		30.09.2024	30.09.2024	30.09.2023	30.06.2024	30.06.2024	30.06.2023
		Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3,230.82	5,940.41	2,738.14	3,230.82	6,420.89	2,738.14
2	నికర లాభం/ నష్టం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	515.35	643.92	115.40	515.35	580.70	115.40
3	పన్నుకు ముందు నికర లాభం/ నష్టం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	515.35	709.92	115.40	515.35	646.70	115.40
4	పన్ను తరువాత నికర లాభం/ నష్టం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	5,965.65	6,137.39	158.23	5,965.65	6,074.17	158.23
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	5,965.65	6,137.39	158.23	5,965.65	6,074.17	158.23
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	6,315.79	6,315.79	4,240.52	6,315.79	6,315.79	4,240.52
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహా)	5,520.61 (As on 31st March 2024)	5,520.61 (As on 31st March 2024)	44,276.95 (As on 31st March 2023)	286.04 (As on 31st March 2024)	286.04 (As on 31st March 2024)	48,633.20 (As on 31st March 2023)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్	9.45	9.72	0.37	9.45	9.62	0.38
	బి) డైల్యూటెడ్	9.45	9.72	0.37	9.45	9.62	0.38

1) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేసినట్లుగా పరిగణలోకి తీసుకోబడినవి మరియు 14.11.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం మరియు సంవత్సరం నుండి తేది ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నది. పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ &కన్సాలిడేటెడ్) పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: https://www.viceroyhotels.in/ మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు www.nseindia.com నందు అందుబాటులో ఉంటాయి.
3) కన్సాలిడేటెడ్ ఫలితాలు అనునవి లాస్ ఆఫ్ కంట్రోల్ (02 జులై, 2024) వరకు సబ్సిడరీల యొక్క అంకెలతోకలిపి ఉన్నాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

బోర్డు తరపున మరియు కొరకు
సం/-
రవీంద్‌ర్ రెడ్డి కొండారెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ.
DIN: 00040368

KABSONS INDUSTRIES LIMITED

CIN-L23209TG1993PLC014458
NEW REGD. OFFICE : MADHUW VIHAR, 2ND FLOOR, PLOT NO.17, 8-2-293/82/C/17, JUBILEE HILLS, ROAD NO.7, HYDERABAD - 500 033 (Telangana) Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Grievance redressal division E-mail: kilshareholders@gmail.com, website: www.kabsons.co.in

EXTRACT OF THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE 2ND QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2024

Rs. In Lacs

PARTICULARS	Quarter ended 30.09.2024 Unaudited	Quarter ended 30.06.2024 Unaudited	Quarter ended 30.09.2023 Unaudited	Half year ended 30.09.2024 Unaudited	Half year ended 30.09.2023 Unaudited	Year ended 31.03.2024 Audited
Total Income from operations (net)	1029.57	927.72	671.88	1957.29	1204.64	2848.34
Net Profit / (Loss) for the period before tax, Exceptional and/or Extraordinary items.	69.37	57.63	86.12	127.01	128.96	244.78
Net Profit / (Loss) for the period before tax after Exceptional and/or Extraordinary items.	151.51	57.63	102.08	209.15	144.92	260.62
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items).	151.51	57.63	102.03	209.15	157.21	260.57
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax)]	151.51	57.63	102.03	209.15	157.21	260.57
Paid-up equity share capital (Face Value of Rs. 10/- each)	1746.30	1746.30	1746.30	1746.30	1746.30	1746.30
Other Equity	(349.63)	(501.14)	(674.48)	(349.63)	(674.48)	(558.78)
Earnings Per Share (of Rs. 10/- each) - (for continuing and discontinued operations)						
Basic (in Rs.) :	0.87	0.33	0.58	1.20	0.90	1.49
Diluted (in Rs.) :	0.87	0.33	0.58	1.20	0.90	1.49

NOTE
1. The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on Thursda, 14th November, 2024. The statutory auditors of the Company performed Limited Review and have issued a Limited Review report on the above results
2. Considering the operations of the company , only small number of employees, are employed and In view of this the requirements of Ind AS-19 Employee Benefits in respect of gratuity could not be complied with. However provision for gratuity as required under Payment of Gratuity Act has been provided for and is being paid as and when the liability arises.
3. Current Tax: No provision for tax is required due to unabsorbed depreciation. MAT provision u/s 115JB are not applicable since the company opted for section 115BAA rates of Income Tax.
4. The above is an extract of the detailed format of Unaudited Financial Results for the 2nd quarter and half year ended 30th September, 2024 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly and Half yearly Un-Audited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.in)

Place:Hyderabad
Date:14.11.2024

For **Kabsons Industries Limited**
Sd/-
(Rajiv Kabra)
Managing Director
DIN:00038605

---

pnb Housing Finance Limited

Ghar Ki Baat

అనుబంధం-4-ఎ- ఇ-వేలం ద్వారా స్థిరాస్తి/స్థుల యొక్క విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజోతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.
రిజిస్టర్డ్ ఆఫీసు: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూ ఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: ఎంపిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, రెండో అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి కాలం (ఎ)లో పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం (డి)లో వివరించిన దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి/ చార్జ్‌చేయబడినవి, వాటిని మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే కాలం (సి)లో వివరించినట్లు నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నది, ఏదైతే ఉన్నదో అదే మరియు "అది అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. ఇందుమూలంగా రుణగ్రహీత/ తాకట్టుదారు(లు)/చట్టబద్ద వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసు(లు) మరియు సదరు రుణగ్రహీతలు/తాకట్టుదారులు (మరణించిన) వారి అసైనీలకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9 క్రింద కాలం (ఎ)లో సూచించినట్లు, అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి, మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా www.pnbhousing.com లో ఇవ్వబడిన లింకును చూడగలరు.

రుణం నెం, రుణ గ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు(లు)/ చట్ట బద్ధమైన వారసుల పేరు (ఎ)	డిమాండ్‌చేసిన మొత్తం& తేది (బి)	స్వాధీనతా స్వభావం (సి)	తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ (డి)	రిజర్వు ధర (ఆర్‌పి)(ఇ)	ధరావత్తు (ఆర్ పి లో 10%)(ఎఫ్)	బిడ్ దాఖలు చేయు చివరి తేది (జి)	బిడ్ పెంపుదల రేటు(హెచ్)	తనిఖీ తేది & సమయం (ఐ)	వేలంతేది & సమయం (జె)	తెలిసినబాధ్యతలు /కోర్టు కేసుల ఏవైనప్పటి (కె)
HOU/HYDK/1222/1061185, [illegible] హైదరాబాద్, సంతిముల్ల అఖిలాష్ కుమార్ రెడ్డి/ సంతిముల్ల అఖిలాష్ కుమార్ రెడ్డి	రూ.6484807 తేది: 11-03-2024 నాటికి	భౌతికంగా స్వాధీనం	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.301 మరియు 302, ప్లాట్ నెం.72 73 74 75, సర్వే నెం.240/ఎ, 240/బి, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-502307.	Rs. 7591000	Rs. 759100	04.12.2024	Rs. 20000	19-11-2024, ఉ.గం.11నుండి సా.గం.5-00 వరకు	05-12-2024 మ.గం.2-00 నుండి3-00 వరకు	
NHL/HYDL/1119/755959, [illegible] హైదరాబాద్, సత్యనారాయణ వజ్రపు/ [illegible] అనురాధ/ అవర్ణ వజ్రపు/ వి.సత్యనారాయణ మరియు సిఓ.	రూ. 20464493.69 తేది:18-04-2023 నాటికి	భౌతికంగా స్వాధీనం	ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, ఎంనెం.2-2-16/బి మరియు 2-2-16/సి, అర్యాన్ టవర్స్, డిడి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500013.	Rs. 7956000	Rs. 795600	19/12/2024	Rs. 20000	04-12-2024, ఉ.గం.10నుండి సా.గం.5-00 వరకు	20-12-2024 మ.గం.2-00 నుండి 3-00 వరకు	తెలియదు
NHL/HYDL/1119/755959, [illegible] సత్యనారాయణ వజ్రపు/ వజ్రపు [illegible] అవర్ణ వజ్రపు/ వి.సత్యనారాయణ మరియు సిఓ.	రూ. 20464493.69 తేది:18-04-2023 నాటికి	లాంఛన ప్రాయంగా స్వాధీనం	ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, ఇంటి నెం.2-2-20/8/9, గోల్డెన్ టవర్స్, ఎవైట్-2, డిడి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500013, ఇండియా.	Rs. 15836000	Rs. 1583600	19/12/2024	Rs. 100000	04-12-2024, ఉ.గం.10నుండి సా.గం.5-00 వరకు	20-12-2024 మ.గం.2-00 నుండి 3-00 వరకు	తెలియదు

1) [illegible] 2) [illegible] 3) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(3) [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(2)కు [illegible] 4) ఇ-వేలం ద్వారా అమ్మకం నిర్వహించుటకు అధీకృత అధికారికి సి1 ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్, [illegible] సెక్టర్ 44, గుర్గావ్, హర్యానా, హర్యానా-122003. వెబ్‌సైట్: www.bankeauctions.com సహాయం అందిస్తుంది. [illegible] 9948562888, 9703801419/7428193766 నెంబర్లపై సంప్రదించాలి లేదా ఇ-మెయిల్: www.pnbhousing.com వద్ద సంప్రదించాలి

తేది:15-11-2024, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Tyche Industries Limited

CIN:L72200TG1998PLC029809
C-21/A,Road No 9,Film Nagar,Jubilee Hills,Hyderabad-500096

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (Un Audited)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (Unaudited)	ముగిసిన ఆరు నెలలకు 30.09.2024 (Un Audited)	ముగిసిన ఆరు నెలలకు 30.09.2023 (Un Audited)	ముగిసిన సం॥కి 31.03.2024 (Audited)
ఆపరేషన్స్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2053.57	1552.00	1603.74	3605.57	3308.84	6950.97
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	606.21	364.28	419.49	970.49	782.66	1662.86
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	536.17	364.28	419.49	900.44	782.66	1662.86
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	399.45	272.56	313.92	672.01	585.41	1224.29
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	399.45	272.56	313.92	672.01	585.41	1206.7
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1024.53	1,024.53	1,024.53	1024.53	1,024.53	1,024.53
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు						
(ఎ) బేసిక్:	3.9	2.66	3.06	6.56	5.71	11.78
(బి) డైల్యూటెడ్:	3.9	2.66	3.06	6.56	5.71	11.78

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www. bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.net పై లభించును.
2) కంపెనీ యొక్క బిజినెస్ ఆక్టివిటి సింగిల్ బిజినెస్ సెగ్మెంట్ అనగా బల్క్ డ్రగ్స్ లోపు వస్తుంది, కావున ఐఎన్‌డి ఏఎస్ 108 ఆపరేటింగ్ సెగ్మెంట్స్ యొక్క నియమాలను అనుసరించి, కంపెనీకి వర్తించదు.
3) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలను ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 నవంబర్, 2024న నిర్వహించిన వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికానికి ఫలితాల పరిమిత సమీక్ష ఆడిటర్ల రిపోర్టును సమర్పించారు.
4) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి అమ్మకలలో వరసుగా రూ.1039.13 లక్షలు మరియు రూ.2101.72 లక్షల ఎక్స్‌పోర్ట్స్ అమ్మకాలతోకలిపి ఉన్నాయి మరియు
5) గత కాలవ్యవధుల కొరకు అంకెలు అనునవి ప్రస్తుత కాలవ్యవధి అంకెలను సంబంధించి అవసరమైనచోట రీగ్రూప్ / రీ-అరెంజ్ చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2024

టైచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

RAMINFO LIMITED

raminfo IDEATE • COLLABORATE • DELIVER

Regd. Off: Unit No. 1609, 16th Floor, Orbit, Plot No. 30C, Sy. No. 83/1, Hyderabad Knowledge City, TSIIC, Raidurg, Serilingampally, Ranga Reddy, Hyderabad-500081, Telangana, India
CIN: L72200TG1994PLC017598

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	400.47	1198.90	1893.24	400.47	1198.90	1893.24
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	23.82	127.16	400.84	23.32	129.12	389.97
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	23.82	127.16	400.84	23.32	129.12	389.97
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	21.38	98.03	215.77	14.10	99.99	204.9
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	21.38	98.03	215.90	14.10	99.99	205.04
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	75.42	75.42	67.14	75.42	75.42	67.14
7.	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	4298.24	-	-	4260.65	-
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్ (రూ.లలో)	0.28	1.30	3.21	0.19	1.33	3.05
	బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.28	1.30	3.21	0.19	1.33	3.05

గమనికలు:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరించిన ఫార్మాట్ యొక్క పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.raminfo.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

తేది: 14-11-2024
ప్రదేశం: హైదరాబాద్

బోర్డు తరపున మరియు కొరకు
సం/-
ఎల్. శ్రీనాథ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 03255638

SMS LIFESCIENCES INDIA LIMITED

CIN: L74930TG2006PLC050223
Registered office : Plot.No. 19-III, Road No.71, Opp. Bharatiya Vidya Bhavan Public School, Jubilee Hills, Hyderabad-500 096. Phone.No: 040-66288888
Fax: 040-23551401, website: www.smslife.in email cs@smslife.in

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన అర్ధ సం॥కి 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,841.19	17,101.01	6,926.11
2	నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	470.40	1,534.43	165.99
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	470.40	1,534.43	165.99
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	330.03	1,039.66	(44.25)
5	మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం)	316.39	1,013.52	(43.59)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	302.33	302.33	302.33
7	ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (వార్షికం కానిది) ఎ) బేసిక్/ బి) డైల్యూటెడ్	15.46	38.60	2.24

గమనికలు: 31 మార్చ్, 2024 నాటికి రూ.17,379.09 లక్షలు

ఎ) స్టాండ్‌అలోన్ ఫలితాలు (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన అర్ధ సం॥కి 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,849.62	16,506.68	6,784.06
పన్నుకు ముందు నికర లాభం	856.04	1,809.73	477.47
పన్ను తరువాత నికర లాభం	600.83	1,246.82	311.71

బి) పై పేర్కొన్న స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 13 నవంబర్, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి మరియు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్ష రిపోర్టుకు లోబడి ఫలితాలు ఉన్నాయి.
సి) వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 మరియు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టిసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
డి) సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక/ అర్ధ వార్షిక స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై పేర్కొన్న విధంగా ఉన్నది. త్రైమాసిక/అర్ధ వార్షిక స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్:(www.bseindia.com) &ఎన్ఎస్ఇ (www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.smslife.in) పై అందుబాటులో ఉంటాయి.

Place : Hyderabad
Date : 13-11-2024

By order of the Board
for **SMS LIFESCIENCES INDIA LIMITED**
TVVSN Murthy
Managing Director
DIN: 00465198

భాస్కర్ ఆగ్రోకెమికల్స్ లిమిటెడ్

చిరునామా: గౌర ఫౌంటైన్ హెడ్, 608 సర్వే నెం.-83, పి మరియు 84 పి, హై టెక్ సిటీ, మాధాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ.
CIN:L24219TG1988PLC008331

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన 3 నెలలు మరియు 6 నెలలు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు

(Rs. In Lakhs)

క్రమ సంఖ్య	వివరాలు	3 నెలల ముగింపు 30-09-2024 ఆడిట్ కాని	3 నెలల ముగింపు 30-09-2023 ఆడిట్ కాని	6 నెలల ముగింపు 30-09-2024 ఆడిట్ కాని	సంవత్సరం ముగింపు 31-03-2024 ఆడిట్ కాబడిన
1.	కార్యకలాపాల నుండి ఆదాయం (స్థూల ఆదాయం)	3,223.734	2,955.082	4,389.336	6,664.528
2.	మొత్తం ఆదాయం	3,224.170	2,955.160	4,391.397	6,668.666
3.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) అసాధారణమైన ఐటమ్స్ మరియు పన్నులకు ముందు	455.507	441.155	220.341	265.353
4.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్నుకు ముందు, అసాధారణమైన ఐటమ్స్ తరువాత	455.507	319.255	139.125	265.353
5.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్ను మరియు అసాధారణమైన ఐటమ్స్ తరువాత	317.136	319.255	139.125	174.176
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	0.170	0.746	0.341	0.682
	ఈక్విటీ వాటా మూలధనం	519.800	519.800	519.800	519.800
7.	రిజర్వు, రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా	-	-	-	-
8.	ప్రతి షేరుపై రాబడి				
	బేసిక్	6.088	6.129	2.671	3.344
	డైల్యూటెడ్	6.088	6.129	2.671	3.344

గమనిక:
1. పై ఆర్థిక నివేదికలను ఆడిట్ కమిటీ పరిశీలించడం జరిగింది. నవంబర్13, 2024న జరిగిన సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ దీనిని ఆమోదించారు. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన 3 నెలలు మరియు 6 నెలలు ఫలితాలను మా స్టాట్యుటరీ ఆడిటర్లు పరిమితంగా పరిశీలించడం జరిగింది.
2. పైన తెలిపినది, సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రిందస్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఫైల్ చేయబడిన క్వార్టర్లీ ఫైనాన్షియల్ రెగ్యులేషన్ యొక్క సవిస్తారమైన ఫార్మెట్‌లో నుండి తీసుకోబడిన సారం మాత్రమే. 3 నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు BSE లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://www.bseindia.com) నందు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bhaskagro.com నందు అందుబాటులో కలవు.
3. ఐఎన్‌డి ఎఎస్-108 ఆపరేటింగ్ సెగ్మెంట్‌లలో నిర్వచించబడినట్లుగా 'మేనేజ్‌మెంట్ అప్రోచ్' ఆధారంగా కంపెనీవారు ప్రాథమికంగా ఆగ్రో కెమికల్స్ వాణిజ్యంలో నిమగ్నమయ్యారు మరియు మేనేజ్‌మెంట్‌వారు ఏకీకృత వ్యాపారం సెగ్మెంట్‌లో గుర్తింపబడ్డారు. కాబట్టి, సెగ్మెంట్‌వారిగా సమాచారం బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు మరియు దీనికి అనుగుణంగా, పొందుపర్చబడలేదు.
4. వ్యాపారం యొక్క కాలానుగుణ స్వభావం దృష్ట్యా, కంపెనీ ఆర్థిక ఫలితాలు త్రైమాసికం నుండి త్రైమాసికం వరకు మారుతూ ఉంటాయి.
5. ట్యాక్సేషన్ లాస్ (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్ 2019 ప్రకారం ఇతర షరతులకు అనుగుణంగా ఉన్నట్లయితే కార్పొరేట్ ట్యాక్స్ రేటు 25 శాతం నుంచి 22 శాతం మార్పు చేయవచ్చును. ఎమ్ఎటి క్రెడిట్ ఎంటైటిల్‌మెంట్ 31-03-2024నాటికి రూ.14.18 లక్షలుగా పేర్కొనబడింది. గ్రహింపబడని తరుగుదల మరియు ఎమ్ఎటి క్రెడిట్ అందుబాటును ఉపయోగించుకోవచ్చును. ఒకవేళ పాత పన్ను విధానాన్ని అనుసరించినట్లయితే కొనసాగించవచ్చును. అందుకే, కంపెనీ వారు పాత పన్ను నిబంధనలను కొనసాగించాలని నిర్ణయించడమైనది.
6. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన 3 నెలల మరియు 6 నెలల కాలానికి పెట్టుబడిదారుల నుండి వచ్చిన ఫిర్యాదులేవి బాకీ లేవు. అలాగే 30సెప్టెంబర్, 2024తో ముగిసిన 3 నెలల మరియు 6 నెలల కాలానికి కంపెనీకి ఎటువంటి ఫిర్యాదులు రాలేదు.
7. ఎక్కడైతే అవసరమై ఉన్నదో అక్కడ గత సంవత్సరం యొక్క అంకెలకు తీసుకొని రీ గ్రూప్ చేయబడినవి.

స్థలం : హైదరాబాద్
తేది : 13-11-2024

బోర్డు ఆదేశాల ప్రకారం
పి.పట్టాభి రామారావు, మేనేజింగ్ డైరెక్టర్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
రీజినల్ ఆఫీసు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్,రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003.www.hindujahousingfinanace.com

అనుబంధం 4 | స్వాధీనతా ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసుల జారీ చేయబడినవి. రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది. చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలమేరకు తగిన సమయంలో సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించదమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరుపదలచిన వారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి దిగువ పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/లాన్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	1) శ్రీ రాఘవరెడ్డి కొలను... రుణగ్రహీత, 2) శ్రీ. రాజిరెడ్డి కొలను ..... సహ-రుణగ్రహీత., ఇద్దరి నివాసం:- ప్లాట్ నెం: 23,24., బాలాజీ ఎన్‌క్లేవ్, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్, మేడిపల్లి, రంగారెడ్డి, తెలంగాణ -500098. LAN: AP/HDB/MBNR/A000000019 & AP/HDB/LBNG/A000000265	23/08/2024 & రూ.16,64,513/- (రూపాయిలు పదహారు లక్షల, అరవై నాలుగు వేల, ఐదు వందల పదమూడు మాత్రమే)	12/11/2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి):-ప్లాట్ నెం: 25 మొత్తం, సర్వే నెం.145లో, విస్తీర్ణం 408 చ.గజాలు లేదా 341.08 చ.మీటర్లు, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్నది, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: 20' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.26, తూర్పు: 25' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 29& 30., ఫ్లాట్ యొక్క ఆస్తి షెడ్యూల్:- ఫ్లాట్ నెం. 202 రెసిడెన్షియల్ మొత్తం, రెండో అంతస్తులో, "తిరుమల రెసిడెన్సీ" యొక్క 1135 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది, కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియాతో కలిపి, అవిభాజ్య భూమిలో వాటా 28 చ.గజాలు లేదా 23.40 చ.మీటర్లు, మొత్తం విస్తీర్ణం : 408 చ.గజాల నుండి, ప్లాట్ నెం.25పైన, సర్వే నెం. 145లో, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్నది, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: 4' వెడల్పు కారిడార్ & ఫ్లాట్ నెం. 203, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఫ్లాట్ నెం.201, పడమర: ఓపెన్ టు స్కై		
2	1) శ్రీ. కాసరమోని నగేశ్ ... రుణగ్రహీత, 2) శ్రీమతి. కాసరమోని పద్మమ్మ, 3) శ్రీ. కాసరమోని మల్లయ్య .... సహ-రుణగ్రహీత, అందరి నివాసం:- ఇంటి నెం:5-6, రాయిపోలు, కెవి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం, తెలంగాణ -501508., LAN: AP/HDB/HYDB/A000000308	23/08/2024 & రూ.11,57,009/- (రూపాయిలు పదకొండు లక్షల, యాభై ఏడు వేల, తొమ్మిది మాత్రమే)	12/11/2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): ఇంటి నెం.10-12 కలిగిన నిర్మాణం మొత్తం మరియు భాగం, ప్లాట్ నెం. 21పార్ట్ పైన, విస్తీర్ణం : 33చ.గజాలు, ప్లాట్ నెం. 29 పార్ట్, విస్తీర్ణం: 46 చ.గజాలు, ప్లాట్ నెం. 31 పార్ట్, విస్తీర్ణం: 86 చ.గజాలు & ప్లాట్ నెం. 30 పార్ట్, విస్తీర్ణం : 5 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం : 170చ.గజాలు లేదా 142.137 చ.మీటర్లకు సమానం, మరియు ప్లింత్ ఏరియా : 635.25 చ.అడుగులు, ఆర్.సి.సి.తో, సర్వే నెం.457/అ పార్ట్ లో, రాయిపోలు గ్రామం వద్ద ఉన్నది, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, రాయిపోలు గ్రామపంచాయతీ క్రింద, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా : ఇబ్రహీంపట్నం మరియు సరిహద్దులు:- ఉత్తరం: హెచ్.అర్జున్ యొక్క ఇల్లు,దక్షిణం: ఎ.బలయ్య యొక్క ఇల్లు, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: వెండర్ యొక్క ఇల్లు.		
3	1) శ్రీ. ఖాజామొహినుద్దీన్ మహ్మద్ ... రుణగ్రహీత, 2) షైతియా బేగమ్ మహ్మద్ .... సహ-రుణగ్రహీత, ఇద్దరి నివాసం:- ఇంటి నెం:4-27/ఎ, మల్లంపేట, బాచుపల్లి, కెవి రంగారెడ్డి, టిఎస్., మల్లంపేట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా -500090., LAN: AP/HDB/GCBL/A000000103	15/07/2024 & రూ.9,28,902/- (రూపాయిలు తొమ్మిది లక్షల, ఇరవై ఎనిమిది వేల, తొమ్మిది వందల రెండు మాత్రమే)	12/11/2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): ఇంటి నెం.4-27/ఎ మొత్తం, ఓపెన్ ల్యాండ్‌పై నిర్మించినది, విస్తీర్ణం : 83చ.గజాలు, గ్రామకంఠం లోపల (ఇంటి నెం. 4-27/ఎ పక్కన), మల్లంపేట గ్రామం గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, ఖుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా., మరియు సరిహద్దులు:- ఉత్తరం: 15.0' వెడల్పు రోడ్, దక్షిణం: 5'-0 లేన్ మరియు ఎస్.జీతయ్య యొక్క భూమి, తూర్పు: ఎం.నర్సింగ్‌రావు యొక్క భూమి, పడమర: ఎం.కృష్ణ యొక్క ఇల్లు.		
4	1) శ్రీ. సైదులు పి ... రుణగ్రహీత, 2) శ్రీమతి. లక్ష్మమ్మ పి .... సహ-రుణగ్రహీత, ఇద్దరి నివాసం:- ప్లాట్ నెం:28, బాబూ జగ్జీవన్‌రామ్ కాలనీ, అన్మగల్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505, హయత్‌నగర్,బాబూ జగ్జీవన్‌రామ్ కాలనీ, అన్మగల్, మెట్రో, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-501505., LAN: AP/HDB/HYDB/A000000226 & CO/CPC/CPOF/A000000601	23/08/2024 & రూ.11,84,470/- (రూపాయిలు పదకొండు లక్షల, ఎనభై నాలుగు వేల, నాలుగు వందల డెబ్బై మాత్రమే)	12/11/2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): ప్లాట్ నెం.4 దక్షిణ భాగం కలిగియున్న భూమి మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 58చ.గజాలు లేదా 48.49 చ.మీటర్లు, సర్వే నెం.17లో, మునుగనూరు గ్రామం వద్ద ఉన్నది, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, మునుగనూరు గ్రామ పంచాయతీ క్రింద, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా : వనస్థలిపురం,మరియు సరిహద్దులు:- ఉత్తరం: ప్లాట్ నెం.4 ఉత్తర భాగం, దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్, పొరుగువారి లేఅవుట్‌లో మరియు పొరుగువారి భూమి, తూర్పు : ప్లాట్ నెం. 5, పడమర: ప్లాట్ నెం.3.		

తేది: 15.11.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

బీఆర్ఎస్‌ను బద్నాం చేసే కుట్ర

- ప్రభుత్వం ఆడిన నాటకంలో రైతులు బలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- సంబంధం లేని వారిని అరెస్టు చేశారంటూ బాధితుల ఆవేదన



నవతెలంగాణ-పరిగి

ప్రభుత్వం ఆడిన నాటకంలో రైతులు బలి అవుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. లగచర్ల ఘటనలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే కుట్ర జరుగుతోందన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి సబ్ జైలులో ఉన్న లగచర్ల దాడి రిమాండ్ నిందితులను ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్‌రెడ్డి, మెతుకు ఆనంద్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల కుటుంబాలతో మాట్లాడి, ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తమ వారిని అక్రమంగా అరెస్టు చేశారని, తమకు, ఆ గొడవకు ఎలాంటి సంబంధమూ లేదని, న్యాయం చేయాలని.. బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయంతోనే ఈ ఘటన జరిగిందన్నారు. సంబంధం లేని వారిని అరెస్టు చేశారని ఆరోపించారు. 55 మందిని అదుపులోకి తీసుకుని అందులో బీఆర్ఎస్‌కు చెందిన వారిని మాత్రమే రిమాండ్‌కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన వారిని వదిలేశారని ఆరోపించారు. రైతులకు భరోసా కల్పించాల్సింది పోయి భూ సేకరణను డైవర్ట్ చేస్తూ రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. గతంలో కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు భూసేకరణ చేస్తే అక్కడున్న భూములు పాడవుతాయని, కాలుష్యం అవుతుందని, ఫార్మాకు భూములు ఇవ్వకూడదని, ఫార్మా సిటీకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చారని విమర్శించారు. దాడికి సంబంధం లేని మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని కూడా ఇందులో ఇరికించారన్నారు. ఏదో విధంగా కేటీఆర్‌ను కూడా ఇందులో ఇరికించాలని ప్రభుత్వ పెద్దలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నాలుగుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపారు. ఎంతమందిని జైలుకు పంపినా, ఇబ్బంది పెట్టినా బీఆర్ఎస్ పార్టీ ప్రజల గొంతుకై ప్రశ్నిస్తుందన్నారు. భూ సేకరణ చేసేటప్పుడు రైతులతో మాట్లాడి ఒప్పించి తీసుకోవాలన్నారు. లగచర్ల బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, అరెస్టు అయిన వారికి తమ లీగల్ సెల్ ద్వారా బెయిల్ వచ్చేలా కృషి చేస్తామని భరోసానిచ్చారు.

డీపీఆర్ ప్రకటించాకే బాధితులను తరలించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసేందుకు ఎందుకు అనుమతులిస్తున్నదని ప్రశ్నించారు. పొల్యూషన్‌కు భయపడి ప్రపంచ దేశాలు ఫార్మా రంగాన్ని వద్దనుకుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రంలో వాటికి ఎందుకు పెద్దపీట వేస్తున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలిస్తే వారు 21 హక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఉద్విగ్నమైన పరిస్థితుల్లో ప్రజలతో సంప్రదింపులు జరిపి ఒప్పించాల్సిన బాధ్యత పాలకులదేనని స్పష్టం చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ ఏ ప్రాజెక్ట్ చేపట్టాలనుకున్నా ముందుగా డిటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రకటించాలని అన్నారు. అలాంటిదేమి లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం మూసీ విషయంలో తొందరపాటు చర్యలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. సర్కార్ చర్యల వల్ల నిర్వాసితులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. మూసీ విషయంలో బాధితులెవరు? నిందితులెవరు అనే విషయాన్ని తేల్చాల్సిన అవసరముందని సర్కార్‌కు సూచించారు. బతకడం కోసం ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకున్న వారు నిందితులు ఎన్నటికీ కారని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, ఇతర ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన పరిధిని నిర్ధారించే యంత్రాంగం లేక పోవడం వల్ల మధ్యతరగతి ప్రజలు మోసపోతున్నారని గుర్తు చేశారు. నిర్వాసితులు ఇప్పుడున్న దాని కంటే మెరుగైన జీవనాన్ని అందిస్తామంటే స్వయంగా తరలిపోతారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మూసీ కాలుష్యానికి కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ అందరూ బాధ్యులేనని స్పష్టం చేశారు. హైదరాబాద్ జల వ్యవస్థను పునరుద్ధరించాలనే రేవంత్‌రెడ్డి నిర్ణయం సరైనదే అయినప్పటికీ దాన్ని ఆచరించే పద్ధతి సరిగ్గా లేదని అన్నారు. ఎవరు మాట్లాడితే వారిపై బుల్డోజర్లు నడిపిస్తా అనడం సరికాదని పేర్కొన్నారు.

ప్రజలతో క్షేత్రస్థాయిలో సంప్రదింపులు జరిపిన తర్వాతే ముందుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణలో 60 శాతం మంది ప్రజలు నగరాల్లో నివసిస్తున్నారనీ, రైటూ సిటీ అనే నినాదాన్ని అందిపుచ్చు కోవాలని అన్నారు. పునరుద్ధరణ పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లను కూల్చడం సరికాదనీ, వ్యర్థాలను శుద్ధిచేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. మూసీ పునరుజ్జీవనానికి తమ పార్టీ సమ్మతమే అయినప్పటికీ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా ఊరుకోబోమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సమావేశం చివర్లో పార్టీ వైఖరిని ఏక వాక్యంలో చెప్పారు. పలువురు మూసీ, హైడ్రా బాధితులు తమ గోడును ఈ సందర్భంగా వెల్లబోసుకున్నారు. సెమినార్లో వ్యక్తమైన అభిప్రాయాలతో పాటు, క్షేత్రస్థాయి లో పర్యటించి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పల్లా వెంకటరెడ్డి, బాలమల్లేష్, బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ఎస్ఐ, కానిస్టేబుల్

- స్టేషన్ బెయిల్ కోసం రూ.10 వేల లంచం



నవతెలంగాణ-లింగంపేట్

స్టేషన్ బెయిల్ కోసం రూ.10 వేల లంచం తీసుకుంటుండగా.. లింగంపేట్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌ను, కానిస్టేబుల్ రామస్వామిని గురువారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ నిజామాబాద్ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తిపై గతంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ అరుణ్‌కుమార్, కానిస్టేబుల్ రామస్వామి డబ్బులు డిమాండ్ చేశారు. అందుకు ఇష్టపడని బాధితుడు.. ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి పోలీస్ స్టేషన్లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు వారిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులను హైదరాబాద్ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు నగేష్, వేణు కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మూడు నెలల కిందటే బదిలీపై రాక

మూడు నెలల కిందటే సిద్దిపేట కమిషన్ పరిధిలో పీఆర్‌లో ఉన్న ఎస్ఐ అరుణ్ కుమార్ బదిలీపై లింగంపేట్‌కి వచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా పేకాట రాయులను పట్టుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు స్థానిక పోలీసులకు అప్పగించారు. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్టు ప్రచారం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పలువురు స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి రోడ్డుపై ఆందోళన చేపట్టినట్టు తెలిసింది. కాగా లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటి వరకు ముగ్గురు ఎస్ఐలను ఏసీబీ అధికారులు పట్టుకోవడం గమనార్హం.

కొనబోతే బెదురు...తినబోతే అదురు

ఆకాశాన్నంటుతున్న వంట నూనెల ధరలు

అధిక వర్షాలు, దిగుమతులు తగ్గడమే కారణం

- నెల రోజుల్లో లీటర్‌కు రూ.30 నుంచి 40 పెరుగుదల
- క్రమంగా తగ్గుతున్న నూనె గింజల సాగు
- ప్రోత్సాహం లేక ఆసక్తి చూపని రైతన్న
- బియ్యం, కూరగాయల ధరలూ పైపైకి
- సామాన్యులపై మోయలేని భారం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పెరుగుతున్న వంట నూనెల ధరలు వినియోగదారులకు బిగ్‌షాక్ ఇస్తున్నాయి. పెరిగిన ధరలతో వినియోగదారుడి పరిస్థితి 'కొనబోతే బెదురు...తినాలంటే అదురు' అనేలా తయారైంది. గత కొంత కాలంగా స్థిరంగా ఉన్న నూనెల ధరలు ఉన్నట్టుండి పెరగడం పట్ల వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. వంట నూనెలతోపాటు పప్పులు, బియ్యం, కూరగాయల ధరలూ ఆకాశానికి నిచ్చెనలే స్తున్నాయి. ఈ నేపథ్యంలో ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నియంత్రణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తమవుతున్నది. కేంద్ర ప్రభుత్వమే ముడి, రిఫైన్డ్ వంట నూనెలపై 20 శాతం దిగుమతి సుంకం పెంచింది. దీంతో వ్యాపార వర్గాలు ఇతర దేశాల నుంచి వంట నూనెలను దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించాయి. ఈ పరిణామంతో వినియోగానికి సరిపడినంత వంట నూనెలు రావడం లేదు. దీంతో లీటర్ వంట నూనె ధర రూ 30 నుంచి రూ. 40 వరకు పెరిగింది. సన్‌ఫ్లవర్ లీటర్‌కు రూ.115 నుంచి రూ.140 వరకు, పామాయిల్ ధర లీటర్‌కు రూ. 115 నుంచి రూ.125కు చేరుకుంది. మధ్యవర్తులు, డిస్ట్రిబ్యూటర్లు పది లీటర్ల నూనె డబ్బాను రూ 1300 నుంచి రూ.2000కు పెంచినట్టు వినియోగదారులు వాపోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో కురిసిన అధిక వర్షాలకు నూనె గింజల పంటలు దెబ్బతిని ఉత్పత్తికి నోచుకోవడం లేదు. వంటనూనెల వ్యాపారులు నో స్టాక్ బోర్డులు పెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. వీటన్నింటి కారణంగా వంట నూనెల ధరలకు రెక్కలొచ్చాయి. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న కుటుంబానికి నెలకు మూడు లేదా నాలుగు లీటర్ల నూనె పడుతున్నది. పెరిగిన ధరల ప్రకారం లీటర్‌కు రూ. 30 పెరిగితే నాలుగు లీటర్లకు రూ.120 అవుతున్నది. ఈలెక్క ప్రకారం నూనె ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే ఏడాదికి రూ. 1440ల అదనపు భారం పడుతున్నది.

మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖలకు బాధ్యత లేదా?

నిత్యావసర వస్తువుల ధరలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ధరలు ఎంత పెంచినా అడిగే వారే లేరు. వ్యాపారులు ఇష్టమొచ్చినంత ధరను పెంచుకోవచ్చు. డిమాండ్, సప్లరు ఆధారంగా కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుకోవచ్చు. ఈ విషయంలో మార్కెటింగ్ శాఖ తమకేమీ సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నది. కేవలం పండిన పంటను కొనడం, అమ్మడం తప్ప మార్కెట్లో ధరల పరిస్థితులను పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి ఎంత? ఎన్ని క్వింటాళ్ల బియ్యం అవసరం? కూరగాయల ఉత్పత్తి ఎంత? పప్పులు, నూనె గింజల ఉత్పత్తి ఎంత? రాష్ట్రానికి ఏదీ ఎంత అవసరముంది? ఇంకా ఎంత ఉత్పత్తి కావాల్సి ఉంది? ఇలాంటి లెక్కలు ప్రభుత్వాలు తీయడం లేదు. పౌరసరఫరాల శాఖ గత పదేండ్లుగా కేవలం బియ్యం సరఫరా చేసే సంస్థగా మారింది. పప్పులు, వంట నూనెలు, కూరగాయల పంపిణీ విషయంలో తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. దీంతో వ్యాపారులకు కాసుల పంట పండుతున్నది.

ప్రజల ఆదాయాలేమో గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా ఉన్నాయి. పెరుగుతున్న ధరల భారం సామాన్య, మధ్య తరగతి వర్గాలను తీవ్రంగా కుంగదీస్తున్నాయి.

నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహమేది?

రాష్ట్రంలో కోటి 50 ఎకరాల సాగు భూమి ఉన్నట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. అందులో కోటి 20 ఎకరాల్లో వరి, పత్తి సాగవుతున్నది. ఇంకా మిగిలింది 30 లక్షల ఎకరాలే. మొక్కజొన్న, జొన్న, పప్పులు, పండ్లు, కూరగాయల తోటలు పోను మిగిలిన నేలల్లో వంట నూనెలు సాగవుతున్నాయి. పల్లీలు, సన్‌ఫ్లవర్, నువ్వులు, ఆముదాలు, కుసుమ, పామాయిల్ నుంచి వంట నూనెలు ఉత్పత్తి అవుతాయి. కుసుమ, ఆదాముల పంట దాదాపు కనుమరుగైనట్టు కనిపిస్తున్నది.

సన్‌ఫ్లవర్, నువ్వులు చాలా స్వల్పంగా సాగవుతున్నాయి. అయితే వానాకాలం నూనె గింజల పంట సాగుకు అనుకూలంగా ఉండదు. కేవలం యాసంగి సీజన్‌లో మాత్రమే ఆ పంటలకు వాతావరణం అనువుగా ఉంటుంది. కానీ వరి సాగు విస్తరించడంతో నూనె గింజల పంటల సాగు విస్తీర్ణం తగ్గి పోయింది. ఫలితంగా దాని ప్రభావం వంట నూనెల ధరలపై పడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా పంటలకు ఎలాంటి ప్రోత్సాహకాలు ప్రకటించక పోవడంతో రైతులు వాణిజ్య పంటలు, వరి ధాన్యం వైపు మొగ్గు చూపుతున్నారు.

ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవించాలి



- అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట

సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవించాలని, అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ గురుకుల పాఠశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న గర్ల్స్ పదో జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో గురువారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు, విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు అని చెప్పారు. బాలికలు ఎందులోనూ బాలురకు తీసిపోవద్దని సూచించారు. అధైర్యం, అభద్రతకు గురికాకూడదని, నమ్మకంతో అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములు సహజ మని, క్రీడలను స్పోర్టివ్‌గా తీసుకోవాలని చెప్పారు. మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాధన చేయాలన్నారు. ఇప్పుడు చదువుల్లో పడి క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యతో పాటు కల్చర్, స్పోర్ట్స్ కూడా చాలా ముఖ్యమని, ప్రతి విద్యార్థీ తమకు నచ్చిన ఆటలు ఆడాలని చెప్పారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారన్నారు. పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఒత్తిడిని తట్టుకునే శక్తిని, లీడర్‌షిప్ క్వాలిటీస్‌ను సంపాదించుకోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో జీవన విధానంలో ఇవి చాలా అవసరమన్నారు. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠ్య పుస్తకాలతోపాటు చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా చదవాలని సూచించారు. ప్రతి స్కూల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, అన్ని బుక్స్ అందజేస్తామని అన్నారు. ప్రతి స్టూడెంట్ లైబ్రరీకి వెళ్లాలని, మీకు నచ్చిన పుస్తకం చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని అన్నారు. మీరు ఎదిగిన తర్వాత సమాజానికి మీ వంతు సాయం చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.

కబడ్డీ ఆడిన మంత్రి



ఇస్నాపూర్, వికారాబాద్ పాఠశాలల క్రీడాకారులకు కబడ్డీ పోటీని మంత్రి ప్రారంభించారు. ఇరుజట్లతో కలిసి కబడ్డీ ఆట ఆడారు. విద్యార్థులను ఉత్సాహపరిచారు. అంతకుముందు విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా విభాగాల్లో విద్యార్థినులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం శాఖ గ్రంథాలయాన్ని మంత్రి పరిశీలించారు. కేజీబీవీ, నర్సింగ్ కాలేజీ పనులను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, గురుకుల పాఠశాలల స్టేట్ ఆఫీసర్ భీమయ్య, జోగిపేట ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎం.జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, తహసీల్దార్ విష్ణు సాగర్, కమిషనర్ తిరుపతి, అందోల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సద్గుణ మేరీ గ్రేస్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి గణపతి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- హనుమకొండలో 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమాజ మార్పులో, జీవితాన్ని తీర్చిదిద్దడంలో పుస్తకం ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తక పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో గురువారం ఏ టు జెడ్ మెడికల్ షాప్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమవుతుందన్నారు. పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని తెలిపారు. 'నవతెలంగాణ' బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ.. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల చివరి వరకు 10 శాతం నుంచి 50 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు ధరలతో పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, 'నవతెలంగాణ' ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్, బ్రాంచ్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు లింగయ్య, మంద సంపత్, భాను నాయక్, బొచ్చు రవి, సతీష్, నవతెలంగాణ హన్మకొండ చౌరస్తా రిపోర్టర్ మంద రాజేష్‌గౌడ్, అఖిల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌ను సందర్శించిన కేంద్ర సహాయమంత్రి



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని ఐఐటిహెచ్‌ను కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందర్, మెదక్ ఎంపీ రఘునదన్‌రావు గురువారం సందర్శించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికసిత భారత్ 2047 వైపుగా దేశాన్ని తీర్చిదిద్దడంలో ఐఐటీ హైదరాబాద్ ఒక ప్రముఖ సంస్థగా మారుతుందన్నారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి స్వాగత ఉపన్యాసం చేయగా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ విజయాలు, వికసిత భారత్ లక్ష్యాలపై భారత ప్రభుత్వ కృషిని ప్రస్తావించారు. ఐఐటీ హైదరాబాద్ ప్రగతిని ప్రశంసిస్తూ వసతులతోపాటు మేధోశక్తి, ఆరోగ్యాన్ని అందించగలదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిలో ఐఐటీ హైదరాబాద్ వికసిత భారత్ 2047కి కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్ఞాన తెలంగాణగా చేయడమే లక్ష్యం



- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్
- అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాష్ట్రాన్ని జ్ఞాన తెలంగాణగా అభివృద్ధి చేయడమే గ్రంథాలయాల లక్ష్యమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో అధికారులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో సుమారు ఆరు లక్షల పుస్తకాలు పాఠకుల సౌలభ్యం కోసం అందుబాటులో పెట్టామని వివరించారు. వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయం, అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాలలో పాఠకుల డిమాండ్ మేరకు అదనపు పుస్తకాలు పెడతామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పాఠకుల డిమాండ్ మేరకు అదనపు పుస్తకాలను తీసుకొస్తామన్నారు.

రాష్ట్రంలో 600 గ్రంథాలయాలు ఉన్నాయని, వాటి సంఖ్యను 1000కు పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులను ఆహ్వానించినట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఆయా మున్సిపాలిటీల్లో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన 8 శాతం సెస్ (పన్ను) పెండింగ్‌లో ఉందని, దాన్ని సత్వరమే మంజూరు చేస్తే గ్రంథాలయాలను పటిష్టం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. జిల్లాల వారీగా ఉన్న గ్రంథాలయాల ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. జాతీయస్థాయిలో నీట్, ఐఏఎస్, ఐపీఎస్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల సౌలభ్యం కోసం అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. వారోత్సవాల కార్యక్రమాలు ఈనెల 20 వరకు కొనసాగ నున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర గ్రంథాలయం ఉపసంచాలకులు జి.హరిశంకర్, సాహసంచాలకులు నరసింహ, అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం చీఫ్ లైబ్రేరియన్ పీజీవి రాణి, గెజిటెడ్ లైబ్రరీ అపర్ణ, గ్రేడ్ వన్ ఆఫీసర్ కేసరి హనుమాన్, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లక్ష్యాల కోసం భౌతికదాడులు దుర్మార్గం

- ఉద్యోగులపై దాడి చేసిన వారిని శిక్షించాలి : ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ శ్రీనివాసరావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలకు సేవ చేసే ఉద్యోగులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమని తెలంగాణ ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. రాజకీయ లక్ష్యాల కోసం ఉద్యోగులపై భౌతికదాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు, సిబ్బంది మీద జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ, ట్రెసా ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన జిల్లాలో ఒకటైన వికారాబాద్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తే భౌతిక దాడులకు దిగటం ప్రజలకు, యువతను అభివృద్ధికి దూరం చేసే ప్రయత్నమని అన్నారు. దాడికి పాల్పడిన వారిపైనే కాకుండా తెరవెనుక ఉండి రెచ్చగొట్టిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఉద్యోగ జేఏసీ కోచైర్మెన్ వంగ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరళ్లు ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు చంద్రమోహన్, కస్తూరి వెంకటేశ్వర్లు, బి శ్యామ్, గౌతంకుమార్, పి మధుసూదన్‌రెడ్డి, గోల్కొండ సతీశ్, ముత్యాల సత్యనారాయణగౌడ్, జి జ్ఞానేశ్వర్, కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఎంజులారెడ్డి, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసం నుంచి ఖాతాదారున్ని రక్షించిన ఎస్‌బీఐ



- రూ.4.20 లక్షల బదిలీ నిలుపుదల
- మహబూబ్‌నగర్‌లో ఘటన

హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సిబ్బంది సైబర్ నేరగాడి నుంచి తమ ఖాతాదారున్ని చాకచక్యంగా బయటపడేశారు. మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ శాఖలో డిజిటల్ అరెస్టుకు గురైన ఖాతాదారున్ని ఆ బ్రాంచ్ సీనియర్ అసోసియేట్ ఎం అనిత కాపాడారు. ఎస్‌బిఐ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ ఎజీఎం జి రామక్రిష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 11 గంటలకు ఓ ఖాతాదారు వచ్చి తన ఖాతాలోంచి రూ.4.20 లక్షలు ఆర్‌టిజిఎస్ ద్వారా ఇతరులకు బదిలీ చేయాలని కోరారు. ఆందోళనగా ఉన్న ఖాతాదారున్ని అనుమానంతో అనిత ఎందుకోసమని అడగ్గా.. సమాధానం చెప్పలేక తడబడ్డారు. ఆయన్ను వెంటనే ఆ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శుష్మ ఇండ్ల వద్దకు తీసుకెళ్లారు. భయాందోళనలో ఉన్న కస్టమర్‌ను కూర్చోమని.. ప్రశాంతంగా ఉండాలని కోరారు. కస్టమర్ సరిగ్గా మాట్లాడలేక తన చొక్కా జేబులో ఉంచిన మొబైల్ వైపు చూపుతు సంకేతాలు ఇచ్చారు. దాంతో ఈ లావాదేవీలో ఏదో తప్పు జరుగుతోందని చీఫ్ మేనేజర్ గుర్తించి.. విచారణలో కస్టమర్ డిజిటల్ అరెస్ట్ స్కామ్ (వాట్సాప్ వీడియో ద్వారా) బాధితుడని స్పష్టమయ్యింది. కెవైసి డాక్యూమెంట్లను సమర్పించాలని మేనేజర్ వినియోగదారుడికి సూచించారు. ఇంతలో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం.. వారు 10 నిమిషాల్లోనే రావడంతో మోసపూరిత లావాదేవీ నుంచి తమ ఖాతాదారున్ని రక్షించారు. దీంతో తాను కష్టపడి సంపాదించిన డబ్బును ఆదా చేసిన బ్యాంక్ సిబ్బందికి ఖాతాదారుడు ధన్యవాదాలు తెలిపారు. అనుమానస్పద లావాదేవీలు, మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి.




అనుమతి లేని మెడికల్ షాప్ సీజ్

- నకిలీ వైద్యుల నుంచి మందులు స్వాధీనం
- ఆహారోత్పత్తుల పేరుతో ఔషధాల అమ్మకం
- తప్పుడు ప్రకటనలతో మోసం
- డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో వెల్లడైన అక్రమాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్ కంట్రోల్ అధికారులు గత కొంత కాలంగా నిర్వహిస్తున్న దాడుల్లో ప్రతి రోజు రకరకాల అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. అనుమతి లేని మెడికల్ షాపులు, అర్హత లేని వ్యక్తుల వద్ద ఔషధాల నిల్వలు, ఆహారోత్పత్తుల పేరుతో అనుమతి తీసుకుని ఫలానా రోగానికి చికిత్సకు పని చేస్తుందంటూ అమ్మకాలు, రకరకాల రోగాలను నయం చేస్తాయంటూ ఆయుర్వేదిక్, అల్లోపతిక్ మెడిసిన్ల అమ్మకాలు .... ఇలా రకరకాల మోసాలు బయటపడుతున్నాయి. డ్రగ్ కంట్రోల్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దాడులు నాసీరకం, నకిలీ మందులను పూర్తిగా అరికట్టేంత వరకు కొనసాగుతాయని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి స్పష్టం చేశారు. మందుల తయారీ (నార్కొటిక్ డ్రగ్స్, సైకోట్రాపిక్, సబ్ స్టాన్సెస్) వంటివి నివాసిత ప్రాంతాల్లో లేదా పారిశ్రామిక ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 1800 599 6969 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయొచ్చని సూచించారు.

తాజా దాడుల్లో హైదరాబాద్ చార్మినార్ వద్ద నూర్‌ఖాన్ బజార్‌లోని ఒక మెడికల్ షాప్‌ను డ్రగ్ లైసెన్స్ లేదని గుర్తించారు. కోమటివాడిలోని ఈ మెడికల్ షాపులో యాంటీబయాటిక్స్‌తో సహా 23 రకాల ఔషధాలను (రూ.18 వేల విలువ కలిగినవి) స్వాధీనం చేసుకున్నారు. మెడికల్ షాపును సీజ్ చేసి ఔషధాల నమూనాలను పరీక్షలకు పంపించారు. కేసు నమోదు చేసిన అధికారులు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

తమను తాము రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్ఎంపీ)లుగా చెప్పుకుంటూ అవసరమైన అర్హతలు లేకుండానే మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్న ఇద్దరు నకిలీల క్లినిక్ లపై అధికారులు దాడులు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ గ్రామం, చింతల్ పి.రవీంద్రన్ నిర్వహిస్తున్న క్లినిక్‌పై దాడి చేసిన అధికారులు 22 రకాల ఔషధాలను, అదే విధంగా సంగారెడ్డి జిల్లా ఫసల్ వాడిలో దేవసోత్ గోపాల్ నిర్వహిస్తున్న జెమినీ క్లినిక్‌పై దాడి చేసి 21 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, యాంటీ అల్సర్ డ్రగ్స్, కాఫ్ సిరప్స్, యాంటీ డయాబెటిక్స్ తదితర రకాలున్నట్టు అధికారులు వివరించారు.

వీటిలో కొన్ని ఔషధాలు ఇష్టానుసారంగా వాడితే ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తాయని అధికారులు హెచ్చరించారు. స్టెరాయిడ్స్‌తో హార్మోన్ల బ్యాలెన్స్ తప్పడం, కండరాలు, ఎముకల బలహీనత, కార్డియో వాస్క్యులర్ సమస్యలు, మానసికంగా ప్రభావం చూపిస్తాయని తెలిపారు. వీరిద్దరి నుంచి రూ.40 వేల విలువైన ఔషధాలు స్వాధీనం చేసుకుని నమూనాలను పరీక్షలకు పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆహారోత్పత్తుల కోసమంటూ ఫుడ్ లైసెన్స్ తీసుకుని చికిత్సకు ఉపయోగపడతాయంటూ అమ్ముతున్న సప్లిమెంట్లను వరంగల్ జిల్లాలో పట్టుకున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని లక్రా పాలీటెక్స్ తయారు చేస్తున్న థియోగెట్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ లైసెన్స్ లేకుండా అమ్మడం నేరమని అధికారులు తెలిపారు.

లెప్రసీ, డయాబెటీస్, బ్లడ్ ప్రెషర్, యూరినరీ స్టోన్స్‌కు చికిత్స అంటూ లేబుళ్లపై తప్పుడు ప్రకటనలు కలిగిన ఆయుర్వేదిక్, అల్లోపతిక్ మందులను మేడ్చల్-మల్కాజిగిరి, భూపాలపల్లి జిల్లాల్లో పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో చేసిన దాడుల్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట్‌లోని ఆరోగ్య రామ హెర్బల్స్ తయారు చేసిన పొడపత్రి చూర్ణం (ఆయుర్వేదిక్ మెడిసిన్) ను కొంపల్లిలో లెప్రసీ, డయాబెటీస్‌కు చికిత్స అంటూ తప్పుడు ప్రకటనలు చేసి అమ్ముతున్నట్టు గుర్తించారు. అదే తయారీ సంస్థ బ్లడ్ ప్రెషర్ చికిత్సకంటూ తయారు చేసిన అర్జున చూర్ణంను కూడా కొంపల్లిలో పట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లాలో హిమాచల్‌ప్రదేశ్‌లోని బయోకోర్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ యూరినరీ స్టోన్స్‌కు చికిత్స కోసమంటూ తయారు చేసిన అబిస్టోన్-బి6 సిరప్ (అల్లోపతిక్ మెడిసిన్) ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

SSPDL LIMITED

SSPDL Limited — *Building the big picture*

(CIN: L70100TG1994PLC018540)
Regd. Office : 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No. 10, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2024 (₹ .in Lakhs)

Particulars	Standalone						Consolidated					
	For the Quarter Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Half Year Ended	For the Half Year Ended	For the Year Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Quarter Ended	For the Half Year Ended	For the Half Year Ended	For the Year Ended
	30-09-2024	30-06-2024	30-09-2023	30-09-2024	30-09-2023	31-03-2024	30-09-2024	30-06-2024	30-09-2023	30-09-2024	30-09-2023	31-03-2024
	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
Total income from operations (net)	164.21	60.07	688.42	224.29	1,679.80	2,658.15	164.40	60.07	688.42	224.48	1,679.80	2,658.05
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	(83.25)	(90.63)	(185.11)	(173.86)	(301.84)	(281.16)	(83.08)	(104.15)	(186.32)	(187.21)	(303.59)	(283.75)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	(83.25)	(90.63)	(185.11)	(173.86)	(301.84)	(281.16)	(83.08)	(104.15)	(186.32)	(187.21)	(303.59)	(283.75)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	(83.25)	(90.63)	(185.11)	(173.86)	(301.84)	(281.16)	(83.08)	(104.15)	(186.32)	(187.21)	(303.59)	(283.75)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(83.25)	(90.63)	(185.11)	(173.86)	(301.84)	(281.16)	(83.08)	(104.15)	(186.32)	(187.21)	(303.59)	(283.75)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	-	-	(1,343.44)	-	-	-	-	-	(896.05)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹ 10/- each)												
Basic	(0.64)	(0.70)	(1.43)	(1.34)	(2.33)	(2.17)	(0.64)	(0.81)	(1.44)	(1.45)	(2.35)	(2.19)
Diluted	(0.64)	(0.70)	(1.43)	(1.34)	(2.33)	(2.17)	(0.64)	(0.81)	(1.44)	(1.45)	(2.35)	(2.19)

Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website **www.bseindia.com** and company's website **www.sspdl.com.**

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meeting held on 14th of November, 2024 and the financial results for the quarter and half year ended September 30, 2024 have been reviewed by the Statutory Auditors of the Company.
2. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For **SSPDL LIMITED**
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 14.11.2024

Ramky Infrastructure Limited

CIN: L74210TG1994PLC017356
Regd. Office: 15th Floor, Ramky Grandiose, Sy. 136/2 & 4, Gachibowli, Hyderabad - 500032 **Ph:** 040 - 23015000 **Fax:** 040-23015100; **website:** www.ramkyinfrastructure.com; **E-mail:** secr@ramky.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో షేర్ డేటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సం॥నికి		ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సం॥నికి		ముగిసిన సంవత్సరానికి
		30.09.2024	30.06.2024	30.09.2023	30.09.2024	30.09.2023	31.03.2024	30.09.2024	30.06.2024	30.09.2023	30.09.2024	30.09.2023	31.03.2024
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5,330.14	5,762.71	5,637.15	11,092.85	11,174.69	21,371.16	5,629.75	6,050.42	6,224.51	11,680.17	12,166.61	23,207.35
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	1,295.43	1,200.33	1,584.82	2,495.77	3,000.34	4,855.34	1,217.65	1,105.98	1,635.84	2,323.63	3,066.75	4,634.25
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	1,295.43	1,200.33	1,584.82	2,495.77	3,000.34	4,855.34	1,217.65	1,105.98	1,635.84	2,323.63	3,066.75	4,634.25
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	973.39	864.18	1,214.94	1,837.58	2,278.97	3,602.20	830.17	709.75	1,206.20	1,539.92	2,259.18	3,210.73
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	973.77	871.18	1,212.69	1,844.96	2,280.25	3,592.67	830.60	716.71	1,203.92	1,547.31	2,260.18	3,200.33
6	ఈక్విటీ వాటా మూలధనం	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98
7	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపించినట్లుగా (రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) రిజర్వులు						11,899.45						16,429.64
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్: (రూ)	14.07	12.49	17.56	26.56	32.93	52.06	11.30	9.77	16.28	21.07	30.92	44.48
	2. డైల్యూటెడ్: (రూ)	14.07	12.49	17.56	26.56	32.93	52.06	11.30	9.77	16.28	21.07	30.92	44.48
		Not annualised						Not annualised					

గమనికలు:
1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్& అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేయబడిన ముగిసిన 30, సెప్టెంబర్,2024తో త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ పేర్లు అనగా, www.bseindia.com మరియు www. nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ramkyinfrastucture.com పై అందుబాటులో ఉంటాయి.

For **Ramky Infrastructure Limited**
సం/-
వై అర్ నాగరాజా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

రాజకీయ రణం

- కాంగ్రెస్,బీఆర్ఎస్ హోరాహోరి
- గులాబీకి నివేదికలఅదురు
- సర్కారులోనూ గుబులు
- రసకందాయంలో పవర్ పాలి'ట్రిక్స్'

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరాహోరీ అంటున్నాయి. తగ్గేదెలా అనే తరహాలో తిట్ల పురాణాలు సాగిస్తున్నాయి. ప్రతి విషయంలోనూ పోటీపడి ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు. హైడ్రా ఉనికిలోకి వచ్చి రావడంతో అగ్గిరాజుకుంది. వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన దానికి ఆజ్యం పోసింది. తాటాకు చప్పుళ్లకు భయపడబోమంటూ ఇరుపార్టీలూ హుంకరిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు. ఇంకా పరిపాలన గాడిలో పడలేదు. ఎన్నికలు వచ్చే నాలుగైదు నెలల్లో ఉన్నట్టు బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరిస్తున్నది. ఒకవైపు ప్రజల్లో తమ తాజా పరిస్థితి ఏమిటోననే గుబులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కనిపిస్తుండగా, ఒక్కొక్కటిగా వస్తున్న విచారణ నివేదికలు బీఆర్ఎస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఆరు గ్యారంటీల అమలు సంగతేంటని గులాబీ నేతలు ప్రశ్నిస్తుంటే, మీ పాత కథ అందరికీ తెలుసని కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేని మాట వాస్తవం. గత గులాబీ బాస్ ఏలికలో రాష్ట్రం అప్పులు రూ. 6 లక్షల కోట్లకుపైగానే పెరిగాయి. దానికి తాజా రేవంత్ సర్కారు రూ. 50 వేల కోట్లు వడ్డీ కింద చెల్లిస్తున్నది. ఇది ఆర్థిక ముఖ:చిత్రమైతే, రాజకీయ ఆరోపణలు, విమర్శలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ విన్యాసాలను ప్రజలు గమనిస్తున్నారు. పరిపాలనను గాడిలో పెట్టి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే, సర్కారు వైఫల్యాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు జనంలో సర్కారును పలుచన చేయాలని బీఆర్ఎస్ వ్యూహంతో ఉన్నది. సంక్షేమ పథకాలేవీ సక్రమంగా అమలు కావడం లేదు. రుణమాఫీ, రైతుభరోసా మధ్యలోనే ఆగిపోయింది. రుణమాఫీని ఈనెలాఖరులోగా పూర్తి చేస్తామనీ, ఆలస్యమైనందుకు మన్నించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులకు క్షమాపణ చెప్పారు. నిధుల్లేకపోవడంతో కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టేందుకు సర్కారు జంకుతున్నది. ప్రయివేటుకు పచ్చజెండా ఊపుతున్నది. ఆరు గ్యారెంటీల అమల్లో ఇంకా పరిపూర్ణత రాలేదు. దీంతో బీఆర్ఎస్ రెచ్చిపోతున్నది. తాము చేసిన అప్పులను మరిచిపోయి, ఇష్టారాజ్యంగా ఆరోపణలు, విమర్శలతో కాలం గడపడం పట్ల రాజకీయ విశ్లేషకులు పెదవివిరుస్తున్నారు. వికారాబాద్ కలెక్టర్‌పై దాడిని పనిగట్టుకుని గులాబీ నేతలే ప్రోత్సహించారంటూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై కేసు పెట్టి జైలుకు పంపారు. ఆయనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరును ప్రస్తావించారు. దాడికి బీఆర్ఎస్సే కారణమంటూ అందులో ఆరోపణ చేశారు. మరింత లోతైన విచారణ చేసి చార్జిషీట్‌లో కేటీఆర్ పేరును చేర్చి అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కారు వ్యూహంగా ఉన్నట్టు గాంధీభవన్‌లో ఆ పార్టీ నేతల గుసగుసలు పెడుతున్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో కేటీఆర్‌ను ఇరికించే ప్రయత్నం చేసినా, తగిన మేర సాక్ష్యాలు లేకపోవడంతో వెనకడుగు వేయాల్సి వచ్చిందనే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఇదిలావుండగా బీఆర్ఎస్‌ను ఉచ్చులో బిగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా విచారణ నివేదికలను తెప్పించుకుంటున్నది. ఇప్పటికే విద్యుత్ విచారణ కమిషన్ గత గులాబీ సర్కారు తప్పిదాలను పేర్కొంటూ నివేదిక సమర్పించినట్టు తెలిసింది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ మేడిగడ్డలో కాంట్రాక్టర్లతో సాగునీటి శాఖ ఇంజినీర్లు కుమ్మక్కయారంటూ నివేదిక ఇచ్చింది. అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇలా జరిగి ఉండోచ్చనే విమర్శలు వస్తున్నాయి. ఇదిలావుండగా అదే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై జరుగుతున్న జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్‌లోనూ అప్పటి ప్రభుత్వాధినేత కేసీఆర్ నిర్ణయాల మేరకే తాము వ్యవహరించామని ఇప్పటికే క్రాస్ ఎగ్జామినేషన్‌లో పలువురు అధికారులు స్పష్టం చేశారు. దీంతో బీఆర్ఎస్‌కు ఇబ్బందులు తప్పేలా లేవు. కేసీఆర్ సర్కారు తప్పులను బట్టబయలు చేయడం ద్వారా పరిపాలనతోపాటు ప్రజల్లోనూ పైచేయి సాధించాలనే పట్టుదలతో రేవంత్ సర్కారు వ్యూహంగా కనిపిస్తున్నది.

SURYALATA SPINNING MILLS LIMITED

Regd. Office : Surya Towers, 1St Floor,105, Sardar Patel Road,Secunderabad - 500 003.
CIN: L18100TG1983PLC003962 - GSTIN : 36AADCS0823M1ZA
Tel 040-27774200,27819908/09 , Fax: 040-27846859, Email- mail@suryalata.com , website : www.suryalata.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సం॥	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సం॥
		30.09.2024	30.06.2024	30.09.2023	30.09.2024	30.09.2023	31.03.2024	30.09.2024	30.06.2024	30.09.2023	30.09.2024	30.09.2023	31.03.2024
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	13,258	11,553	10,987	24,811	21,245	44,551	13,426	11,779	11,177	25,205	21,697	45,515
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	102	53	557	155	950	1,807	205	219	683	424	1,285	2,527
3.	పన్నుకు ముందు కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధా రణ ఐటెంల తరువాత)	102	53	464	155	857	1,714	205	219	590	424	1,192	2,434
4.	పన్ను తరువాత కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	76	40	347	116	641	1,193	169	202	493	371	955	1,865
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	76	40	347	116	641	1,226	169	202	493	371	955	1,898
6.	ఈక్విటీ వాటా మూలధనం	427	427	427	427	427	427	427	427	427	427	427	427
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యువేషన్ రిజర్వులు మినహాయించి)		-		-		-						
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	బేసిక్ : (రూ.)	1.79	0.93	8.14	2.72	15.02	27.96	3.95	4.73	11.56	8.68	22.38	43.70
	డైల్యూటెడ్ : (రూ.)	1.79	0.93	8.14	2.72	15.02	27.96	3.95	4.73	11.56	8.68	22.38	43.70

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 30,సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి సంబంధించి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పైపేర్కొన్నవి సారాంశం. 30,సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి సంబంధించి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల అనగా బిఎస్ఇ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalata.com పై అందుబాటులో ఉన్నాయి.
2) పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13,నవంబర్, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత రివ్యూ నిర్వహించారు.
3) ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్ (సవరించినట్లుగా)తో చదవగల కంపెనీల చట్టం, 2023లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి-ఏఎస్)తో అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున& కొరకు
Suryalata Spinning Mills Limited
సం/-
విఠల్‌దాస్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00012774)

ప్రదేశం: సికింద్రాబాద్
తేది:13 నవంబర్, 2024

AION-TECH SOLUTIONS LIMITED

(Formerly Known as Goldstone Technologies Limited) CIN : L72200TG1994PLC017211 Email Id : corporate@aiontech.ai
My Home Hub, Block No.1, 9th Floor, Hitech City, Madhapur, Hyderabad, Telangana - 500081, Ph. No +91-92811 19436, Fax +91-040-66284900

30-09-2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ (పూర్తి మొత్తం భారతీయ రూపాయలు మిలియన్స్‌లో)						కన్సాలిడేటెడ్ (పూర్తి మొత్తం భారతీయ రూపాయలు మిలియన్స్‌లో)					
		ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.06.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.06.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024
		(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Audited)
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	193.00	164.51	199.99	357.51	338.06	790.08	201.91	178.02	249.69	379.93	437.77	932.76
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1.86	6.92	2.15	8.78	5.12	28.63	(37.41)	(1.23)	(1.67)	(38.64)	(3.63)	(16.43)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	158.21	6.92	2.15	165.13	5.12	28.63	118.94	(1.23)	(1.67)	117.71	(3.63)	(16.43)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	138.61	4.87	1.89	143.48	3.59	23.39	99.34	(3.28)	(2.01)	96.06	(5.24)	(21.81)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	138.65	4.91	2.17	143.56	4.15	23.56	99.93	(3.11)	(2.60)	96.82	(5.72)	(22.56)
6	ఈక్విటీ వాటా మూలధనం	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						253.96						324.91
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)												
	బేసిక్:	4.01	0.14	0.05	4.15	0.10	0.68	2.87	(0.10)	(0.06)	2.77	(0.15)	(0.63)
	డైల్యూటెడ్:	4.01	0.14	0.05	4.15	0.10	0.68	2.87	(0.10)	(0.06)	2.77	(0.15)	(0.63)

గమనిక: (ఎ) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు మరియు లిస్టెడ్ ఎంటిటీపై అందుబాటులో ఉంటాయి. (ఫైలింగ్ యొక్క యూఆర్ఎల్: https://aiontech.ai, www.bseindia.com, www.nseindia.com)

సం/- పాల్ శశికుమార్ లామ్, డైరెక్టర్
DIN. 00016679

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 నవంబర్, 2014

పథకాలను మరింత చేరువ చేసేందుకే కులగణన

- అది విప్లవాత్మక నిర్ణయం : నెహ్రూ జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేతలు మాట ఇచ్చారనీ, అధికారంలోకి రాగానే నెరవేరుస్తున్నామని చెప్పారు. కులగణన విప్లవాత్మక నిర్ణయమని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కులగణన ఎంతగానో ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కులగణన విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే కులగణన ప్రశ్నావళి తయారు చేసినట్టు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఆవరణంలో తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విక్రమార్క మాట్లాడుతూ 1923లో అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్‌కు నెహ్రూ మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేస్తూ....దేశానికి మార్గనిర్దేశం చూపించారని తెలిపారు. పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. ఈ దేశంలో బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు అనేక ప్రాజెక్టులు నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఆ ప్రయత్నానికి బీఆర్ఎస్ నేతలు అడ్డుతగులుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యగులకు ఉద్యోగాలు ఇవ్వడమా? ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించడమా? రైతు రుణమాఫీ చేయడమా? ప్రజలకు మంచి చేయడమా? ఏది ప్రభుత్వ వైఫల్యమో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయినప్పుడల్లా ఆయన అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే విధానాన్ని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకమన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- తిరుపతన్నతో లింగయ్యకున్న సంబంధాలపై ఏసీపీ ఆరా

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గురువారం రెండు గంటల పాటు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏసీపీ వెంకటగిరి విచారించారు. అయితే, విచారణ పూర్తయ్యాక మీడియాతో మాట్లాడిన లింగయ్య.. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. అయితే, ఈ కేసుకు సంబంధించి ఉన్న కొన్ని అనుమానాలపై తనను పిలిచి ప్రత్యేక బృందం అధికారులు విచారించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా, అదనపు ఎస్పీ తిరుపతన్నతో ఉన్న సంబంధాలతో పాటు మరికొన్ని అంశాలపై ఏసీపీ అడిగిన ప్రశ్నలకు తాను జవాబిచ్చానని తెలిపారు. ఎమ్మెల్యేగా, ప్రజాప్రతినిధిగా తనకు అనేక మందితో పరిచయాలుంటాయనీ, అందులో భాగంగానే తన జిల్లాలో అదనపు ఎస్పీగా పని చేసిన తిరుపతన్నతో కూడా పరిచయాలున్నట్టు తాను తెలిపానని లింగయ్య వివరించారు. ఈ కేసుకు సంబంధించి ఇక ముందు కూడా అధికారులు ఎప్పుడు పిలిచినా.. తాను విచారణకు హాజరవుతానని లింగయ్య చెప్పారు.

ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న లింగయ్యను మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రత్యేక బృందం అధికారులు విచారించారు. ముఖ్యంగా, తిరుపతన్నతో లింగయ్యకున్న సంబంధాలు, మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా తిరుపతన్నకు ఆయన కోరిన వ్యక్తుల ఫోన్ నెంబర్లను లింగయ్య వెనువెంటనే ఇవ్వటం, దాని వెనక గల కారణాల గురించి ఏసీపీ.. మాజీ ప్రజా ప్రతినిధితో ఆరా తీసినట్టు తెలిసింది. ఆ సమయంలో కొందరు విపక్ష రాజకీయ ప్రముఖుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేయించారనే అనుమానాలపై కూడా లింగయ్యకు పలు ప్రశ్నలను సంధించి వెంకటగిరి సమాధానాలు రాబట్టటానికి ప్రయత్నించినట్టు సమాచారం. అయితే, ఏసీపీ వేసిన కొన్ని ప్రశ్నలకు లింగయ్య నుంచి నేరుగా సమాధానాలు రాలేదని తెలిసింది. లింగయ్యతో జరిగిన విచారణకు సంబంధించి ఏసీపీ వెంకటగిరి స్పందిస్తూ.. దర్యాప్తు కొనసాగుతున్నదని సమాధానమిచ్చారు.

శుక్రవారం నుంచి బీసీ డెడికేటెడ్ కమీషన్ జిల్లాల పర్యటన

- బీసీ సంక్షేమ శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ బి వెంకటేశ్వరరావు ఈ నెల 16నుంకచి పలు జిల్లాల్లో పర్యటించనున్నారని బీసీ సంక్షేమ శాఖవ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న ఉమ్మడి నల్గొం జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్ హాల్, 17న ఉమ్మడి ఖమ్మవం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్, 18న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నూతన కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఉదయం 11.30 గంటలనుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పబ్లిక్ హియరింగ్‌ను నిర్వహించనున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పది నెలల్లో రూ. 35 వేల కోట్ల పెట్టుబడులు

- 51 వేల మందికి ఉద్యోగావకాశాలు
- రైతుల ఆమోదం తర్వాతే భూ సేకరణ : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల కాలంలోనే లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో రూ.35,820 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఔషధ, టీకాలు, లైఫ్ సైన్సెస్, పరిశోధన రంగాలకు చెందిన 141 దేశీయ, బహుళ జాతి కంపెనీలు ఉత్పాదన మొదలు పెట్టే దశల్లో ఉన్నాయని చెప్పారు. విస్తరణ పనులు చేపట్టిన కంపెనీలు ఉత్పాదన ప్రారంభించాయని వివరించారు. ఫలితంగా రాష్ట్రంలో 51,086 మందికి ఉద్యోగావకాశాలు లభించనుండగా, మరో లక్షన్నర మందికి పరోక్ష ఉపాధి దొరుకుతుందని శ్రీదర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో ఒకే చోట కాకుండా పలు ప్రాంతాల్లో ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ పరిశ్రమల్లో ఆధునిక కాలుష్య నియంత్రణ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా అనుమతులు ఇచ్చినప్పుడే నిబంధనలు విధించనున్నట్టు వివరించారు. ఆసియాలోనే మూడో అతి పెద్దదైన జపాన్‌కు చెందిన టకెడా లైఫ్ సైన్సెస్ సంస్థ స్థానిక బయోలాజికల్ సంస్థతో కలిసి ఏటా 5 కోట్ల డెంగ్యూ వ్యాక్సీన్లు ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద పశువైద్య సంస్థ జోయెటిస్, యోటెక్నాలజీ కంపెనీ యామ్‌జెన్ సంస్థలు ఇటీవలే జీసీసీని ప్రారంభించాయని వెల్లడించారు. వచ్చే రెండు నెలల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిస్తామని తెలిపారు.

ప్రజల డిమాండ్లు నెరవేర్చాకే భూసేకరణ

ఫార్మా క్లస్టర్ల భూ సేకరణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి, వారు అంగీకరించిన తర్వాతే పనులు చేపడతామని స్పష్టం చేశారు. సమస్యలేమైనా ఉంటే రైతులు అధికారుల ముందు వెల్లడించాలని కోరారు. ప్రతిపక్షాల కుట్రలకు, రెచ్చగొట్టే చర్యలకు ప్రభుత్వం భయపడదని తేల్చి చెప్పారు. పదేండ్ల కాలంలో తామెన్నడూ అధికారులపై దాడులకు ఉసిగొల్పే కుట్రలకు పాల్పడలేదని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ఏ శక్తినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీజనల్ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నాయకత్వం, పరిశోధన, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినర్లకు శిక్షణనిచ్చే ఈ కేంద్రం వల్ల తెలంగాణాకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ముంబయిలో ఏర్పాటు చేసిన తరహాలో రాష్ట్రానికి కూడా ఒక కేంద్రాన్ని కేటాయించాలని కోరారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మొదటి మూడు నగరాల్లో హైదరాబాద్ ఒకటని గుర్తు చేశారు. సెమీ కండక్టర్ల పరిశ్రమల విషయంలో కేంద్రం తమకు కావాల్సిన ఒక రాష్ట్రానికే ప్రాధాన్యతనిచ్చి హైదరాబాద్ ను విస్మరించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో తమిళనాడు ఐటీ మంత్రి పళనివేల్ తియాగరాజన్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, లైఫ్ సైన్సెస్ విభాగం డైరెక్టర్ శక్తి నాగప్పన్, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఎస్పీ భుజంగరావుకు మధ్యంతర బెయిల్ పొడిగింపు

- హైకోర్టు ఆదేశాలు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడైన అదనపు ఎస్పీ భుజంగరావుకు సోమవారం వరకు మధ్యంతర బెయిల్‌ను కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు గురువారం ఆదేశించింది. భుజంగరావుకు మధ్యంతర బెయిల్‌ను కొనసాగింపునకు నాంపల్లి కోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన గురువారం చంచల్‌గూడ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, తనకు మధ్యంతర బెయిల్‌ను కొనసాగించాలని కోరుతూ బుజంగరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన హైకోర్టు.. భుజంగరావుకు సోమవారం వరకు ఉపశమనమిస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. సోమవారం ఆయన పిటిషన్‌పై హైకోర్టు విచారించనున్నది. ఇదిలా ఉంటే, ఈ కేసులో మరో నిందితుడైన హైదరాబాద్ నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు సైతం తనకు బెయిల్‌ను మంజూరు చేయాలని కోరుతూ హైకోర్టుకు వెళ్లారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

టీజీసీఏబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సహకార సంఘాల అభివృద్ధికి కృషి జరుగుతున్నదనితెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టీజీసీఏబీ) చైర్మెన్ మార్నేని రవీందర్ తెలిపారు. భారత ప్రథమ ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి యేటా నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ టీజీసీఏబీ ప్రధాన కార్యాలయంలో 71వ జాతీయ సహకార వారోత్సవాలను ప్రారంభించి సహకార జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ దృక్పదాన్ని సాకారం చేయడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. సహకార సంఘాల కృషిని ప్రోత్సహిస్తూ వాటి అభివృద్ధికి కొత్త మార్గాలను అన్వేశించడానికి ఈ వేదిక ముఖ్యమైనద తెలిపారు.

VISWA BHARATHI MUTUALLY AIDED CO-OPERATIVE CREDIT SOCIETY LTD.
Regd.No.AMC/HYD (U)/MACS-2002 (69)/CREDIT
2-2-1132/10/A, OPP: S.B.I. SHIVAM ROAD, NEW NALLAKUNTA, HYDERABAD-44
PHONE : 040-27552232 / 40156547. Mail ID: viswabharathi69@gmail.com

PUBLIC AUCTION NOTICE

The General Public is hereby informed that the open public auction of the following immovable property is fixed at the MCH No.10-5-139, Ahmed Nagar, First Lancer, Asif Nagar, Hyderabad - 500028. "As is where is & As is Where it" condition under TCS, ACT, 1964.

Name of the Defaulter	E.P.No.	Schedule of the property	Upset Price	E.M.D.	Date of Auction & Time
Mrs. Meraj Fathima	653/2024	MCH No.10-5-139, admeasuring 100 sq.yds or 83.60 sq.mts at Ahmed Nagar, first lancer, Hyderabad - 500028 and bounded by North: Lane, South: Lane, East: Neighbors property, West : Neighbors property	Rs.35,05,500/-	Rs.1,75,275/-	25.11.2024 at 12.00 PM

For more details contact the Sale Officer during the office hours Ph.No. 9848765424, 9299008929, 9959973360

Place : Hyderabad
Date : 12/11/2024

Sd/-
Sale Officer
Viswa Bharathi Maccs Ltd

NOTIFICATION

Applications on the prescribed form of the colleges are invited from the eligible Muslim Minority Candidates for filling up 30% of seats under Management Quota 'B' Category into B-Pharmacy & Pharm-D Courses for the academic year 2024-2025 in the following Self Financing Muslim Minority Educational Institutions established by the Dar-Us-Salam Educational Trust, Hyderabad. The Admissions shall be as per Telangana Government G.Os in force and amendments (if any) & the guidelines and instructions issued by the T.G.C.H.E. Hyd. for the academic year 2024-2025.

Deccan School of Pharmacy :
B-Pharmacy 30% Management seats i.e., 30 seats
(M.P.C - 15 seats & Bi.P.C. - 15 seats)
Tuition & O.U. Spl. Fee Rs. 75,500/- College Website : www.deccanpharmacy.com
Pharm-D. 30% Management seats i.e., 09 seats
(M.P.C - 04 seats & Bi.P.C. - 05 seats)
Tuition & O.U. Spl. Fee Rs. 80,500/- College Website : www.deccanpharmacy.com

The candidates desirous of seeking admission shall obtain and submit the filled in application form along with 3 sets of relevant xerox copies of certificates with self attestation by the candidates from 15-11-2024 to 19-11-2024 between 11.00 A.M. to 03.00 P.M. on submission of 2 separate D.D's from any nationalized bank towards the Cost of Application and Registration Fee of prescribed application form of Rs. 1000 x 2 D.D's drawn in favour of Managing Director, Deccan School of Pharmacy, Venue: Admission Cell of D.E.T. situated in the premises of Deccan College of Engineering & Technology, Dar-us-Salam, Hyderabad. Candidates are advised to check the Notice Board of the Admission Cell for further information from time to time.

Date : 14-11-2024 PRINCIPAL

SOURCE INDUSTRIES (INDIA) LIMITED
CIN : L45400TG1984PLC004777
Flat No-301, DBN Padmavathi Arcade, 6-3-709/AJ10/A, Punjagutta Officers Colony, Punjagulta, Hyderabad - 500 082, Telangana, INDIA. Phone No. 040- 23352185

30.09.2024తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	0.98	2.06	1.65
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.49)	(3.88)	(9.84)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.49)	(3.88)	(9.84)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & / లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.49)	(3.88)	(9.84)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.49)	(3.88)	(9.84)
6	ఈక్విటీ వాటామూలధనం	1,140.31	1,140.31	1,140.31
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) 1. బేసిక్: 2. డైల్యూటెడ్:	(0.02) (0.02)	(0.030) (0.030)	(0.090) (0.090)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట నందు అందుబాటులో ఉంటాయి.

For Source Industries (India) Limited
సం/-
ఎస్.సుధాకర్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2024

ఫామ్ నెం. ఐఎన్‌సి-19
ప్రకటన
(కంపెనీల (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని 22వ నిబంధన ప్రకారం)

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (4) క్లాజ్ (2)కు అనుగుణంగా
టిఆర్ఎస్ మెడికల్ అసోసియేషన్ వారు రిజిస్ట్రార్ ఎట్ తెలంగాణ వారికి కంపెనీస్ యాక్ట్, 2013లోని సెక్షన్ 8 ప్రకారం లైసెన్స్ రద్దు కోసం దరఖాస్తు చేసి ఉన్నారు. లైసెన్స్ రద్దు అయిన తర్వాత, కంపెనీ వారు తమ రిజిస్టర్డ్ కంపెనీ పేరుకు "ప్రయివేట్ లిమిటెడ్" అనే పదాలను చేర్చనున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:

1. వాణిజ్య నిర్వహణలో భాగంగా ఏర్పాటు, నడిపించడం, ప్రమోట్ చేయడం, పెట్టుబడులు పెట్టడం, విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, వైద్య మరియు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సాంకేతిక విద్యను అందించే విద్యా సంస్థలను నడిపించడం మరియు మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సంస్థలను అనగా వైద్య రంగంలో, నర్సింగ్, ఫిజికల్ మెడిసిన్ మరియు రిహాబిలిటేషన్ మెడిసిన్, ఫార్మా మరియు అనుబంధ మెడికల్ అడ్మినిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్ సంస్థల నిర్వహణ, హెల్త్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ మరియు అభివృద్ధి. ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ, నైపుణ్యాల పెంపు మరియు పోటీకి అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాల నిర్వహణ, ప్రొఫెషనల్స్ యొక్క ట్రైనింగ్ మరియు సర్టిఫికేషన్ వంటి కార్యక్రమాల నిర్వహణ.
2. కొనుగోలు, లీజు లేదా సంపాదించడం, స్థాపించడం, నిర్వహణ, ఆపరేట్, నడిపించడం మరియు ఆస్పత్రులను నిర్వహించడం, మెడికేర్, హెల్త్ కేర్, డయాగ్నస్టిక్స్. ఆరోగ్య ఉపకరణాలు మరియు పరిశోధన కేంద్రాల నిర్వహణ మరియు అన్ని రంగాల మెడికల్ స్కీమ్స్‌కు సంబంధించి అన్ని బ్రాంచ్‌లకు మెడికల్ రిలీఫ్స్ ఏర్పాటు చేయడం.
3. బాధ్యత తీసుకోవడం, అన్ని రకాల రిసెర్చ్ కార్యక్రమాలను ప్రమోట్ చేయడం, క్లినికల్ రీసెర్చ్ మరియు అభివృద్ధి, పని కోసం అవసరమైన అభివృద్ధి, ఆస్పత్రుల యొక్క ఏర్పాటు మరియు ఎంగేజ్ చేయడం, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మరియు సౌకర్యాలను వైద్య ఉపకరణాలు తదితర నిమిత్తం ఏర్పాటు చేయడం.
4. అన్వేషణకు సంబంధించి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం, ప్రోత్సహించడం, ముందుకు తీసుకెళ్లడం లేదా అభివృద్ధి చేయడం, డయాగ్నస్టిక్స్‌లో నూతన పద్ధతులను అభివృద్ధి చేయడం, వ్యాధుల వైద్యం గురించి తెలుసుకోవడం మరియు నివారణోపాయాలపై దృష్టి పెట్టడం.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ వారు దీని యొక్క ఫండ్స్ ప్రకారం మద్దతు ఇవ్వకూడదు,ఎండీవర్ కోసం ప్రొక్యూర్ చేయడం కోసం సభ్యుల యొక్క లేదా ఇతరుల యొక్క కంపెనీ యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించడం, ట్రేడ్ యూనియన్‌గా పేర్కొనబడింది.

3) కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ప్రతిపాదిత ఆర్టికల్స్ యొక్క కాపీ అందుబాటులో ఉంచబడిన కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క చిరునామా: ఇంటి నెం.8-2-293/82/ఎల్/300/ఏ, ఎల్‌జి సర్వీస్ దగ్గర, ఎంఎల్‌ఏ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034.

4) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎవరైన వ్యక్తి, సంస్థ, కార్పొరేషన్ లేదా కార్పొరేట్ బాడీ కంపెనీ యొక్క అప్లికేషన్ పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినట్లయితే వివరాలతో పాటు తమ అభ్యంతరాలను రిజిస్ట్రార్ ఎట్ తెలంగాణ వారి యొక్క చిరునామాలో ప్రకటన వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఉత్తరం ద్వారా రిజిస్ట్రార్, రెండో అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్- 500 068, తెలంగాణ చిరునామాలో వ్యక్తపర్చాలి. దీనితో పాటు అప్లికంట్‌కు కూడా అభ్యంతరాల కాపీని అప్లికంట్ చిరునామా: ఇంటి నెం.8-2-293/82/ఎల్/300/ఏ, ఎల్‌జి సర్వీస్ దగ్గర, ఎంఎల్‌ఏ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034 వద్దకు కూడా పంపించాలి.

తేది: 14 నవంబర్, 2024

దరఖాస్తుదారుడు/లు పేరు
1. డాక్టర్ భాస్కర్ రావు బొల్లినేని
2. శ్రీమతి రాజ్యశ్రీ బొల్లినేని
3. శ్రీమతి పద్మ ప్రియా సూరపనేని
4. డాక్టర్ శశికళ
5. డాక్టర్ రాజేంద్ర కుమార్ ప్రేమ్‌చంద్

ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అవకతవకలపై విచారణ జరపాలి

జేఎల్, గ్రూప్-4 అభ్యర్థులకు నియామకపత్రాలివ్వాలి : డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరింది. గురువారం హైదరాబాద్‌లో డీవైఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ వేసి 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అభ్యర్థుల ఎంపికపై ఫిర్యాదులు రావడంతో ఉపాధ్యాయ పోస్టుల ఎంపికలో పొరపాట్లు జరిగాయంటూ అధికారులు గుర్తించి ధ్రువపత్రాలను పున:పరిశీలన చేస్తున్నట్టు ప్రకటించారని వివరించారు. ఎంపిక ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులైన అభ్యర్థులకు సాంకేతిక సమస్యలు లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో ప్రభుత్వం కొన్ని సబ్జెక్టులకు ఫలితాలను విడుదల చేసి మరికొన్ని సబ్జెక్టుల ఫలితాలు విడుదల చేయలేదని తెలిపారు. కొన్ని సబ్జెక్టులకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినా నియామక పత్రాలు ఇవ్వకపోవడంతో అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. కొన్ని సబ్జెక్టుల్లో 1:1 జాబితా విడుదలై ఎంపికైన 500 మందికి నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు. మిగతా సబ్జెక్టుల ఫలితాలను కూడా విడుదల చేసి అభ్యర్థులకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు బషీరుద్దీన్, తిరుపతి, జావీద్, తిరుపతినాయక్, కార్తీక్, కృష్ణనాయక్, నవీన్, గడ్డం వెంకటేష్, శివవర్మ హరికృష్ణ, మహేష్, జగన్ పాల్గొన్నారు.

సముద్రాల్లోని ఖనిజాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ - 2024లో మంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సముద్రాల్లోని ఖనిజాలను సద్వినియోగం చేసుకునేందుకు ఆఫ్ షోర్ మైనింగ్‌పైనా ప్రత్యేక దృష్టి సారించామనీ, ఆఫ్ షోర్‌పై 10 బ్లాకుల వేలానికి అంతా సిద్ధమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. రెండు, మూడు నెలల్లో ఈ బ్లాకుల వేలం వేస్తామని ప్రకటించారు. గురువారం ఢిల్లీలో ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ - 2024ను ప్రారంభించారు. అక్కడ కేంద్ర ప్రభుత్వ రంగ, ప్రయివేటు సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మైనింగ్ విషయంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నామని చెప్పారు. అదే సమయంలో విదేశాల్లో ఉండే క్రిటికల్ మినరల్ బ్లాక్స్ వేలంలో పాల్గొంటున్నామనీ, అక్కడ ఉత్పత్తి చేసి మన దేశంలో వినియోగించుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని చెప్పారు. తాజా బడ్జెట్‌లోనూ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రకటించి.. ఇందుకోసం ప్రత్యేక నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికే అర్జెంటీనాలో పలు బ్లాక్ లను వేలంలో దక్కించుకున్నామనీ, అక్కడ ఎక్స్‌ప్లొరేషన్ (తవ్వకాల) పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఇంధన భద్రత, సృజనాత్మకత, సుస్థిర మైనింగ్ పద్ధతులు, పర్యావరణ సుస్థిరత, బాధ్యతాయుత మైనింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కోలిండియా స్వర్ణోత్సవాలు ఏడాది పాటు జరుగుతాయని చెప్పారు. బొగ్గు ఉత్పత్తిలో ఆత్మనిర్భరత సాధించడం, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా గనుల నిర్వహణ, కార్మికుల భద్రతపై కోలిండియా ప్రధానంగా దృష్టి సారించిందని తెలిపారు.

homefirst Home First Finance Company India Limited

సవరణ

14-11-2024 తేదీన నవతెలంగాణలో ప్రచురించిన స్వాధీనతా ప్రకటనలో కొయ్యాడ శ్రీరాములు, కొయ్యాడ శోభ యొక్క ఖాతా కొరకు స్వాధీనతా తేది విస్మయించి. దయచేసి గమనించగలరు. స్వాధీనతా తేది : 09-11-2024. మిగతా విషయంలో మార్పు ఏమీ లేదు.
ప్రదేశం : హైదరాబాద్
తేది : 15-11-2024

SALGUTI INDUSTRIES LIMITED
CIN: L25209TG1984PLC005048
8-2-334/18, Road No 3, Banjarahills, Hyderabad - 500034. www.salguti.com.

30.09.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో, ఇపిఎస్ కొరకు మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2,052.77	1,793.73	2,046.40	8,693.56
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	2.63	0.52	7.39	(41.66)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	2.63	0.52	7.39	(41.66)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(0.10)	13.53	8.20	(11.59)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(0.10)	13.53	8.20	(11.59)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- చొప్పున)	753.67	753.67	753.67	753.67
7	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ. 10/- చొప్పున) బేసిక్ : డైల్యూటెడ్ :	(0.00) (0.00)	0.18 0.18	0.11 0.11	(0.15) (0.15)

గమనికలు :
1) పై ఫలితాలు 14 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు అదే తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) అవసరమైనచోట గత సంవత్సరం/ కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేసిన సెప్టెంబర్, 2024తో ముగిసిన 2వ త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.mesi.in & www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.salguti.com నందు అందుబాటులో ఉంటాయి.

FOR SALGUTI INDUSTRIES LIMITED
సం/-
రజిత రెడ్డి సాల్గుటి
పూర్తికాలిక డైరెక్టర్
Din : 0051603

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2024

TIERRA AGROTECH LIMITED
CIN:L01119TG2013PLC090004
Registered Office: 1st , Floor, Sravana Complex, Kamalapuri Colony Lane, Next to L V Prasad Hospital, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana-500034.

30.09.2024తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	648.50	1,239.71	5668.52	7,324.26
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(727.61)	(495.85)	(65.16)	(1,265.99)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(727.61)	(495.85)	(65.16)	(1,265.99)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(528.94)	(435.25)	(30.01)	(920.79)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం)	(528.94)	(435.25)	(30.01)	(912.20)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ. 10/- చొప్పున)	6,559.37	5,593.24	6,559.37	5,593.24
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				4175.33
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/- చొప్పున) (వార్షికం కానివి) ఎ) బేసిక్ బి) డైల్యూటెడ్	(0.81) (0.81)	(0.79) (0.79)	(0.05) (0.05)	(1.77) (1.77)

1) పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 13 నవంబర్, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) టియెర్రా అగ్రోటెక్ లిమిటెడ్ వారి స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలకు సంబంధించి కీ డాటా దిగువ విధంగా ఉంది.

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం (రూ.లక్షల్లో)	635.07	1,203.07	5,648.33	7,171.97
2	పన్నుకు ముందు లాభం (రూ.లక్షల్లో)	(734.71)	(457.30)	(74.21)	(1,167.06)
3	పన్ను తరువాత లాభం (రూ.లక్షల్లో)	(536.04)	(396.70)	(39.05)	(880.80)
4	పన్ను తరువాత పూర్తి సమగ్ర ఆదాయం (రూ.లక్షల్లో)	(536.04)	(396.70)	(39.05)	(881.77)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.tierraagrotech.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరపున మరియు కొరకు
సం/-
విజయ్ కుమార్ దీకొండ
పూర్తికాలిక డైరెక్టర్
DIN:06991267

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2024

CES LIMITED
Regd. Office: 7th Floor, Tower A, Ramky Selenium, Nanakramguda, Financial District, Gachibowli, HYDERABAD - 500 032
Phone No.: 040 - 42421122, Fax No.: 040 - 40102456 (రూ.లక్షల్లో)

30.09.2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

క్ర. సం.	వివరాలు (కన్సాలిడేటెడ్)	ముగిసిన త్రైమాసికం 30.09.2024 Un-Audited	30.06.2024 Un-Audited	30.09.2023 Un-Audited	ముగిసిన ఆరు నెలలకు 30.09.2024 Un-Audited	30.09.2023 Un-Audited	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	12,792.67	13,207.66	11,836.40	26,000.33	23,705.33	47,215.46
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,133.65	1,389.56	1,160.15	2,523.21	2,106.39	3,738.94
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,133.65	1,389.56	1,160.15	2,523.21	2,106.39	3,738.94
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	700.50	848.36	790.54	1,548.86	1,373.48	2,648.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	683.74	803.71	879.79	1,487.44	1,485.42	2,793.17
6	ఈక్విటీ వాటా మూలధనం	364.00	364.00	364.00	364.00	364.00	364.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్ 2. డైల్యూటెడ్	1.92 1.92	2.33 2.33	2.17 2.17	4.26 4.26	3.77 3.77	7.28 7.28

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

30.09.2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

క్ర. సం.	వివరాలు (కన్సాలిడేటెడ్)	ముగిసిన త్రైమాసికం 30.09.2024 Un-Audited	30.06.2024 Un-Audited	30.09.2023 Un-Audited	ముగిసిన ఆరు నెలలకు 30.09.2024 Un-Audited	30.09.2023 Un-Audited	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	6,831.60	6,791.85	5,613.53	13,623.45	11,260.68	23,062.85
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	259.49	398.93	173.19	658.42	304.42	1,079.51
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	259.49	398.93	173.19	658.42	304.42	1,079.51
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	144.41	223.45	107.67	367.85	145.10	753.15
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	105.66	200.74	146.17	306.40	218.50	788.21
6	ఈక్విటీ వాటా మూలధనం	364.00	364.00	364.00	364.00	364.00	364.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్ 2. డైల్యూటెడ్	0.40 0.40	0.61 0.61	0.30 0.30	1.01 1.01	0.40 0.40	2.07 2.07

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For CES Limited.
సం/-
శ్రీ మోహన రావు కంచర్ల
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం : హైదరాబాద్
తేది: 13 నవంబర్, 2024

TECHNVISION VENTURES LIMITED
1486 (12-13-522), Lane No.13, Street No. 14, Tarnaka, Secunderabad - 500 017
CIN: L51900TG1980PLC054066, Fax: 040-27173240, E-mail: info@technvision.com

30.09.2024తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు ఆరు నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో, ఈక్విటీ షేర్ డాటా మినహా)

స్టాండ్‌అలోన్:

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత 3 నెలలకు 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనవి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024	ముగిసిన గత అర్ధ సంవత్సరం 30.09.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	584.17	392.65	477.76	1,061.93	749.37	1,577.55
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	58.05	26.90	42.55	100.60	37.33	78.48
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	58.05	26.90	42.55	100.60	37.33	78.48
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	43.32	19.89	31.83	75.15	27.70	57.04
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	43.32	19.89	31.83	75.15	27.70	57.04
6	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7	గత సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	1,042.35	937.96	999.03	1042.35	937.96	967.28
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ. 10/- చొప్పున) బేసిక్	0.69	0.32	0.51	1.20	0.44	0.91
	డైల్యూటెడ్	0.69	0.32	0.51	1.20	0.44	0.91

కన్సాలిడేటెడ్:

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత 3 నెలలకు 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనవి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024	ముగిసిన గత అర్ధ సంవత్సరం 30.09.2023	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	5,569.26	5,007.83	5253.16	10,822.42	8,131.17	19,333.36
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(227.16)	274.47	243.73	16.57	(405.14)	1,425.79
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(227.16)	274.47	243.73	16.57	(405.14)	1,425.79
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(258.19)	256.16	216.11	(42.08)	(427.69)	1,353.29
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(258.19)	256.16	216.11	(42.08)	(427.69)	1,353.29
6	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7	గత సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	115.79	(1,758.33)	285.63	115.79	(1,758.33)	59.87
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ. 10/- చొప్పున) బేసిక్	(4.11)	4.08	3.44	(0.67)	(6.82)	21.57
	డైల్యూటెడ్	(4.11)	4.08	3.44	(0.67)	(6.82)	21.57

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.technvision.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై చేర్చబడినవి.
3. సంవత్సర కాలంలో ఇన్వెస్టర్ల నుండి ఏలాంటి ఫిర్యాదులు స్వీకరించబడలేదు.
4. సబ్సిడరీలు అనగా 5 ఎలిమెంట్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిటి కార్పొరేషన్ ఐఎన్‌సి-యుఎస్‌ఏ, అస్సెల్ ఫోర్స్ పిటి లిమిటెడ్ -సింగాపూర్ మరియు దీని సబ్సిడరీ కంపెనీలు అనగా సోరిక్స్ టెక్నాలజీస్ ఐఎన్‌సి, యుఎస్‌ఏ మరియు దీని సబ్సిడరీ సోలిక్స్ సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎమెగిగా కార్పోరే యుఎస్‌ఏ యొక్క అంకెలతోసహా కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
5. సబ్సిడరీ కంపెనీ యొక్క అంకెల కొరకు పరిగణించిన ఎక్ఛేంజ్ కన్వర్షన్ రేటు అనగా @ యుఎస్ డా 1= రూ. 83.79 (గత త్రైమాసికం 30.09.2023 నాటికి-1యుఎస్‌డి= రూ. 83.05 లు)
6. ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణ నిర్ధారించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. పై ఫలితాలలో మైనారిటీ వడ్డీ తగినట్లుగా రిఫ్లెక్ట్ చేయబడినది మరియు డిడక్టింగ్ మైనారిటీ ఇంట్రెస్ట్, 2015 తరువాత నికర లాభంపై ఇపిఎస్ లెక్కించబడినది.

బోర్డు తరపున
for TechNVision Ventures Limited
సం/-
గీతాంజలి తొాప్రాన్
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
DIN: 01498741

తేది: 14-11-2024
ప్రదేశం: సికింద్రాబాద్

కేటీఆర్ అరెస్టుపై గవర్నర్ సరైన నిర్ణయం తీసుకుంటారు

న్యాయసలహా నేపథ్యంలో కొంత ఆలస్యం : జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారనీ, కేటీఆర్ అరెస్టుపై గవర్నర్ సరైన నిర్ణయం తీసుకుంటారని కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి చెప్పారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా న్యాయసలహా తీసుకోవాల్సి ఉంటుందనీ, ఈ క్రమంలో కొంత జాప్యం జరగడం సహజమని అన్నారు. అంతమాత్రానికే తొందర పాటు వ్యాఖ్యలు చేయడం సరికాదని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని చెప్పడం ఆయన అవివేకమని అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా, ఏ పార్టీ చేసినా నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అని చెప్పారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తే ఎందుకు ఆమోదం తెలపలేదని ప్రశ్నించారు. మరి బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నట్టు కదా? అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ సరిగ్గా జరిగితేనే తప్పు ఎవరు చేశారనేది అర్థమవు తుందని చెప్పారు. బీఆర్ఎస్ వైఫల్యాలను, కాంగ్రెస్ పాలనాపరమైన అసమర్థత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆ రెండు పార్టీలు పోటీపడుతున్నాయని విమర్శించారు. కేంద్రమంత్రులు ఏం చేయాలి? ఏం చేస్తున్నారు? అనే విషయంలో కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి పాటుపడే పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ప్రారంభానికి స్వయంగా ప్రధాని మోడీ వచ్చినా అప్పటి సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ దాటి రాలేదని విమర్శించారు. తాము బీఆర్ఎస్, కాంగ్రెస్ పక్షం కాదనీ, ప్రజాపక్షమని చెప్పారు. ఆ రెండు పార్టీల నేతలు బురదజల్లుకునే ప్రయత్నంలో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడిని ఖండించారు. ఆ ఘటనలో బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలే తప్ప అమాయక గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సీఎం తన సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటనపై అక్కడి ప్రజలతో మాట్లాడాలి తప్ప రాజకీయం చేయడం తగదన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని చెప్పారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిందనీ, దాన్ని ఎవరైనా వ్యతిరేకిస్తే ద్రోహులుగా చూడాలని కోరారు. కులగణన వల్ల ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయనీ, ఆస్తులు గుంజుకుంటారనీ, రిజర్వేషన్లు పోతాయని కొందరు చేస్తున్న ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అందించడం కోసమే కులగణన అని స్పష్టం చేశారు. కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల సేకరణలోనూ కులగణన చేర్చే అంశంపై కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. 85 వేల మంది సర్వే చేస్తున్నారనీ, 8,500 మంది పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. పిల్లలే దగ్గరుండి కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్లకు చెప్పాలని సూచించారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని నొక్కిచెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సభను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు తరలొచ్చారు. తమ కళారూపాలను అద్భుతంగా ప్రదర్శించారు. నెహ్రూ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంగన్‌వాడీ విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్, విద్యాప్రగతి పుస్తకాలను ఆవిష్కరించారు. సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేంనరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం మొదటి ఏడాది ఉత్సవాలను ఇక్కడ బాలల దినోత్సవంతో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. విద్యాసంస్కరణలు తెచ్చి అందరికీ విద్య తీసుకొచ్చిన ఘనత నెహ్రూదేనన్నారు. విద్యాహక్కు చట్టం తీసుకురావడంలో సోనియాగాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కృషి మరువలేనిదని కొనియాడారు. తమ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదనీ, బడ్జెట్‌లో ఏడు శాతానికిపైగా నిధులు కేటాయించడమే దానికి నిదర్శనమని చెప్పారు. చాలా ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న 20వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామనీ, 35 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేశామని వివరించారు. అతి తక్కువ వ్యవధిలోనే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసి విద్యకే తమ ప్రాధాన్యమని మరోమారు చెప్పామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ప్రభుత్వ టీచర్లతో బాత్‌రూమ్‌లను కడిగించిన విషయాన్ని ప్రస్తావించారు. సీఎస్ఆర్ కింద సింగరేణి సంస్థ ద్వారా ఏటా వచ్చే రూ.150 కోట్లతో పాఠశాలల్లో అటెండర్స్, స్వీపర్లను నియమించామని తెలిపారు. గతంలో వీసీలను నియమించకపోవడంతో వర్సిటీలు నిర్వీర్యమయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడగానే అన్ని వర్సిటీలకు వీసీలను నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. త్వరలోనే యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి విద్యా కమిషన్ నియమించుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని సగర్వంగా చెప్పారు. 26,854 ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా..కేవలం 11 వేల ప్రయివేటు పాఠశాలల్లో 36 లక్షల విద్యార్థులు చదువుతుండటమేంటని ప్రశ్నించారు. లోపం ఎక్కడ ఉందనే దానిపై దృష్టి పెట్టి ముందుకెళ్లాలనీ, దీనిపై టీచర్లు ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నొక్కి చెప్పారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఏ కార్యక్రమానికి వెళ్లినా ముందు ఆ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలనీ, విద్యార్థులతో కాసేపు మాట్లాడి వారు చెప్పేది సావదానంగా వినాలని సూచించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి అలాంటి చర్యలు దోహదపడుతాయని ఆకాంక్షించారు. ఇప్పటికే వారంలో రెండు రోజులను ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయికి వెళ్లాలని కలెక్టర్లను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. తరుచూ ప్రభుత్వ పాఠశాలలు సందర్శించే అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రమోషన్లు, పదవుల విషయంలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హాస్టళ్లు, గురుకులాలకు నాసిరకం సరుకులు, కూరగాయలు, ఆహారం సరఫరా చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందేనని హెచ్చరించారు. ప్రభుత్వ హాస్టల్స్ లో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచిన ఘనత మన ప్రభుత్వానిదని సగర్వంగా చెప్పారు. భవిష్యత్తు తెలంగాణకు ఈ విద్యార్థులే పునాదిరాళ్లనీ, విద్యకు ప్రాధాన్యతనిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని అన్నారు. ఇక్కడ వేదిక పైన ఉన్నవాళ్లమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఈ స్థాయికి ఎదిగామనీ, కింద ఉన్న పిల్లల నుంచి కూడా ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంలు, డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, ఉన్నతాధికారులు కావాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వం మారింది కాబట్టే బాలల దినోత్సవం ఇక్కడ

కుక్క పిల్ల చనిపోతే డాక్టర్లను జైల్లో వేసిన పరిస్థితి ఆనాటి ముఖ్యమంత్రిదనీ, మాసాయిపేట రైలు ప్రమాదంలో విద్యార్థులు చనిపోతే కన్నీరు కూడా కార్చలేదని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత సీఎం ఏనాడైనా మీతో ఇలా సభ పెట్టారా? మిమ్మల్ని పిలిపించుకుని మాట్లాడారా? స్కూల్ ప్రారంభం రోజే యూనిఫామ్‌లు, పుస్తకాలు అందించేలా చూశారా? డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచారా? అంటూ విద్యార్థులను సీఎం అడగ్గా లేదు..లేదు..అని సమాధానమిచ్చారు. రేవంతన్న అలాంటి వాడు కాదనీ, విద్యార్థుల మధ్య నడిచి, వారి సమస్యలను తెలుసుకుని నడుచుకుంటున్న సీఎం అని చెప్పారు. ప్రభుత్వం మారింది కాబట్టే మీతో కలిసి ఇలా బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు.

ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థుల పాత్ర కూడా కీలకమేనని చెప్పారు. పదేండ్లు విద్యార్థుల గురించి పట్టించుకోని వారు ఇవ్వాళ సమస్యలంటూ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వంగురుకులాలకు ఎందుకు సొంత భవనాలను నిర్మించలేదని ప్రశ్నించారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నామనీ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిల్లలకు సూచించారు. మట్టిలో మాణిక్యాలని వెలికితీసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని భరోసానిచ్చారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆలస్యమైనా సరేగానీ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు ఆలస్యం కావొద్దని ఇప్పటికే ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశానని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏడాదిలోగా అందుబాటులోకి తీసుకొస్తామని నొక్కి చెప్పారు.

నెహ్రూ ఆలోచన విధానం మార్గదర్శకం :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనా విధానం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఆయన ఆచరణలో పెట్టిన అలీన విధానం, శాస్త్రీయ ఆలోచనా విధానం, పంచవర్ష ప్రణాళికలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. నెహ్రూ గొప్ప దార్శనీయుడని ప్రశంసించారు. లౌకికతత్వంతోనే దేశ ప్రగతి సాధ్యమని నొక్కి చెప్పిన మహనీయుడని కొనియాడారు. ఆయన దశాబ్దం పాటు జైలుజీవితం గడిపాడనీ, తన యావత్ ఆస్తిని దేశం కోసం సమర్పించాడని విద్యార్థులకు చెప్పారు. అలాంటి గొప్ప నేత అడుగుజాడల్లో తమ ప్రజాప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వాదని చెప్పారు.

తెలంగాణ ఆస్తి పిల్లలే : మంత్రి పొన్నం ప్రభాకర్



దేశ భవిష్యత్, తెలంగాణ ఆస్తి పిల్లలేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య లౌకిక విలువలు నేటికీ నిలబడ్డాయంటే నెహ్రూ వేసిన పునాదే కారణమని చెప్పారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, నెహ్రూ నాలెడ్జి సెంటర్లను క్షేత్రస్థాయికి విస్తరిస్తామన్నారు. ప్రతి విద్యార్థి కూడా లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు.

క్షేత్రస్థాయి విద్య బలోపేతానికి ప్రాధాన్యం : మంత్రి శ్రీధర్‌బాబు



రాష్ట్రంలో క్షేత్రస్థాయి నుంచి విద్యావ్యవస్థ బలోపేతానికి తమ ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. దశాబ్దకాలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచలేదని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం రాగానే పిల్లలకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. రాబోయే నాలుగేండ్లపాటు కూడా విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని నొక్కి చెప్పారు.

బీజేపీకి షాక్

(మొదటిపేజీ తరువాయి)

పోలవ్వగా.. రెండు ఓట్లు (బీజేపీ 1, ఆప్ 1) చెల్లనివిగా అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, ఎన్‌డీ గుప్తా, బీజేపీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఓటు వేశారు.

డిప్యూటీ మేయర్‌గా రవీందర్ భరద్వాజ్ ఏకగ్రీవ ఎన్నిక

మేయర్ ఎన్నికల్లో పరాజయంతో బీజేపీ డిప్యూటీ మేయర్ రేసు నుంచి వైదొలగింది. దీంతో ఆప్ కౌన్సిలర్ రవీందర్ భరద్వాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తొలుత బీజేపీ నుంచి డిప్యూటీ మేయర్ పదవికి నీతా బిస్త్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎనిమిది మంది ఆప్ కౌన్సిలర్లు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఎన్నికల్లో జాప్యం, ఆప్ దళిత వ్యతిరేక పార్టీ అని మండిపడుతూ ఏడుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎన్నికలను బహిష్కరించారు. ఎన్నిక సమయంలోనే నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ కౌన్సిలర్ సబిలా బేగం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆమె కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్టు ఆమె భర్త సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్‌లోనే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ.. ఆప్, బీజేపీ మధ్య పోరుతో పాటు పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చాయి. దీంతో కొత్త మేయర్, డిప్యూటీ మేయర్ ఐదు నెలలు మాత్రమే ఈ పదవుల్లో కొనసాగే అవకాశం ఉంది.

భూదాన్ భూములను స్వాహా చేశారు

(మొదటిపేజీ తరువాయి)

సీలింగ్ చట్టం అమల్లోకి వచ్చినపుడు 500 ఎకరాలు ఇచ్చారని కొనియాడింది. భూదాన్ భూముల రక్షణలో గత బోర్డుతో సహా అధికారులందురూ విఫలమయ్యారని వ్యాఖ్యానించింది. ప్రస్తుత కేసులో 10 ఎకరాల భూమి భూధాన్ బోర్డుకు చెందిందని ధృవీకరించాక వారసత్వ ధృవీకరణ పత్రం ఎలా జారీ చేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, భూదాన్ యజ్ఞ బోర్డు, వ్యక్తిగత హోదాలో గత కలెక్టర్ డి. అమోయ్ కుమార్, ఆర్‌డీవో ఆర్.పి. జ్యోతి సహా మరో ఇద్దరు ప్రయివేటు వ్యక్తులకు నోటీసులను జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామం సర్వే నెం 182 లో 10.29 ఎకరాలకు ఖాదర్ ఉన్నీసా బేగంకు వారసత్వ ధృవీకరణ పత్రం జారీ చేయడాన్ని సవాలు చేస్తూ ఆ భూమిలో వాటా ఉన్న నవాబ్ పూర్ అలీఖాన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ సి.వి.భాస్కర్ రెడ్డి గురువారం విచారణ జరిపారు. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

రీల్స్ మేకింగ్‌లో ఫడ్నవీస్ భార్య బిజీ..

కన్నయ్య కుమార్ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

ముంబయి: కాంగ్రెస్ నేత కన్నయ్య కుమార్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమృతా ఫడ్నవీస్ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ మేకింగ్‌లో బిజీగా ఉంటారని అన్నారు. ధర్మాన్ని రక్షించే బాధ్యత ఉన్న వారు ఇలాంటివి చేయవచ్చా? అని ప్రశ్నించారు. నాగ్‌పూర్ నైరుతి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తరపున కన్నయ్య కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఫడ్నవీస్ ఇటీవల తమది 'ధర్మయుద్ధ్' అని, ప్రతిపక్షాలది 'ఓట్ జిహాద్' అని విమర్శించారు.కాగా, ఫడ్నవీస్ వ్యాఖ్యలపై కన్నయ్య కుమార్ స్పందించారు. 'ధర్మాన్ని' నిలబెట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని అన్నారు. 'ఇది ధర్మ యుద్ధమే (మత యుద్ధం). అయితే మతాన్ని రక్షించడం కోసం ప్రసంగాలు చేసే ఏ నాయకుడినైనా ప్రశ్నించండి అని అన్నారు.

విద్యార్థిని అదృశ్యం



నవతెలంగాణ -నాగోల్

ఓ విద్యార్థిని అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో నివాసం ఉంటున్న ఎస్‌కె శన్మిన్ అనే విద్యార్థిని.. షాదన్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో కాలేజీకి వెళ్లి మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తిరిగి కాలేజీ నుండి బయలుదేరి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో పరిసర ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపారు.



వాతావరణంలో మార్పు వచ్చి గురువారం నియోజకవర్గంలోని మలక్‌పేట చాదర్ఘాట్ ప్రాంతాల్లో అకాల వర్షం కురిసింది. వర్షం నీరు రహదారులపై నిలవడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు అవస్థలు పడ్డారు. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. ఈ ఏడాది వర్షాలు ఎక్కువ కురియడంతో డ్రైనేజీలు పొంగుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరిస్తే కష్టాలు తొలుగుతాయని స్థానికులు కోరుతున్నాయి. నవతెలంగాణ - మలక్‌పేట్

పాఠశాలలను దత్తత తీసుకోవాలి



• ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య

నవతెలంగాణ-నాగోల్

ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులను తమ సామర్థ్యానికి తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని విద్యార్థులకు చేయూతనందించాలని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా నాగోల్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్, రాక్ టౌన్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్‌లతో కలిసి గురువారం ఏసీపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. సరైన పద్ధతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని, సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. గురువుల పట్ల గౌరవంగా ఉండి.. ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. కార్పొరేటర్ తన సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం..

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని కార్పొరేటర్ చింతల్ అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు విద్యార్థులకు ఎంతో రక్షణగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు ఏం చేస్తున్నారు అనేది కూడా గమనించవచ్చునని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు దృష్టి సారించకుండా చదువులపైన ధ్యాసను పెట్టాలని కోరారు. పాఠశాలలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, ఎస్ఐ ప్రసాద్, నాగోల్ కార్పొరేటర్ సురేంద్రనాథ్ యాదవ్, రాక్ టౌన్ కాలనీ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఉప్పల

నవతెలంగాణ-నాగోల్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. బాడ్మింటన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 11 మరియు 13 సింగిల్స్ డబుల్స్ విభాగంలో నిర్వహించిన పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.





క్రీడల్లో విద్యార్థులు రాణించి.. సమాజానికి, తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. నవంబర్ 14 ,15,16 తేదీల్లో R3 (S జోన్) బ్యాడ్మింటన్ అకాడమీ నాగోల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 380 మెంబెర్స్ పాల్గొన్నారని అన్నారు. పేద క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు అవసరమైన సామగ్రి కూడా తన ఫౌండేషన్ ద్వారా అనేక మందికి అందజేయనన్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ బస్కర్, వికాస్ హర్ష యాదవ్, రమేశ్ పిల్లలమర్రి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి వంశీ ధర్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేకూరే దిశగా ముందుకెళ్తాం



• సహకార సంఘం చైర్మెన్ భరత్ కుమార్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సంక్షేమ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ.. రైతులకు మరింత మేలు చేకూరే విధంగా ముందుకు వెళ్తామని రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ అన్నారు. సంఘం పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన మహమ్మద్ బాబూఖాన్ 2024 అక్టోబర్ 19 మృతి చెందిన విషయం విదితమే. ఈ మేరకు సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ చేతుల మీదగా మృతి చెందిన రైతు భార్య మహమ్మద్ రసూల్ బేగంకు సంఘం కార్యాలయంలో గురువారం 25 వేల రూపాయల చెక్కును అందజేసి చేయూతనందిచారు. ఈ సందర్భంగా సంఘం చైర్మెన్ భరత్ కుమార్ మాట్లాడుతూ రైతు సేవా సహకార సంఘం అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. రైతుల సంక్షేమ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. సంఘం సభ్యులకు/రైతులకు ఎఫ్ఎస్‌సీఎస్ నిరంతరం అండగా ఉంటుందన్నారు. అకాల మరణం చెందిన రైతుల కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. సంఘం పరిధిలోని రుణ గ్రహీతలు సకాలంలో రుణాలు చెల్లించి, సహకార సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తూ వస్తుందన్నారు. మున్ముందు కూడా రైతు సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుండె బాల నర్సయ్య, మేనేజర్ జక్కుల ఐలేష్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం : కేఎల్ఆర్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

పేదలకు సీఎం సహాయ నిధి పథకం ఓ వరం అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్.. తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సాయం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అర్హులు సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ముఖద్వారా పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-చంపాపేట్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ఆవరణలో పాత కాలనీ వద్ద శ్రీ భవాని సమేత నమేత లింగేశ్వర స్వామి వారి ముఖద్వారా శంకుస్థాపన పనులను గురువారం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, చీర శ్రీనివాస్, సదానంద రెడ్డి, ఉమామహేశ్వర్, మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి, సత్తి రెడ్డి, రాజు, చందు, బొంబాయి, జగదీష్, యాదగిరి, మహేష్, శివ, నిర్వాహకులు లక్ష్మయ్య, వసంత్, పురుషోత్తం, నవీన్, బాలు, విజయ్, ప్రవీణ్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-హయత్ నగర్

ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులకు సమస్యలపై పరిస్కారం కోసం హయత్ నగర్ 1, 2 డిపోలలో శుక్రవారం (నేడు) డయల్ యువర్ డీ ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్లు విజయ్ కుమార్, శ్రీనివాసరావులు గురువారం తెలిపారు. 1,2 డిపోలలో పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రయాణికులు ఆర్టీసీ అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు 1డిపోలో సమస్యల కోసం 9959226138ను సంప్రదించాలని సూచించారు. 2 డిపోలో సమాచారం కోసం 9959226419ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

మధుమేహం నియంత్రణపై సలహాలు, సూచనలు

నవతెలంగాణ- సిటీబ్యూరో

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించినట్టు శ్రీకృష్ణ డయాబెటిక్ ఎండ్రోకేన్ సెంటర్ డాక్టర్ నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని తెలిపారు. దీనిపై ప్రజలకు సరైన అవగాహన లేక వ్యక్తిగత జీవితంలో బిజీగా ఉండి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను నియంత్రణలో ఉంచినట్లయితే మధుమేహాన్ని నియంత్రించవచ్చని అన్నారు. క్రమం



తప్పకుండా వ్యాయామం చేయాలని. వారంలో కనీసం ఐదు రోజులు 30 నుంచి 40 నిమిషాలు నడక, జాగింగ్ ,సైక్లింగ్, యోగ, ధ్యానం చేస్తూ నియంత్రణలో ఉంచుకోవచ్చని వివరించారు. అంతేకాదు మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలని, సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని, తీపి పదార్థాలు తక్కువ తీసుకోవాలని సూచించారు. మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని, దీనిద్వారా మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక జగన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో వ్యక్తిగత, ఆర్థిక సమాచార సేకరణను ఖండిస్తున్నాం



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన వాగ్దానం మేరకు చేపట్టిన కులగణనను స్వాగతిస్తున్నామని, కానీ వ్యక్తిగత వివరాలు, ఆర్థిక సమాచారం సేకరించడాన్ని ఖండిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్రా చారి తెలిపారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని రావి నారాయణ రెడ్డి కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రాచారి మాట్లాడారు. ఎన్నో ఏండ్లు దినసరి కూలీ చేసుకుంటూ బతుకు వెల్లదీస్తున్న గూడు లేని పేదలు.. కనీస నివాసాల కోసం వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి ఉంటున్న పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ రావినారాయణరెడ్డి పేస్ -3 లో నివాస ప్రాంతంలో కూడా సమగ్ర కులగణన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా అలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇక్కడ 24 గంటలూ వెలుగు... అక్కడ రాత్రి చీకటి...





నవతెలంగాణ-హయత్ నగర్

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రతి కాలనీల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వాహణకు డీఈ స్థాయిలో న్నతాధికారులు ఉన్నా కూడా రాత్రి పూట వెలగాల్సిన వీధి దీపాలు వెలగక పోవడం. మరి కొన్ని ప్రాంతాల్లో 24గంటలూ వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ఈ విభాగంలో అసలు ఎం జరుగుతుందో కాలనీ వాసులకు అర్థం కావడం లేదని వాపోతున్నారు. బుధవారం రాత్రి మన్సూరాబాద్ నుండి బండ్ల గూడకు వెళ్లే దారి అంతా చిమ్మ చీకటిగా ఉండడం. ఎరుకల నాంచారమ్మ బస్తీ లో మాత్రం 24గంటలూ వెలుగుతూనే ఉండడం గమనార్హం. అధికారుల పని తీరు ఇకనైనా మారుతుందో లేదో చూడాలి మరి..

మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



• సీజన్‌లో మార్కెట్‌కు వచ్చే రైతులకు వసతులు కల్పిస్తాం
• మార్కెట్ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

వచ్చే మామిడి సీజన్‌లో మార్కెట్‌కు వచ్చే రైతులందరికీ సరైన వసతులు కల్పిస్తామని, సమస్యలు తలెత్తకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నుంచి గురువారం బాటసింగారం పండ్ల మార్కెట్‌కు మామిడి రైతులు విచ్చేసి సీజన్‌లో రైతులు ఎదుర్కొనే సమస్యలను చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. దశల వారీగా మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

• మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్‌లోని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మనోజ్‌లతో కలిసి గురువారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాల్లో లభిస్తాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా కాలయాపన చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్ది కాలంలోనే ఎంతో మందికి ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, రంగారెడ్డి బడంగ్ పేట్ నందు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 1912లో అయ్యంకి రామయ్య అధ్యక్షతన మద్రాసులో ఆల్ ఇండియా లైబ్రేరి సమావేశం జరిగిందని, భారత దేశ వ్యాప్తంగా 1968వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు భారత మొట్ట మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని 14 నవంబర్ నుండి 19 నవంబర్ వరకు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జన్మదినాన్ని జరుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి'





నవతెలంగాణ-మీర్‌పేట్

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకొని చదవాలని నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్‌లోని నారాయణ పాఠశాలలో 'విద్యా అవకాశాలు-భవిష్యత్తు ప్రణాళికలు' అనే అంశంపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ విద్యా సంస్థల జీఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు సహకారం కావాలంటే పాఠశాల స్థాయి నుండి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా చదివినప్పుడే చేరుకోగలమని అన్నారు. అందుకోసం విద్యార్థులు పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ఆచరణాత్మకంగా పనిచేసినప్పుడే బంగారు భవిష్యత్తు కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏకాగ్రతతో సృజనాత్మకతను జోడించి పనిచేసినప్పుడే కల సాకారం అవుతుందని సూచించారు. అందుకు విద్యార్థులు దానికి అనుగుణంగా సమయపాలన చేసుకొని ముందుకు వెళ్లాలని, మంచి భవిష్యత్తులో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రవీంద్రబాబు, విజయ, రాధాకిషన్, ప్రిన్సిపల్ బాబ్జీ, అను సింగ్, లావణ్య రెడ్డి, రవికుమార్, మాధవి, నౌషిన్ ఫాతిమా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకర్గ అభివృద్ధికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీ నగర్‌లో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం, ఏఈ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోండి



- సీపీఐ(ఎం) మేడిపల్లి కార్యదర్శి ఎన్.సృజన

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 26 వ డివిజన్ శంకర్ నగర్ కాలనీలో అనుమతులకు మించి చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన డిమాండ్ చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ టీజీ బీ పాస్ ద్వారా నిర్మాణం అనుమతులు పొంది సక్రమంగా నిర్మాణాలు చేపట్టాలని ఓ వైపు అధికారులు నిత్యం చెప్తుంటే ఇక్కడ నిర్మాణదారులు మాత్రం అధికారుల మాటలను పెడ చేవిన పెట్టారని అన్నారు. ఇప్పటికైనా బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయం పెంచాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.26 లక్షల 08 వేల 500 చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులందరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిందన్నారు. ప్రభుత్వం లబ్దిదారులకు చెక్కులను తొందరగా వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్‌లో ఆటో డ్రైవర్ల భిక్షాటన



నవతెలంగాణ-కాప్రా

ఆటో డ్రైవర్లు సీఐఎల్‌లోని బస్‌స్టాండ్‌లో గురువారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆటో ఐకాస నాయకులు హబీబ్, మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పునరాలోచన చేయాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశ పెట్టిన ఓలా, ఊబర్, ర్యాపిడో బైకులను నిషేధించాలని డిమాండ్ చేశారు. కాగా అంతకుముందు ప్రత్యేకంగా మహిళా ప్రయాణికుల వద్ద భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో బీపీటీఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ హబీబ్, బీఎంఎస్ ఆటో యూనియన్ డ్రైవర్లు గిరి, ప్రతాప్ సింగ్, లక్ష్మి నారాయణ, వెంకటేష్, రాందస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నన్నూరి నర్సిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కాప్రా

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నన్నూరి నర్సిరెడ్డిని తెలంగాణ టీడీపీ పార్టీ మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, ఉప్పల్ నియోజకవర్గ అడ్‌హక్ కమిటీ మెంబర్ గడ్డ మీది రాములు యాదవ్, టీడీపీ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, కొమ్ము ఉపేందర్, బింగి భిక్షపతి, నాగరాజు, బొళ్ల వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్‌లు గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు కారణం



- 52(ఎ) వక్ఫ్ చట్టం కింద కబ్జాదారులపై ఎందుకు కేసులు నమోదు కాలేదు
- వక్ఫ్ సీఈఓ ఆడిటింగ్ ఇన్‌స్పెక్టర్ ముత్తవల్లికి తెలియకుండానే కబ్జాలు జరిగాయా?
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఇటీవల వక్ఫ్ బోర్డు సీఈఓ తమ సర్వే నెంబర్లలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ప్రకటించడంతో మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతంలో 70 కాలనీలు, బస్తీలకు చెందిన పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 50, 100 గజాలలో ఇండ్లు నిర్మించుకున్న పేదవారిని ఇబ్బంది పెడుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు ఎకరాల కొద్ది కబ్జాలు చేసిన బడాబాబుల మీద ఎందుకు చట్ట ప్రకారం కేసులు పెట్టడం లేదని, గెజిట్ నెంబర్ 6(ఎ) డేటెడ్ 9/02/1989. వక్ఫ్ బోర్డ్ భూమి లిస్ట్‌లోని తమ భూమి అని చెప్తున్నా మల్కాజిగిరి సర్కిల్‌లోని సర్వే నెంబర్ 398, 399లో దాదాపు 20 ఎకరాల ఖాళీగా ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న ఆ ఖాళీ భూమిని తమది అంటూ ఇతరులు పోలీసుల సహకారంతో కబ్జాలో ఉన్నారని తెలిపారు. ఈ భూమిని కాపాడాల్సిన వక్ఫ్ బోర్డ్ సీఈఓ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఆడిటర్ ముత్తవల్లి వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52ఎ కింద కేసులు నమోదు చేయడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ భూమిని కాపాడాలని కబ్జా చేసిన వాళ్లపై వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52ఎ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు.

నేటి బాలలే రేపటి భావి పౌరులు

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్
- నిర్మల్ నగర్‌లో బాలల దినోత్సవ వేడుకలు
- ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని కాంగ్రెస్ ఎస్సీసెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1889 నవంబర్ 14న మాజీ ప్రధాని చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రతి ఏటా బాలల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని సూచించారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న నేటి బాలలే రేపటి జాతి రత్నాలని వ్యాఖ్యానించారు. బాలల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచిందన్నారు. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లను నియమించిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పేదలకు విద్యా ఫలాలను అందించేందుకు రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమలాకర్, జీవన్ కుమార్, కె. రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతోనే ఏదైనా సాధిస్తారు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం



నవతెలంగాణ-శామీర్‌పేట

చదువుతోనే ఏదైనా సాధించగలుగుతారని, శ్రద్ధగా చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బాల బాలికలకు సూచించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు, గురువులు వంతు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ మాట్లాడుతూ.. బాల బాలికల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందన్నా రు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ.. బాలబాలికలకు అంతర్జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలల రక్షణ, సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని తెలిపారు. బాలల రక్షణ వారి సంరక్షణకు రాష్ట్రస్థాయిలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు 112, బాలల 0 నుంచి 18 ఏండ్ల చిన్నారులపై ఎలాంటి అఘాయిత్యాలైన ఈ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 24/7 పనిచేస్తుందన్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌లో పిల్లల సంరక్షణకు, విద్య వైద్యం తోడ్పడుతున్నందుకు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మేనేజ్మెంట్ వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ.. బాల బాలికల రక్షణ వారి సంరక్షణకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, పిల్లల భద్రత మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రఘునాథ్ , ఎస్సీ వెల్ఫేర్ అధికారి, చైల్డ్ వెల్ఫేర్ నెంబర్ రామ్మోహన్, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ నాగమణి , సీడీపీఓస్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడలో గురువారం రూ.17 లక్షల వ్యయంతో చేపట్టబోతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధిని పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జీహెచ్ఎంసీ ఏఈ దివ్య జ్యోతి, నాయ కులు, మహిళలు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట : కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నట్లు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీలోని 16వ వార్డులో మున్సిపల్ నిధులు రూ.22 లక్షలతో నేతాజీ నగర్, సాయి ధరణి, గౌరీ ఎన్‌క్లేవ్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో దశల వారీగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ గాంధీనగర్‌లోని శ్మశాన వాటిక అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవతో జీహెచ్ఎంసీ అధికారులు రూ.22 లక్షల ఫండ్ సాంక్షన్ చేశారు. గురువారం వడ్డెర సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శ్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 80 ఏండ్ల నుండి శ్మశాన వాటికను అభివృద్ధి చేయకపోవడంతో వడ్డెర సంఘం నాయకులు మైనంపల్లి హనుమంతురావు దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూ చేయించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గండికోట కుమార్, కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతల వినోద్ యాదవ్, నాయకులు వెంకటేష్, నర్సింగ్ రావు, రమేష్, అజయ్, సంతానం, బీమ్ రాజ్, షేకిల్, ఫైజల్, ఇంతాజ్, బాలరాజ్, రాజు, సుధాకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పత్రాల పరిశీలన



-జోనల్ కమిషనర్ రవికిరణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎస్. రవి కిరణ్ మల్కాజిగిరి సర్కిల్‌లో పర్యటించారు. అనంతరం మల్కాజిగిరి సర్కిల్ సిబ్బందితో మాట్లాడి సమగ్ర కుటుంబ సర్వే పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పూర్తి స్థాయిలో సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సర్వే సిబ్బందికి వివరాలు చెప్పాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



నవతెలంగాణ-శామీర్‌పేట

ఆర్టీసీ హకింపేట బస్సు డిపో పరిధిలో సమస్యల పరిష్కారానికి శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్ భవభూతి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలతో పాటు అల్వాల్, కంటోన్మెంట్, బొల్లారం, జవహర్ నగర్, బాలాజీ నగర్, సీఆర్‌పీఎఫ్ ప్రజలు బస్ సర్వీస్ సేవలకు సంబంధించి సమస్యలుంటే నేడు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం ద్వారా ఫోన్: 9959226144 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్
- ఎన్‌పీసీఎల్ గేటు ఎదుట కార్మికుల నిరసన



నవతెలంగాణ - చర్లపల్లి

గత కొన్నేండ్లుగా న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విధులు నిర్వహించిన కార్మి కులను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్ డిమాండ్ చేశారు. గురువారం న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ గేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గత కొన్నేండ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను తొలగించడంతో వీఎస్ బోస్ ఆధ్వర్యంలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యప్రసాద్, కార్మిక నాయకులు నర్సింహ, సాయిలు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

నేరేడ్ మెట్ డివిజన్ యాప్రాల్‌లోని శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని గౌడ్ సంఘం నాయకులు మర్యాదపూర్వంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో శ్మశాన వాటికను అధికారులతో కలిసి పరిశీలించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, నరసింహ, మురళి, రాజేష్, చందర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, రాము గౌడ్, రమేష్, సురేష్, బతిని శ్రీనివాస్ గౌడ్, బండి శివ గౌడ్, శోభ గౌడ్, విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతి



నవతెలంగాణ - జవహర్ నగర్

ఓ యువతి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం నునావత్ అనిత భర్త శంకర్ వెంకటేశ్వర కాలనీ, బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె నునావత్ నిఖిత (15) బాలాజీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటుంది. సోమవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించక పోవడంతో గురువారం పోలీస్ స్టేషన్ లో నూనావత్ అనిత ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ కమిషనర్ జి.రాజు అధ్యక్షతన మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 18 ఏండ్లు నిండిన వారిని ఓటు నమోదు చేయుట, లోకల్‌గా లేకుండా అడ్రస్ మారిన వారి పేర్లు తొలగించుట, పోలింగ్ స్టేషన్ల చేర్పులు మార్పులు, తదితర అంశలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, వినోద్ యాదవ్, బీజేపీ నాయకులు రామకృష్ణ, సీపీఐ నాయకులు రొయ్యల కృష్ణమూర్తి, కాసర్ల నాగరాజు, టీడీపీ నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, జనసేన నాయకులు రమేష్ గౌడ్, బీఎస్పీ నాయకులు గౌతమ్ రాజ్, పాల్గొన్నారు.

బధిర విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలి





- హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్స్ ఫౌండర్, చైర్మెన్ లయన్ పఠాన్ ఉమర్ ఖాన్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

చిల్డ్రన్స్ డే సందర్భంగా హెలన్ కెల్లర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్‌లో గురువారం హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఫర్ ది డెఫ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ, రోహిణి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో 600 బధిర విద్యార్థిని, విద్యార్థులు చిల్డ్రన్స్ డేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్, చైర్మెన్ లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ బధిర విద్యార్థులలో ఉన్న ఇంటలిజెన్స్‌తో భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఎల్‌సీహెచ్ హైటెక్ సిటీ ప్రెసిడెంట్ లయన్ జి.వెంకట్ రావు, సెక్రటరీ లయన్ జాజుల అంజయ్య, లయన్ సభ్యులు పాల్గొని బధిర విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో మెడికల్ క్యాంపు డెంటల్ చెకప్, రక్త పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ వారు హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఫర్ ది డెఫ్ విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ ఉపాధ్యాయులు, రోహిణి ఫౌండేషన్ డాక్టర్స్, బధిర విద్యార్థులు, పాల్గొన్నారు.

కుల గణనలో స్వచ్ఛందంగా పాల్గొనాలి



- బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగం

నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ జీ.రామలింగం కోరారు. గురువారం బోడుప్పల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసు కున్నారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు పొందుపరుస్తున్న తీరుతెన్నులు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేనేజర్,అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కాటపాక కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటపాక కుమార్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు గురువారం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటపాక కుమార్ మాట్లాడు తూ..తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎల్లప్పుడూ మీ ఆదరాభిమానాలు తనపై ఉండాలని కోరారు. మీ ఆప్యాయతలకు కృతజ్ఞుడై ఉంటానన్నారు. తన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల నరసింహారెడ్డి, జయేందర్ సునీల్, నాగరాజు, ప్రశాంత్, భరత్, దేవ్ సింగ్ సుకుమార్, విక్కీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి విద్యార్థి దేశం గర్వించేలా ఎదగాలి



- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుంచే సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు, దేశం గర్వించేలా ఎదగాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. గురువారం డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో రిజిస్ హెరిటేజ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్యతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనాటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చిన్న వయస్సు నుండే సమాజం పట్ల అవగాహన కల్పించాలన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ టు వార్డ్స్ అవర్ సొసైటీ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటాపాటల్లో రాణించాలన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం స్కూల్‌కు వచ్చే దారిలో సీసీ రోడ్లు ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, స్కూల్ యాజమాన్యం అమల్, ఉపాధ్యాయులు, పిల్లలు పేరెంట్స్ తదితరులున్నారు.

ఎన్యూమరేటర్లకు సహకరించాలి



- డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక చెక్క

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లకు ప్రజల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక చెక్క అన్నారు. గురువారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని గిరిజన బస్తీలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఉప కమిషనర్ ఆంజనేయులుతో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజలు ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని, సమాచారం తెప్పితే చాలన్నారు.

నాగారం సెరినిటీ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే



నవతెలంగాణ-కీసర

నేటితరం బాలలే రేపటి దేశ బంగారు భవిష్యత్తు అని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీలోని సెరినిటీ పాఠశాలలో చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు మెమెంటోలు అందజేసి సత్కరించారు. అలాగే హై స్కూల్ విద్యార్థులు పాట్‌లక్ లంచ్ జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ఏట వెంకట సుబ్బారావు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి అర్‌టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించబడు తుందని కూకట్‌పల్లి డిపో డీఎం డి.హరి తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ కింది ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి 9959226151 ప్రయాణికుల సమస్యలు, సలహాలకు సమయం 3:00 గంటల నుంచి 4:00 గంటల వరకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

పుప్పాల భాస్కర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించు కున్న సూరారం డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ను దండేమూడి ఎన్ క్లేవ్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గురువారం పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

గ్రూప్ -3 ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహి స్తున్న గ్రూప్ -3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులు సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్ రెడ్డి అన్నారు. గురువారం అదనపు కలెక్టరేటర్ తన ఛాంబర్‌లో టిజిపిఎస్సి గ్రూప్ -3 రాత పరీక్ష పై డిఆర్ఓ హరిప్రియతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, కేటాయించినంత వరకు మాత్రమే విధులు నిర్వహించాలని సూచించారు. ఛీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాల న్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలను సూచించారు. పోలీసు శాఖ వారితో భద్రత, నిరంతరాయ విద్యుత్, త్రాగునీరు, అదనపు బస్సులు సంబంధిత శాఖల అధికారులతో కో-ఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు ఒకరోజు ముందుగానే కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాల న్నారు. పరీక్షా సెంటర్లలో రూట్ మ్యాప్ లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్ మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయా..? అని పరిశీలించాలి అన్నారు. ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించబోమని స్పష్టం చేసారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ -3 పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



వివేకానంద విద్య మందిర్ హై స్కూల్లో..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభా ష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యామందిర్ హై స్కూల్లో భారత తొలి ప్రధాని, భారతరత్న శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా.. వారిని స్మరించుకుంటూ.. చిన్నారులం అంటే ఎంతో ఇష్టమైన జవహర్ లాల్ నెహ్రు జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి పిల్లలు రేపటి నవ భారత నిర్మాతలు అని కొనియాడారు. వారి బంగారు భవిష్యత్తు కోసం మనమందరం కలిసి పని చేయాలని చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ వైస్ ప్రిన్సి పాల్ లత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు...

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకొని.. బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో.. జీడిమెట్ల సీఐ జి. మల్లేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్పోర్ట్స్ టార్చ్ వెలిగించి ఘనంగా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెహ్రూకి చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టం కనుక వారి జన్మదిన బాలల దినోత్సవాన్ని జరుపు కోవడం మన ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్న తనం నుండి చక్కటి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యా విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులుగా ఎదిగి, భవిష్యత్తులో ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని కోరుకున్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ కోటిరెడ్డి మాట్లాడుతూ.. సాధారణ కానిస్టేబుల్ నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరకు ఎదిగిన సీఐ మల్లేశంని ఉదహరించారు. వారు ఇచ్చిన సందేశాన్ని అభినందించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీవిఆర్ గ్రూప్ స్కూల్స్ టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్సార్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ స్కూల్ చింతల్, బిపిఎస్ రంగారెడ్డి నగర్ రంగారెడ్డి నగర్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్, బిపిఎస్ ప్లే స్కూల్ సూరారం, టీవీఆర్ గీతాంజలి, పద్మారావు నగర్ ఫేస్ టు, బీపీస్ రంగారెడ్డి



నగర్ మొత్తం 7 స్కూల్స్ పాల్గొన్నాయి. లిటరరీ అండ్ గేమ్స్ కాంపిటీషన్ అట్టహాసంగా ప్రారంభించుకున్నారు. టీవీఆర్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

దీక్ష కిడ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం..

సూరారంలోని దీక్ష కిడ్స్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో పాఠశాల చైర్మన్ పి. శివయ్య మరియు వారి కుమారుడు డాక్టర్ దీపక్ రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ అనుభవించే బాల్యం నిజంగా ఆ భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా పాఠశాల యజమాన్యం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వీరేశలింగం మాట్లాడుతూ... గత వారం రోజులుగా పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల స్వరతో ముఖాభివృద్ధికై దీక్ష పాఠశాల ఎల్లప్పుడు ముందుంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం తన క్యాంపు కార్యాలయములో ఆయన చేతుల మీదుగా... కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెం దిన, 24 మంది లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వా రా మంజూరు అయిన రూపాయలు పది లక్షల మూడు వేల రూపాయల విలువ గల చెక్కులను అందచేశారు.

బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ..

కేపీహెచ్‌బీ : చిన్ననాటి నుంచే తల్లితండ్రులు పిల్లలకు వారి లక్ష్యా న్ని చేరుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా గురువారం అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి పుస్తకాలు తో కూడిన బ్యాగ్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. అన్ని రంగాల్లో కూడా పిల్లల్ని ప్రోత్సహిస్తూ వారిలోని సృజనాత్మక శక్తిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలు



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కూకట్ పల్లి సర్కిళ్ల వివిధ ప్రాంతాలలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి సనత్ నగర్ రైల్వే స్టేషన్, జింకలవాడ, భరత్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొందరు వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో టిప్పర్, ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారని తెలుస్తోంది. గత కొంత కాలంగా రహదారుల పక్కన డంపింగ్ చేయడంతో వాహన దారులు, స్థాని కులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సంక్షేమం కోసం మెరుగైన రహదారులు నిర్మిస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని డంపింగ్ యార్డులా వాడుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అర్ధరాత్రి చుట్టుపక్కల ప్రాంతాలనుంచి వ్యర్థాలను తీసుకువచ్చి రోడ్లకిరువైపులా వ్యర్థాల కుప్పలను వేస్తుండగా... కొన్నిసార్లు దర్జాగా ట్రాక్టర్లు టిప్పర్లలో తీసుకువచ్చి, పని కానిచ్చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన శాఖల అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరూ పట్టించుకోవడంలేదని వ్యర్థాలను తరలించేవారు మరింత దర్జాగా తీసుకువచ్చి ఇక్కడ పోసి వెళుతున్నారని స్థానికులు అంటున్నారు. 47 ఎకరాల స్థలంలోని కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోని స్థలం ప్రభుత్వం ఇచ్చిన లీజు పూర్తి కావడంతో పురాతనమైన పరిశ్రమ భవనాలను కూల్చివేసి కొందరు నిర్మాణ వ్యర్థాలను జన సంచారం లేని అర్ధరాత్రి వేళల్లో వాటిని రోడ్ల పక్కన డంపింగ్ చేసుకున్నట్టు వారు చెబుతున్నారు. అంతే కాకుం డా పరిసర ప్రాంతాలలో ఇండ్ల యాజమానులు, భవన నిర్మాణ దారులు చిన్నచిన్న ఇండ్లను కూల్చివేసి బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో వెలువడిన భవన నిర్మాణ వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారని తెలుస్తోంది. నిర్మాణ వ్యర్థాలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాల్సి ఉన్నా తరలింపు ఖర్చులు మిగుల్చుకునేందుకు ఇలా రహదారుల పక్కన నింపేస్తున్నారుని తెలిసింది. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రీసైక్లింగ్ కేంద్రం ఏర్పాటైనా మారని తీరుగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్క డబడితే అక్కడ భవన నిర్మాణ వ్యర్థాలు పారబో స్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కనే పోస్తుండగా.. మరికొన్ని చోట్ల ఖాళీ స్థలాల్లో ఇందుకు నిలయంగా మారుతున్నాయి. రాత్రివేళల్లో వాహ నాల్లో తీసుకొచ్చి, గుట్టుచప్పుడు కాకుండా పార బోస్తున్నారు. స్థానికంగా పలు రీసైక్లింగ్ కేంద్రాలు ఏర్పాటైనా.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో స్థానికులకు, వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రే భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాన్ని జీడిమెట్లలో ఏర్పాటు చేశారు. అనంతరం 2021 ఏప్రిల్లో రెండో కేంద్రం నాగోల్ డివి జన్ పత్తుల్లాగూడలో అందుబాటులోకి వచ్చింది. ఇకపై రహదారుల పక్కన భవన ని ర్మాణ వ్యర్థాలు కనిపించవని అనుకున్నా నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలను సనత్ నగర్ రైల్వే స్టేషన్ రోడ్డులో, సికింద్రాబాద్ కు వెళ్ళే ఫిరోజ్ గూడ వెళ్ళే బాలానగర్ ప్రధాన రహదారిలో డంపింగ్ చేస్తున్నారు.

జీహెచ్ఎంసీ అధికారుల ఉదాసీనతే నిర్మాణ వ్యర్థాల డంపిం గ్‌కు కారణమవుతోంది. చర్యలు తీసుకుంటున్నామనే అధికారుల మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. ఓ వైపు పేరుకుంటున్న వ్యర్థాలతో డివిజన్ పరిధిలో ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే నిర్మాణ వ్యర్థాల డంపింగ్ అదనంగా వేధిస్తోంది. కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా వ్యర్థాలు డంప్ చేయడం మాఫియాగా తయారైంది. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడెక్కడ వ్యర్థాలు పేరుకుంటున్నాయో జాబితా పంపమని ఇటీవల ఉన్నతాధికారులు బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయంటే ఉన్నతాధికారులు ఏస్థాయిలో పర్యవేక్షి స్తున్నారో అర్థం చేసుకోవచ్చు.. స్థానిక అధికారులేమో తేలిగ్గా తీసు కుంటున్నారనే దానికి వారు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే అద్దం పడుతోంది. పాత భవనాలను ఆధునిక రచించే క్రమంలచే నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ డంప్ చేస్తుంటారు. కొన్ని చోట్ల డంప్ చేసిన వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి వాటిపై చెత్తాచెదారం కనిపిస్తోంది. పిచ్చిమొక్కలు పెరుగుతు న్నాయి. ఇరుకు రహదారులు మరింత ఇరుకుగా మారుతున్నాయి. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటేనే చర్యలు లేకపోతే రాత్రిళ్లు ఈ డంపింగ్ కొనసాగుతోంది. ఎప్పుడో ఒకసారి అధికారులు తమ సిబ్బందికి, డంపింగ్ చేస్తున్న వారికి జరిమానాలు విధిస్తున్నారు. దీనిపై పక్కా ప్రణాళిక లేదని తెలుస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నారో చుట్టుపక్కల జనానికి అవగాహన కల్పించడం లేదా హెచ్చరించడం లేదు. ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు ఉన్నతాధి కారులు తనిఖీలు చేసినప్పుడు రెండు రోజులు హడావుడి చేసి అనంతరం పట్టించుకోకపోవడంతో ఆశిం చిన సత్ఫలితాలు ఉండడం లేదు.

వ్యర్థాల గుట్టలు.. ఆగని అతిక్రమణలు..

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్లలో అధికారులు ఎన్ని కఠిన చర్యలు చేపట్టినా కొరడా ఝులిపించినా భవన నిర్మాణ వ్యర్థాల అక్రమ డంపింగ్ మాత్రం నియంత్రణలోకి రావడం లేదు. అతిక్ర బాలానగర్ ఖైతాన్ ఫ్యాక్టరీ గోడ పక్కన ఆమణలు కొనసాగుతూనే ఉన్నా యి. బాలానగర్ పరిధిలోని పలుచోట్ల రోడ్ల, పక్కన ఈ గుట్టలు దర్శనమిస్తున్నా యి. దీంతో ఆయా ప్రాంతాలు అధ్వానంగా అపరిశుభ్రంగా తయా రవుతున్నాయి. ఇప్పటికే అక్రమ డంపింగ్ పై నిషేధం ఉన్నప్పటికీ అతిక్రమణలు ఆగకపోవడం గమనార్హం.

-మహ్మద్ హుస్సేన్ (బాబా) సోషల్ మీడియా ప్రెసిడెంట్ బాలానగర్

ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలని పరిధిలోని పిల్లలందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు వాసర విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపల్ గుండాడి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చాచా నెహ్రూను స్మరిం చుకుంటూ.. బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, రేపు దేశం బాగుండాలన్నా, దేశ భవిష్యత్తు బాగుండాలన్న అది నేటి బాలల చేతుల్లోనే ఉంటుంది అన్న చాచా నెహ్రూ మాటలను ఆదర్శంగా తీసుకుం టూ.. బాల బాలికలందరూ మంచిగా చదువుకొని అత్యు త్తమ శిఖరాలను అధిరోహించాలని, వాసరా విద్యాలయ హై స్కూల్ పేరు నిలబెట్టాలని ప్రిన్సిపల్ అశోక్ కుమార్ తెలియజేశారు.

యస్‌యస్‌డి గ్రామర్ హై స్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు..

యస్‌యస్‌డి గ్రామర్ హైస్కూల్‌లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134వ జన్మదినోత్సవ సందర్భం గా.. బాలల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ గౌరవ వందనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషధారణలతో పాటు, భౌతిక శాస్త్ర ప్రయోగాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. రక రకాల నృత్య ప్రదర్శనలు, మిమిక్రీ, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, వివిధ రకాలైన వినోద కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొని వారి ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ దుర్గాభవాని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, అని నెహ్రూ అన్నారు.విద్యార్థులు బాల్యం నుంచి మంచి క్రమశిక్షణ అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని, వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు, వారి సతీమణి సురభిదుర్గావాణి, చైర్మెన్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఎకడమిక్ డీన్ మిరినాలని,వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఇన్‌చార్జిలు, స్టాఫ్, పేరెంట్స్ పాల్గొని బాలల దినోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

బీఆర్ఎస్ విద్యార్థి యూత్ విభాగం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సంబరాలు..

బాలల దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బీఆర్ఎస్ విద్యార్థి, యూత్ విభాగం చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, హుడిగి మహేష్ ఆధ్వర్యంలో.. బాలల దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎంఈ ఓ.కిషన్, స్కూల్ హెడ్ మాస్టర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అనంతరం కూకట్‌పల్లిలోని, మూడు అంగన్వాడీ కేంద్రాలలో విద్యా ర్థులకు స్వీట్స్, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో.. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో అనిల్ యాదవ్, లోకేష్ రెడ్డి, అఖిల్ యాదవ్, భీమ్ శంకర్, ఫణి, విశ్వనాథ్ రెడ్డి, లక్కీ పాల్గొన్నారు.



ప్రభుత్వ అధికారులపై దాడి అమానుషం

- టీజీఓ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు జి.వినోద్ కుమార్
- కలెక్టరేట్ వద్ద నిరసన



నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రభుత్వ అధికారుల మీద దాడి అమానుషం అని టిజిఓ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు జి.వినోద్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, ఇతర అధికారుల మీద జరిగిన దాడికి నిరసనగా గురువారం టిజిఈజెఏసి పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం లంచ్ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానం లాంటి వారు అని, వారికి పర్సనల్ ఎజెండా అంటూ ఏమి ఉండదని... గవర్న మెంట్ సూచనలు ప్రజలకు తెలియజేయడం మాత్రమే వారి విధి. అలాంటి వారి మీద దాడి అమానుషము అన్నారు. దాడి చేసి న వారిని శిక్షించాలని, వారి మీద క్రిమినల్ కేసులు పెట్టాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. టిజిఓ జనరల్ సెక్రెటరీ డాక్టర్ కురుమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఐ.విజయ కుమారి, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం



నవతెలంగాణ-ధూల్ పేట్

అంతరాష్ట్ర టీజీఎస్ఆర్టీసీ బస్సు సర్వీస్‌ల సేవలపై డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని రంగారెడ్డి జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 3:30 గంటల వరకు ఉంటుందన్నారు. సుదూర ప్రాంతాల బస్సుల ప్రయాణికుల సమస్యలపై నేరుగా రీజనల్ మేనేజర్ నంబర్ 9959224910కు ఫోన్‌లో మాట్లాడవచ్చు అన్నారు. దీంతో ప్రయాణికుల సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ అవకాశం ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, మైలారంరాజు, వెంకట స్వామిగౌడ్, ఈశ్వర్, మాణిక్‌ప్రభు, రాజు, దేవయ్య, పురు షోత్తం, రాజు బానప్ప తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై దాడిని ఉపేక్షించొద్దు

- నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలి
- కుట్రదారులను శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఈనెల 11వ తేదీన అధికారులపై జరిగిన దాడి ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల ఐకాస చైర్మెన్ వి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా, ఎంతవారైనా ఉపేక్షించొద్దని ఆయన కోరారు. లగచర్ల ఘటనకు నిరసనగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. దాడి వెనుక దాగి ఉన్న కుట్రను బహిర్గతం చేయాలనీ, ఉద్యోగులపై దాడికి పాల్పడి.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్రపన్నిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వ అధికారులను లక్ష్యంగా చేసుకొని దాడి చేయడంలో కుట్ర కోణం దాగి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పోలీసుల విచారణలో వెలుగులోకి వస్తున్న విషయాలు ఉద్యోగ లోకాన్ని భయభ్రాంతులకు గురి చేసిందన్నారు.



రాజకీయాలకు అతీతంగా సేవలు అందించే అధికారులపై దాడులు, హత్యాయత్నం వంటి ఘటనలకు పూనుకోవడం వెనుకాల బలమైన కుట్ర దాగి ఉందనే అనుమానాలకు బలం చేకూరుతుందన్నారు. తీవ్రంగా గాయపడిన ఏ అధికారిని ఎవరు పరామర్శించలేదన్నారు. చివరకు కొందరు అధికారులపై జరిగిన దాడిని సైతం పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనలో దాడికి గురైన ఉద్యోగులపై కాకుండా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, జనరల్ సెక్రటరీ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, ఎస్.రాములు, అధ్యక్షులు తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ డాక్టర్ జి.నిర్మల, తెలంగాణ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు దర్శన్ గౌడ్, తెలంగాణ సీపీయస్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్దన్, దేవికా, శ్రీరాం, హరికిషన్, ఉదర గోపాల్, విజయారావు, సుగంధిని, హేమలత, రాబర్ట్ బ్రూస్, రోహిత్ నాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి



- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ
- సంక్షేమ, గురుకుల వసతి గృహాలలో జరిగే ఆత్మహత్యలను అరికట్టాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించలనే ఆకాంక్షతో అనేక ఇబ్బందులు ఎదురైన పేదరికం, ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, ఉన్నత చదువు చదవాలనే కాంక్షతో పోటీ పరీక్షలల్లో , పదవ తరగతి పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లాంటి విద్యాలయల్లో గురుకుల, సంక్షేమ వసతి గృహాలలో సీటు సంపాదించుకుంటున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి బాసర ట్రిబుల్ ఐటీలో, రాష్ట్రంలోని వివిధ వసతి గృహాలలో వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు అనేక అనుమానాలకు దారితీస్తున్నాయి. హాస్టళ్లల్లో సరైన వసతులు, ఫ్యాకల్టీ లేక యాజమాన్యాన్ని సమస్యలపై విద్యార్థులు అడిగితే వాళ్ళనీ అనేక విధాలుగా ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్యలు చేసుకునేటట్టు వేధించడం జరుగుతున్నదేమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా వసతులు, సౌకర్యాలు, సొంత భవనాలు, ప్రహరీ గోడలు లేక పాము కాటు, భోజనంలో నాణ్యత లేకపోవడం వలన ఫుడ్ పాయిజన్‌తో చాలా మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవుతున్నారు. కొన్ని వసతి గృహాలలో అక్కడ జరిగే అరాచకాల మీద ప్రశ్నించే విద్యార్థులని యాజమాన్యం ఒత్తిడికి గురిచేసి, వేధించి మానసికంగా కృంగిపోయేటట్టు చేసి ఆత్మహత్యలకు పరోక్షంగా బాధ్యులవుతున్నారు. అలాంటి వారి పట్ల ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలు ఆపాలి. ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితులని మార్చాలి, ఆత్మహత్యల వైపు విద్యార్థుల్ని ఉసిగొల్పే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పీడీఎస్ యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులను, వారి కుటుంబ సభ్యులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారావు, భాస్కర్, నరేందర్, సహాయ

ఆరు గ్యారెంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు జిలుకర రవికుమార్





నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు జిలుకర రవికుమార్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఏ ఒక్కటి ఇంత వరకు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమవుతుందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న ఇప్పటి వరకు పూర్తి క్యాబినెట్ లేకపోవడం శోచనీయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు హోంశాఖ మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జరిగిన ఘటన రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేయకపోవడమే కాకుండా గత పథకాలకు సైతం రకరకాల సాకులు చూపెడుతూ కోత విధిస్తుందని, వికలాంగులు, వితంతువులకు పెంచుతామని చెప్పిన పెన్షన్లను వెంటనే పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి, వరి కొనుగోలు కేంద్రాలను పెంచి వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. గతంలో కేసీఆర్ చేసిన మాదిరిగా సర్వే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్టంగా ఈ సమగ్ర సర్వే చేయాలని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో 12 శాతం ప్రజలకు షుగర్ జబ్బు

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు దువ్వూరు ద్వారకానాధరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టరు వి.అశోక్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ రాష్ట్రంలో షుగర్ జబ్బు ప్రమాదకరంగా పెరుగుతోందని, ప్రజలు వెంటనే అప్రమత్తమై పరీక్షలతో వ్యాధిని గుర్తించడం, ఆరోగ్య వంతమైన జీవనశ్శైలితో వ్యాధిని నిత్యం అదుపులో వుంచడంపై దృష్టిపెట్టాలని ఐఎంఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు దువ్వూరు ద్వారకానాధరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టరు వి.అశోక్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబరు 14 ప్రపంచ డయాబెటిస్ దినాన్ని పురస్కరించుకుని వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ప్రజలు షుగర్ జబ్బుల పట్ల నిర్లక్ష్యం చేస్తే గుండె, కిడ్నీ, చర్మ, నరాలు, కంటి జబ్బుల బారిన పడాల్సి వస్తుందని, ఇది అటు ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను తీవ్రంగా బాధిస్తుందన్నారు. కాబట్టి ప్రజలు షుగర్ జబ్బు నిర్ధారణ అయిన తరువాత కూడా అదేదో రుగ్మత అని భావించకుండా అదొక జీవనశ్శైలిగా మార్చుకోవాలని సూచించారు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చెయ్యడం, ఫైబర్, ఫ్రూట్స్, గ్రెయిన్స్, వెజిటబుల్స్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవడం, ఇంటి వద్దనే నిత్యం పరీక్షించుకునేలా గ్లూకోమానిటర్స్‌ను సమకూర్చుకోవడం, వ్యాధిలో ఎలాంటి తీవ్రత ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించడం చెయ్యాలని సూచించారు.

బాలల దినోత్సవం సందర్భంగా శ్రీత్యాగరాయ గానసభలో వివిధ వేదికలపై నృత్య సంగీత ప్రదర్శనలతో సందడి చేశారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను నాట్య వేష ధారణతో ప్రాంగణంలో ఫోటోలు తీసుకున్నారు. నిమిదేండ్ల ఆధ్య నాట్య భంగిమలతో చూపరులను ఆకట్టు కుంది.

నవతెలంగాణ-కల్చరల్



బంధువని నమ్మితే మాజీ మంత్రి మోసం

- మల్లారెడ్డి వద్ద నుంచి డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలి
- ప్రభుత్వానికి బాధిత రైతు కళ్లెం నర్సింహా రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బంధువే కదా అని నమ్మితే మాజీ మంత్రి మల్లారెడ్డి మోసం చేశాడని దోమలగూడకు చెందిన బాధితుడు, 87 ఏళ్ల వృద్ధ రైతు కళ్లెం నర్సింహా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. మల్లారెడ్డి తనకు డబ్బులు ఇవ్వాలని వాటిని ఇప్పించి ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బాధితుడు మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, శామీర్ పేట్ మండలం, యాడారం గ్రామంలో సర్వే నంబర్.249, 250లో గల భూమి 23 ఎకరాల 26 గుంటలు,1982 సంవత్సరంలో తన కష్టార్జితంతో కొన్న భూమి ఉందన్నారు. అయితే ఈ భూమిని తాను కొంటానంటూ బంధువుల ద్వారా పలు మార్లు మల్లారెడ్డి అడిగారని తెలిపారు. అందులో నుంచి మొదట మొత్తం భూమి కొనుగోలు చేస్తానని చెప్పిన మల్లారెడ్డి అనంతరం 9.29 ఎకరాలు కొనుగోలు చేశాడని చెప్పారు. ఒక్కో ఎకరానికి రూ.2.25 కోట్లు, 9.29 ఎకరాలకుగాను మొత్తం రూ.21.88 కోట్లకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అందుకు ఎంవోయూ అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం విడతల వారిగా



రూ.8.03 కోట్లు చెల్లించారని, అయితే మిగతా రూ.14 కోట్లు చెల్లించకుండా తర్వాత ఇస్తానని నమ్మించి తన కొడుకు సీహెచ్.మహేందర్ రెడ్డి కంపెనీ అయిన సీఎంఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుపై జూన్ నెలలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రూ.14 కోట్లకు గాను చెక్కులు ఇచ్చారని, గత 40 రోజులుగా మిగిలిన డబ్బు అడిగితే మల్లారెడ్డి స్పందించడం లేదని బాధితుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి తనకు న్యాయం చేయాలని కోరారు. మాజీ మంత్రి మల్లారెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పౌష్టిక ఆహారం అందించాలి

- మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ నగర అధ్యక్షులు లేనిన్ గువేరా



నవతెలంగాణ-ముషీరాబాద్

పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పౌష్టిక ఆహారం సమగ్రంగా అందించాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ నగర అధ్యక్షులు లేనిన్ గువేరా డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ముషీరాబాద్ మండల డిప్యూటీ ఈఓ చిరంజీవులును తన కార్యాలయంలో కలిసి నిధులు పెంచాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం లేనిన్ గువేరా మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో మధ్యాహ్నం భోజనం పథకం "హరే కృష్ణ సంస్థకి" కాంట్రాక్టు ఇచ్చారు హరే కృష్ణ సంస్థ పిల్లలకి నాసిరకం భోజనం పెడుతున్నారు. తక్షణమే కాంట్రాక్టు రద్దు చేయాలని కోరారు. పౌష్టికాహారం కూడా అందించడం లేదు కనీసం విద్యార్థిని విద్యార్థులకు వారానికి ఒకసారి గుడ్డు, అరటిపండు లాంటివి కూడా పెట్టడం లేదు తక్షణమే ప్రభుత్వం ఆ సంస్థ పై తగు చర్యలు తీసుకోనీ వారి కాంట్రాక్ట్‌ను రద్దు చేసి ఇతరులకి ఆ కాంట్రాక్ట్ అప్పగించాలి. మధ్యన భోజన పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఒక విద్యార్థికి 9.95 పైసలు మాత్రమే వస్తున్నాయి దాన్ని 15 రూపాయలకు పెంచి విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు డి.శంకర్ అస్తమయం

- పలువురు నివాళులు

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దండు శంకర్(71) కన్ను మూశారు. స్వల్పంగా ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే ఆయన తొలి శ్వాస విడిచినట్టు పరీక్షించిన వైద్యులు ప్రకటించారు. ఆయనకు భార్య నంద, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం 1967 ఉద్యమంలో విద్యార్థి నేతగా కీలక పాత్ర పోషించిన శంకర్ గతంలో మహారాజు గంజ్ నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. సెంట్రల్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా, ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆయన కొంత కాలం సేవలందించారు. దశాబ్దాల తరబడి నుంచి ఆయన ప్రజాసేవలో కొనసాగారు. కానీ తనకంటూ సొంత ఇల్లు లేకపోవడం గమనార్హం. యువజన



కాంగ్రెస్‌లో శంకర్ పలు పదవులను నిర్వహించారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం రైతుల సంక్షేమం కోసం శంకర్ పలు పోరాటాలు నిర్వహించారు. మూసీ నది ప్రక్షాళన కోసం ఆయన దశాబ్దాలుగా పరితపించారు. ముచ్కుంద -అనే పేరుతో మూసీ నది చరిత్రపై డాక్యుమెంటరీని రూపొందించారు. మూసీ నది ప్రక్షాళన ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించాలనే ప్రయత్నంలో ఉండగానే ఆయన కన్నుమూశారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు డాక్టర్ కేశవరావు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆనంద్, ఎస్.బాల పోచయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పప్పు శ్యాం కుమార్, అల్లం భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తదితరులు శంకర్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. శంకర్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్ నగరంలో పలు ఉద్యమాల్లో డి.శంకర్ కీలకపాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేసుకొని నివాళులర్పించారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



- స్కైఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బోలక్పూర్‌లోని అంగన్వాడీ ప్రభుత్వ పాఠశాలల్లో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. నేటి పౌరులే రేపటి పౌరులు, నేటి చిన్నారులకు మంచిని బోధిస్తే వాళ్ళ ప్రవర్తన మంచిదారిలో వెళ్తుందన్నారు. చిన్నారులకు చదువుతోపాటు క్రీడల గురించి అవహగానా కలిపించి క్రీడల్లో రాణించేలా చేస్తే దేశానికే వన్నెతెచ్చే పౌరులుగా మారుతారని తెలిపారు. విద్యాపకులు చిన్నారులకు చదువుతోపాటు క్రమశిక్షణను నేర్పిస్తే మంచి సమాజంగా తయారౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవిక, మమత, ప్రత్యూష, సంధ్య, మంజులత , వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవ సభ్యులు హరీష్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం ప్రధానం



నవతెలంగాణ-ధూల్ పేట్

విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని హరిబౌలిలోని సూరజ్ భాన్ మెటర్నిటీ ఆస్పత్రి మేడికల్ ఆఫీసర్ డాక్టర్.హనీష్ కోరారు. గౌలిపురా లలితాబాగ్ రోడ్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండలో గురువారం రక్తంలో హిమోగ్లోబిన్ శాతంను తెలుసుకోవడానికి పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ రక్తంలోని హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఏదైనా వ్యాధి వస్తే సమీప మెడికల్ దుకాణానికి వెళ్లి మాత్రలు వేసుకోవడం మంచిదికాదన్నారు. అలా చేస్తే ప్రమాదమని, అది ప్రాణాంతకంగా సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ, ఉపాధ్యాయులు డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, శ్రీదేవి, మంజుల, ప్రమీల, నవనీత శివప్రసాద్ కార్యాలయ సిబ్బంది అనిల్ కుమార్, సుదేష్ణ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు









నవతెలంగాణ-అంబర్‌పేట

మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి ఆఫ్సర్ జహీద్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, చందు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధూల్ పేట్

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ గ్రేటర్ హైదారాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ కప్రవేణి నగేష్, సోంపరి ధనరాజ్, చంద్ర మోహన్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, బద్దం సతీష్ గౌడ్, పల్లెటి నగేష్ మల్లేష్‌లు ఆయనకు నివాళులర్పించారు.

నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ జాహనుమలోని సెయింట్ బాయ్స్‌టౌన్ స్కూల్‌లో నిర్వహించిన చిల్డ్రన్‌డేలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ధూల్ పేట్

జియాగుడ శ్లోక స్కూల్‌లో టీచర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులు గంతులు వేస్తూ.. చిలుక పలుకులు మాటలతో అలరింపచేశారు. ఆట, పాటలతో ఉపాధ్యాయులను, పేరెంట్స్‌ను ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల కృషి ఫలితం విద్యార్థుల ప్రతిభతో సంతోషం వ్యక్తం పరిచారు.

2కె రన్, మానవహారం పోస్టర్ ఆవిష్కరించిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్డులో జరగనున్న డ్రగ్స్ రహిత తెలంగాణ 2కే రన్, మానవహారం పోస్టర్ ను హైదరాబాద్ సీపీ సివి ఆనంద్ బంజారాహిల్స్ లోని కామాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యువత తల్లిదండ్రుల కలలను సాకారం చేసి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. చెడు వ్యసనాలకు గురై నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులకు మానసిక క్షోభని మిగల్చొద్దని కోరారు. తారక్ గౌడ్ మాట్లాడుతు విద్యార్థులు, విద్యావంతులు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య తెలంగాణ ఆవశ్యకతను తెలిసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్, లయన్ అశోక్, సాయినాద్ రెడ్డి, మంత్రి రాజు, చిరంజీవి, శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ..

- జీహెచ్ఎంసీలో 5,90,171 ఇండ్లు పూర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా చేపడుతున్న సర్వేలో నాణ్యత పాటించే విధంగా నోడల్ అధికారులు ఫోకస్ పెట్టాలని, నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పని తీరును పరిశీలించనున్నారు. దానితో పాటు సర్వే ఫారాలను ర్యాండమ్ చెక్ చేసి తప్పులు లేకుండా అందులో అంశాలను సరిగా కోడింగ్ చేశారో లేదో పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎన్యూమరేటర్లు అటెండెన్స్ పై దృష్టి పెట్టాలని, రిపోర్ట్ తో పాటు సర్కిల్ లెవెల్ సర్వే ఫారాలను భద్ర పరిచే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సర్కిల్ లెవెల్‌లో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి ఎంపిక చేసిన ఏజెన్సీ ద్వారా ఎంట్రీ ప్రక్రియను స్టార్ట్ చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో గురువారం 1,45,896 ఇండ్లను సర్వే చేయగా, ఇప్పటి వరకు మొత్తం 5,90,171 ఇండ్లను సర్వే చేశారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా కుటుంబ సర్వే ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్యవేక్షణ అధికారులకు సూచించారు.

రవాణా కమిషనర్‌గా సురేంద్ర మోహన్

- బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్‌గా సురేంద్ర మోహన్ ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కేంద్ర కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. గనుల శాఖ కార్యదర్శిగా పనిచేసిన ఆయనను ప్రభుత్వం తాజాగా రవాణా కమిషనర్‌గా బదిలీ చేసింది. ఇక్కడ పనిచేసిన ఇలంబర్తి ఐఏఎస్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించింది. ఇక రవాణా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేంద్ర మోహన్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సి.రమేష్ కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జేటీసీలు, డీటీసీలు, ఆర్టీవోలు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన ఆ శాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. రెవెన్యూ లక్ష్యాలను సాధించడానికి, రహదారి భద్రతను మెరుగుపర్చడానికి ప్రభుత్వం జారీ చేసిన అన్ని సూచనలను చిత్తశుద్ధితో బాధ్యతయుతంగా పాటించేలా అధికారులను కమిషనర్ చైతన్యపరిచారు.

అందుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



చాచా నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం దారుల్ షిఫా అందుల ప్రాథ మిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థుల ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్ర మాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా సత్యా గౌడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హ్యాండ్ మైక్ సెట్ డోనెట్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు జావీద్, రవీందర్ రెడ్డి, అంజాద్, జానయ్య, హాస్టల్ వార్డెన్ చిరంజీవి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ బహుమతుల ప్రదానం చేయగా.. అనంతరం సత్యా గౌడ్ దంపతులను పాఠశాల తరపున సన్మానించారు.



ఇక నుంచి ఉద్యోగులపై దాడులు చేస్తే సహించం..

- కలెక్టర్, అధికారులపై దాడిని జేఏసీ తరపున ఖండిస్తున్నాం : టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్
- దాడిని నిరసిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

నవతెలంగాణ-సిటీబ్యూరో

వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని రాష్ట్ర జేఏసీ తీవ్రంగా పరిగణిస్తున్నదనీ, ఇకపై ఏ ఉద్యోగిపై దాడి జరిగినే ఎట్టి పరిస్థితులలో సహించబోమని.. ఖబడ్దార్ అంటూ తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ(ముజీబ్) హెచ్చరించారు. గురువారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, టీచర్లు కార్మికుల, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర జిల్లా అధికారులపై 11వ తేదీన జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో పెద్దఎత్తున ఉద్యోగులు ధర్నాలో పాల్గొని నిరసనలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ(ముజీబ్), సహాధ్యక్షులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్యామ్, నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, కార్యదర్శి గంగాధర్, రెవెన్యూ అధికారుల సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ రవీందర్, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోల్కొండ సతీష్ విచ్చేసి సంఘీభావం ప్రకటించారు.

ఈ సంద్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ఈ దాడి ప్రజాస్వామిక విలువలకు చేటు అని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజా సేవకుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలనీ, ఈ చట్టం ద్వారా దాడులు చేసిన వారిపై కఠిన శిక్షలు విధించాలని కోరారు. జేఏసీ ఇన్‌చార్జి చైర్మెన్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఉద్యోగుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకరావాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా జేఏసీ కన్వీనర్ ఎంబి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ అటెండర్ నుంచి ఐఏఎస్ అధికారి స్థాయి వరకు ఎటువంటి దాడి జరిగిన ఉపేక్షించమని, దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ అధికారులపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం తక్షణ మే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం సభ్యులు గోవర్ధన్ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శైలజ, ఉమా, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు ఖాలెద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, ముఖీమ్ ఖురేషి, గీత, టీజీవో జిల్లా కార్యదర్శి ఎం.ఏ. ఖాదర్, సభ్యులు డాక్టర్ కొత్త విద్యాసాగర్, బి.ఆశన్న వెంకట రమణ రెడ్డి, ఎం.సురేందర్, టీజీవో సిటీ అధ్యక్షులు జి. వెంకట్, టీఎన్జీవోస్ సిటీ అధ్యక్షులు కె.శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, సభ్యులు నాగి రెడ్డి, అమరేందర్, రాజు, లక్ష్మి, యూనిట్ నాయకులు సుప్రియ, బూకీలాల్, ఉల్లా, శ్రీదేవి, రజ్వి, సుదర్శన్ గౌడ్, సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి వందలాది సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన ట్రాఫిక్ ఏసీపీ..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులు పట్టుకోవడం తరచూ మనం చూస్తూనే ఉన్నాం. మరి అదే డ్రైవ్‌లో ఏకంగా ఓ పోలీస్ అదికారి పట్టుబడ్డారు. హైదరాబాద్‌లోని మధురానగర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. బుధవారం రాత్రి మధురానగర్‌లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ వారికి చిక్కారు. సివిల్ డ్రెస్సులో వాహనం నడుపుతూ వస్తున్న ఆయన వాహనాన్ని పోలీసులు ఆపారు. బ్రీత్ ఎనలైజర్ ముందు ఊదమన్నారు. దానికి ఆయన నిరాకరించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాను కూడా పోలీసు డిపార్ట్‌మెంట్ అంటూ వారిపై మండిపడ్డారు. ఎంతకీ ఆయన బ్రీత్ ఎనలైజర్ ముందు ఊదకపోవడంతో, వారు లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సుమన్ కుమార్‌ని అదుపులోకి తీసుకున్నారు.

పేరు మార్పు

నేను, నేతికొంట ప్రమీల, భర్త: నేతికొంట కృష్ణ, కెనరా బ్యాంక్ నందు HKP గా పనిచేయుచున్నాను. నివాసం: 7-1-615, కుమ్మరి బస్తీ, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ -500016 తెలియజేయునది ఏమనగా నేను నా పేరును మా బ్యాంక్ రికార్డులలో ఎన్.ప్రమీల అని తప్పుగా వచ్చినది. నా సరియైన పేరు ఆధార్‌కార్డ్ మరియు పాన్ కార్డులో నేతికొంట ప్రమీల అని ఉన్నది. ఇక మీదట అన్ని ఆచరణాత్మక అవసరాలకోసం నేతికొంట ప్రమీల ఉపయుక్తంగా వర్తించునని తెలియజేయడమైనది.

IN THE COURT OF THE HON'BLE II MALKAJGIRI CIVIL JUDGE, MEDCHAL ADDL.SENIOR DISTRICT, AT: MALKAJGIRI
O.S.No.419 OF 2024

Between:
Smt.Boinapally Lakshmi Devi & 4 others ...Plaintiffs
And
The Thasildhar, O/o the MRO, Uppal, Mandal. Medchal-Malkajgiri District & another ...Defendants

To
All Concerned ...Defendant No.2

WHEREAS the above named plaintiffs have filed the above numbered suit before the Honble Court, praying to declare that the plaintiffs No.1 to 5 as the legal heirs of late Sri Boinapally Hanu mantha Rao, who died on 07-09-2019 and to declare the plaintiffs as owners and possessors and successors, the schedule property H.No.3-12-52 on plot No.43, admeasuring 204 Sq. yards or 165.24 Sq. Mtrs., in Survey No. 11/5, situated at Ramanthapur Khasala village, formerly in Ramanthapur Gram Panchyath formerly in Hyderabad-East Taluk, Hyderabad in Uppal Mandal and Municipality, Medchal-Malkajgiri District, Telangana State, standing in the name of Sri Boinapally Hanu mantha Rao, to award the costs of the suit and grant any other relief or reliefs to the plaintiffs are entitled.

WHEREAS the Court ordered notice by publication in News Paper, commencing public at large and whom so ever concerned this notice is published.

It is hereby informed that if any-body is having objections appear before the Honble Court above at 10-30 A.M on 17-12-2024 and if objections are not received by then the suit will be decreed according to law.

(BY ORDER OF THE COURT)
(S. VIKRAMADITYA BABU)
Advocate, High Court. Telangana State, Counsel for the Plaintiffs
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyd-500 036
Phone No.9440455033

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.173 OF 2019

Between:
K.Sudhakar Reddy ...PLAINTIFF
AND
P.Ram Reddy & others. ...DEFENDANTS

To
P.Ram Reddy, S/o.Venkat Reddy, Aged about 44 years, Occupation: Business, R/o.H.No. 21-9/1, Sharada Nagar, Road No.2, Gaddiannaram, Dilsukh Nagar, Hyderabad.

That the plaintiff has filed the present suit against you and others for declaration of title and delivery of possession and also declaration to declare the regd. sale deed bearing document No.1330 of 2007 dated: 15-11-2007 in respect of the below mentioned suit schedule of property.

That the above suit is posted on 11-12-2024 for your appearance. Hence, you are hereby required to appear before the said Hon'ble Court on 11-12-2024 at 10: 30 A.M either personally or through an Advocate, otherwise, the matter will be decided exparte.

SUIT SCHEDULE PROPERTY

All that the Plot bearing No.54 in southern part, in Sy.No.59 part admeasuring 123 Sq.yards, situated at Ward No.8, Block No.7, Chaitanyanagar, Karmanghat, Saroornagar, Ranga ReddyDistrict and bounded by:

NORTH : Remaining part of Plot No.54 belongs to plaintiff.
SOUTH : Plot No.55.
EAST : Saheb Nagar village land.
WEST : Road.

//By Order of the Court//
M/S.G.SUDHAKAR REDDY
Advocates
Plot No. 131, Sai Ram Nagar Colony, Champapet, Hyd-79, Ph.9848470673
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ODL. METROPOLITAN MAGISTRATE MEDECHAL-MALKAJGIRI DIST.. AT: UPPAL-L.B.NAGAR
O.S.NO.781 OF 2023

BETWEEN:-
Rachamalla Papaiah and another ...Plaintiffs
And
K.Venkateshwar Reddy and another ...Defendants

NOTICE

TO
Smt.Khaja Bee W/o.Ibrahim, Aged about 60 years, Occ: House wife, R/o.Narapally village, Pocharam Municipality, Medchal-Malkajgiri Dist.

Please take notice that the above named Plaintiffs filed Suit for Declaration and Injunction against the Defendants,

The above case is posted on 09-12-2024 at 10:30 A.M., for your appearance.

If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

Sd/-
//BY ORDER OF THE HON'BLE COURT//
M/s.L.KRISHNA
Advocate,
Flat No. 302, S.S.Apartments, Near Shivaji Chowk, Sainagar Colony, Chaitanyapuri, Kothapet, Hyderabad-68, T.S.
Cell: 9346724744,

IN THE COURT OF THE IX ADDL. DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.253 OF 2024
IN
OS.NO.778 OF 2022

Between:
Baby Miriyanam Shruthi and others ...Petitioners/Plaintiffs
AND
Sri.M.Veerappa and others ...Respondents/Defendants

To
7.Anil kumar, S/o.M.Veerappa, Aged About 40 Years, Occ: Agriculture, R/o.G-1, S.V.Homes, Sri Nilayam Apartments, Karmanghat, R.R.District.
11.M.Shiva Kumar @ Shivappa, S/o.Late M.Challappa, Age: Major, R/o.Plot no.122, Kranthi nagar, Karmanghat, R.R.District.
(Respondent/ Defendant No.7 and 11)

NOTICE

Please take notice that the above mentioned IA.No 253/2024 is filed by the petitioners/Plaintiffs against you Respondent/ Defendant No.7 and 11 in OS No.778/2022 and the same stands posted to 02-12-2024 for your appearance either in person or through your Advocate on the above said date by 10:30am before the Hon'ble IX Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
Advocate
Chambers at: 3-6-318, 4th floor, MNR Heights, Near Metro station, L.B. Nagar, Hyderabad-74, Mobile: 9441186886,

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE:: R.R.DISTRICT COURTS :: AT: L.B.NAGAR
I.A.No.536 Of 2019
IN
O.S.No.1034 Of 2019

BETWEEN:
Smt.Nagamani ...Petitioner/Plaintiff
AND
Ananthamma & Others ...Respondents/Defendants

To
Zahida Begum, D/o.Late Gulam Mohammed, Aged about 54 years, Occ: Service, R/o. Misrigunj, Hyderabad. ...Respondent.No.3

The above named Petitioner filed a Suit for Partition against the Defendants seeking to pass a decree and judgment thereby allotting a share in the Plaint Schedule Property and also to declare the Regd. Documents as null and void along with an Injunction Petition. In which the Hon'ble Court has directed to serve the notice on Respondent. No.3 for the purpose of your appearance.

Please take notice that the above suit stands posted to **26-12-2024** for your appearance, thus you are required to appear before the above said Hon'ble Court either in person/s or through an advocate/s **on 26-12-2024 at 10:30 A.M,** failing which, the matter will be decided Ex-parte.

(BY ORDER OF THE COURT)
(K.L.B. KUMAR)
Advocate
Flat No. G-2, H.No.11-5-8, Happy Home Castle Apart., Red Hills, Nampally, Hyderabad-500004.
Ph: 9866301129
Counsel for the Petitioner/Plaintiff

IN THE COURT OF THE HON'BLE I ADDL.SR.CIVIL JUDGE R.R.DIST. AT: L.B.NAGAR.
O.S.NO.597 of 2024

BETWEEN:-
Smt.Burugu srilatha and 3 others. ...Plaintiffs.
AND
Anil kumar Guje and another. ...Defendants

To
All Concerned. (defendant no.2)

PLEASE TAKE NOTICE that, the above named plaintiffs i.e SMT.BURUGU SRILATHA, SMT. BHEEMARAPU SWARNA LATHA SMT.NALLAMALLI SNEHALATHA and SMT.SEELAM SWATHI has filed the above said suit for Declaration to declare them as the legal heirs of their deceased mother SMT.MANCHUKONDA MAN EMMA who died on 10-12-2022 in respect of property bearing Muncipal no.11-5-58/E admeasuring 113.88 sq.yrds situated at Venkateshwara colony, Saroor nagar, R.R.Dist. before the above mentioned Hon'ble court and the same is posted to 20-12-2024 for the appearance of any concerned persons so be present before the Hon'ble court on 20-12-2024 at 10.30 A.M. otherwise the matter will be decided by the Hon'ble court as per law.

// BY ORDER OF THE COURT//
M.VEERESHAM,
Advocate,
19-1-658, Doodhbowli, Hyderabad.
Cell: 9849834481

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT. AT: HYDERABAD
IA No.5138 of 2024
In
A.S.S.R No.19112 of 2024

Between:
MEDARI SHARON JERUSHA @BLESSY, REP BY HER GUARDIAN LINGALA SURENDER JOSEPH ...Petitioner/Appellant
AND
AYESHA SIDDIQUA & OTHERS ...Respondents/Respondents

To,
1) Mrs Ayesha Siddiqua w/o Mohammed Viquar aged about 52 yrs, ore: Household R/o.H.No. 10-3-68/A/4, Flat No:102, Humayun Nagar, Masab Masab Tank, Hyd. T.S 500 028 ....Respondent No.1
2)Mrs Anne Suneetha w/o. Chandrapalka Solomon aged about 52 yean, ocu: Horse hold R/o. H.No: 1-9-91/A, Ramnagar, Hyderabad, T.S-500070. ...RespondentNo. 3.

Please take notice that Medari Sharon Jerusha, rep by her Guardian Lingala Surender Joseph filed an appeal against respondents and the Hon'ble court was pleased to order steps against Respondent No.1 & 3 i.e. Ayesha Siddiqua & Mrs. Anne Suneetha W/o.Chandrapalka Solomon and it is coming for your appearance on 21-11-2024 thus kindly approach in the court of the Hon'ble Chief Judge, city Civil Court, Hyderabad on 21-11-2024 at 10:30 AM either in person or through counsel, failing which the matter shall be decided as per law.

// BY COURT ORDER//
V. KUMAR PUROHIT
MOHD. AFFAN AZAM ALI
ADVOCATES
OFFICE AT Mashallah Residency, Opp Muslim Maternity Azampura, Hospital, Chaderghat, Hyderabad. - 24
Cell No. 7702649399

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE:: R.R.DISTRICT COURTS:: AT: L.B.NAGAR
O.S.No.1034 Of 2019

BETWEEN:
Smt.Nagamani ...Plaintiff
AND
Ananthamma & Others ...Defendants

NOTICE

To
Zahida Begum, D/o.Late Gulam Mohammed, Aged about 54 years, Occ: Service, R/o. Misrigunj, Hyderabad. ...Defendant.No.3

The above named Plaintiff filed a Suit for Partition against the Defendants seeking to pass a decree and judgment thereby allotting a share in the Plaint Schedule Property and also to declare the Regd. Documents as null and void. In which the Hon'ble Court has directed to serve the notice on Defendant.No.3 for the purpose of your appearance.

Please take notice that the above suit stands posted to **26-12-2024** for your appearance, thus you are required to appear before the above said Hon'ble Court either in person/s or through an advocate/s **on 26-12-2024 at 10:30 A.M,** failing which, the matter will be decided Ex-parte.

(BY ORDER OF THE COURT)
(K.L.B.KUMAR)
Advocate
Flat No. G-2, H.No.11-5-8, Happy Home Castle Apart., Red Hills, Nampally, Hyderabad-500004.
Ph: 9866301129
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
O. S. NO. 4095 OF 2022

Between:
Canara Bank, Kanchanbagh Branch, ... Plaintiff.
And
M/s. Shanthi Traders Rep. by Mrs. Vadthya Jyothi and another. ... Defendants.

To,
M/s. Shanthi Traders Rep. by Mrs. Vadthya Jyothi, H.No. 4-25/7/1, Thorur, Abdullapurmet Mandal, R.R. Dist., Telangana-506163.

Please take Notice in the above O.S. No. 4095/2022, that the above suit filed by Plaintiff Bank i.e., Canara Bank, Kanchanbagh Branch against Def. No. 1 M/s. Shanthi Traders Rep. by Mrs. Vadthya Jyothi and Def. No. 2 Mrs. Vadthya Jyothi for Recovery of a sum of Rs. 10,62,187/-, you are being a Def. No. 1 avoiding the court summons and the Hon'ble Court ordered publication against you (Def. No. 1) for your appearance before the Hon'ble court within 7 days from the date of this publication either in person or by a pleader duly instructed failing which the case will be heard in your absence and decided on merits, that the next date of hearing is on 30/12/2024 for filing proof of this paper publication.

//By order of the Hon'ble Court//
P. Ravinder
Advocate,
Off : H-NO: 16-11-577/1/A, Flat No. 303,Sri Shakthi Homes, 'A'-Block,Gaddiannaram, Dilsukhnagar,Hyd- 500060.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT: AT : CHEVELLA
I.A.NO. 74 OF 2023
IN
O.S.NO. 23 OF 2015

Between:
D.Krishna Veni ...Petitioner/Plaintiff
AND
G.Narsimulu and others ... Respondents/Defendants

To,
1. Goundra Narsimulu, S/o. Late G.Laxmaiah,
2. Goundra Bhaskar, S/o. G.Narsimulu,
3. Goundra Mahinder, S/o. G.Narsimulu,
4. Goundra Navender, S/o. G.Narsimulu,All R/o. Mokila Village, Shankarpally Mandal, Ranga Reddy District.
5. Nakkala Kalpana, W/o. N.Bhaskar Rao,R/o. H.No.1-2-41/1, Gagan Mahal,Street No.16, Domalguda, Hyderabad.
6. Samatha Sasidhar, S/o. S.Nanchala Rao,R/o. H.No.3-5-826, 1 st Floor, Shahanaz Jeddy Arcade,Hyderguda, Hyd - 500029.
7. Sabawat Raju, S/o. Late Bhadriya,R/o. H.No.6-143/1, Mokila village,Shankarpally Mandl, Ranga Reddy District.
8. Varthy Kamal, S/o. Tharya, R/o. H.No.5-108, Mokila village, Shankarpally Mandl, Ranga Reddy District.
9. Ramakrishna Bobba, S/o. Babu Nagendra Maruthi Vara Prasad, R/o. D-108, Jayabheri Orange County, Financial District, Gachibowli, Hyderabad.
10.M/s. Harinika Park Pvt. Ltd., Rep. by its Managing Director K.Satyanarayana S/o. Late Laxmaiah, Resident of Flat No. A-1, Trend Set Villa, Road No.3, Banjara Hills,Hyderabad-500034.
11.M/s. Raja Harin Estates Pvt. Ltd., Rep. by its Director Smt. K.Shiva Kanchana Latha W/o. Satyanarayana, R/o. Flat No. A-1, Trend Set Villa, Road No.3, Banjara Hills, Hyd-500034.
12.M/s. Green City Estates, Office at 8-2-598/A/1/28, 1 st Floor, Guru Krupa, Road No.8, Banjara Hills, Hyderabad-500034, Rep. by its Managing Partner Sri. K.Subba Raju S/o. Late Ranga Raju, Resident of Flat No.406, Anjani Towers, Balkampet, S.R.Nagar, Hyderabad.

Take notice that the Petitioner filed the I.A.No. 74 of 2023 for pass a final decree for partition and separate possession in O.S.No.23 of 2015 on the file of the Hon'ble Senior Civil Judge, Ranga Reddy District: At Chevella in favour of the petitioner in respect of her respective share by metes and bounds against the respondents. The said petition stands posted to **27-11-2024** for your appearance. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date at 10.30 a.m. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT // (S.SRINIVASA RAO) ADVOCATE.
Plot No.238, Doyens Township, Serilingampally, Hyd–500 019
Tel: 9848080646

IN THE COURT OF THE HON'BLE XXV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
O.P.NO.325 OF 2017

Between :
THE SPL.DY COLLECTOR, LAO, METRO RAIL PROJECT HYD. ...REFFERING OFFICER
AND
Shah Ansari Saheb Madani @ S S Mohd Habib Meraj Urrab Ansari ...Claimant No.2

TO,
Shah Ansari Saheb Madani @ S S Mohd Habib Meraj Urrab Ansari died on 24.02.2018,leaving behind following legal heirs i.e LRs of Claimant No2 .
1.Smt.Anees @Mahaboob Begam W/o Late SS Mohd Habib Meraj Urrab Ansari , Occ."Rtd Govt Servant", R/o H.No:20-3-333, Hussaini Alam, Bahadurpura Mandal, Hyderabad.
2.Qazi Syed Mohd Ayyub Urrab Ansari S/o Late SS Mohd Habib Meraj Urrab Ansari, Occ."Rtd Govt Servant",
3.Qasar Hajera Ansari, D/o Late SS Mohd Habib Meraj Urrab Ansari, Occ. House Wife
Both 2 & 3 are R/o H.No:5-5-445 /1/2,Exhibition Ground, M.J.Road, Nampally,Hyderabad.

Please take notice that in pursuant to the reference made u/s.30 of the L.A Act 1894 by the referring officer, the present OP is registered and the same is posted to 22.11.2024. Therefore, you are hereby called upon to appear before the above said Hon'ble court either in person or through an Advocate on 22.11.2024 at 10.30 AM , Failing which the matter will be decided in your absence as per Law.

"BY ORDER OF THE COURT"
B.JANARDHAN
ADVOCATE
Govt. Pleader, C.C.C., Hyderabad
#CC66, Flat No.502, Kundanika Residency, C-Lane, DD Colony, Bagh Amberpet Hyd-13,
Cell: 9948097474.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT: AT : CHEVELLA
I.A.NO. 75 OF 2023
IN
O.S.NO. 23 OF 2015

Between:
D.Krishna Veni ...Petitioner/Plaintiff
AND
G.Narsimulu and others ... Respondents/Defendants

To,
1. Goundra Narsimulu, S/o. Late G.Laxmaiah,
2. Goundra Bhaskar, S/o. G.Narsimulu,
3. Goundra Mahinder, S/o. G.Narsimulu,
4. Goundra Navender, S/o. G.Narsimulu,All R/o. Mokila Village, Shankarpally Mandal, Ranga Reddy District.
5. Nakkala Kalpana, W/o. N.Bhaskar Rao,R/o. H.No.1-2-41/1, Gagan Mahal,Street No.16, Domalguda, Hyderabad.
6. Samatha Sasidhar, S/o. S.Nanchala Rao,R/o. H.No.3-5-826, 1 st Floor, Shahanaz Jeddy Arcade,Hyderguda, Hyderabad-29
7. Sabawat Raju, S/o. Late Bhadriya,R/o. H.No.6-143/1, Mokila village,Shankarpally Mandl, Ranga Reddy District.
8. Varthy Kamal, S/o. Tharya, R/o. H.No.5-108, Mokila village, Shankarpally Mandl, Ranga Reddy District.
9. Ramakrishna Bobba, S/o. Babu Nagendra Maruthi Vara Prasad, R/o. D-108, Jayabheri Orange County, Financial District, Gachibowli, Hyderabad.
10.M/s. Harinika Park Pvt. Ltd., Rep. by its Managing Director K.Satyanarayana S/o. Late Laxmaiah, Resident of Flat No. A-1,Trend Set Villa, Road No.3, Banjara Hills,Hyd-500034.
11.M/s. Raja Harin Estates Pvt. Ltd., Rep. by its Director Smt. K.Shiva Kanchana Latha W/o. Satyanarayana, R/o. Flat No. A-1, Trend Set Villa, Road No.3, Banjara Hills, Hyd-500034.
12.M/s. Green City Estates, Office at 8-2-598/A/1/28,1 st Floor, Guru Krupa, Road No.8, Banjara Hills, Hyderabad-500034, Rep. by its Managing Partner Sri. K.Subba Raju S/o. Late Ranga Raju, Resident of Flat No.406, Anjani Towers, Balkampet, S.R.Nagar, Hyderabad.

Take notice that the Petitioner filed the I.A.No. 75 of 2023 for appointment of an advocate commissioner for demarcating the share of the petitioner in accordance with the preliminary decree passed in O.S.No.23 of 2015 on the file of Hon'ble Senior Civil Judge, Ranga Reddy District: At Chevella against the respondents. The said petition stands posted to **27-11-2024** for your appearance. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date at 10.30 a.m. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT // (S.SRINIVASA RAO) ADVOCATE.
Plot No.238, Doyens Township, Serilingampally, Hyd–500 019
Tel: 9848080646

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
O. S. NO. 4752 OF 2022

Between:
Canara Bank, Saidabad Colony Branch, ... Plaintiff.
And
Sri. Mohd. Kazim Uddin. ...Defendant.

To,
Sri. Mohd. Kazim Uddin, S/o. Mohd. Kutubuddin Iqbal Massod, Aged: 31 Years, Occupation: Business, R/o. H. No. 17-8-659/33/A/1, Shah Colony, Chanchalguda, Saidabad, Hyderabad,Telangana - 500024.

Please take Notice in the above O.S. No. 4752/2022, that the above suit filed by Plaintiff Bank i.e., Canara Bank, Saidabad Colony Branch against you i.e., Sri. Mohd. Kazim Uddin for Recovery of a sum of Rs. 3,18,621/- and the Hon'ble Court directed you to appear in the above Hon'ble Court on **12/12/2024,** at 10-30 am either in person or by a pleader duly instructed failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the Hon'ble Court//
P. Ravinder
Advocate,
Off : H-NO: 16-11-577/1/A, Flat No. 303,Sri Shakthi Homes, 'A'-Block,Gaddiannaram, Dilsukhnagar,Hyd- 500060.

IN THE COURT OF THE MOTOR ACIDENTS CLAIMS TRIBUNAL (II ADDL DISTRICT JUDGE) AT KHAMMAM
MAT O.P. NO. 388/2023

Between:
Vykuntapu Naveen Kumar, ...Claim Petitioner
And
1) Vijaykanth,
2) Coldrush Logistics Private Limited ---- Respondents

TO
Respondent no 1
R1)Vijaykanth, S/o Tirath Raj Tiwar, age:26 years, Occu: Driver of DCM Lorry bearing NO TS 08 UF 2046 R/o.C/o. Plot no 1486, pragathi nagar, Dollari Hills, Quthubullapur, Medchal District, Telangana state. Pin 500090.
Respondents 2
R2) Coldrush Logistics Pvt. Ltd, plot No 1486,pragathi nagar, Dollari Hills, Quthubullapur, Medchal District, Telangana state. Ref by its Managing Director.

NOTICE

Take Notice that the above named claim petitioner filed the above OP against you 1&2and allso against res no 3.for grant of compensation before the above said court the same is posted to **02-12-2024** for your appearance, of you 1&2 hereby directed to appear before the Hon'ble court on **02-12-2024 at 10.30 A.M** in person or through an advocate without fail. If you failed the matter will be decided exparte against you.no 1&2

//By order of the court //
DANDA SUDHAKARRAO
Advocate, Khammam
cell 9399311809

నవతెలంగాణ
16
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 15, 2024 | www.navatelangana.com

దక్షిణ భారతదేశ చరిత్ర అధ్యక్షుడిగా ప్రొ.అర్జున రావు



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల కేరళ రాష్ట్రంలోని కోజికోడ్‌కు చెందిన మలబార్ క్రిస్టియన్ కాలేజ్ (1909)లో 43వ దక్షిణ భారతదేశ చరిత్ర కాంగ్రెస్ మహాసభలు నవంబర్ 8,9,10 తేదిల్లో జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఓయూకు చెందిన చరిత్ర విభాగం మాజీ సీనియర్ ప్రొఫెసర్, మాజీ డీన్(సోషల్ సైన్సెస్), మాజీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున రావు కుత్తాడిని దక్షిణ భారతదేశ చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఓయూ, తెలంగాణా రాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తూ ఆయనకు ఉస్మానియా చరిత్ర శాఖ అధ్యాపక బందం, తెలంగాణ చరిత్ర శాఖ డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపక బందం, చరిత్ర విభాగ పరిశోధక పరివారం, చరిత్ర విభాగ విద్యార్థులు, తెలంగాణ చరిత్ర అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్‌వీ విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్‌లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలో గురువారం బీఆర్‌ఎస్‌వీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వి సికింద్రాబాద్ నాయకుడు యాదా క్రాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిరుద్యోగుల పట్ల చేస్తున్న మోసాలను తిప్పికొట్టి ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. మీ సమస్యలు, హక్కులను తీర్చడంలో బీఆర్ఎస్‌వీ మీ వెంటనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నవీన్ నాయుడు, సతీష్ రెడ్డి, యాదా క్రాంతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌వీ నాయకులు ప్రశాంత్, వర్ధన్, అభి ముదిరాజ్, నరేష్ పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్ల వల్ల చిన్న పిల్లలకు కండ్లద్దాలు

- మేయర్ గద్వాల విజయలక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

స్మార్ట్ ఫోన్ల వినియోగం వల్ల చిన్న చిన్న పిల్లలు కూడా కండ్లద్దాలు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతున్నదని ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మణికొండలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాన్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని వివిధ నగరాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున రోగులు ప్రతియేటా నగరంలోని ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకొని వెళ్తున్నారని తెలిపారు. ఈ సంఖ్య ప్రతి యేటా పెరుగుతున్నదని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నిపుణులతో పాటు అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం నగరంలోని పలు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండటమే ఇందుకు గల కారణమన్నారు.

ప్రాన్ కేర్ ఐకేర్ వైద్యురాలు అంజనీ ప్రతాప్ మాట్లాడుతూ...ప్రస్తుతం చిన్న పిల్లల కంటి సమస్యలు దూరపు చూపు కనిపించకపోవడం వంటి సమస్యలు తీవ్రమయ్యాయని, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రతి ఒక్కరు వారి ఇండ్లల్లో పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం వల్ల స్క్రీన్ టైమ్ పెరగడం వల్ల పిల్లల కండ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వొద్దని సూచించారు. తమ ఆస్పత్రిలో 20 రోజుల పాటు 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా స్క్రీనింగ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ రాజలింగం, ప్రణవ్, సీఎం రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలుండవు

- హైదరాబాద్ నగర ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ విశ్వప్రసాద్
- ఐపీఈలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-ఓయూ

రోడ్లపైకి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హైదరాబాద్ నగర ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ విశ్వప్రసాద్ సూచించారు. ఓయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (ఐపీఈ) లో గురువారం ఐపీఈ సెమినార్ హాల్‌లో జరిగిన ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతాయని, దీని వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టంతో పాటుగా కొన్ని కుటుంబాలు దిక్కు కోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. వీటిని నివారించాలంటే నిబంధనలను పాటించడమే ఏకైక మార్గమని, అందరి సిటిజన్స్ ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం అదే అన్నారు. ఐపీఈ కి చెందిన విద్యార్థులు ట్రాఫిక్ విభాగానికి సేవలందించేందుకు స్వచ్ఛందంగా ముందుకురావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, నగరంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహిస్తామని చెప్పారు. నగరంలోని జూనియర్, డిగ్రీ, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్ ఒక ట్రాఫిక్ కాంక్లేవ్‌ను ఐపీఈ సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. నగర ట్రాఫిక్ విభాగంలో మల్టీమీడియా సెంటర్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని ఐపీఈ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ పరిస్థితి (భారీ వర్షం, రోడ్డుప్రమాదాలు వంటి పరిస్థితుల్లో), ఇతర వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పేందుకు ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియానే ఏకైక సాధనమని అన్నారు. దీనికోసం మల్టీమీడియా సెంటర్ దోహదపడుతుందని వివరించారు. దీని ఏర్పాటు కోసం ఐపీఈ విద్యార్థులు ముందుకురావడం గొప్ప విషయమన్నారు.కార్యక్రమంలో ఐపీఈ డైరెక్టర్ ప్రొ.ఎస్. శ్రీనివాస మూర్తి,ఈస్ట్ జోన్ ఏసీపీ సంపత్ కుమార్, నార్త్ జోన్ ఏసీపీ జి.శంకర్ రాజు, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ రాంబాబు, శ్రీనివాసరావు, ఐపీఈ నిర్వాహక కమిటీ మెహర్ కరుణ ,ప్రొ. రామకష్ణ, ప్రొ. అనంత కుమార్, ప్రొ. శ్రీధర్ రాజ్,డా.షాహీన్, డా.సింజు శంకర్, డా.విజయ్ కుమార్ రెడ్డి, డా.నరేష్ , డా.అహ్మద్ బాబా, డా.రమేష్, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

లహుజీ సాళ్వే జయంతిని
రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దివస్‌గా ప్రకటించాలి



- ప్రొ. సి.కాశిం
- ఓయూలో మాంగ్ సమాజ్ ఆధ్వర్యంలో లహుజీ సాళ్వే జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

లహుజీ సాళ్వే జయంతిని రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దివస్‌గా ప్రకటించాలని హాజరైన మాజీ తెలుగు విభాగం హెడ్ ప్రొ. సి.కాశిం అన్నారు. మాంగ్ సమాజ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో వస్తాద్ 'లహుజీ సాళ్వే' 230వ జయంతిని గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్, ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. మాంగ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ అధ్యక్షత వహించగా అతిథులందరూ లహుజీ సాళ్వే చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. సి.కాశిం మాట్లాడుతూ. స్వాతంత్ర్యం సాధించాలనే సంకల్పాన్ని మొదటగా సంకల్పించి, 'దేశ స్వాతంత్ర్యం కోసం వీరమరణమో లేదా ప్రాణం ఉన్నంతవరకు దేశం కోసమే జీవించడమో' అను ప్రతిజ్ఞకు కట్టుబడి, వివాహం చేసుకోకుండా జీవితాన్నంతా దేశ సేవకు అంకితం చేసిన లహుజి సాళ్వే జన్మదినోత్సవం అయిన నవంబర్ 14ను 'రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దివస్' గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రొ. ముత్తయ్య మాట్లాడుతూ. స్వాతంత్ర్య దినోత్సవం రోజున వివిధ మహనీయులతో పాటుగా వేల మంది స్వాతంత్ర్య పోరాటవీరులను తయారుచేసిన ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అయిన లహుజి ప్రతిమకు కూడా సరైన గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు .ప్రొ. డబ్ల్యూ. మాయ దేవి మాట్లాడుతూ. బాలికల విద్యకు మహాత్మా జ్యోతిబాపూలేకు లహుజి అందించిన సహకారాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. ఎస్. రావు, అరుంధతీయ వాణి పత్రిక సంపాదకులు, కాంబ్లే శంకర్ మాంగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జి.కే.గోవింద్ మాంగ్, ఉపాధ్యక్షులు, మాంగ్ సమాజ్ తెలంగాణ తో పాటుగా లెనిన్ (ఏఐఎస్ఎఫ్), చర్చిల్ (ఆంధ్రప్రదేశ్) , జే.సాంబ శివరావు, సి బి ప్రసాద్, కళ్యాణ్ ,స్వామి ముద్దం కే. సుధాకర్ మాంగ్, హైదరాబాద్ అధ్యక్షులు, జి. పరశురామ్ మాంగ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎన్. రమాకాంత్ మాంగ్, దిలీప్ మాంగ్, చంద్రవర్ధన్, శివానంద్, దయానంద్ తదితరులున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



- ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పలు పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు తిరుమలగిరిలోనిప్రభుత్వ పాఠశాలలో జరిగిన వేడుకలలో పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా క్రీడలలాంటి ఇతర అంశాలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఇందుకోసం తాను ఏరకమైన సహాయం చేయడానికైనా ముందుంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మురళీ ముదిరాజ్, అరవింద్ గౌడ్, భవాని తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు ఎమ్మెల్యే బోయిన్‌పల్లిలో ఓ ప్రయివేటు పాఠశాలలో కార్యక్రమానికి కూడా హాజరై పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమాలకు హాజరై విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, పుస్తకాలు అందజేశారు.





'డాన్ బడ్స్'లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్

బాలల దినోత్సవం పురస్కరించుకొని బేగంపేటలోని డాన్ బడ్స్ మోడల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజ్ మాట్లాడుతూ చిన్నారులు చేసిన సంస్కతి కార్యక్రమాలు ఎంతో అబ్బురపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, పరమేష్, రాజేశ్వరి, రాజు, శ్రీకాంత్, శైలజ విద్యార్థులు పాల్గొన్నారు



రెజిమెంటల్ బజార్ నివాసి మహేష్ వైష్ణవి గత నెల సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్షిప్‌లో బంగారు పతకం సాధించింది ఈ సందర్భంగా సురేష్, జిత్తు, నరేందర్, ఆనంద్, తరుణ్, ప్రశాంత్ నర్సింగ్ రాహుల్ తదితరులతో కలిసి కార్పొరేటర్ కొంతం దీపిక రెజిమెంటల్ బజార్‌లో వైష్ణవి నివాసానికి వెళ్లి ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట

మధ్యాహ్న భోజనం పథకానికి నిధులు పెంచాలి



- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్

నవతెలంగాణ-ఓయూ

మధ్యాహ్న భోజనానికి పథకానికి నిధులు పెంచాలని ఎస్.ఎఫ్.ఐ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్.ఎఫ్.ఐ సికింద్రాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మారేడుపల్లి మండల డిప్యూటీ - ఈఓ బాలు నాయక్‌కు మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సికింద్రాబాద్ జోన్ సెక్రటరీ ఎం. విఘ్నేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ వసతిగహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచారు కానీ వసతిగహాల విద్యార్థులే మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు మాత్రం మధ్యాహ్న భోజనం నిధులు పెంచలేదని చెప్పారు. ఈ మధ్యాహ్న భోజన పథకంలో పాఠశాలలోని ఒక్కో విద్యార్థికి కేవలం రూ. 9.95 /- మాత్రమే ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ బడులకు మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి మార్పులు చేయలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా హామీలు ఇస్తుంది తప్ప ఎలాంటి మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకంలో మార్పులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకంలో నిధులను పెంచి విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ సహాయ కార్యదర్శులు కార్తీక్, వంశీక్రిష్ణ ఉపాధ్యక్షులు, అన్నం రాజేష్ విద్యార్థి పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లోని సెయింట్ లూయిస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపల్ నవిత తెలిపారు. చిన్నారి చేసిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతో అబ్బరపరిచే విధంగా ఉన్నాయని ఆమె తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట

'పీహెచ్‌డీ ఫీజులు తగ్గించాలి'



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో గత రెండు సంవత్సరాల క్రితం పెంచిన పీహెచ్‌డీ కోర్సు ఫీజులు తక్షణమే తగ్గించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఓయూ వీసీ ప్రొ. కుమార్ మోలుగారంకు గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఇటీవల కేటగిరి 1 ద్వారా పీహెచ్డీ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు (ఏఐఎస్ఎఫ్) మాట్లాడుతూ గత పీహెచ్‌డీ అడ్మిషన్ల సమయంలో ఓయూ మాజీ వీసీ డి.రవీందర్ ఎటువంటి కమిటీ నియమించకుండా ఏకపక్షంగా పీహెచ్‌డీ కోర్సు ఫీజును రూ. 2000 నుంచి కొన్ని కోర్సులకు రూ. 20,000 మరికొన్ని కోర్సులకి రూ. 25000 వరకు పెంచారన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ అప్పుడు అడ్మిషన్లు పొందిన విద్యార్థులు సుమారుగా ఆరు నెలలు పోరాటం చేశాంని గుర్తు చేశారు. ఆ సమయంలో తన ఏకపక్ష, నియంతత్వ నిర్ణయాన్ని సమర్థించుకోవడానికి మాజీ వీసీ పెంచిన ఫీజును ప్రభుత్వమే ట్యూషన్ ఫీజు రూపంలో చెల్లిస్తుందని వాదించి మొత్తం యూనివర్సిటీని తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించి విద్యార్థులను మోసగించారని అన్నారు. గత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రాలేదన్నారు. అసలు పీహెచ్‌డీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు అనే పాలసీ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని, భవిష్యత్తులో ఫీజుల తగ్గింపు విషయంలో నిర్ణయం తీసుకోకపోతే ఓయూ వీసీకి నిరసన తప్పదని హెచ్చరించారు. ఓయూలో పీహెచ్‌డీ క్యాటగిరి 2 నోటిఫికేషన్ త్వరగా విడుదల చేసి విద్యార్థులకు అడ్మిషన్ కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ నెల్లి సత్య, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసర్చ్ స్కాలర్ కిరణ్, చరణ్, మునేందర్, విజయభాస్కర్ పాల్గొన్నారు.



'ఇంటర్నల్ పరీక్షలను వాయిదా వేయాలి'

నవతెలంగాణ-ఓయూ

గ్రూప్ 3 ఎగ్జామ్స్ నవంబర్ 17, 18 తేదీలలో ఉన్న నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ జార్జి రెడ్డి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేష్, ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, ఓయూ నాయకులు క్రాంతి, సంతోష్, పవన్, తిరుపతి, ప్రేమ్ కుమార్, విజయ్, పాల్గొన్నారు.

ఓయూలో ముగిసిన సెల్ కల్చర్ వర్క్ షాప్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (సిఎఫ్ఆర్డి) లో సెల్ కల్చర్ టెక్నాలజీపై మూడు రోజుల ప్రయోగాత్మక వర్క్ షాప్ ముగింపు వేడుకను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూజీసీ డీన్, చరిత్ర విభాగం హెడ్ ప్రొ. బి. లావణ్య హాజరై అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడంలో, ప్రపంచ స్థాయి పరిశోధన కోసం వారిని సిద్ధం చేయడంలో ఇటువంటి వర్క్ షాప్ ప్రాముఖ్యతను వివరించారు. గౌరవ అతిథిగా సైన్సు కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్య హాజరై మాట్లాడుతూ జీవశాస్త్రంలో వారి నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి వర్క్ షాప్ దోహదపడుతుందన్నారు. వర్క్ షాప్ కన్వీనర్, సీఎఫ్ఆర్డీ డైరెక్టర్ ప్రొ. సందీప్ బుర్గుల,వర్క్ షాప్ కార్యకలాపాల గురించి వివరించారు. అత్యాధునిక పరిశోధనలో సెల్ కల్చర్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు. కోఆర్డినేటర్, చైర్‌పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, మైక్రోబయాలజీ విభాగం డా.హామీదా బీ మెరుగైన ఉపాధి కోసం విద్యార్థులలో నైపుణ్య అభివద్ధి అవసరం గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ శ్రీనివాస్ నాయక్, ఓయూ, పాల్గొనేవారు సమర్పించిన సెమినార్‌లను విశ్లేషించారు.



జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అమీర్ పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నెహ్రూకు పిల్లల పట్ల ప్రత్యేక అభిమానం ఉండటం, వారి సంక్షేమం, విద్య, సమగ్ర అభివద్ధికి గాఢంగా కట్టుబడి ఉండటం వల్ల నవంబర్ 14న బాలలదినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఈ వేడుకలలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-బేగంపేట

గొంతులో గర గరా....

ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమయంలో బ్యాక్టీరియా మన శరీరంపై దాడికి సిద్ధమవుతుంది. ముఖ్యంగా గొంతు సమస్యలు తెగ ఇబ్బంది పెడతాయి. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ఏవో బ్యాక్టీరియా ప్రవేశిస్తోందని, వాటిపై మన రోగ నిరోధక శక్తి పోరాడుతోందని అర్థం. జలుబు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకు దారితీస్తాయి. దీన్ని సులభంగా దూరం చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి.

- గోరు వెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు వేసి తాగాలి. ఇలా చేస్తే గొంతులో గరగర మాయమవుతుంది.
- అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీ పొడి కలిపి మరిగించి తాగాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే ఫలితం కనిపిస్తుంది.
- అల్లాన్ని మెత్తగా నూరి, టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగినా మంచి ఫలితం ఉంటుంది.
- పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆకులు తీసివేసి, ఆ నీళ్ల తాగాలి.



నర్సుల సేవలకు గుర్తింపు అవసరం



నీలిమా రాణే... 37 ఏండ్లకు పైగా నర్సింగ్ వృత్తిలో ఉన్నారు. అంతే కాదు నర్సుల హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో విభిన్న కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్నారు. అందుకే ప్రతిష్టాత్మక ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు పొందే 10 మంది ఫైనలిస్టులలో ఒకరిగా నిలిచారు. 250,000 డాలర్ల ప్రైజ్ మనీని అందుకోబోతున్న ఆమె సేవా కార్యక్రమాల పరిచయం నేటి మానవిలో...

ఆస్టర్ డీఎం... ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు మూడవ ఎడిషన్ కోసం టాప్ 10 ఫైనలిస్టులను ఆవిష్కరించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సుల సేవా సహకారాన్ని గుర్తించి జరుపుకునే వేదిక. ఎంతో పకడ్బందీగా నిపుణులైన జ్యూరీతో ఈ అవార్డు ఎంపిక చేయబడుతుంది. అటువంటి అవార్డుకు ఈ ఏడాది ఫైనలిస్ట్‌లు 202 దేశాల నుండి 78 వేల మంది నర్సుల నుండి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి పది మందిని ఎంపిక చేశారు. అందులో గోవాకి చెందిన నీలిమా రాణే ఒకరు కావడం మనకు గర్వకారణం.

వాలింటీర్‌గా పని చేసి...

ఈ ఏడాది డిసెంబర్‌లో బెంగళూరులో జరగనున్న గాలా ఈవెంట్‌లో విజేతను ప్రకటిస్తారు. గత ఏడాది యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన నర్సు మార్గరెట్ షెపర్డ్ ఈ గ్రాండ్ టైటిల్ అవార్డును గెలుచుకున్నారు. ఈ ఏడాది ఫైనలిస్టుల్లో నీలిమా ఉన్నారు. నీలిమా ఆరోగ్య సంరక్షణ రంగంలో 37 ఏండ్లకు పైగా సేవలందించారు. గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో అసిస్టెంట్ మేట్రాన్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆమె నర్సింగ్ అసోసియేషన్ గోవా స్టేట్ బ్రాంచ్ అధ్యక్షురాలు. అలాగే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ సభ్యురాలు. గోవాలోని కెనకోనాలో పెరిగిన నీలిమా మొదట్లో ఆరోగ్య శిబిరాలలో వాలింటీర్‌గా పని చేసేవారు. అక్కడ రోగులకు సహాయం చేయడానికి నర్సులు వైద్యులతో ఎలా పని చేస్తారో ప్రత్యక్షంగా చూశారు. దాని నుండి స్ఫూర్తి పొందిన ఆమె నర్సు కావాలని నిర్ణయించుకున్నారు. పంజిమ్‌లోని ప్రభుత్వ నర్సింగ్ స్కూల్‌లో సాధారణ నర్సు మిడ్‌వైఫ్ కోర్సును అభ్యసించారు. ఆ తర్వాత IGNOU నుండి నర్సింగ్‌లో బీఎస్సీ పూర్తి చేశారు. తర్వాత గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో స్టాఫ్ నర్స్‌గా తన వృత్తిని ప్రారంభించారు. అసిస్టెంట్ మేట్రన్‌గా పదవీ విరమణ చేశారు.

నా సంకల్పాన్ని బలపరచాయి

'అప్పట్లో మెరుగైన జీతాలు, పని పరిస్థితుల కోసం నర్సుల నుండి మూడు వేల సంతకాలు సేకరించి వాటిని ముఖ్యమంత్రి (గోవా)కి అందించాము. ఇది స్పష్టమైన మెరుగుదలకు దారితీసింది. మరోవైపు నర్సుల హక్కులకై పోరాడే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఒక విధంగా ఆ సవాళ్లు నా సహనాన్ని పరీక్షించాయి. కానీ నా సంకల్పాన్ని బలపరచాయి' అని పంచుకున్నారు. నీలిమా 2014లో గోవా నర్సింగ్ కౌన్సిల్‌ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె పోరాటాల ఫలితంగా ఎన్నో నర్సింగ్ పాఠశాలలు ఏర్పడ్డాయి. గోవాలో ఔత్సాహిక నర్సులకు విద్యా అవకాశాలు మెరుగుపరచబడ్డాయి. నర్సింగ్ వృత్తిలో ఉంటూ పార్ట్‌టైమ్ గ్రాడ్యుయేట్, పోస్ట్-గ్రాడ్యుయేట్ డిగ్రీలను అభ్యసిస్తున్న నర్సులకు స్టడీ లీవ్ ఇప్పించడంలో కృషి చేశారు. అంతేకాక ఆహార వ్యర్థాలను తగ్గించడం, భద్రతా సామాగ్రిని అందించడం ద్వారా బయోమెడికల్ వ్యర్థాల విభజనను మెరుగుపరిచే కార్యక్రమాలకు కూడా ఆమె నాయకత్వం వహించారు.

అవగాహన కల్పించేందుకు

స్థానిక ఆరోగ్య సంరక్షణ, హెచ్ఐవీ, ఎయిడ్స్ స్టాఫ్ నర్స్ శిక్షణకు సంబంధించిన అప్‌డేట్‌లు, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులపై వివిధ వర్క్‌షాప్‌ల ద్వారా నర్సింగ్ విద్యను మెరుగుపరచడంలో ఆమె చురుగ్గా పాల్గొన్నారు. తల్లి పాలివ్వడాన్ని ప్రోత్సహించడానికి యునెసెఫ్, డబ్ల్యూహెచ్ఓ ప్రారంభించిన బేబీ-ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటివ్‌పై గోవా ప్రభుత్వంతో కలిసి పనిచేశారు. తల్లి పాలలోని పోషక ప్రయోజనాలు, తల్లిపాలను అందించే పద్ధతులు, సమాజంలోని అపోహలను పరిష్కరించడానికి కమ్యూనికేషన్ వ్యూహాలపై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లను నిర్వహించారు. ప్రమాద కారకాలు, గుండె జబ్బుల నివారణ గురించి కమ్యూనిటీలకు అవగాహన కల్పించడానికి వైద్యులు, నర్సులతో కూడా భాగస్వామ్యం కలిగి ఉన్నారు.

అవిశ్రాంతంగా పని చేస్తున్నా

నర్సింగ్ ఒక గొప్ప వృత్తిగా పరిగణించబడుతున్నప్పటికీ, అనేకమంది భారతీయ నర్సులు విదేశాలకు వెళ్లాలని కోరుకుంటారు. ఈ వృత్తి చారిత్రాత్మకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటుందని ఆమె అంగీకరిస్తున్నారు. 'నర్సులు అవిశ్రాంతంగా పని చేస్తున్నప్పటికీ వాతావరణ పరిస్థితులు, జీతం, ప్రయోజనాలు పొందే విషయంలో వారెప్పుడూ వెనకే ఉంటున్నారు. ఇదే వారిని విదేశాలకు వెళ్లేలా చేస్తుంది. అక్కడైతే మంచి వేతనాలు, కెరీర్ వృద్ధి, మరింత సమతుల్యమైన పని, జీవిత వాతావరణం ఉంటుంది' అని ఆమె అంటున్నారు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి ఇటీవల కొన్ని సానుకూల మార్పులు వచ్చాయని కూడా అంటున్నారు. 'ఆరోగ్య సంరక్షణ కార్మికుల విలువపై పెరుగుతున్న అవగాహన, పని పరిస్థితులు, వేతనాన్ని మెరుగుపరచడానికి కొనసాగుతున్న ప్రయత్నాలు సరైన దిశలో అడుగులు వేయాలి. వృత్తిలో నిరంతర పెట్టుబడి, గుర్తింపుతో భారతదేశంలో నర్సింగ్ అభివృద్ధి చెందే అవకాశం ఉంది' అని ఆమె జత చేస్తున్నారు. ■

ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం

'నా ప్రారంభ రోజులు సవాలుగా ఉన్నాయి. గోవా మెడికల్ కాలేజీలో స్టాఫ్ నర్స్‌గా హాస్టల్లో ఉండేదాన్ని. ఆహారం, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరా లకు కొన్ని సార్లు చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. కటింగులు పోను మొదట్లో నా జీతం రూ.717 వచ్చేది. సవాళ్లు ఉన్నప్పటికీ పని చేయాలని నిర్ణయించుకున్నాను' అంటూ ఆమె ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకు న్నారు. తన 37 ఏండ్ల కెరీర్‌లో నీలిమా ఎన్నో ఎదురు దెబ్బలు, విజయాలు చవిచూశారు. 2008లో ఫ్లోరెన్స్ నైటింగేల్ జాతీయ అవార్డును అందుకోవడం ఆమె గర్వించదగ్గ క్షణాలలో ఒకటి. ఆ అవార్డు అందుకున్న మొదటి గోవా నర్సు ఆమె.



నీలిమాతో పాటు గ్లోబల్ నర్సింగ్ అవార్డు అందుకోబోతున్న వారు...

గ్రూప్-4 పోస్టులకు 8,084 మంది ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)

8,084 మంది అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది జూలై ఒకటిన గ్రూప్-4 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఫిబ్రవరి తొమ్మిదో తేదీన గ్రూప్-4 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను ప్రకటించామని పేర్కొన్నారు. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, వికలాంగులను 1:5 నిష్పత్తిలో ఎంపిక చేసి జూన్ 20 నుంచి ఆగస్టు 31 వరకు, ఆ తర్వాత ఈనెల పదో తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టామని తెలిపారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత 8,084 మంది అభ్యర్థులను గ్రూప్-4 పోస్టులకు ఎంపిక చేశామని వివరించారు. వారి వివరాల కోసం https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022, డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను ప్రభుత్వం అందజేయనుంది.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

నిరంతరం ప్రభుత్వంతో పోరాడి కొన్ని సాధించామన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో అధ్యాపక, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని హామీ ఇచ్చారు. మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలి సభ్యునిగా మరోసారి తనను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో సరైన వసతులు కల్పిస్తూ బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సకాలంలో చెల్లించాల్సిన ఐదు డీఏలలో ఒకటి ప్రకటించి నిరాశకు గురిచేశారని చెప్పారు. మిగతా డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలన్నారు. గురుకుల పాఠశాలలో వార్డెన్‌లను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కుమార్, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

రేవంత్ అక్రమాలపై భజన చేయాలా..

నవతెలంగాణ-చర్లపల్లి

"సీఎం రేవంత్‌రెడ్డి చేసే తప్పులకు, నేరాలకు, అక్రమాలకు చిడుతలు వాయిస్తూ చెక్క భజన చేయాలా.. తమకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదు.. నన్నో, కేటీఆర్‌నో, తమ ఎమ్మెల్యేలనో అరెస్టు చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులను అరెస్టులు చేయడం సరికాదు" అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. లగచర్ల దాడి కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గురువారం చర్లపల్లి జైలులో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి గురువారం పరామర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన మీద, సోకాల్డ్ ప్రజాపాలన మీద ప్రజల తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. తమ భూములను ఇచ్చేది లేదని కొడంగల్ ప్రజలు కొన్ని నెలలుగా పోరాటం చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి వారిని ఎందుకు పిలిచి మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పైగా గూండాలతో, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా అరెస్టు చేయించారన్నారు. ఈ అరెస్టు ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. పోలీసులు ఒక్కసారే ఫోన్ వచ్చిందని చెబుతుంటే.. కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు.

రాష్ట్రంలో ఎవరు తిరుగుబాటు చేసినా బీఆర్ఎస్ కుట్ర అంటున్నారన్నారు. ఏ వర్గాలైతే పోరాటం చేస్తున్నాయో వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షం బాధ్యత అని అన్నారు. మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండ్రోజులు నిరసన చేపడితే తాము అడ్డుకున్నామా.. ? అని ప్రశ్నించారు. కానీ తమ నాయకుడు మధుసూదనాచారి లగచర్లకు వెళ్తే అడ్డుకున్నారని, ఆర్ఎస్ ప్రవీణ్, కార్తీక్‌రెడ్డి చివరికి ఎంపీ అరుణను వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. తమ ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని, కానీ బీఆర్ఎస్ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని అన్నారు.

ఆనాడు రేవంత్‌రెడ్డి, కోదండరామ్, దామోదర రాజనర్సింహ ప్రజల్ని రెచ్చగొట్టారని, అయినా తాము కేసులు పెట్టలేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రశ్నించే గొంతు కేటీఆర్‌ను కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని, నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదని అన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని, మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి ఒక్క నిమిషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. నరేందర్ రెడ్డిని జైలులో పెట్టి భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. "ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన కొడంగల్ ప్రజల మీద ప్రేమ ఇంతేనా రేవంత్ రెడ్డి.. బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదా" అని ప్రశ్నించారు. నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందన్నారు. తమకు న్యాయస్థానంపై నమ్మకం ఉందని, నిర్దోషిగా నరేందర్ రెడ్డి బయటకు రావడం ఖాయం అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టోకు ధరల దరువు

(మొదటిపేజీ తరువాయి)

(డబ్ల్యూపీఐ) నాలుగు నెలల గరిష్టానికి, రిటైల్ వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ 14 మాసాల గరిష్టాలకు చేరడమే. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో టోకు ద్రవ్యోల్బణం సూచీ 2.36 శాతానికి పెరిగిందని గురువారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఆహారోత్పత్తులు, కూరగాయలు, ఆహారం తయారీ, ఇతర రంగాల ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. 2024 సెప్టెంబర్‌లో డబ్ల్యూపీఐ 1.84 శాతంగా ఉండగా.. 2023 అక్టోబర్‌లో మైనస్ 0.26 శాతంగా నమోదయ్యింది.

మొత్తం డబ్ల్యూపీఐలో ఆహారోత్పత్తుల వాటా 24.38 శాతంగా ఉంది. గడిచిన అక్టోబర్‌లో వీటి ద్రవ్యోల్బణం 11.59 శాతం ఎగిసింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో 9.47 శాతం పెరిగింది. కాగా.. గతేడాది అక్టోబర్ 3.21 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదయ్యింది. "ఈ ఏడాది అక్టోబర్‌లో ఆహారోత్పత్తులు, ఆహారం తయారీ ఉత్పత్తులు, మెషనరీ, పరికరాలు, మోటార్ వాహనాలు తదితర ఇతర తయారీ రంగాల ఉత్పత్తుల ధరలు పెరిగాయి. " అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గడిచిన నెలలో ముఖ్యంగా ఆలు, ఉల్లి ద్రవ్యోల్బణం సూచీ వరుసగా 78.73 శాతం, 39.25 శాతం చొప్పున ఎగిశాయి. తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 1.50 శాతం పెరిగింది. ఈ సూచీ ఇంతక్రితం నెలలో 1 శాతంగా ఉంది. రిటైల్ వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ)కి అధిక ఆహారోత్పత్తుల ధరలు ఆజ్యం పోశాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో సిపిఐ 6.21 శాతానికి ఎగిసి.. 14 నెలల గరిష్ఠ స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెప్టెంబర్ నెలలో 5.49 శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబర్‌లో 4.87 శాతంగా నమోదయ్యింది. గడిచిన అక్టోబర్‌లో రిటైల్ ఆహార పదార్థాల ధరలు 10.87 శాతానికి ఎగిశాయి. గతేడాది ఇదే అక్టోబర్ నెలలో ఆహార పదార్థాల ధరల సూచీ 6.61 శాతంగా నమోదయ్యింది. హెచ్చు ద్రవ్యోల్బణం కీలక వడ్డీ రేట్ల తగ్గింపునకు ప్రధాన అడ్డంకిగా మారనుంది. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలతో సమీప భవిష్యత్తులో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం కష్టమే. దీంతో ఇప్పటికే అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణగ్రహీతలకు నిరాశే ఎదురుకానుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

లోబో తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నేతలతో బృందా భేటీ

మహారాష్ట్రలో సీపీఐ(ఎం) సీనియర్ నేతలను .బృందాకరత్ కలిశారు. సీపీఐ(ఎం), ఏఐకేఎస్‌ల కు చెందిన అత్యంత సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ 88 ఏండ్ల లహను కోమ్‌ను, సీపీఐ(ఎం), ఏఐకేఎస్ సీనియర్ నాయకుడు, 1951 నుంచి 74 ఏండ్లుగా పార్టీలో కొనసాగుతున్న 97 ఏండ్ల ఎల్‌బి ధంగర్‌ను ఆమె కలుసుకున్నారు. ఎల్‌బి ధంగర్, దిగ్గజ నాయకులు శ్యాంరావు పరులేకర్, గోదావరి పరులేకర్‌తో కలిసి పని చేశారు. ఆయన చాలా కాలం పాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యునిగా, ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీకేసీ సభ్యుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

లహను కోమ్ 1977లో ఎమర్జెన్సీ అనంతర లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన 1980, 1985, 1990లో జవహర్ స్థానం (ఇప్పుడు దహను స్థానం) నుంచి వరుసగా మూడు సార్లు ఎన్నికయ్యారు. లహను కోమ్ 1959 నుంచి 66 సంవత్సరాలుగా పార్టీలో ఉన్నారు. చాలాకాలం పాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఆయన సతీమణి హేమలతా కోమ్‌తో బృందా కరత్ ముచ్చటించారు. పార్టీ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యురాలు. థానే-పాల్ఘర్ జిల్లాలలో ఐద్వా వ్యవస్థాపకుల్లో ఒకరు. తలసరి తహసీల్ పంచాయతీ సమితి మాజీ చైర్‌పర్సన్. అలాగే 1960లలో పరులేకర్లు ప్రారంభించిన, లహను కోమ్ అభివృద్ధి చేసిన ఆదివాసీ ప్రగతి మండల్ ఆధ్వర్యంలో తలసరిలో నడుస్తున్న కామ్రేడ్ గోదావరి శ్యాంరావు పరులేకర్ సీనియర్ కళాశాలను బృందా కరత్ సందర్శించారు. మండల్ తలసరి, దహను తహసీల్‌లో అనేక పాఠశాలలు, వసతి గృహాలు, మూడు జూనియర్ కళాశాలలు, ఒక సీనియర్ ఆర్ట్స్, సైన్స్, కామర్స్ కళాశాలలను నడుపుతున్నారు. ఈ విద్యా సంస్థలన్నింటిలో విద్యార్థుల సంఖ్య 8,000 పైబడి ఉంటుంది.

కేటీఆర్‌కు శిక్ష తప్పదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వికారాబాద్‌లోని లగచర్ల దాడిలో మొదటి ముద్దాయి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆరేననీ, ఆయనకు శిక్ష తప్పదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఆయన శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. కలెక్టర్‌పై దాడి చేసిన వారెవరైనా సరే వదిలేది లేదని చెప్పారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం 90 శాతం మంది రైతులు అంగీకరిస్తే... సంబంధం లేని వ్యక్తులు కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేశారని ఆరోపించారు. ఇది బీఆర్ఎస్ కుట్రలో భాగంగానే జరిగిందని చెప్పారు. రాజకీయాల కోసం కేటీఆర్ చిల్ల వేషాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ ఫార్ములా విషయంలో కేటీఆర్ డబ్బులు నొక్కేసారనీ, ప్రభుత్వ డబ్బులను కాజేసినా ప్రభుత్వం ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఎవరి జాగీరని ప్రజా ధనాన్ని ఇష్టారాజ్యంగా ఇచ్చారని కేటీఆర్‌ను నిలదీశారు. కేటీఆర్ నుంచి కాల్ వెళ్ళగానే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తన కార్యకర్తలతో దాడి చేయించారనీ, మొన్నటి వరకు మూసీ, హైడ్రా విషయంలో అబద్ధాలు ప్రచారం చేశారని తెలిపారు. ప్రభుత్వాన్ని డిస్టర్బ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కానీ వాళ్ళు, భూములు లేని వాళ్లకు దాడి చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. అధికారులపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారులపై దాడి చేసినట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అభివృద్ధి ఆగిపోతే తరతరాలు బాధపడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రికి భేషజాలు లేవని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్న సందర్భంగా డిసెంబర్ 2 లేదా 3న కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఆ సందర్భంగా పార్టీ పరంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

ప్రజల తరపున మాట్లాడితే తప్పేంటి?

(మొదటిపేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. లగచర్ల ఘటనలో ప్రభుత్వం దారుణంగా భంగపడిందనీ, సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జరిగిన ఘటన తో ఆయన పరువు పోయిందని చెప్పారు. లగచర్ల ఘటనలో 21 మందిని అరెస్టు చేసి ఎస్పీ కూర్చొని కొట్టించారని ఆరోపించారు. 52 మందిని అదుపులోకి తీసుకుని కాంగ్రెస్, బీజేపీకి చెందిన వారిని వదిలేశారని తెలిపారు. ప్రభుత్వం అరాచకం చేస్తుంటే ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్ ఎక్కడికి వెళ్లారు? పౌర హక్కుల, మానవ హక్కుల సంఘాల ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు.కలెక్టర్ దాడి జరగలేదని అన్నారని గుర్తు చేశారు. కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్‌గా ఉంటారని తెలిపారు. సురేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు. ప్రజల తరపున మాట్లాడితే తప్పు ఏంటి...? మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రజల కోసం మాట్లాడితే తప్పేంటి...? అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ అతి చేస్తున్నారనీ, ఇలాగే చేస్తే నాలుగేండ్లలో తాము అధికారంలోకి వచ్చాక ఏపీలో ఐపీఎస్‌ల పరిస్థితి ఏమైందో అదే జరుగుతుందని హెచ్చరిం చారు. నేను పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జడ్జికి లేఖ రాశారని తెలిపారు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్ రేవంత్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్ అని విమర్శించారు. తీవ్రవాదులను అరెస్టు చేసినట్టు రైతులను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రైతుల కుటుంబ సభ్యులను తీసుకువెళ్లి జాతీయ మానవహక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌ను కలువనున్నట్టు తెలిపారు. ఫార్మా కంపెనీలన్నీ ఒకే దగ్గర ఉండాలని ఫార్మా సిటీ కోసం 14 వేల ఎకరాల భూములు సేకరించామని గుర్తుచేశారు. హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు అనీ, ఫోర్త్ సిటీ నిర్మిస్తామని సీఎం అంటున్నారని తెలిపారు. జీవితకాలంలో ఫోర్త్ సిటీని చూస్తామా...? అని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ దగ్గర రేవంత్ రెడ్డి భూములున్నాయని తెలిపారు. గతంలో ఫార్మా కంపెనీలు విషం అని రేవంత్ రెడ్డి, భట్టి విమర్శించారని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం లేదనీ, సీఎం నియోజకవర్గంలో వేలు పెట్టి అధికారులను కొట్టించే శక్తి తమకు ఎక్కడుందని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంటెలిజెన్స్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

ప్రభుత్వం నడపడం రేవంత్ రెడ్డికి రావడం లేదన్నారు. మూసీ పునరుజ్జీవం కోసం తాము ఎస్టీపీలు నిర్మించామని గుర్తు చేశారు. రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ పునరుజ్జీవం ఎందుకు...? అని ప్రశ్నించారు. ఎస్టీపీలు అన్ని పూర్తి చేసి కొండపోచమ్మ సాగర్ నుంచి మంచినీళ్లు తెచ్చి మూసీలో నింపాలని సూచించారు. ఢిల్లీకి డబ్బులు పంపించేందుకేనని మూసీ పునర్జీవమని ఆరోపించారు. తాను మాట్లాడితే జైల్లో పెడతానంటున్నారనీ, తాను ఫోన్ ట్యాపింగ్ చేయలేదనీ, ఫార్ములా ఈ రేస్‌లో అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. సొంత నియోజకవర్గంలో ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసుకుంటావో చేసుకోవాలని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కొడంగల్ నియోజకవర్గంలో భూముల రేట్లు పెరిగాయని తెలిపారు. రేవంత్ రెడ్డిని దింపి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి, పొంగులేటి సీఎం కావాలని అనుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఐదేండ్లు సీఎంగా ఉండాలన్నారు. ప్రజలు తమకు రెండు టర్మ్‌ల అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. దేశంలో రెండు సార్లకంటే ఎక్కువగా సీఎం, ప్రధానమంత్రి పదవిలో ఉండకుండా చట్టం తేవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. తనకు అవకాశం వస్తే ఎన్నికల్లో సంస్కరణల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు.

న్యాయ సహాయం అందిస్తాం

లగచర్ల బాధితులకు న్యాయ సహాయం అందిస్తామనీ, రైతుల తరపున పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్ర హింసలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ దుర్మార్గాలపై పోరాటానికి ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. గర్భిణి జ్యోతికి వైద్యసాయం అందిస్తామని తెలిపారు. దాడి ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటాగా స్వీకరించి విచారించాలని విజ్ఞప్తి చేశారు.



అమ్మాయిలు హ్యాట్రిక్

థాయ్‌లాండ్‌పై 13-0తో ఏకపక్ష విజయం

మహిళల ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీ

పట్నా (బిహార్): ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీలో డిఫెండింగ్ హాకీ ఇండియా తీన్‌మార్ మోగించింది. వరుసగా మూడో విజయం సాధించిన భారత మహిళలు.. అజేయ జైత్రయాత్ర కొనసాగించారు. గురువారం రాజగిరి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌పై గోల్స్ వర్షం కురిపించారు. దీపిక ఐదు గోల్స్‌తో మెరువగా.. భారత్ 13-0తో థాయ్‌లాండ్‌పై ఏకపక్ష విజయం సాధించింది. తొలి క్వార్టర్‌లో 3-0, రెండో క్వార్టర్‌లో 5-0, మూడో క్వార్టర్‌లో 9-0తో ఆధిక్యం పెంచుకుంటూ వెళ్లిన టీమ్ ఇండియా టోర్నీలో హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. భారత్ తర్వాతి మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది. చైనా సైతం మూడు మ్యాచుల్లో గెలుపొంది అజేయంగా నిలిచింది.

సిరీస్‌పై కన్నేసి..

- 3-1 విజయంపై భారత్ గురి
- సమంపై సఫారీ సేన ఆశలు
- భారత్, దక్షిణాఫ్రికా నాల్గో టీ20 నేడు

రాత్రి 8.30 నుంచి స్పోర్ట్స్18లో..

టీ20 సిరీస్‌పై భారత్ కన్నేసింది. ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ ఫైనలిస్ట్ దక్షిణాఫ్రికాపై మరోసారి పంజా విసిరేందుకు రంగం సిద్ధం చేసింది. నాలుగు మ్యాచుల సిరీస్‌లో 2-1తో తిరుగులేని ఆధిక్యం సాధించిన టీమ్ ఇండియా.. నేడు చివరి మ్యాచ్‌లో నెగ్గి ట్రోఫీ దక్కించుకోవాలని చూస్తుంది. బ్యాటింగ్ స్వర్గధామం వాండరర్స్‌లో పరుగుల వరద పారించి సిరీస్‌ను సమం చేసేందుకు ఆతిథ్య దక్షిణాఫ్రికా ఎదురుచూస్తుంది. విజయమే లక్ష్యంగా ఇరు జట్లు బరిలోకి దిగుతుండగా.. జొహనెస్‌బర్గ్‌లో నేడు అమీతుమీ ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా చివరి టీ20 పోరు నేడు.

నవతెలంగాణ-జొహనెస్‌బర్గ్

భారత్, దక్షిణాఫ్రికా పొట్టి ఫార్మాట్ సవాల్ ఆఖరు అంకానికి చేరుకుంది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనలిస్ట్‌లు నేడు చివరి టీ20 పోరులో తాడోపేడో తేల్చుకునేందుకు రంగం సిద్ధం అయ్యింది. 3-1తో సిరీస్ విజయమే లక్ష్యంగా టీమ్ ఇండియా సమరానికి సై అంటోంది. మరోవైపు ఆతిథ్య దక్షిణాఫ్రికా 2-2తో సొంతగడ్డపై సిరీస్‌ను సమం చేసి సమంగా పంచుకోవాలనే సంకల్పంతో కనిపిస్తోంది. సఫారీ టాప్ ఆర్డర్‌లో దూకుడు లోపించినా.. లోయర్ మిడిల్ ఆర్డర్ అసమాన ప్రదర్శనలతో అదరగొడుతోంది. సిరీస్ ఫలితాన్ని శాసించేందుకు ఇరు జట్లు నేడు అమీతుమీ తేల్చుకోనున్నాయి.

బ్యాటర్లపైనే ఫోకస్

భారత్ వరుసగా భారీ స్కోర్లు సాధిస్తున్నా.. బ్యాటింగ్ సమస్య వేధిస్తూనే ఉంది. టాప్ ఆర్డర్‌లో ఒకరిద్దరు మెరవటంతోనే టీమ్ ఇండియా గట్టెక్కుతోంది. కానీ బ్యాటర్లు సమిష్టిగా రాణించటం లేదు. వరుస మ్యాచుల్లో శతకాలు బాదిన సంజు శాంసన్.. ఆ తర్వాత వరుస మ్యాచుల్లో సున్నా పరుగులకే అవుటయ్యాడు. నిలకడగా నిరాశపరిచిన అభిషేక్ శర్మ గత మ్యాచ్‌లో అర్ధ సెంచరీతో పుంజుకున్నాడు. నేడు ఓపెనర్లు ఇద్దరూ కదం తొక్కాల్సిన అవసరం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మ ఫామ్ అందుకోవటం శుభ సూచకం. కానీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. హార్దిక్ పాండ్య, రింకు సింగ్‌లు సఫారీ బౌలర్ల ముంగిట తేలిపోతున్నారు. ఈ ముగ్గురు పరుగుల వేటలో దూకుడు, ఫామ్ చూపించాల్సి ఉంది. యువ ఆటగాడు రమణ్‌దీప్ సింగ్ ఆకట్టుకున్నాడు. అతడికి బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ లభించే అవకాశం లేకపోలేదు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లు సఫారీ బ్యాటర్ల కోసం సరికొత్త వ్యూహం రచించాల్సిందే. అర్షదీప్ సింగ్, హార్దిక్ పాండ్య పేస్ బాధ్యతలు తీసుకున్నారు. అర్షదీప్ డెత్ ఓవర్లలో పరుగుల నియంత్రణపై దృష్టి పెట్టాలి. అప్పుడే, ఆఖర్లో అతడిపై జట్టు మేనేజ్‌మెంట్ నమ్మకంగా ఉండగలదు.



పట్టుదలగా సఫారీలు

దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పట్టుదలగా కనిపిస్తున్నారు. భారత స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొనే ప్రణాళికలతో ముందుకొస్తున్నారు. సెంచూరియన్‌లో వరుణ్ చక్రవర్తిని టార్గెట్ చేసిన మార్‌క్రామ్, క్లాసెన్‌లు సిక్సర్ల వర్షం కురిపించారు. ఆఖర్లో మార్కో జాన్సెన్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో భారత్‌పై అమాంతం ఒత్తిడి పెంచాడు. టాప్ ఆర్డర్ శుభారంభం అందిస్తే మిడిల్, లోయర్ మిడిల్ ఆర్డర్ లాంఛనం ముగించగలదు. డెవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, ఎడెన్ మార్‌క్రామ్‌లు సఫారీలకు కీలకం. యువ బ్యాటర్లు రికెల్టన్, హెండ్రిక్స్‌లు జట్టులో స్థానానికి న్యాయం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. కోయేట్జి, జాన్సెన్ బ్యాట్‌తో ధనాధన్ మోత మోగించటం ఆతిథ్య జట్టుకు అదనపు బలం. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ ఆశించిన మాయ చేయటం లేదు. బంతితో కోయేట్జి, జాన్సెన్ ప్రభావం చూపిస్తున్నా.. మరో ఎండ్‌లో ఒత్తిడి పెంచే బౌలర్ లేకుండా పోయాడు. వరుస వైఫల్యాల నుంచి బయటపడేందుకు కసిగా ఎదురుచూస్తున్న ఎడెన్ మార్‌క్రామ్, హెన్రిచ్ క్లాసెన్‌లు నేటి మ్యాచ్‌లో ప్రమాదకరంగా మారే అవకాశాలు లేకపోలేదు. గత మ్యాచ్‌లో ఫామ్ అందుకునే ప్రయత్నం చేసిన ఈ ఇద్దరు స్టార్ బ్యాటర్లు.. వాండరర్స్‌లో పరుగుల వేట మొదలెడితే భారత బౌలర్లకు కష్టాలు తప్పవు.

పిచ్, వాతావరణం

జొహనెస్‌బర్గ్ వాండరర్స్ స్టేడియం సంప్రదాయ బ్యాటింగ్ పిచ్. ఇక్కడ సగటు తొలి ఇన్నింగ్స్ స్కోరు 173 కాగా, శ్రీలంక 260 పరుగుల అత్యధిక స్కోరు బాదింది. ఇటీవల జొహనెస్‌బర్గ్‌లో వర్షాలు కురుస్తున్నాయి. మ్యాచ్ ఆరంభానికి ముందు సైతం వర్షం సూచనలు ఉన్నాయి. మేఘావృత వాతావరణం, గాల్లో తేమ సీమర్లకు అనుకూలించవచ్చు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. సిరీస్ చివరి మ్యాచ్‌లో భారీ స్కోర్లు నమోదు కావటం ఖాయంగా కనిపిస్తోంది.

తుది జట్లు (అంచనా):

భారత్: అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్య, రింకు సింగ్, రమణ్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.

దక్షిణాఫ్రికా: రియాన్ రికెల్టన్, రీజా హెండ్రిక్స్, ఎడెన్ మార్‌క్రామ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, మార్కో జాన్సెన్, గెరాల్డ్ కోయేట్జి, సిమెలానె, కేశవ్ మహరాజ్, లుథో సిపలానె.

సింధుకు చుక్కెదురు

- ప్రీ క్వార్టర్స్‌లో పరాజయం
- జపాన్ మాస్టర్స్ సూపర్ 500



కుమమోటో (జపాన్): భారత స్టార్ షట్లర్ పి.వి సింధు పోరాటానికి తెరపడింది. జపాన్ మాస్టర్స్ సూపర్ 500 టోర్నీ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పి.వి సింధు పరాజయం పాలైంది. మహిళల సింగిల్స్‌లో గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పి.వి సింధు 21-17, 16-21, 17-21తో మూడు గేముల మ్యాచ్‌లో ఓటమి చెందింది. సుమారు 75 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో కెనడా అమ్మాయి మిచెలి లీ పైచేయి సాధించింది. తొలి గేమ్‌లో సింధు పైచేయి సాధించింది. విరామ సమయానికి 11-8తో ఆధిక్యం సాధించింది. ద్వితీయార్థంలోనూ అదే జోరు కొనసాగించి తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో కెనడా షట్లర్ పుంజుకుంది. 8-3తో ఆరంభంలోనే ముందంజ వేసింది. సింధు పుంజుకుని 16-16తో స్కోరు సమం చేసింది. ఇక్కడ వరుసగా ఐదు పాయింట్లు సాధించిన మిచెలి లీ రెండో గేమ్‌ను 21-16తో సొంతం చేసుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్ నువ్వా నేనా అన్నట్టు సాగింది. 17-17 వరకు ప్రతి పాయింట్‌కు ఆధిక్యం చేతులు మారింది. కానీ మరోసారి ఆఖర్లో వరుసగా నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకున్న కెనడా షట్లర్ 21-17తో మూడో గేమ్‌తో పాటు క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. ఒత్తిడిలో అద్భుతంగా ఆడే అలవాటున్న పి.వి సింధు తాజా మ్యాచ్‌లో ఒత్తిడిలోనే చిత్తవటం గమనార్హం. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో గాయత్రి, ట్రెసా జోడీ సైతం నిష్క్రమించటంతో జపాన్ మాస్టర్స్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది.

షేక్ రషీద్ అర్ధ సెంచరీ

ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ 168/2
హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 301/10



నవతెలంగాణ-హైదరాబాద్: ఆంధ్ర యువ బ్యాటర్ షేక్ రషీద్ (79 నాటౌట్, 161 బంతుల్లో 11 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. ఏడు ఫోర్లతో 89 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన షేక్ రషీద్ ఆంధ్ర ఇన్నింగ్స్‌ను ముందుండి నడిపించాడు. ఓపెనర్లు హేమంత్ రెడ్డి (9), అభిషేక్ రెడ్డి (38) నిష్క్రమించగా.. క్రీజులో ఓ ఎండ్‌లో నిలబడ్డాడు. కరణ్ షిండె (41 నాటౌట్, 94 బంతుల్లో 4 ఫోర్లు) తోడుగా ఆంధ్రను తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దిశగా నడిపిస్తున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సరికి ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 58 ఓవర్లలో 2 వికెట్లకు 168 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో మరో 133 పరుగుల వెనుకంజలో కొనసాగుతుంది. అంతకుముందు, ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (159, 287 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) వన్‌మ్యాన్‌షోతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 105.4 ఓవర్లలో 301 పరుగులకు ఆలౌటైంది. ఆంధ్ర బౌలర్ త్రిపురణ విజయ్ (5/118) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. హనుమ విహారి, శ్రీకర్ భరత్ బ్యాటింగ్ రావాల్సి ఉండటంతో ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ మంచి ఆధిక్యంపై కన్నేసింది.

మెరిసిన మహ్మద్ షమి

మధ్యప్రదేశ్‌పై 4 వికెట్ల ప్రదర్శన

ఇండోర్: స్టార్ పేసర్ మహ్మద్‌షమి రీ ఎంట్రీలో మెప్పించాడు. బెంగాల్ తరఫున రంజీ ట్రోఫీ బరిలో నిలిచిన మహ్మద్ షమి.. ఎలైట్ గ్రూప్-సిలో మధ్యప్రదేశ్‌తో మ్యాచ్‌లో నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. సుమారు ఏడాది తర్వాత రీ ఎంట్రీలో 19 ఓవర్లలో 54 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. షమి మెరుపులతో మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 59 ఓవర్లలోనే 167 పరుగులకు కుప్పకూలింది. అంతకుముందు బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 228 పరుగులు చేసింది. బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో 48 ఓవర్లలో 170/5తో కొనసాగుతుంది. ప్రస్తుతం బెంగాల్ 233 పరుగుల ముందంజలో నిలిచింది. వృద్ధిమాన్ సాహా (21 నాటౌట్), ఛటర్జీ (33 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు.

నవచిత్రం



అదితి శంకర్

అల్లరి పిల్ల వెన్నెల..

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత 'భైరవం' మేకర్స్ తాజాగా ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టి పెట్టారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ ఈ సినిమాతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సరసన నటిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను అల్లరి పిల్ల వెన్నెలగా మేకర్స్ పరిచయం చేశారు.

'భిన్న కాన్సెప్ట్‌తో రూపొందుతున్న చిత్రమిది. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుంది' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కె.కె.రాధామోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: చోటా కె ప్రసాద్, సంగీతం: శ్రీ చరణ్ పాకాల, డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్.

సరికొత్త అనుభూతినిచ్చే పీరియాడిక్ సిరీస్

డిఫరెంట్ కంటెంట్ వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్న ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5. ఈ మాధ్యమం నుంచి నూతన వెబ్ సిరీస్ 'వికటకవి' ఈనెల 28 నుంచి తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు.

'సర్వం శక్తిమయం'ను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతున్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే కావటం విశేషం. ఈ పీరియాడిక్ సిరీస్ గురించి దర్శకుడు ప్రదీప్ మద్దాలి మీడియాతో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేశారు.



ప్రదీప్ మద్దాలి

- రైటర్ తేజ దేశ్‌రాజ్ రాసుకున్న కథ ఇది. కథ విన్న తర్వాత నాకు చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ తరహా పీరియాడిక్ సిరీస్ చేయటం డైరెక్టర్‌గా నాకు మంచి ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. ఎందుకంటే కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. కథ అంతా 1940, 1970 కాలాల్లో జరుగుతుంది. అలాంటి ప్రపంచాన్ని క్రియేట్ చేసి తెరకెక్కించటం అనేది ఓ కిక్ ఇచ్చింది. ఆ కాలాలకు సంబంధించిన సెటప్స్, బట్టలు, అప్పటి ప్రజలు మాట్లాడే భాష, లుక్స్, లైటింగ్, వర్కింగ్ మూడ్ ఇలా అన్నీ టీమ్‌కి ఛాలెంజ్ విసిరాయి.
- సిరీస్‌ను కంటెంట్ ప్రకారం ఓ రాయల్ లుక్‌తో చూపిస్తూనే, కథానుగుణంగా మంచి థ్రిల్లర్ ఎలిమెంట్‌తో తెరకెక్కించాను. ఇందులో అమరగిరి సంస్థానం అనే కాన్సెప్ట్ కథలో ఉంటుంది. స్వాతంత్ర్యం రాక మునుపు మన దేశంలో చాలా సంస్థానాలుండేవి. అలాంటి వాటిలో తెలంగాణకు చెందిన అమరగిరి ప్రాంతం ఒకటి.
- రైటర్ తేజ డిఫరెంట్ కథను చెప్పాలనుకున్నప్పుడు తన మైండ్‌లో వచ్చిన ఐడియా ఇది. శ్రీశైలం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తున్నారు. కొన్నాళ్లలో ఊరు మునిగిపోతుంది.. అనే బ్యాక్‌డ్రాప్ కథతో 'వికటకవి' అనే ఫిక్షనల్ పాయింట్‌ను తీసుకున్నారు. వికటకవి సీజన్ 2 కూడా ఉంటుంది.



అల్లు అర్జున్, రష్మిక మందన్నా

పాట్నాలో ట్రైలర్ లాంచ్

"పుష్ప' అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్... నీయవ్వ తగ్గేదేలే.. 'పుష్ప ది రైజ్‌లో అల్లు అర్జున్ చెప్పిన ఈ మాసీవ్ డైలాగులు ఇంకా మారు మోగుతూనే ఉన్నాయి. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప ది రైజ్‌తో అల్లు అర్జున్ క్రియేట్ చేసిన సెన్సేషన్ అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా గురించి మరోసారి ఈ సినిమా ద్వారా అందరూ మాట్లాడుకోవడం విశేషం.

ఇక త్వరలోనే 'పుష్ప-2 ది రూల్' ద్వారా అల్లు అర్జున్-సుకుమార్‌ల ద్వయం మరో బిగ్గెస్ట్ సెన్సేషన్ సృష్టించబోతున్నారు. డిసెంబరు 5 నుంచి బాక్సాఫీస్ కలెక్షన్ల సునామీ రాబోతుంది. సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు ఎగ్రెసివ్‌గా స్టార్ అయ్యాయి.

త్వరలోనే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను పాట్నా, కలకత్తా, చెన్నై, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్‌లో వినూత్నంగా నిర్వహించ బోతున్నారు. ఇందులో భాగంగానే ఈ చిత్ర ట్రైలర్ లాంచ్‌ను ఈ నెల 17న పాట్నాలో అత్యంత గ్రాండ్‌గా చేయబోతున్నారు.

దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఒకవైపు చివరి దశలో ఉన్న చిత్రీకరణతో పాటు మరో వైపు నిర్మాణానంతర పనులను ఈ చిత్రం జరుపుకుంటోంది. ఫహాద్ ఫాజిల్, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

'తెలుగు సినిమా చరిత్రలో 'పుష్ప' సినిమాకి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమా అటు ప్రేక్షకులు, ఇటు విమర్శకుల ప్రశంసలను సొంతం చేసుకుంది. అలాగే ఇన్నేండ్ల జాతీయ చలన చిత్ర పురస్కారాల చరిత్రలో మన తెలుగు హీరోలకు ఉత్తమ నటుడిగా స్థానం దొరకలేదు. అలాంటిది ఈ సినిమాలోని నటనకు అల్లుఅర్జున్ జాతీయ ఉత్తమ నటుడిగా నిలవడం మాకెంతో గర్వంగా ఉంది. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించింది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రాబోతున్న 'పుష్ప2' సినిమాపై ఇప్పటికే అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు మించి ఉండేలా ఉన్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 12 వేల థియేటర్లలో డిసెంబర్ 5న విడుదల చేస్తున్నాం'.

- నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్

క్రిస్మస్ కానుకగా రిలీజ్



నితిన్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'రాబిన్‌హుడ్' విడుదలకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ హై-బడ్జెట్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. గురురవారం మేకర్స్ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు.

పవర్‌ఫుల్ వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. నితిన్ హై-ఫై ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, అడ్వంచరస్ దోపిడీలను చేసే మోడరన్ రాబిన్‌హుడ్‌గా పరిచయం అయ్యారు. అతనికి ప్రత్యేకమైన ఎజెండా లేదా నిర్దిష్ట కారణం ఏమీ ఉండదు. అతని ఏకైక లక్ష్యం డబ్బు కొల్లగొట్టడం. ఇలాంటి పరిస్థితుల్లో పవర్‌ఫుల్ కుటుంబ నేపథ్యం ఉన్న శ్రీలీలని ఇష్టపడతాడు. ఇది ఇప్పటికే డేంజర్‌లో ఉన్న అతని లైఫ్‌ని మరింత కాంప్లికేట్ చేస్తుంది.

వెంకీ కుడుముల ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌లో, నెరేటివ్‌లో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఈసారి టీజర్ నితిన్ పాత్రపై మరింత ఇన్‌సైట్‌ని అందిస్తూ, మూవీ ప్రిమైజ్‌ని గ్లింప్స్‌గా అందిస్తుంది. వినోదం, యాక్షన్, బ్రెత్ టేకింగ్ మూమెంట్స్ బ్లెండ్‌తో దర్శకుడు ప్రేక్షకులను కట్టిపడేశాడు. రాబిన్‌హుడ్‌గా నితిన్ అదరగొట్టారు. డిఫరెంట్ లుక్స్‌తో డైనమిక్ పెర్ఫార్మెన్స్ అందించాడు. ఒక సీన్‌లో నిజమైన దేశభక్తుడు ఏజెంట్ రాబిన్‌హుడ్, మరో సీన్‌లో అరబ్ షేక్‌గా కనిపించిన తీరు విశేషంగా అలరించింది.

సినిమా రెండు విభిన్న కోణాలను, నితిన్ వెర్సటాలిటీని హైలెట్ చేస్తుంది. శ్రీలీల రిచ్ అండ్ ఎరోగేంట్ గర్ల్‌గా తన పాత్రలో అలరించింది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, షైన్ టామ్ చాకో పాత్రలను కూడా టీజర్ పరిచయం చేసింది. సాయి శ్రీరామ్ తన అద్భుతమైన కెమెరా పనితనంతో రిచ్ నెస్ తీసుకొచ్చారు. జీవీ ప్రకాష్ కుమార్ మెస్మరైజ్ చేసే బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో భావోద్వేగాలను ఎలివేట్ చేశాడు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో ఉన్నాయి. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానున్న సినిమాపై ఈ టీజర్ అంచనాలను పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది. నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి సిఈఓ : చెర్రీ, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, డీవోపీ : సాయి శ్రీరామ్, ఎడిటర్: కోటి, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి.



పృథ్వీ, రఘుబాబు

ఆద్యంతం వినోదాత్మకం

నివాస్, అమిత శ్రీ జంటగా నటిస్తున్న సినిమా 'తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా'.

ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో 30 ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘుబాబు, భరద్వాజ్, ఖయ్యూం నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని చెన్నా క్రియేషన్స్ బ్యానర్ పై శరత్ చెన్నా నిర్మిస్తున్నారు. వెంకటేష్ వీరవరపు దర్శకుడు. గురువారం రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నటుడు రఘుబాబు క్లాప్ నివ్వగా, సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు.ఈ సందర్భగా నటుడు పృథ్వీ మాట్లాడుతూ,'మంచి కథ, కథనాలతో ఈ సినిమా మీ ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో ఒక ఇంట్రెస్టింగ్ రోల్ చేస్తున్నాను. నిర్మాత శరత్ చెన్నా బాగా చదువుకున్న వ్యక్తి. ఎంతో ప్యాషన్‌తో ఈ మూవీ చేస్తున్నారు. అలాగే దర్శకుడు వెంకటేష్ ఈ మూవీని అనేక ఇంట్రెస్టింగ్ ట్విస్టులతో ఎంటర్‌టైనింగ్‌గా రూపొందిస్తున్నారు' అని తెలిపారు.

'ఫుల్‌లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. 30 ఇయర్స్ పృథ్వీ, వినోద్ కుమార్, రఘు బాబు కీ రోల్స్ చేస్తున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్తున్నాం. మాకు ఎంతో సపోర్ట్ గా నిలుస్తున్న మా ప్రొడ్యూసర్ శరత్, పృథ్వీ, మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్‌కి థ్యాంక్స్' అని దర్శకుడు వెంకటేశ్ వీరవరపు చెప్పారు.

హీరో నివాస్ మాట్లాడుతూ, 'ఇదొక మంచి వినోదాత్మక చిత్రం. మీ అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది. ఈ సినిమాతో హీరోగా పరిచయం కావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. 'ఈ సినిమాతో హీరోయిన్‌గా మీ ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది' అని హీరోయిన్ అమిత శ్రీ చెప్పారు. నిర్మాత శరత్ బాబు మాట్లాడుతూ,'సినిమా పేరులో గుర్తులేదు ఉంది. కానీ ఈ సినిమా మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. ఫస్ట్ చిత్రంతోనే ఒక సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్ చేస్తామనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సత్వర కార్యాచరణకు అనువుగా లేని ముసాయిదా

•కాప్ 29లో వాతావరణ నిధిపై కొనసాగుతున్న దేశాల కసరత్తు • పేద దేశాలకు ఏడాదికి లక్ష కోట్ల డాలర్లు ఇవ్వాలని విజ్ఞప్తులు



బాకూ : వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన వాతావరణ నిధిపై ముసాయిదా సత్వర కార్యాచరణకు ఏ మాత్రమూ అనువుగా లేదని పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేలా కొత్త ఆర్థిక లక్ష్యాలతో ముసాయిదా వుండాలని వర్ధమాన, నిరుపేద దేశాలు భావిస్తున్నాయి. బుధవారం 34పేజీలతో సుదీర్ఘంగా వెలువడిన ముసాయిదా తీరుతెన్నులపై లైక్ మైండెడ్ దెవలపింగ్ కంట్రీస్ (ఎల్ఎండిసి) గ్రూపు, అరబ్ గ్రూపు, ఆఫ్రికన్ గ్రూపు పెదవి విరిచాయి.

అత్యంత తీవ్రంగా వున్న వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనడానికి పేద దేశాలకు సాయపడేందుకు ఇప్పుడే నిధులు అందచేయాలని లేదా తర్వాత కాలంలో మరింత ఎక్కువ మొత్తాలు ఇవ్వాల్సివస్తుందని చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు గురువారం హెచ్చరించారు. ఏడాదికి లక్ష కోట్ల డాలర్లు వుండాలని ఎల్ఎండిసి గ్రూపు సూచించింది. 1.1 ట్రిలియన్ల డాలర్లుగా వుండాలని అరబ్ గ్రూపు కోరుతుండగా, 1.3 ట్రిలియన్ డాలర్లుగా వుండాలని ఆఫ్రికన్ గ్రూపు కోరుతోంది. పేద దేశాలు హరిత ఇంధనం వైపునకు పూర్తిగా మళ్ళేందుకు వీలుగా ఈ దశాబ్దం చివరి వరకు ఏడాదికి లక్ష కోట్ల డాలర్లుచొప్పున పేద దేశాలకు అవసరమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

గత మూడు రోజులుగా ముసాయిదా, నిధి పొందికపై చర్చలు జరుగుతున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. పదే పదే పలు అంశాలు పునరావృతం కావడమే కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ ముసాయిదా ప్రాతిపదికన పనిచేయడం కష్టమని పలు దేశాలు భావిస్తున్నాయి. తొలుత బాన్‌లో 34పేజీలతో ముసాయిదాను రూపొందించారు. కానీ అక్టోబరు నాటికి దీన్ని 9పేజీలకు కుదించారు. ఇప్పుడు మళ్లీ 34పేజీలకు మారింది. ఈ ప్రక్రియ అంతా ప్రతి ఒక్కరినీ తీవ్ర అసహనానికి గురి చేసింది. ఈ ముసాయిదాలో ప్రతి ఒక్కరూ కోరుకునే అంశాలు చేర్చబడ్డాయి. అయితే ఇప్పటికే మూడు రోజులు గడిచినా ఇప్పటివరకు సాధించిన పురోగతి అంటూ ఏమీ లేకపోవడంపై ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఆ ముసాయిదాను మరింతనిర్వహణాయోగ్యంగా మార్చేలా కుదించాల్సిందిగా అన్ని గ్రూపులు కోరుతున్నాయి. అంశాల వారీగా ముసాయిదా ప్రతిని రూపొందించాల్సిందిగా జి77 ప్లస్ చైనా గ్రూపు సదస్సును నిర్వహిస్తున్న నేతలను అభ్యర్థించింది. అంతేకానీ కొత్త ఆలోచనలు, అంశాలేవీ దానికి కలపవద్దని సూచించింది. అక్టోబరులో సిద్ధం చేసిన ముసాయిదా పత్రంలో వాతావరణ నిధి లక్ష్యాన్ని పెట్టుకునేందుకు మూడు మార్గాలను ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు కొత్త ముసాయిదాలో 13 సబ్ ఆప్షన్లు వున్నాయి. నిర్దిష్టంగా డాలర్లలో ఒక మొత్తాన్ని ఏర్పాటు చేస్తే, దాని సాయంతో ప్రభుత్వాల నుండి, ప్రైవేటు సంస్థల నుండి విరాళాలు సమీకరించాలన్నది ఒక మార్గంగా వుంది. దేశీయ, ప్రైవేటు రంగాల ద్వారా విస్తృత స్థాయిలో పెట్టుబడుల లక్ష్యాలతో నిధిని మిళితం చేయడం రెండో మార్గంగా వుంది. శిలాజ ఇంధనాలకు లేదా కాలుష్య ఉద్గారాల ప్రాజెక్టులకు తోడ్పాటునందించేందుకు ఈ వాతావరణ నిధులను దేశాలు ఉపయోగించరాదని కొత్త ముసాయిదా సూచిస్తోంది. లాటిన్ అమెరికా, కరేబియా దేశాల క్లైమేట్ ఫైనాన్స్ గ్రూపు వ్యవస్థాపకుడు శాండ్రా గుజ్‌మన్ లూపా మాట్లాడుతూ, ఈ ముసాయిదాను సరళీకరించడానికి ఇంకా జరగాల్సిన కసరత్తు చాలా వుందన్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వాములు చేస్తున్నట్లుగా హామీ కల్పించాల్సి వుందని, అప్పుడే అర్థవంతమైన చర్చలు జరుగుతాయని అన్నారు. పలు దేశాలు పూర్తి పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను కలిగివున్నాయి. వీటన్నింటినీ ఏదో ఒక పాయింట్ వద్ద మిళితమయ్యేలా చూడడం రాబోయే రోజుల్లో కీలకమైన కసరత్తుగా వుండనుంది. అదే జరుగుతుందని మనం ఆశించాలని శాండ్రా వ్యాఖ్యానించారు. మరో మూడు రోజుల్లో ఈ సదస్సు ముగియనున్న నేపథ్యంలో అందరిలోనూ ఫలితాలపై ఒకరకమైన ఆందోళన నెలకొంది.

త్వరలో భారత్-చైనా
రక్షణ మంత్రుల భేటీ

న్యూఢిల్లీ : భారత్-చైనా రక్షణ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, డోంగ్ జున్ త్వరలో భేటీ కానున్నారు. ఈ సమావేశంలో సరిహద్దు, ప్రాంతీయ స్థిరత్వమే అజెండాగా మంత్రుల మధ్య చర్చలు జరగనున్నట్లు సమాచారం. ఆసియాన్ రక్షణమంత్రుల సమావేశాలకు అనుబంధంగా వచ్చేవారం వీరి భేటీ జరిగే అవకాశం ఉందని సమాచారం. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నాలుగేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగుతుందని, ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చని రెండు దేశాలు ఒప్పందంలో పేర్కొన్నాయి. దానిలోభాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ అధికారులు ఇటీవల తెలిపారు.

2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్‌బాబు సహా 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఈ ఘర్షణల నేపథ్యంలో ఇరు దేశాలు ఎల్ఏసీ వెంబడి భారీస్థాయిలో బలగాలను మోహరించాయి. ఆ ఉద్రిక్తతలకు గస్తీ ఒప్పందంతో ఓ ముగింపు పలికారు. ఈ పరిణామాల మధ్య రాజ్‌నాథ్ సింగ్, డోంగ్ జున్ భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

80కోట్ల మందికిపైగా యువతకు మధుమేహం

• చికిత్స తీసుకోని వారు సగానికి పైనే • కొత్త అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా 80కోట్ల మందికి పైగా యువత మధుమేహంతో బాధపడుతున్నారు. గత అంచనాలతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు రెట్టింపుగా వుంది. వీరిలో సగానికి కన్నా ఎక్కువ మంది 30ఏళ్ళకు పై వారే. వీరెవరూ మధుమేహానికి చికిత్స తీసుకోవడం లేదని కొత్త అధ్యయనం పేర్కొంది. 2022లో 18ఏళ్ళు అంతకుపైన వయస్సుండి, టైప్ 1, టైప్ 2 మధుమేహ వ్యాధితో బాధపడుతున్న వారు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 82.8కోట్ల మంది వున్నారని లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. వీరిలో 30ఏళ్ళు అంతకు పైబడిన వారు 44.5కోట్ల మంది అంటే 59శాతం మంది చికిత్సను తీసుకోవడం లేదని అధ్యయనకర్తలు పేర్కొన్నారు. డయాబెటిస్‌తో బాధపడేవారు దాదాపు 42.2కోట్ల మంది వుంటారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలో అంచనా వేసింది. కానీ ఇప్పుడు రెట్టింపు సంఖ్యలో యువత ఆ వ్యాధి బారిన పడ్డారు. 1990 నుండి ప్రపంచవ్యాప్తంగా మధుమేహం రేటు రెట్టింపు అవుతూ వస్తోంది. అప్పుడు 7శాతంగా వున్న రోగులు 14శాతానికి పెరిగారు. పైగా ఈ కేసులు ఎక్కువగా తక్కువ, మధ్య తరగతి ఆదాయ దేశాల్లోనే నని అధ్యయనం సూచించింది. ఈ దేశాల్లో చికిత్స రేట్లు కూడా పెరుగుతునే వున్నాయని అధ్యయనకర్తలు పేర్కొన్నారు. అయితే ఆదాయం అధికంగా వుండే దేశాల్లో పరిస్థితులు మెరుగుపడ్డాయి.

సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లో కేవలం ఐదు నుండి 10శాతం మందికి మాత్రమే చికిత్స అందుతోందని కామెరూన్‌లోని యూనివర్శిటీ ఆఫ్ యాండే ప్రొఫెసర్ జేన్ క్లాడ్ ఎంబన్యా చెప్పారు. ఈ పరిస్థితుల్లో చాలామంది తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశముందని హెచ్చరించారు. మందులు లేదా ఇన్సులిన్ ద్వారా డయాబెటిస్‌కు అందించే చికిత్స చాలా వ్యయభరితమైనది.



ఈరోడ్‌లోని జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న వైద్యులు

తమిళనాడులో వైద్యుల ఆందోళన

చెన్నయ్ : తమిళనాడులోని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్యులు గురువారం ఆందోళన చేపట్టారు. దీంతో పలు చోట్ల ఔట్ పేషెంట్ సేవలకు, ఇతర వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 13న చెన్నైలోని గిండీలోని కలైంజర్ సెంటినరీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో సీనియర్ వైద్యునిపై రోగి బంధువులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిని ఖండిస్తూ వైద్యులకు భద్రత కల్పించాలని కోరుతూ ఈ ఆందోళనలు చేపట్టారు. ఆస్పత్రులను సేఫ్ జోన్‌లుగా ప్రకటించేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలని, క్యాజువాలిటీ వార్డులు, ఐసీయూల్లో పోలీసులను మోహరించాలని వైద్యులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఉపక్రమించింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మా సుబ్రమణియన్‌తో గురువారం వైద్య సంఘాల ప్రతినిధులు భేటీ అయ్యారు. ఆస్పత్రుల వద్ద భద్రతను పటిష్టం చేయాలని వైద్యులు కోరినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం సానుకూల చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.



గాజాలో చర్యలన్నీ యుద్ధ నేరాలే

కరువు కాటకాలు కూడా యుద్ధ సాధనమే

ఇజ్రాయిల్ దారుణాలను తీవ్రంగా ఖండించిన మానవ హక్కుల సంస్థ

గాజా, బీరుట్ : గాజాపై ఇజ్రాయిల్ యుద్ధ నేరాలకు పాల్పడిందని మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ గురువారం ఒక నివేదికలో పేర్కొంది. గాజా నుండి పాలస్తీనియన్లను బలవంతంగా ఖాళీ చేయించి వారిపై దాడులకు, ఊచకోతకు దిగడమంటే అవి యుద్ధ నేరాలేనని స్పష్టం చేసింది. ఇజ్రాయిల్ ఆర్మీ దిగ్బంధనంలో వున్న గాజాలో అత్యంత దయనీయంగా వున్న మానవతా పరిస్థితులపై హెచ్చరిస్తూ సహాయక బృందాలు,అంతర్జాతీయ సంస్థలు వరుసగా జారీ చేస్తున్న నివేదికల్లో ఇది తాజాది. "ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించి, వారికి ఇల్లూ వాకిలి లేకుండా చేయడమనేది సర్వత్రా కనిపిస్తోంది. ఇదంతా కూడా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందనడానికి తగిన సాక్ష్యాధారాలు వున్నాయి. పైగా ప్రభుత్వ విధానంలో భాగంగా కొనసాగుతోంది. ఇటువంటి చర్యలన్నీ మానవాళికి వ్యతిరేకంగా సాగే నేరాలే." అని ఆ నివేదిక స్పష్టం చేసింది. కరువును కూడా ఒక యుద్ధ సాధనంగా వాడుతున్నారని విమర్శించింది. గతేడాది అక్టోబరు నుండి ఈ ఏడాది జులై వరకు జరిగిన దారుణ సంఘటనలన్నింటినీ ఈ నివేదిక పొందుపరిచింది. ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల్లో హింస, విధ్వంసంపైదృష్టి సారించింది. గాజాను దిగ్బంధించడం, మానవతా సాయానికి అడ్డంకులు సృష్టించడం, లక్ష్యిత ప్రాంతాలపై దాడులు, పౌరులు, సహాయక కార్యకర్తల హత్యలు వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఇజ్రాయిల్ ఉద్దేశ్యపూర్వకంగానే కరువు కాటకాలు సృష్టించడం, హత్యలకు పాల్పడ్డం చేస్తోందని నివేదిక విమర్శించింది. కృత్రిమ మేధస్సు సాయంతో లక్ష్యాలపై దాడులు జరుపుతోందని పేర్కొంది. దీనివల్ల పౌర ఆవాసాలా కాదా అనేది తేడా కూడా చూడడం లేదని పేర్కొంది.

కాగా దీనిపై ఇజ్రాయిల్ మిలటరీ నుండి లేదా విదేశాంగ శాఖ నుండి ఎలాంటి వ్యాఖ్యలు వెలువడలేదు. అయితే గతంలో ఇదే రీతిలో వచ్చిన ఆరోపణలను ఇజ్రాయిల్ అధికారులు ఖండించారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే తమ బలగాలు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. తప్పనిసరి సైనిక కారణాలు లేదా పౌరుల భద్రతా రీత్యా అవసరమనుకుంటే తప్ప ఆక్రమిత ప్రాంతం నుండి పౌరులెవరినీ బలవంతంగా ఖాళీ చేయించరాదని సాయుధ ఘర్షణల చట్టం స్పష్టంగా పేర్కొంటోంది.

గత 13 మాసాలుగా సాగుతున్న దాడుల్లో ఇప్పటివరకు 43,736మంది మరణించారు. 1,03,370మంది గాయపడ్డారు. గాజాలో మెజారిటీ ప్రాంతమంతా సర్వనాశనమైంది. ఎక్కడ చూసినా శిధిలాల దిబ్బలే మిగిలాయి. దీంతో గాజాలోని 23లక్షలమంది జనాభా అనేకసార్లు అటూఇటూ తిరగాల్సి వస్తోంది. గత నెల రోజులకు పైగా ఉత్తర గాజా దిగ్బంధనం కొసాగుతోంది. బఫర్‌జోన్‌ల్లో, సెక్యూరిటీ కారిడార్లలో ఇలా పాలస్తీనియన్లను అటూఇటూ తరలించే ప్రక్రియ బహుశా శాశ్వతంగా కొనసాగించే అవకాశాలు వున్నాయని ఆ నివేదికలో మానవ హక్కుల సంస్థ పేర్కొంది. ఇటువంటి చర్యలు జాతి నిర్మూలన కిందకే వస్తాయని హెచ్చరించింది.

కొనసాగుతున్న దాడులు

బీరుట్ ప్రాంత వాసులకు తరలింపు ఆదేశాలు

గత నెల రోజుల్లో గాజాలో సహాయక కార్యకర్తలు 20మంది వరకు మరణించారని మానవతా సంస్థలు తెలిపాయి. సిరియా-లెబనాన్ సరిహద్దుల్లోని ప్రాంతాలపై దాడుల అనంతరం బీరుట్ దక్షిణ శివార్లలో ఆర్మీ దాడులు కొనసాగిస్తోంది. రాజధాని బీరుట్‌లోని హరెత్ హ్రీక్, బుర్జ్ అల్ బరజ్‌నెహ్ ప్రాంత ప్రజలు అక్కడ నుండి ఖాళీ చేయాలని ఆర్మీ ఆదేశాలు జారీ చేసింది. అంతకు గంట క్రితమే బీరుట్‌లోనే మరో రెండు ప్రాంతాల్లో ప్రజలకు కూడా ఇదే రీతిలో ఆదేశాలు జారీ చేసింది. నెగెవ్ ప్రాంతంలోని ఉమ్ అల్ హిరాన్ గ్రామంలో చిట్టచివరి భవంతిని, మసీదును అధికారులు ధ్వంసం చేశారు. గ్రామంలోకి పెద్ద సంఖ్యలో బలగాలు చొచ్చుకు వచ్చి విధ్వంసానికి దిగాయి. గత వారం రోజుల్లో 200మందికి పైగా హిజ్బుల్లా కార్యకర్తలను ఆర్మీ చంపేసింది.

ప్రధాని మోడీకి డొమినికా అత్యున్నత జాతీయ పురస్కారం



డొమినికా అధ్యక్షుడు సిల్వనే బర్టన్, ప్రధాని రూజ్‌వెల్ట్ స్కిరిట్‌లు పాల్గొంటారు. కామన్వెల్త్ ఆఫ్ డొమినికా అభివృద్ధికి విశిష్ట సేవలందించిన వ్యక్తులకు సాధారణంగా ఈ అవార్డులు అందచేస్తూంటారు. గతంలో క్యూబా నేత ఫిడెల్ కాస్ట్రోకు కూడా ఈ పురస్కారాన్ని అందచేశారు.


రోజెవు : తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి అందచేయనున్నట్లు కామన్వెల్త్ ఆఫ్ డొమినికా ప్రకటించింది. కోవిడ్ ప్రబలిన సమయంలో డొమినికాకు భారత్ అందించిన సాయానికి గుర్తుగా అలాగే రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు మోడీ నిబద్ధత ప్రదర్శించిన నేపథ్యంలో డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్‌ను మోడీకి ఇవ్వాలని భావించినట్లు తెలిపింది. ఈ మేరకు డొమినికా ప్రధాని కార్యాలయం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరిలో 70వేల డోసుల ఆస్ట్రాజెనికా వ్యాక్సిన్‌ను భారత్ అందచేసిందని ఆ ప్రకటనలో పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమాచార సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాల్లో డొమినికా రిపబ్లిక్‌కు భారత్ అందిస్తున్న తోడ్పాటును ప్రశంసించారు. భారత్, కారికామ్ సభ్య దేశాల మధ్య సహకారానికి గల కొత్త అవకాశాలను చర్చించేందుకు నవంబరులో జరిగే సదస్సులో

విద్వేష ప్రసంగాన్ని, తప్పుడు వాదనలను ఒకే గాటన కట్టలేం: సుప్రీం కోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : విద్వేష ప్రసంగాన్ని బూటకపు మాటలు లేదా తప్పుడు వాదనలతో సమానంగా చూడలేమని సుప్రీం కోర్టు గురువారం వ్యాఖ్యానించింది. రాజకీయ నేతలు చేసే విద్వేష ప్రసంగాలను నివారించేందుకు మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూ హిందూ సేనా సమితి అనే సంస్థ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ పై వ్యాఖ్యలు చేసింది. భారతీయ కిసాన్ యూనియన్ ప్రతినిధి రాకేష్ తికాయత్, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి సజ్జన్ సింగ్ వర్మలతో సహా పలువురు రాజకీయ ప్రముఖులు ఇటీవల కాలంలో చేసిన వ్యాఖ్యలను పిటిషన్ ఈ సందర్భంగా ఉదహరించింది. ఇవన్నీ శాంతి భద్రతలకు ముప్పుగా పరిణమించాయని పేర్కొంది. శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లో మాదిరిగా ప్రజా తిరుగుబాటు రాగలదని వర్మ హెచ్చరించగా, రైతుల నిరసనలు హింసాత్మక తిరుగుబాటుగా మారే అవకాశాలు వున్నాయంటూ తికాయత్ హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పు కలిగించేలా, సార్వభౌమాధికారాన్ని స్తంభింపచేసేలా ప్రముఖులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం పెరుగుతోందని పిటిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రస్తుత పిటిషన్‌ను భారత రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద విచారించలేమని బెంచ్ ఈ సందర్భంగా పేర్కొంది.

గ్రామీణ పేదలు ఐక్యం కావాలి

జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గ్రామీణ పేదలు ఐక్యం కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఎడబ్ల్యుయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపునిచ్చారు. ఏఐఎడబ్ల్యుయూ కేంద్ర కమిటీ సమావేశాలు బుధ, గురువారాల్లో ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగాయి. జాతీయ అధ్యక్షులు ఎ.విజయ రాఘవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ మాట్లాడుతూ దేశంలో 15 కోట్ల మంది గ్రామీణ పేదలు, 20 కోట్ల మంది గ్రామీణ వత్తిదారులు ఉన్నారని వీరందరికీ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, పని దొరకక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఐక్యం చేసి గ్రామీణ, ధనిక వర్గానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించవలసిన బాధ్యత నేడు ఎంతైనా ఉన్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం తీర్మానించింది. గ్రామీణ పేదలుగా ఉన్న వ్యవసాయ కార్మికులు , దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర బలహీన వర్గాల ప్రజానీకం అత్యధికులని అన్నారు. సమాజానికి ఉత్పత్తిని సష్టించే గ్రామీణ పేదలు పేదరికంతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆధారంగా పని, వేతనాల డిమాండ్ శక్తి పెరిగిందని తెలిపారు. ఆత్మాభిమానంతో పోరాటాలకు సిద్ధమవుతున్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని, దీనిని గ్రామీణ పేదలు ఐక్యంగా రాజకీయాలతో నిమిత్తం లేకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నేడు గ్రామాలలో అనేక మార్పులు వస్తున్నాయని, వత్తులలో వచ్చే మార్పులకు అనుగుణంగా గ్రామీణ పేదలలో కూడా విభజన వస్తుందని అందుకు గ్రామీణ పేదల ఐక్యతకు గ్రామీణ పేదల వ్యవసాయ కూలీల సంఘ ఏర్పాటు తక్షణ ఆవశ్యమని అన్నారు. రానున్న కాలంలో వ్యకాస కార్యకర్తలు గ్రామాలలో పర్యటించి సమస్యలపై అధ్యయనం చేయాలని, గ్రామ కమిటీలు వేయాలని, ప్రజలను సమీకరించి సమస్యలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయాలని సమావేశం నిర్ణయించింది. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసే సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యత్వం చేయాలని ఈ సంవత్సరం కోటి సభ్యత్వం జాతీయస్థాయిలో చేయాలని నిర్ణయించింది. గ్రామస్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు నిర్దిష్ట అధ్యయనం అనంతరం నిర్మాణాత్మక రూపాన్ని తీసుకురావాలని అందుకు గ్రామ కమిటీలతో పాటు అఖిలభారత స్థాయి వరకు నిర్మాణం ఏర్పాటు కావాలని సమావేశం తీర్మానం చేసింది.

26న జిల్లా కలెక్టరేట్లను ముట్టడిని జయప్రదం చేయాలి

రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టే జిల్లా కలెక్టరేట్లను ముట్టడిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కనీస వేతనాలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదరికం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో బీజేపీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ పేదలను విస్మరించిందని అందుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. అధిక సంఖ్యలో గ్రామీణ పేదలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డిసెంబర్ 11న కేరళ సంఘీభావ దినం పాటించాలి

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో డిసెంబర్ 11న జరిగే కేరళ సంఘీభావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ నిర్ణయించింది. కేరళ ప్రభుత్వంపై బీజేపీ కక్ష సాధింపు ధోరణి మానుకోవాలని పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వటంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని ఏఐఎడబ్ల్యుయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ విమర్శించారు. కరోనా కష్టకాలంలో కేరళ రాష్ట్రంలోని ప్రజల్ని ఆదుకోవడం కోసం ఆహార ధాన్యాలతో పాటు రేషన్ ద్వారా ప్రధాన 16 రకాల నిత్యావసర సరుకులను అందించి దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని అన్నారు. అలాగే విద్య, వైద్య సౌకర్యాలు అందించడంతోపాటు దేశంలో ప్రజల సౌకర్యం కోసం తగిన చర్యలు చేపట్టిన ప్రభుత్వంపై కక్ష సాధింపు ధోరణి సరైంది కాదని తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావాన్ని మద్దతును తెలియజేసింది. ఈ సందర్భంగా దేశంలోని అన్ని జిల్లా, మండల, పట్టణ, గ్రామాలలో సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, రైతు , ట్రేడ్ యూనియన్ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి నాగయ్య, ఆర్ వెంకట రాములు, కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పగడం

• కనుగొన్న శాస్త్రవేత్తలు



సిడ్నీ: పసిఫిక్‌లోని సోలమన్ దీవుల సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద పగడం కనుగొన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వారు కనుగొన్న కొత్త ఆవిష్కరణ వివరాలను గురువారం వెల్లడించారు. ఈ పగడం దాదాపు 300 ఏళ్ల క్రితం నాటిదని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ఇది పగడపు దిబ్బకంటే భిన్నంగా ఉంది. విభిన్నమైన పగడపు కాలనీల నుండి ఇది కొత్తగా తయారుచేసినట్లుగా ఉందని సముద్ర పర్యావరణ శాస్త్రవేత్త ఎన్రిక్ సాలా అన్నారు. ఇది 34 మీటర్ల వెడల్పు (111 అడుగులు), 32 మీటర్ల పొడవు (104 అడుగులు) అని పేర్కొన్నారు. అమెరికన్ సమోవాలో కనుగొన్న 'బిగ్ మొమ్మా' కంటే మూడు రెట్లు పెద్దదని తెలిపారు.

మంత్రి పర్యటనలో ఫ్లెక్సీవార్

- ఎంపీ, ఎమ్మెల్యే ఫొటో పెట్టలేదని బీజేపీ నాయకుల వాగ్వాదం



నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనలో రచ్చరచ్చ జరిగింది. ప్రొటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలో బీజేపీ ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఫొటోలు పెట్టలేదని బీజేపీ నాయకులు వాగ్వాదానికి దిగగా.. బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆర్మూర్ పరిధిలోని పెర్కిట్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రి వచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఫొటోలు లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో ఫ్లెక్సీలను చించేశారు. ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను, నాయకులను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

డిప్యూటీ స్పీకరుగా రఘురామ ఏకగ్రీవ ఎన్నిక



అమరావతి :రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకరుగా కనుమూరి రఘురామ కృష్ణరాజు బుధవారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. కనుమూరి తరపున మూడు నామినేషన్లు దాఖల య్యాయని, ఇతరులెవరూ నామినేషన్లు దాఖలు చేయనందున రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మధ్యాహ్నం 2:40కు ఆయన్ను సభా వేదికపైకి కూటమి పక్షం నాయకులు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. ఆర్ఆర్ఆర్ సినిమా ఎంత సంచలనం సృష్టించిందో.. రాష్ట్ర రాజకీయాల్లో రఘురామ కూడా ఇదే రీతిలో సంచల నాలు సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైన రఘురామను సభాపతి స్థానంలో కూర్చొబెట్టి అభినందించిన సీఎం ప్రసంగించారు. నాటు నాటు పాట ఎంత పాపులర్ అయిందో రఘురామ చేపట్టిన రచ్చబండ అంత ప్రజాదరణ పొందిం దన్నారు. గత ప్రభుత్వ హయాంలో రఘురామపై తీవ్ర కస్టోడియల్ టార్చర్ జరిగిందన్నారు. రఘు రామ ఎంపిగా పనిచేసిన ఐదేళ్లలో నరసాపురం నియోజకవర్గానికి రానివ్వకపోతే రచ్చబండ ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు.

నేరస్తులకు తావు లేదు : పవన్‌కల్యాణ్

రాజకీయాల్లో నేరస్తులకు తావు ఉండకూడదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకరుగా రఘురామ ఎన్నిక సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ స్పీకరుగా అధ్యక్ష స్థానంలో ఉంటే మీ ముం దుకొచ్చి మాట్లాడలేని స్థితిలో వారు ఉండిపోయారని పరోక్షంగా వైసిపి నేతలను విమర్శించారు. అంతకు ముందు రఘురామను స్పీకరు అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్యేలు అభినందించారు.

యూజీ ఆయూష్ 'నీట్' కటాఫ్ స్కోర్ తగ్గింపు

- కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏఐఏపీజీఈటీ యూజీ 'నీట్' 2024 ఆయూష్ కటాఫ్ స్కోర్‌ను తగ్గించింది. ఈ మేరకు ఆయూష్ యూజీ, పీజీ కన్వీనర్, యాజమాన్య కోటా ప్రవేశాల దరఖాస్తుకు ప్రకటనను కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం జారీ చేసింది. ఆయూష్ యూజీ, పీజీ సీట్ల ఖాళీల భర్తీకి కేంద్ర ఆయూష్ మంత్రిత్వ శాఖ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐఏపీజీఈటీ-2024, యూజీ నీట్ -2024 ఆయూష్ కటాఫ్ స్కోర్‌ను 15 శాతం తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు ఆయూష్ యూజీ, పీజీ క్వాలిఫయింగ్ కటాఫ్, జనరల్ కేటగిరీ 35వ పర్సెంటైల్, వికలాంగులు (జనరల్)కు 30, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వ్‌డ్ కేటగిరీలకు 25 పర్సెంటైల్‌గా నిర్ణయించారు. కటాఫ్ మార్కులు తగ్గడంతో ఈ మేరకు అర్హత సాధించిన అభ్యర్థులు పీజీ ఆయుర్వేదం, హోమియో, యునానీ కోర్సుల్లో కన్వీనర్, ఆలిండియా కోటాలకు, అదేవిధంగా బీహెచ్‌ఎంఎస్, బీఎఎంఎస్, బీఎస్‌వైఎస్, బీయూఎంఎస్ కన్వీనర్ కోటా అలాగే యాజమాన్య కోటాలలో దరఖాస్తు చేసుకోవడానికి వెసులు బాటు కల్పిస్తూ కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం మరోసారి ప్రవేశ ప్రకటన జారీ చేసింది. అభ్యర్థులు కన్వీనర్, యాజమాన్య కోటాలకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. తగ్గిన కటాఫ్ స్కోర్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులు పీజీ ఆయూష్ సీట్ల కోసం ఈనెల 16 నుంచి 19 వరకు, యూజీ ఆయూష్ సీట్లకు ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తుతోపాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. దరఖాస్తుల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితా విడుదల చేస్తారు. మరిన్ని వివరాలకు www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

తల్లీకొడుకుల దారుణ హత్య

- నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-గుమ్మడిదల

పాత కక్షల కారణంగా తల్లీకొడుకును నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొంతపల్లి వీరభద్రనగర్ కాలనీలో ఉంటున్న సరోజా దేవి(50), అనిల్ (30) తల్లీకొడుకులు. అదే కాలనీకి చెందిన నాగరాజు కొడుకు సుమారు రెండు సంవత్సరాల కిందట ఇంట్లో నీటి సంపులో పడి మృతిచెందాడు. అయితే, సరోజాదేవి, అనిల్ కలిసి చంపారని నాగరాజు కక్ష పెంచుకున్నాడు. గురువారం ఉదయం సుమారు 10:30 సమయంలో ప్రధాన రహదారి నుంచి తల్లీకొడుకులు వెళ్లడం గమనించిన నాగరాజు కారులో వచ్చి అడ్డగించాడు. ఇద్దరినీ చాకుతో పొడిచి హత్య చేశాడు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

మిలిటెంట్ పోరాటాలు చేయాలి

- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ లేఖ విడుదల

నవతెలంగాణ-చర్ల

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోందని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దూకుడుగా పని చేస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ అన్నారు. ఈ మేరకు గురువారం భద్రాద్రి జిల్లా చర్ల మండల విలేకరులకు ఓ లేఖ విడుదల చేశారు.

నేడు రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనో, బాధ్యతారాహిత్యం వల్లనో కాదని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా కార్పొరేట్ల లాభాల కోసం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారు నమ్మిన బంటునని నిరూపించుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నా రని విమర్శించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు మిలిటెంట్ పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. నగరంలో అక్రమ కట్టడాలు కట్టిన బడా వ్యక్తుల్ని వదిలేసి.. మూసీ ప్రక్షాళన, ఇతర వాటి కోసం పేద, మధ్య తరగతి ప్రజలపై హైడ్రా సాగిస్తున్న కూల్చివేతలను అడ్డుకోవాలన్నారు. ఫార్మాసిటీని వ్యతిరేకించాలని పేర్కొన్నారు.

మిర్చి 'వెల' వెల

- ఐదారు రోజుల్లోనే రూ.3వేలకు పైగా తగ్గిన ధర
- కొద్దిరోజుల కిందట రూ.20వేలకు పైనే
- క్రమేణా క్షీణిస్తున్న ధరలతో రైతుల్లో ఆందోళన
- ఏసీ మిర్చి సైతం రూ.12వేల లోపే
- విదేశీ ఎగుమతులు లేకపోవడమే కారణం
- పెద్ద వ్యాపారులకన్నా చిన్న బేరగాళ్లే ఎక్కువ కొనుగోళ్లు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మిర్చి ధరలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. రెండేండ్ల కిందట క్వింటాల్ రూ.25వేల ఆల్‌టైం రికార్డు నమోదు చేసిన ఖమ్మం మార్కెట్లో నేడు క్వింటాల్ రూ.12 నుంచి రూ.13వేలకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. ఈ వారంలోనే సోమవారం క్వింటాల్ రూ.15వేలున్న మిర్చి మంగళవారం నాటికి రూ.13,500కు పడిపోయింది. సాధారణ మిర్చితో పోల్చితే ఏసీ మిర్చి క్వింటాల్ రూ.2వేలు అదనంగా పలుకుతోంది. మంగళవారం నాటితో పోల్చితే గురువారం నాటికి ఏసీ మిర్చి ధర రూ.వెయ్యికి పైగా పడిపోయింది. గురువారం ఖమ్మం మార్కెట్లో ఏసీ మిర్చి గరిష్టంగా 16,900 పలుకగా.. మోడల్ ధర రూ.14వేలు ఉంది.

కనిష్టంగా రూ.7వేలు మాత్రమే ఉండటం గమనార్హం. నాన్ ఏసీ మిర్చి గరిష్టం రూ.14,800, మోడల్ రేటు రూ.8వేలు, కనిష్టం రూ.6వేల చొప్పున పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి తగిన డిమాండ్ లేకపోవడంతో ఎగుమతులు తగ్గాయి. కాబట్టి మార్కెట్లోని పెద్ద వ్యాపారులు ఎవరూ మిర్చి కొనుగోళ్లపై ఆసక్తి చూపడం లేదు. చిరు వ్యాపారులు కొద్ది మొత్తం మాత్రమే కొనుగోళ్లు చేస్తున్నారు. గురువారం 3,063 ఏసీ మిర్చి బ్యాగులు, 804 నాన్ ఏసీ, 203 తాలు బస్తాలను విక్రయించారు.

అధిక మొత్తం రూ.13వేల లోపే..

నాణ్యమైన ఒకటి, రెండు లాట్లు మాత్రమే జెండా పాటలో రూ.16, 17వేలు పలుకుతుండగా ఎక్కువ మొత్తం మిర్చిని రూ.13వేల లోపు ధరలకే కొనుగోలు చేస్తున్నారు. ఏసీ, నాన్ ఏసీ మిర్చి ధరల్లో కూడా పెద్దగా వ్యత్యాసం ఉండటం లేదు. నెలరోజుల కిందట రూ.17వేల వరకు పలికిన సరుకును పెళ్లిళ్ల సీజన్ కావడంతో అత్యవసరమై గురువారం అమ్ముకున్న రైతులు భారీగా నష్టపోయారు. క్వింటాల్‌కు రూ.4వేల వరకు తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. దాదాపు 9 నెలలుగా నిల్వ చేస్తున్న నేపథ్యంలో క్వింటాల్‌కు రూ.వెయ్యికి పైగా ఏసీ చార్జీలు రైతులపై అదనపు భారం పడుతోంది.

గత వారం రూ.3వేలు.. ఈ వారం రూ.1500కు పైగా తగ్గుదల..

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో తేజ రకం మిర్చి 2022లో క్వింటాల్ రూ.25వేల ఆల్‌టైం రికార్డు నమోదు చేసింది. గతేడాది రూ.23వేల వరకు పలికింది. ఈ ఏడాది జనవరిలో కూడా రూ.20వేల ధర నమోదైంది. మార్చిలో రూ.22వేలకు చేరి ఆ తర్వాతి నుంచి క్రమేణా క్షీణిస్తోంది. గత వారం రూ.3వేలకు పైగా తగ్గిన మిర్చి ధర ఈ వారంలో నాలుగు రోజుల్లోనే 1500కు పైగా తగ్గింది. జెండా పాట రేట్లు ఒకింత ఆశాజనకంగా రూ.17వేలకు పైగా చూపుతున్నా అధిక మొత్తం సరుకు రూ.11వేల నుంచి రూ.13వేల మధ్యనే కొనుగోలు చేస్తున్నారు.

విదేశీఆర్డర్లు లేకపోవడంతోనే..

ఖమ్మం జిల్లాలో పండించే తేజా రకం మిర్చిని విదేశాలకు ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. చైనా, బంగ్లాదేశ్, మలేషియా, సింగపూర్, థాయ్‌లాండ్ తదితర దేశాలకు ఇక్కడి సరుకు ఎగుమతి అవుతుంది. ఆయా దేశాల్లో తేజా రకం మిర్చికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. కానీ ఈ ఏడాది ఆ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గాయని వ్యాపారులు అంటున్నారు. మన దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. నాగపూర్, ఘజియాపూర్, బరంపుర, కోల్‌కత ట్రేడర్ల నుంచి ఆర్డర్లు రావట్లేదని అంటున్నారు. దీనివల్ల ధరల్లో పెరుగుదల లేదని చెబుతున్నారు. ఈ ఏడాది కనీస ధర కూడా రాకపోగా.. ఇప్పుడు ధరలు మరింతగా తగ్గుతుండటంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన రైతులు, వ్యాపారుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది.

నెలరోజుల్లో ఐదు వేల నష్టం



ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్ సమీపంలోని కోల్డ్ స్టోరేజీలో 19 బస్తాల మిర్చి నిల్వ చేశా. నెల రోజుల కిందట రూ.16వేలకు అడిగారు. ఇప్పుడు రూ.11 వేలకు అమ్మినా.. క్వింటాకు రూ.ఐదు వేలు నష్టపోవాల్సి వచ్చింది. ఆరునెలల కిందట నేను కోల్డ్‌స్టోరేజీలో పెట్టిన టైంలో క్వింటాల్ రూ.20వేలకు పైగా పలికింది. అప్పుడు అమ్ముకున్నా నయంగా ఉండేది. పంట పెట్టుబడులకు ఉపయోగ పడుతాయి.. ధరలు పెరుగుతాయేమోనని అనుకుంటే.. మొత్తానికే నష్టపోవాల్సి వచ్చింది. రూ.9వేలకు పైగా నష్టం వస్తోంది.

\- వనవాసం రాంరెడ్డి, మహబూబాబాద్ జిల్లా

అపోహలు.. అనుమానాలు వద్దు

- ప్రభుత్వ పథకాలు ఏవీ పోవు
- ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి
- తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అపోహలు, అనుమానాలు వద్దని.. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలు ఏవీ పోవని హైదరాబాద్ ఇన్‌చార్జి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో ఎన్‌బీటీ నగర్ ఎన్‌క్లెవ్ అపార్ట్‌మెంట్‌లలో గురువారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జీహెచ్‌ఎంసీ మేయర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. అలాగే, మిథాలీ నగర్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్‌తో పాటు మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల స్థితిగతులను తెలుసుకుని భవిష్యత్ ప్రభుత్వ ప్రణాళిక ద్వారా మంచి మార్పు తీసుకొచ్చేందుకు, ఆదర్శవంతమైన పాలన ఇచ్చేందుకు సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 30 శాతం సర్వే పూర్తయిందన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 4 లక్షలా 50 వేల ఇండ్లకుపైగా సర్వే జరుగుతుందని, రాష్ట్రంలో 85 వేల మందికిపైగా ఎన్యుమరేటర్లు పనిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలను తొలగించబోమని, ఇంకా పథకాలు అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమాచారం గోప్యంగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రధాని మోడీ స్పందించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతున్నదని, క్యాబినెట్ తీర్మానం తర్వాత అసెంబ్లీలో కూడా తీర్మానం పెట్టుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని కుల సంఘాలు మీ కులాలను చైతన్యపరచాలని కోరారు. సర్వే సందర్భంగా బ్యాంక్ అకౌంట్ డిటైల్స్ అడగడం లేదని, ఒకటి రెండు ఉన్నాయా లేదా అని సమాచారం మాత్రమే అడుగుతున్నామని, బ్యాంక్ ఖాతాకు ఆప్షన్ అడుగుతున్నామని చెప్పారు. ఆధార్ కార్డు తప్పనిసరి కాదన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అధికారులు జిల్లా కలెక్టర్‌లు మీ అనుమానాలు నివృత్తి చేస్తారని, ఎన్యుమరేటర్లకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకాలు కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే సమాచారం అధ్యయనం చేసి ఏ వర్గాలకు అయితే న్యాయం జరగలేదో వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ సర్కిల్ 18 డీఎంసీ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అనిల్ థామస్‌కు సత్కారం



హైదరాబాద్ : వందేండ్ల ఒలింపిక్ మూవ్‌మెంట్, 180 ఏండ్ల వైఎంసీఏ సందర్భంగా ఏఐసీసీ మైనారిటీ విభాగం వైస్ చైర్మన్ అనిల్ థామస్‌ను గురువారం ఇక్కడ వైఎంసీఏ సికింద్రాబాద్ ఆఫీస్‌బేరర్లు ఘనంగా సత్కరించారు. 100 ఏండ్ల ఒలింపిక్ మూవ్‌మెంట్ జ్ఞాపికను అనిల్ థామస్‌కు అందజేశారు. తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి, వైఎంసీఏ కోశాధికారి నార్మన్ స్వరూప్ ఐజాక్, వైఎంసీఏ సికింద్రాబాద్ ఆఫీస్‌బేరర్లు లియోనార్డ్ మైరాన్, డా. సంపత్, కెనెత్, డైరక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఎగునె జార్జ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు టైటాన్స్‌కు నిరాశ

యూపీ యోధాస్ చేతిలో పరాజయం



గ్రేటర్ నోయిడా : ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ వరుస విజయాల జోరుకు బ్రేక్ పడింది. గ్రేటర్ నోయిడాలో గురువారం జరిగిన మ్యాచ్‌లో యూపీ యోధాస్ చేతిలో తెలుగు టైటాన్స్ 34-40తో పరాజయం పాలైంది. ఆట తొలి అర్ధభాగంలో 20-16తో నాలుగు పాయింట్ల ముందంజలో నిలిచిన టైటాన్స్.. ద్వితీయార్థంలో ఢీలా పడింది. రెండు సార్లు ఆలౌట్ అయిన టైటాన్స్‌ను.. కెప్టెన్ పవన్ సెహ్రావత్ అవుట్ గట్టి దెబ్బతీసింది. సెకండ్‌హాఫ్‌లో గొప్పగా పుంజుకున్న యూపీ యోధాస్ మెరుపు విజయం ఖాతాలో వేసుకుంది. టైటాన్స్ రెయిడర్ విజయ్ మాలిక్ (15) సూపర్ టెన్‌తో మెరిసినా.. పవన్ సెహ్రావత్ (4) నాలుగు పాయింట్లకే పరిమితం అయ్యాడు. యూపీ యోధాస్ తరఫున భవానీ రాజ్‌పుత్ (12), భరత్ (11) సూపర్ టెన్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. మరోమ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌పై యు ముంబా 35-32తో ఉత్కంఠ విజయం నమోదు చేసింది.

పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెద్ద ఎత్తున పరిశ్రమలు
- 44శాతం వరకు రాయితీలు
- శాసనసభలోపారిశ్రామిక విధానంపై ఏపీ సీఎం చంద్రబాబు
- కార్మికుల ఊసేలేని ప్రసంగం



అమరావతి : రాష్ట్రానికి 35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడిదారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంపై గురువారం సాయంత్రం శాసనసభలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రైవేటు రంగంలోనే పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయడం, వాటిని ప్రపంచ స్థాయికి అభివృద్ధి చేయడం, లావాదేవీలను ప్రపంచ స్థాయిలో నిర్వహించడం, పెట్టుబడిదారులకు భూములు, నీరు, కరెంటు వంటివి ప్రభుత్వమే సమకూర్చడం, ఉత్పత్తుల ఎగుమతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాల గురించి ఆయన వివరించారు. తన సుదీర్ఘ ప్రసంగంలో పరిశ్రమలకు అత్యంత కీలకమైన కార్మికుల గురించి, కార్మిక చట్టాల అమలు గురించి. వారి సంక్షేమం గురించి మాట మాత్రంగా కూడా ప్రస్తావించలేదు. అదే సమయంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చోటుచేసుకుంటున్న పారిశ్రామిక ప్రమాదాలు, వాటి నివారణ చర్యల గురించి కూడా సిఎం మాట్లాడలేదు. అదే విధంగా కాలుష్య నివారణకు నూతన విధానంలో ఎటువంటి చర్యలుంటాయన్న అంశాన్ని కూడా సిఎం ప్రస్తావించలేదు. ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేదే ప్రభుత్వ విధానంగా ఉంటుందని తన ప్రసంగంలో చంద్రబాబు పునరుద్ఘాటించారు. రూ.35 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా 20 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. బ్రాండ్ కంపెనీలతో పాటు నూతన బ్రాండ్లను ప్రోత్సహిస్తామని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎక్కువగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో ప్రతి చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆయన వెల్లడించారు. తీర ప్రాంతానికి దగ్గరలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రెండేళ్ల వ్యవధిలోనే ఎక్కువ ప్రాజెక్టులు వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు.

గత ప్రభుత్వంలో పెట్టుబడులు రాలేదు...

గత ప్రభుత్వ హయాంలో 227 ఎంవోయులు జరిగినా రాష్ట్రానికి ఎటువంటి పెట్టుబడులు రాలేదని చంద్రబాబు చెప్పారు. గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచడం వల్ల పరిశ్రమలు మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఐదేళ్లపాటు ఇబ్బంది పెట్టారన్నారు.

సబ్సిడీలు ఇలా...

పరిశ్రమలకు ప్రభుత్వం 12 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారికి మరో 10 శాతం అదనంగా సబ్సిడీ ఇస్తామన్నారు. గరిష్టంగా 44 శాతం ప్రోత్సాహకాలు వస్తాయన్నారు. 18 నెలల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మరింత ప్రోత్సాహకం ఉంటుందన్నారు.

హైదరాబాద్‌లో భారత్, మలేషియా ఢీ

ఈ నెల 18న గచ్చిబౌలి స్టేడియంలో ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఫుట్‌బాల్‌కు పూర్వ వైభవం!. ఇటీవల కాంటినెంట్ కప్‌కు ఆతిథ్యం అందించిన హైదరాబాద్ తాజాగా మరో అంతర్జాతీయ సాకర్ సమరానికి వేదికగా నిలువనుంది. ఈ నెల 18న గచ్చిబౌలి స్టేడియంలో భారత్, మలేషియా ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ జరుగనుంది. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) ప్రతిష్టాత్మక ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను అన్నీ తానై నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్, మలేషియా మ్యాచ్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం తన నివాసంలో ఆవిష్కరించారు. అంతర్జాతీయ మ్యాచ్‌కు అవసరమైన అన్ని విధాల ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, శాట్ చైర్మన్ కే. శివసేనా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, క్రీడల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, శాట్ ఎండీ సోనీ బాలాదేవి తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లగచర్ల నిందితులకు కేటీఆర్ వత్తాసు

- జహీరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- త్వరలో రీజినల్ రింగ్‌రోడ్డుకు శంకుస్థాపన : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

"వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడి చేయించిన, చేసిన నిందితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వత్తాసు పలకడం ఏమిటి? ఆయన ఏం చేస్తున్నారో.. ఆయనకే తెలియడం లేదు.. కలెక్టర్ దాడికి కుట్ర పన్నిన రౌడీషీటర్ తమ వాడేనని చెప్పుకోవడం సిగ్గుచేటు" అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. షోలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వెళ్తూ మార్గమధ్యలో గురువారం జహీరాబాద్‌లో ఆగారు. జహీర్ల ఎమ్మెల్యే వంశీధర్ రెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉజ్వల్‌రెడ్డితో కలిసి మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒక రౌడీషీటర్ కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమన్నారు. దాడి చేసిన వారు తమ పార్టీ కార్యకర్తలేనంటూ బీఆర్ఎస్ నేతలు ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓడి పోవటం వల్లనే బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాలు రాష్ట్ర సరిహద్దులో ఉన్నందున బాగా వెనుక బడ్డాయని, వీటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు నిర్మిస్తామన్నారు. రోడ్లు బాగుంటేనే దేశం బాగు పడుతుందన్నారు. గత పాలకులు దీనిపై దృష్టి పెట్టలేదన్నారు. కూలిపోయే కాళేశ్వరం, నీళ్ల రాని మిషన్ భగీరథను కమీషన్ల కోసం ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మూసీ మురికిని తొలగిస్తున్నామని, ఎవరు అడ్డొచ్చినా ఆగదని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్‌కు ప్రజలు చెంపదెబ్బకొట్టినా ఇంకా కనువిప్పు కలగలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఉన్నందున రీజినల్ అవుటర్ రింగ్ రోడ్డు శంకుస్థాపనలో జాప్యం జరిగిందని, ఎన్నికలు అయిన వెంటనే ప్రధాని మోడీని ఆహ్వానించి సీఎం రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేస్తామని చెప్పారు.

చిరాకుపల్లి నుంచి మన్నాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. జహీరాబాద్ నుంచి ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 32 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. అసద్గంజ్ నుంచి కాసింపూర్ మీదుగా రోడ్డు నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో సుమారు రూ.6 కోట్లతో అతిథి గృహ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, సీడీసీ చైర్మెన్ మహమ్మద్ ముబీన్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, అత్తర్ గౌరీ, హర్షవర్ధన్ రెడ్డి, రాములు నేత, జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.